సమావేశము - IV
వాల్యూము - I
నెం. 1

వెల : రూ. 30-00
12 మార్చి, 2016
శనివారం,
(శక సం. 1937,
ఫాల్గుణం - 22)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


1. ప్రశ్నోత్తరాలు ... 1
2. ప్రత్యేక ప్రస్తావన ... 23
3. సభా కార్యక్రమం : ... 23
   (అ) ప్రకటన
   (ఆ) వాయిదా తీర్మాన తిరస్కరణ
4. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు : ... 23
   (అ) పంచాయతీరాజ్, ఐటి పురపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ 2016 సంవత్సరపు హైదరాబాదు మహానగర పాలక సంస్థ (సవరణ) ఆర్డినెన్స్ (2016 - ఆర్డినెన్స్ నెం.1) ప్రతి సమర్పణ.
   ఆ) రెవెన్యూ G.O.Ms.No. 50, 2014 తెలంగాణ న్యాయబద్ధ నష్టపరిహారం మరియు భూసేకరణ, పునరావాసం మరియు పునఃపరిష్కారం పారదర్శకత హక్కు నిబంధనల (చట్టం నెం. 30/2013) ప్రతి సమర్పణ.
   ఇ) 2013-14 సంవత్సరాలకు గాను తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ, 13 మరియు 14 వార్షిక నివేదికల 1956 కంపెనీల చట్టంలోని సెక్షన్-617,619-ఎ, 619-బి (కంపెనీల చట్టం సెక్షన్ 395) ప్రతి సమర్పణ.
   ఈ) నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ 75, 76వ వార్షిక నివేదిక (సెక్షన్619.ఎ) ప్రతి సమర్పణ.
5. సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు : ... 23
   (అ) మార్చి 11, 2016న జరిగిన బి.ఏ.సి ప్రతి సమర్పణ.
6. గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ... 24
7. సభా కార్యక్రమం ప్రకటన ... 59

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము – మొదటి రోజు)

## శనివారం, మార్చి 12, 2016

(సభ ఉ. 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: అందరికి నమస్కారం. నూతనంగా ఎన్నికైనటువంటి సభ్యులకు మరియు మిత్రులందరికి స్వాగతం తెలియజేస్తూ, సభలోని వారందరికీ స్థానాలు కేటాయించబడ్డాయి. వారి వారి స్థానాల్లో ఆశీనులై సభను సజావుగా నడుపుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

### I. ప్రశ్నోత్తరాలు

### ఎస్సీ, ఎస్టీ, బి.సి., మరియు అల్పసంఖ్యాక వర్గాలకు స్వయం ఉపాధి పథకం

ప్రశ్న నెం.1018 (01)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల కోసం ఉద్దేశించిన స్వయం ఉపాధి పథకం పరిధిని పొడిగించిన విషయం వాస్తవమేనా? అయితే, ఈ పథకం క్రింద జిల్లా వారీగా లబ్ధి పొందిన వ్యక్తుల సంఖ్య ఎంత?

ఆ) ఈ పథకం క్రింద ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రొట్టెల తయారీ మొదలైన వాటిని, నైపుణ్య, పాక్షిక నైపుణ్యం లేని విభాగాల క్రింద చేర్చే ప్రతిపాదన ఏదైనా ఉందా?

షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి. జగదీశ్ రెడ్డి):– అ) షెడ్యూల్డు కులాలకు సంబంధించి :

అవునండీ. 30.09.2015 తేదీ గల షెడ్యూల్డు కులాల అభివృద్ధి (ఎస్‌సిపి) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.20 ద్వారా ప్రభుత్వం, 2015–16 ఎస్‌సి కార్యాచరణ ప్రణాళికను ఆమోదించింది. అమలు పురోగతిలో ఉంది. ఇప్పటివరకు 34,663 మంజూరులకు గాను, రూ.236.88 కోట్ల సబ్సిడీతో 10.03.2016 వరకు 23,762 మంది ఎస్‌సి లబ్ధిదారులకు మంజూరులను ఇవ్వడమయింది. జిల్లా వారీ స్థితిని సభాసమక్షంలో ఉంచడమయింది.

<u>గిరిజన సంక్షేమానికి సంబంధించి</u>

అవునండీ.

పథకాన్ని (3) ఐటిడిఏ జిల్లాలలో అమలు చేయడమవుతున్నది.

అంటే :

భద్రాచలం, ఖమ్మం జిల్లా – 2011

ఏటూరు నాగారం, వరంగల్ జిల్లా – 1584

ఉట్నూరు, ఆదిలాబాదు జిల్లా – 1160

మొత్తం – 3711

<u>బిసి సంక్షేమానికి సంబంధించి :</u>

అవునండీ. తెలంగాణ రాష్ట్రం వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆర్థిక సహాయ పథకాలను అంటే గ్రామీణ ప్రాంతాలలో మార్జిన్ మనీ, పట్టణ ప్రాంతాలలో అభ్యుదయ యోజనను అమలు చేస్తున్నది. సబ్సిడీ రేట్లు రూ.1.00 లక్ష వరకు 80 శాతం, 2.00 లక్షల వరకు 70 శాతం, రూ.10.00 లక్షల వరకు 60 శాతం లేదా 5.00 లక్షలు ఈ రెండింటిలో ఏది తక్కువైతే అది. ఆన్‌లైన్‌లో చిన్న సమస్య రావడం వల్ల లబ్ధిదారుల సంఖ్యకి సంబంధించిన పూర్తి సమాచారం అందలేదు. అది కూడా త్వరలో తెలియజేస్తాం.

ఆ) <u>షెడ్యూల్డు కులాలకు సంబంధించి :</u>

అవునండీ. 2015–16 ఎస్‌సి కార్యాచరణ ప్రణాళిక క్రింద బ్యాంకుకు అనుసంధానించిన ఆర్థిక మద్దతు పథకాలలో వారిని చేర్చడమయింది.

ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలకు సంబంధించి ఫుడ్ కోర్టులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రొట్టెల తయారీ మొదలైన వాటికి సంబంధించిన దాంట్లో అవి కూడా చేర్చబడి ఉన్నాయి. వారి వారి అభిష్టానికి సంబంధించి వ్యక్తిగత లబ్ధిదారులు అవి ఏర్పాటు చేసుకోవడానికి కూడా అవకాశమిచ్చాం. దాంట్లో బేకరీకి, ఇతర రెండు, మూడు అంశాలకు సంబంధించి, ఎక్కడైన కొంత వరకు నైపుణ్యం ఇచ్చే అవసరం ఉందనుకుంటే, మేము ఆయా కార్పోరేషన్ల ద్వారా వారికి స్కిల్ ట్రైనింగ్ కూడా ఇచ్చి, ఆ పథకం ఏర్పాటు చేసుకోవడానికి అవకాశాన్ని కల్పించడం జరిగింది.

<u>గిరిజన సంక్షేమానికి సంబంధించి :</u>

అవునండీ.

<u>బిసి సంక్షేమానికి సంబంధించి :</u>

అవునండీ. నైపుణ్యం, నైపుణ్యత లేని విభాగాలతో పాటు వ్యక్తుల అభిరుచి ఆధారంగా బిసి కార్పోరేషన్ ఆర్థిక సహాయాన్ని సమకూరుస్తున్నది.

<u>మైనారిటీ సంక్షేమానికి సంబంధించి :</u>

అవునండీ. వారి అనుభవం. నైపుణ్యత ప్రకారం లబ్ధిదారుడు ఏదేని పథకాన్ని ఎన్నుకోవచ్చును.

<u>సవివరమైన జిల్లావారి, శాఖా వారి లబ్ధిదారుల వివరాలను ఈ క్రింది పట్టికలో చూపడమయింది.</u>

| వరుస సంఖ్య | జిల్లా పేరు | శాఖ పేరు | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | బిసి సంక్షేమ | | |
| | | ఎస్సి అభివృద్ధి శాఖ | గిరిజన శాఖ (**) | గ్రామీణ ప్రాంత మార్జిన్ మనీ | అభ్యుదయ యోజన పట్టణ ప్రాంతాలు | మైనార్టీల సంక్షేమం (*) |
| 1. | ఆదిలాబాదు | 1986 | 0 | 47 | 20 | 4748 |
| 2. | హైదరాబాదు | 534 | 46 | 0 | 40 | 73837 |
| 3. | కరీంనగర్ | 3156 | 136 | 85 | 23 | 5953 |
| 4. | ఖమ్మం | 2461 | 0 | 36 | 20 | 5900 |
| 5. | మహబూబ్‌నగర్ | 3705 | 0 | 85 | 20 | 7596 |
| 6. | మెదక్ | 2965 | 130 | 59 | 20 | 5491 |
| 7. | నల్లగొండ | 2820 | 5 | 71 | 20 | 4030 |
| 8. | నిజామాబాదు | 472 | 65 | 47 | 20 | 7235 |
| 9. | రంగారెడ్డి | 2787 | 120 | 70 | 29 | 14860 |
| 10. | వరంగల్లు | 2876 | 0 | 70 | 23 | 5765 |
| | మొత్తం | 23762 | 502 | 571 | 234 | 1,35,415 |

(**) జిల్లా స్థాయిలో మంజూర్లు పురోగతిలో వున్నాయి. 2016, మార్చి ఆఖరు నాటికి పూర్తి చేయడమవుతుంది.

(*)

1. ఆన్‌లైన్ రిజిస్ట్రేషను పురోగతిలో వుంది. రిజిస్ట్రేషను ఆఖరు తేది 15-3-2016.
2. 14-1-2016 తేదీన 80 శాతం, 70 శాతం, 60 శాతంగా సబ్సిడీ పెంపుదల కోసం సవరించిన మార్గదర్శకాలను జారీ చేయడమయింది.
3. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలో 2015-16 సంవత్సరానికి ఆటో రిక్షా పథకం క్రింద సాధించిన విజయంలో రూ.5.70 కోట్ల మొత్తంతో 783 లబ్ధిదారులు ఉన్నారు.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం-మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్): అధ్యక్షా, వారి సమాధానంలో సవివరంగా తెలియజేయడమైంది. అయినా గానీ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల జీవితాలలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ఉదాహరణకు చూసినట్లయితే జిరాక్స్ సెంటర్లకు మంచి ప్రాముఖ్యత ఉంది. అలాగే గ్రామాలలో బ్యూటీపార్లర్‌లకు కూడా మంచి డిమాండ్ ఉన్నది. అటువంటి వాటికోసం బ్యాంకులకు తగు ఆదేశాలు ఇచ్చినట్లయితే, గ్రామీణ ప్రజలకు తగు ప్రోత్సాహం ఇచ్చినవారమవుతాం. మంత్రిగారు ఇదివరకే ఇచ్చారు కాబట్టి, వారి అభిష్టానికి అనుగుణంగా ఆదేశాలు జారీ చేశామని చెప్పడం జరిగింది. సుమారుగా రూ.10లక్షల వరకు రుణాలు పొందే అవకాశమున్నది. స్కిల్డ్ గానీ, సెమి స్కిల్డ్ గానీ, అన్ స్కిల్డ్ గానీ..... వీళ్లకి రుణాలు ఇచ్చే విషయంలో సులభంగా రుణాలు పొందగలుగుతామనేటువంటి నమ్మకాన్ని ప్రభుత్వం కలిగిస్తుందా? కాబట్టి దానిమీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో మంత్రి గారు వివరించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. రంగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు మరియు బలహీన వర్గాలకు ఈ సంవత్సర కాలంలో ఎంత మందికి ఇచ్చారు? కొంతమందికి అసలే ఇళ్లు లేవు, ఇళ్లు లేని వారికి సెక్యూరిటీ ఎలా ఉంటుంది, ఈ మధ్య కాలంలో చదువుకున్న పిల్లలు బాగా ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పిల్లలకు సెక్యూరిటీ లేకుండా, మనం మార్జిన్ మనీ కట్టి ఇచ్చే విధానం కొనసాగుతుందా? ఇస్తే 2015 సంవత్సరంలో ఏ, ఏ ప్రాంతాల్లో ఎంత మందికి ఇచ్చారు? ఈ సంవత్సరంలో ఎంత మందికి ఇవ్వాలనీ ఆలోచన చేస్తున్నారు?

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు - హైదరాబాద్): అధ్యక్షా, ముందుగా మంత్రిగారిని అభినందిస్తున్నాను. వారు ఎస్సీ శాఖ బాధ్యతలు తీసుకున్న తర్వాత, అనేక మంచి ఫలితాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా స్వయం ఉపాధి విషయంలో చూస్తే, గతంలో NSCFDC (National Scheduled Caste Finance Development Corporation) అనే సంస్థ నుండి విరాళాలు వచ్చేవి. గత ప్రభుత్వం ఉన్నప్పుడు నేరుగా అక్కడి నుండి లోన్ వచ్చేది. మనకు బ్యాంకు ద్వారా కాకుండా నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం వచ్చేది. ఎందుకో గానీ, ఆ పద్ధతిని మన ప్రభుత్వం కాకుండా ఇంతకు ముందున్న ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది. ఈ రోజుకి కూడా చుట్టు ప్రక్కల ఉన్న రాష్ట్రాలు కూడా ఆ పద్ధతిని అనుసరిస్తున్నారు. ఆ పద్ధతిని అనుసరించడానికి మన ప్రభుత్వానికేమైన ఆలోచన

ఉన్నదా? తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఆ పద్ధతిని కనుక మనం అనుసరిస్తే నేరుగా లబ్ధిదారునికి లాభం చేకూరుతుంది. ఎందుకంటే, బ్యాంకుల చుట్టు తిరగకుండా వారు లబ్ధి పొందుతారని నేను భావిస్తున్నాను.

JANAB SYED AMINUL HASAN JAFRI (LOCAL BODIES, HYDERABAD):

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب، کل یہ جو online applications ایس سیز، ایس ٹیز اور بی سیز کے subsidy loans کے لئے اور آپ لوگ جو online applications کے لئے کہہ رہے ہیں اور جو statistics بتائے ہیں، اس کے لئے اقلیتوں کے 1,35,000 درخواستیں already receive ہوئے ہیں۔ کل رات website یہ بتا رہا تھا کہ 1,41,000 ہوتا ہے جو Christian Finance Corporation اور Minorities Finance Corporation دونوں ہوتا ہے۔ اس میں جو subsidy amount کی ضرورت ہے، subsidy amount is alone Rs.2500 crores اور اس سال کے بجٹ میں جو allocation کیا گیا تھا وہ 95 crores تک رہا ہے صاحب جو undivided State جب سے تھا، جو united A.P.State تھا، تب سے یہ problem آ رہا ہے۔ اسی سال میں آپ کا disbursement نہیں ہو رہا ہے۔ اور جو applications sanction نہیں ہو رہے ہیں اور جو disbursement نہیں ہو رہا ہے، یہ backlog چلتے آ رہا ہے، carry forward ہو رہا ہے، 2013-14 کا 2014-15 میں دے رہے ہیں۔ اب 2015-16 کے لئے applications مانگ رہے ہیں، 14.03.2016 اس کی last date ہے، اور آپ ان applications پر انکوائری کریں گے، اس کے بعد یہ approvement ہوگا یا disbursement ہوگا۔ Disbursement ہونے تک آدھا سال نکل جائے گا۔ آپ سے یہ گزارش ہے کہ جتنی انکوائری ہے، جتنا جلدی ہو سکے کریں، اور اس کے ساتھ ہی ساتھ disbursement کا کام First Quarter ہی میں کر دیجئے۔ اور دوسری چیز، جو 100 crores allocation کے اندر ہے، آپ کو requirement 2,500 crores ہے، اب کیا کرنا چاہ رہے ہیں اور فنڈس کیسے allocate کرنا چاہ رہے ہیں، وہ آپ ہم کو بتائیے۔ شکریہ۔

శ్రీ జి.జగదీశ్‌రెడ్డి: అధ్యక్షా, పాతూరి సుధాకర్ రెడ్డి గారు జిరాక్స్ మెషిన్స్, బ్యూటీ పార్లర్లు అమలుచేస్తే బాగుంటుందని అన్నారు. అవి ఇప్పటికే అమలుచేశామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మిగతా సభ్యులు అడిగినట్లుగా గతంలో నాబార్డ్ ఏదైతే 100 పథకాలు ఇవ్వడం జరిగిందో, వాటితోపాటు అదనంగా, ఇంకా మన సమాజంలో ఉండే అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని, సభ్యులతో సూచనలు చేసి నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు మొదటి నుంచి చెబుతున్న మాట మనకందరికి తెలుసు.

"మన రాష్ట్రంలో 85 శాతానికి పైగా ఉన్న దళితులు, గిరిజనులు, మైనారిటీలు, బడుగు బలహీన వర్గాల ప్రజలెవరైతే ఉన్నారో, వారి ముఖంలో చిరునవ్వు చూసిన నాడే నేను సంతోషపడుతాను, తెలంగాణ తెచ్చినందుకు ఆ రోజే గర్వ పడుతా" అని వారు చెప్పడం జరిగింది. ఆ మాట ప్రకారం ముఖ్యమంత్రిగారు స్వయంగా ఈ పథకాల విషయంలో పరిశీలన చేసి గతంలో ఇచ్చిన పథకాలు రూ.10,000/- నుండి రూ.75,000/- వరకే ఎక్కువ సబ్సిడీ ఉండేది. పైగా దాంట్లో పావర్టీ లైన్‌కి సంబంధించి గతంలో ఉన్న ఆదాయ పరిమితి ఏదైతే ఉందో, దానిని ఈ సంవత్సరం గ్రామీణ ప్రాంతాలలో రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాలలో రూ.2లక్షలు పెంచడం జరిగింది.

ప్రత్యేకించి వీటన్నింటిపైన ఒక సమగ్రమైన విచారణ చేసి, ఇందులో ఉన్న ఇబ్బందులను తొలగించి, ఎవరైతే లబ్ధిదారులకు సహాయం చేయాలనుకుంటున్నామో, వారిని పావర్టీలైన్ నుంచి పైకి తీసుకొచ్చి, ఆ పథకం వారి జీవనోపాధికి ఉపయోగపడే విధంగా, ఉప ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఐదుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ముఖ్యమంత్రి గారు నియామకం చేయడం జరిగింది. వారు అన్ని పథకాలను పరిశీలన చేసి, ప్రస్తుతం ఉన్నటువంటి పథకాలు ఎంత వరకు ఉపయోగపడుతున్నాయి, సబ్సిడీ ఎంత మేరకు ఉంది, బ్యాంకుల నుండి వస్తున్న సమస్యలేంటని వీటిన్నింటిని కూలంకుషంగా అధ్యయనం చేసి, ఒక రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. దానిని బేస్ చేసుకొని, ప్రభుత్వం ఒక జీఓ ఇచ్చింది. దాని ప్రకారం ఇప్పుడున్న సబ్సిడీని వివిధ పథకాలలో 50 శాతం నుండి 80 శాతానికి పెంచడం జరిగింది.

వివిధ పథకాలకు లక్ష వరకు 80 శాతం, రూ.2 లక్షల వరకు 70 శాతం, ఆ తర్వాత రూ.10లక్షల వరకు 60 శాతం సబ్సిడీ లేదా రూ.5 లక్షల వరకు పరిమితి విధిస్తూ, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఇచ్చిన నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు అడిగినట్లుగా, గతంలో మనకిచ్చే సబ్సిడి ఒక సంవత్సరంలో రూ.75కోట్లు ఉంటే కొన్ని లక్షల మంది లబ్ధిదారులుండేవారు. దానివల్ల ఏదో ఫలహారం పంచిపెట్టిన పద్ధతుల్లో తప్ప, నిజంగా ఒక లబ్ధిదారునికి ఉపయోగపడి, వారి జీవితంలో వెలుగు నింపి, దారిద్ర్యరేఖ నుండి పైకొచ్చే పథకాలు గతంలో చాలా తక్కువగా ఉండేవి. ఆ ఇబ్బందుల నుంచి బయట పడి, ప్రభుత్వం ఎవరికైతే సహాయం చేస్తుందో, వారి జీవితంలో వెలుగు రావాలని, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకొని రూ.10లక్షల వరకు లోన్ తీసుకునే విధంగా అవకాశమిచ్చి, రూ.5 లక్షల వరకు సబ్సిడీ పెంచడం జరిగింది.

అలాగే గతంలో సబ్సిడీ తక్కువగా ఉన్నప్పుడు బ్యాంకులు ముందుకు రాలేదు. ఎందుకంటే, ఉచితంగా సేవ చేస్తున్నాం, మాకేమి ఉపయోగం లేదు, ఇచ్చిన వాటిలో రుణాలు రికవరీ కావడం లేదన్న భయంతో వారు ముందుకు రాలేదు. కానీ, ఇప్పుడు మన ప్రభుత్వం 80శాతం వరకు సబ్సిడీ పెంచిన తర్వాత బ్యాంకులు కూడా ముందుకొస్తున్నాయి. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిల్లో కూడా బ్యాంకర్స్ కమిటీకి సంబంధించి ప్రతి రోజు చర్చలు జరుగుతున్నాయి. మన జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించి, ఎక్కడా కూడా చిన్న సమస్య రాకుండా చూడటం జరిగింది. నాకు తెలిసి బ్యాంకుకు సంబంధించిన సమస్యల గురించి ఇప్పటివరకు ఫిర్యాదులు రాలేదు. ఒకవేళ ఎక్కడైనా ఒకటి, రెండు సమస్యలు గౌరవ సభ్యుల దృష్టికి వచ్చిన కూడా, వాటి గురించి తగిన చర్యలు తీసుకుంటాం.

కొంత వరకు గౌరవ సభ్యులు జాఫ్రీ గారు చెప్పినట్లుగా ఈ సంవత్సరం గౌరవ ఉప ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో సమావేశం ఏర్పాటు చేసి, అన్నిటి మీద చర్చ చేసి, వారు మనకు ఆదేశాలిచ్చి, ఇవన్నీ కూడా ఒక మంచి పద్ధతిలో తీసుకురావాలని అనుకున్నాం కానీ, కొంచెం ఆలస్యమైంది. మొన్ననే నోడల్ ఏజెన్సీగా మేము సమావేశం పెట్టి, నిర్ణయం తీసుకోవడం జరిగింది. వచ్చే సంవత్సరం నుండి ఎట్టి పరిస్థితుల్లో ఈ అన్ని పథకాలు కూడా అక్టోబర్, నవంబర్ లోపు అన్ని దరఖాస్తులు తీసుకొని, పూర్తి చేసే ఉద్దేశ్యంతో, మేము నిర్ణయం తీసుకున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో జరిగినటువంటి నిర్ణయాలకనుగుణంగా తేదీః 14.01.2016 నాడు దీనికి సంబంధించినటువంటి మార్గదర్శక సూత్రాలు జారీ చేసినట్లుగా వారే ప్రకటించారు. ఎందుకంటే రోజూ మా ముఖ్యమంత్రిగారు ఒకటే చెబుతారు. ఇవాళ దళితులు, గిరిజనులు, మైనారిటీల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా మా పథకాలున్నాయి. వాటికనుగుణంగా చైతన్యపర్చాల్సిన బాధ్యత మనకుంటుందని చెబుతుంటారు. కాబట్టి, మంత్రిగారిని కోరేదేమిటంటే, మార్గదర్శక సూత్రాలేవైతే ఉన్నాయో, వాటిని మాకు ఇచ్చినట్లయితే, మా ప్రాంతాలలో ఉన్నటువంటి దళితులు, గిరిజనులు, మైనారిటీలు బ్యాంకు నుండి తప్పకుండా లోన్ పొందే విధంగా, వారికి తగిన ప్రోత్సాహమిచ్చేటట్లు చర్యలు తీసుకుంటాం. కాబట్టి ప్రతి ఒక్క సభ్యునికి తెలియజేసే విధంగా మార్గదర్శక సూత్రాలను మాకు అందజేయవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ (శాసన సభ నియోజక వర్గం): అధ్యక్షా, మొదటి రోజే సంక్షేమ రంగం మీద ప్రశ్నను అంగీకరించినందుకు మీకు ధన్యవాదాలు. ఎందుకంటే, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఇందాక మంత్రిగారు సమాధానమిచ్చారు. ఈ ప్రభుత్వం సబ్సిడీ పెంచింది కాబట్టి, బ్యాంకుకు సంబంధించిన ఎలాంటి సమస్యల గురించి ఇప్పటివరకు ఫిర్యాదులు రాలేదన్నారు. 2015-16 సంవత్సరాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల కార్పోరేషన్లకు మీరు అమౌంటెంత కేటాయించారు? ఆ అమౌంట్ పూర్తిగా విడుదల చేశారా? బ్యాంకు నుండి లోన్ తీసుకునే విధంగా జిల్లా స్థాయిలో ఎంత మందికి ఇచ్చారో, అది పూర్తయిందా? ఎందుకంటే, నాకున్న సమాచారం ప్రకారం మీరు 50 నుండి 55 శాతం కంటే ఎక్కువ నిధులు విడుదల చేయలేదు.

అధికారుల నిర్లక్ష్యమో లేకుంటే బ్యాంకులు సహకరించ లేకపోవడమో కావొచ్చు. ఇంతకుముందు జాఫ్రీగారు అడిగినట్లు, మీరు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోమని చెప్పారు. ఉదాహరణకు సంక్షేమ రంగంలో మైనారిటీ విద్యార్థులకు 8,000 వరకు లబ్ధి పొందుటకు ఇచ్చారు. కాని దరఖాస్తులు మాత్రం 1.40 లక్షలు వచ్చాయి. సబ్సిడీ దరఖాస్తులు చూస్తే, దాదాపు రూ.2,000కోట్లు సబ్సిడీ ఆ యూనిట్స్‌కు అవసరముంది. కాని మీరు బడ్జెట్‌లో రూ.95కోట్లు పెట్టారు. విడుదలైన అమౌంట్ కేవలం 50 శాతం మాత్రమే ఉంది. దీని మీద మీరు స్పష్టమైన సమధానమిస్తే బాగుంటుంది.

SRI SYED ALTAF HYDER RAZVI (ASSEMBLY CONSTITUENCY): Chairman Sir, I would like to add one more thing. Obviously, like my colleague has pointed out, this scheme is over-subscribed since 1,41,000 applications have already been received. My question to the Hon'ble Minister is, what would be the selection criteria for those people who have applied i.e. 1,41,000 applicants, out of which, last year's budget which was Rs.95 Crores and that was also not fully utilized for this scheme and that, only half of it was utilized. But, now this year, it is over-subscribed in such a way that deciding on the applications will be a very difficult part. I would like to know as to how the decision will be taken on the applications received, as to who will be the beneficiaries of the scheme.

Secondly, while applying physically, there are lot of complaints we are getting at M.R.O. level, where the income certificates are being issued. That needs to be checked. If the Revenue Minister was here, I would have pointed out. But, at M.R.O., there are so many complaints stating that people, middlemen are taking lot of money to get the income certificates issued to those applications. So, these

two areas, specially as to how the applications would be decided as to who would be the beneficiaries, I would like to know.

10.20 ఉ. శ్రీ జి.జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కొత్త పథకాల గురించి ప్రజలకు తెలియడం లేదని గౌరవసభ్యులు చెప్పారు. అయితే దరఖాస్తులు చాలా ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వానికి అందుతుండడం వల్ల, ప్రజల్లో అవేర్‌నెస్ వచ్చినట్లు మనకు అర్థమవుతుంది. గౌరవసభ్యులు కోరితే, జి.ఓ.తో పాటు దానికి సంబంధించిన గైడ్‌లైన్స్ కూడా అందచేస్తాము. అదే విధంగా ప్రభుత్వం టార్గెట్ నిర్ణయించుకుని పనిచేస్తుంది. ప్రభుత్వ లక్ష్యాలు, ఏఏ స్కీములుకు ఎంత బడ్జెట్‌ను కేటాయించాలి అనే విషయాలను ముందుగానే నిర్ణయించుకుని, దాని ప్రకారం కార్యాచరణ చేపడుతుందిగాని, వచ్చిన దరఖాస్తులన్నిటికీ డబ్బు మంజూరు చేయడానికి ప్రభుత్వం దగ్గర బడ్జెట్ ఉండదని గౌరవ సభ్యులకు తెలియనిది కాదు. ఉదాహరణకు చెప్పాలంటే వెయ్యి ఉద్యోగాలు ఖాళీ ఉంటే, అప్లికేషన్లు లక్షదాకా వస్తాయి. అదే విధంగా ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చాలా ఎక్కువగా వచ్చినప్పటికీ, నిర్దేశించిన టార్గెట్‌ను పూర్తిచేయడం జరుగుతుంది. అందులో ఎలాంటి సందేహం అవసరం లేదు. ఈ సంవత్సరానికి సంబంధించి కూడా ఇప్పటికే మనం అనుకున్న సంఖ్యలో అప్లికేషన్లు వచ్చాయి. వాటి పరిశీలన జరుగుతున్నది. మార్చి చివరినాటికి అనుకున్న లక్ష్యాన్ని పూర్తిచేయడం జరుగుతుందని ఈ సందర్భంగా సభకు మనవి చేస్తున్నాను.

గతంలో మంజూరు చేసిన దరఖాస్తులను పరిశీలించినట్లయితే, 2004-2009 అంటే ఐదు సంవత్సరాలకు ఆ నాటి ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ రూ.300 కోట్లు, తరువాత 2009-2014 కాలంలో రూ. 500 కోట్లు సబ్సిడీగా ఇవ్వడం జరిగింది. కాని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే రూ. 800 కోట్లు సబ్సిడీగా ఇవ్వడం జరిగిందని తెలుపడానికి నేను చాలా గర్వపడుతున్నాను అధ్యక్షా. గత పది సంవత్సరాల కాలంలో ఎంత సబ్సిడీ ఇచ్చారో, ఈ ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాలలో అంత మొత్తాన్ని వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా సబ్సిడీగా లబ్దిదారులకు అందచేయడం జరిగిందని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను. ఈ రెండు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం మైనారిటీల కొరకు, ఎస్సీ/ఎస్టీ వర్గాల సంక్షేమం కొరకు ఎక్కువ మొత్తంలో బడ్జెటును కేటాయించిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు. వారి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ విషయంలో ఏ విధమైన రాజీకి తావుండదు. గౌరవ ముఖ్యమంత్రిగారికి ఇది చాలా ఇష్టమైన సబ్జెక్టని మీ అందరికీ తెలుసు. అనుకున్న టార్గెట్లు పూర్తిచేయడం జరుగుతుంది. 2014-15వ సంవత్సరానికి సంబంధించి 90% టార్గెట్లు పూర్తయినాయి. బ్యాంకర్స్ విషయంలో స్వల్ప సమస్యలు వచ్చినప్పటికీ వాటిని పరిష్కరించడం జరిగింది. ఈ సంవత్సరం ఎట్టి పరిస్థితుల్లో కూడా అనుకున్న టార్గెట్‌ను పూర్తిచేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు బడ్జెట్ కేటాయించిన దానిలో ఖర్చు కాకుండా మిగిలిపోయిన మొత్తాన్ని క్యారీఫార్వర్డ్ చేస్తామని చెప్పారు. గత సంవత్సరం ఆ విధంగా జరగలేదు. ఇప్పుడు కూడా మంత్రిగారు ఎస్.సి. ఎస్.టి. మైనారిటీ సంక్షేమం కొరకు మేము ఇంత బడ్జెట్, అంత బడ్జెటు కేటాయించామని చాలా గొప్పగా చెప్పారు. ఖర్చు కాకుండా మిగిలిపోయిన డబ్బుని వచ్చే బడ్జెట్‌కి క్యారీఫార్వర్డ్ చేస్తున్నారా, లేదా స్పష్టంగా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్: ప్రశ్న నెం.1268 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైనది.

(అంతరాయం)

ఛైర్మన్: ఎస్సీ/ఎస్టీ, బి.సి. సంక్షేమం గురించి చర్చ తరువాత ఉంటుంది. ఇది కేవలం ప్రశ్నోత్తరాల సమయం మాత్రమే. లఘు చర్చలో ఈ అంశం గురించి చర్చిద్దాం. దయచేసి సహకరించండి.

## రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా తయారుచేయుట

ప్రశ్న నెం.1250(3)

సర్వశ్రీ వి. భూపాల్‌రెడ్డి, ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, నారదాసు లక్ష్మణ్ రావు, ఎం.ఎల్.సి.లు.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికల వివరాలేమిటి ;

ఇ) రైతులలో విత్తన ఉత్పత్తిపై అవగాహనను పెంపొందించడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలేమిటి ?

గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి): అ) అవునండీ.

ఆ) 1) గుర్తించిన గ్రామాలలో వివిధ పంటల నూతన రకాల ధృవీకరించిన విత్తనాలను అభివృద్ధి చేసి, సరఫరా చేయాలని యోచించడమయింది.

2) బ్రీడర్ విత్తనం, మూల విత్తనం, ధృవీకరించిన విత్తన ఉత్పత్తి వంటి విత్తన ఉత్పత్తి శ్రేణిని పటిష్టపరచడం.

3) విత్తన నిల్వ గోదాములు, విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు, విత్తన పరీక్ష సౌకర్యాలు వంటి ప్రస్తుతమున్న మౌళిక సదుపాయాలను పటిష్టపరచడం.

4) మధ్యవర్తులను నివారిస్తూ, విత్తన సాగుదారుల ద్వారా మాత్రమే విత్తనాలను ఉత్పత్తి చేయాలని యోచించడమువుతున్నది.

5) సాంకేతికతలను త్వరితగతిన అనుసరించడం, విత్తన శ్రేణిని పటిష్టపరచడం కోసం విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ, ఇతర సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీలను సమన్వయించాలి.

6) 2016-17 సంవత్సరానికి ధృవీకరించిన వివిధ పంటల రకాల విత్తనాన్ని ఎనిమిది లక్షల క్వింటాళ్లు ఉత్పత్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ యోచిస్తున్నది. ప్రస్తుత సంవత్సరం కన్నా ఇది రెండు రెట్లు అధికం.

7) విత్తన ధృవీకరణ సిబ్బందిని పెంచడం ద్వారా తెలంగాణ విత్తన ధృవీకరణ ఏజెన్సీని పటిష్టపరచడమయింది.

ఇ) నాణ్యమైన విత్తన ఉత్పత్తి పై విత్తన గ్రామ కార్యక్రమం క్రింద విత్తన సాగుదారులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం.

శ్రీ వి. భూపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు - మెదక్) : అధ్యక్షా, కొత్తగా ఏవైనా గోడౌన్లు నిర్మించారా అని ప్రశ్న అడిగాను. కొత్తగా ఏవీ నిర్మించలేదని మాకు సమాచారం ఉంది. మరొక విషయం ఏమిటంటే కొత్తగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి చదువు పూర్తిచేసుకుని వచ్చిన విద్యార్థులకు కొంత ఆర్థిక సహాయం చేసి, విత్తన అభివృద్ధి విషయంలో ప్రభుత్వం కొంత చొరవ చూపితే మంచి ఫలితాలు ఉంటాయి. తెలంగాణ ప్రాంతంలో ఎప్పటి నుండో రెండు,మూడు కంపెనీలు మాత్రమే విత్తన సరఫరా చేస్తున్నాయి. దయచేసి వ్యవసాయ గ్రాడ్యుయేట్స్‌ని ప్రోత్సహించి, విత్తన అభివృద్ధిలో వారిని భాగస్వాములుగా చెయ్యండి. పాత వారిని ప్రోత్సహించవద్దని నా మనవి.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం మంచి విత్తనాలను రైతులకు అందించాలని కృత నిశ్చయంతో ఉంది. మంత్రిగారి సమాధానంలో ఆ విషయం మరొకసారి చెప్పినందుకు నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాలో విత్తనం తయారుచేస్తున్న సందర్భంలో ఆర్మూరుగాని, బాల్కొండ గాని, లేదా ఇతర ప్రాంతాలలో గాని ఎర్రజొన్న, పసుపు వంటి పంటల విత్తనాలు తయారుచేసుకుంటూ, ఇతర జిల్లాలకు కూడా సప్లై చేయడం జరుగుతున్నది. నేను మంత్రిగారిని కోరేది ఏమిటంటే యంత్రలక్ష్మిగాని, పాలీహౌస్ పథకం ఎస్.సి. ఎస్.టి. బి.సి.ల వారికి సబ్సిడీ ఇచ్చి, నూతన విధానంలో పంటలు పండించే విధంగా ప్రోత్సాహం అందిస్తున్నట్లే, విత్తనాల విషయంలో కూడా వారికి సబ్సిడీ ఇచ్చి, ఫౌండేషన్ సీడ్స్‌ను తయారుచేసే విధంగా ప్రోత్సహించాలి. దీనివలన దిగుబడి పెరగడానికి అవకాశముంది. ప్రభుత్వం ఈ విషయంలో ఏదైనా ఆలోచన చేస్తున్నదా ? అలాగే పసుపు విషయంలో ఆదిలాబాద్ జిల్లాలోని రైతులు ఇతర రాష్ట్రాలనుండి విత్తనం తీసుకువచ్చి, అధిక దిగుబడి సాధించినందుకు ప్రభుత్వం వారిని అభినందించడం కూడా జరిగింది. ఆ రకంగా పసుపు విత్తనాలు, ఎర్ర జొన్న విత్తనాలు గాని, ఇతర వరి విత్తనాలుగాని, వాటిని ఉత్పత్తి చేయడానికి నిజామాబాద్ జిల్లాలో ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయబడి ఉన్నాయి. అటువంటి కేంద్రాలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయడానికి, సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకునే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజక వర్గం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ స్టేట్‌గా డెవలప్ చేయడానికి వ్యవసాయ యూనివర్సిటీలో ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దానికి వ్యవసాయ శాఖ మంత్రిగారు కూడా హాజరైనారు. అయితే ఈ సీడ్ బౌల్‌లో రకరకాలైన విత్తనాలు తెలంగాణ ప్రాంతం నుండి తయారు చేయడానికి అనువైన వాతావరణం ఉందని శాస్త్రజ్ఞులు చెప్పడం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లాలో విత్తనాలు తయారుచేసే కంపెనీలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. అందువల్ల అక్కడ స్థానికులకు ఉపాధి కూడా దొరుకుతున్నది. విత్తనాల ధరను నిర్ణయించడానికి ఒక చట్టం తీసుకురావడం కూడా జరిగింది. ఈ విషయమై హైకోర్టులో ఒక కేసు కూడా పెండింగ్‌లో ఉంది. Seed Actలో చిన్నచిన్న మార్పులను చేయవలసిన అవసరం ఉందని హైకోర్టు సూచించడం జరిగింది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుందని నా యొక్క అభిప్రాయం. అలాగే ఎక్స్‌పోర్ట్ చేసే విత్తనాల వలన రాష్ట్రానికి ఎలాంటి లాభం వస్తున్నదో కూడా వివరంగా తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (శాసన సభ నియోజక వర్గం): అధ్యక్షా, గత సమావేశాల్లో కూడా ఈ విషయం గురించి చెప్పడం జరిగింది. విత్తన చట్టాన్ని తీసుకురావలసిన ఆవశ్యకత చాలా ఉంది. ఒక్క గద్వాల ప్రాంతంలోనే రైతాంగం రూ.150 కోట్ల మేరకు నష్టపోయారు. విత్తనాలు సప్లై చేసే కంపెనీల మీద ఎలాంటి నియంత్రణ లేదు. ఒక చట్టం తయారుచేసి, దాన్ని కఠినంగా అమలు చేయాలి. లేకపోతే అమాయకులైన రైతులు నష్టపోతూ ఉంటారు.

మా జిల్లాలో కూడా తల్లాడ వంటి ప్రాంతాలలో విత్తన వ్యాపారులు ఏజెంట్స్‌ను పెట్టుకుని, రైతులను మోసం చేస్తున్నారు. దోపిడీ చేస్తున్నారు. నకిలీ విత్తనాలను వారిమీద బలవంతంగా రుద్దుతున్నారు. కాబట్టి ఆ కంపెనీల మీద అజమాయిషీ చాలా అవసరం. దయచేసి ఆ దిశలో ఆలోచించండి. రైతుల ఆత్మహత్యల ఫ్యాక్టరీలలో అది కూడా ఒకటి కాబట్టి, ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోండి. విత్తన భాండాగారాన్ని చేయడం అనే అంశాన్ని మేము ఆహ్వానిస్తూనే, ఆ రకమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రాన్ని సీడ్ బౌల్‌గా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆ దిశగా అడుగులు వేయడం కూడా జరుగుతున్నది. మన రాష్ట్రంలో ఉన్న రైతులకు అవసరమైన విత్తనాలు ఇతర చోట్ల నుండి దిగుబడి చేసుకోవలసిన అవసరం లేకుండా, వాటిని మన రైతుల ద్వారానే ఉత్పత్తి చేయించి, మన రాష్ట్ర అవసరాలకు పోను, మనమే ఎగుమతి చేయగలిగే స్థాయికి రావాలన్నది ప్రభుత్వ టార్గెట్. అందులో భాగంగానే గత సంవత్సరంగాని, ఈ సంవత్సరం గాని రాష్ట్రంలో Seed Village Programme క్రింద 45,875 మంది రైతులకు 1835 యూనిట్లను తయారుచేయడం జరిగింది. ఒక యూనిట్‌కు పది హెక్టార్ల చొప్పున కేటాయించబడింది. ఆ విధంగా 18,350 హెక్టార్లలో, 50% సబ్సిడీ ఇవ్వడం జరిగింది. Pulses, Paddy, Maize వంటి విత్తనాలను అందజేయడం జరిగింది. మామూలుగా అయితే 33% సబ్సిడీ మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా Seed Village Programme క్రింద రైతులను ఎక్కువ విస్తీర్ణంలో ఉత్పత్తి చేయడం కొరకు 50% సబ్సిడీ ఇవ్వడం జరుగుతున్నది. దాని ప్రకారం 2015-16 ఖరీఫ్, రబీ కలుపుకుని రూ.6 కోట్ల విత్తనాన్ని పంపిణీ చేయడం జరిగింది. అన్ని రకాల విత్తనాలు కలుపుకుని 3,78,000 క్వింటాళ్ల విత్తనం ఉత్పత్తి చేయడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీ భూపాల్‌రెడ్డిగారు ఒక మంచి ప్రశ్న వేసారు. మీరు Seed Village Programe క్రింద ఈ పని చేస్తుంటే, సీడ్ ఉత్పత్తి చేసేది ఎవరు అని అడిగారు. అందుకొరకు Seeds Corporation, HACA, Markfed ఈ మూడు సంస్థల ద్వారా కూడా Seed production చేయడం జరుగుతుంది. రైతులకి foundation seed ఇచ్చి, breeder seed ఇచ్చి, మరల వారి దగ్గర నుండి buy-back agreement ద్వారా కొనుక్కోవడానికి, వారికి కావలసిన మౌలికసదుపాయాల కొరకు Seed chain Programme క్రింద వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.373 లక్షలు, Seed Development Corporationకు రూ. 619 లక్షలు, Oil Fedకు రూ. 226 లక్షలు, HACAకు రూ.150 లక్షలు, Seed Certification Agencyకి రూ.77 లక్షలు, అలాగే Seed Village Programme కొరకు రూ.730 లక్షలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న పది సీడ్ ఫామ్స్ ఉన్నాయి. వాటిని అనేక సంవత్సరాలుగా పట్టించుకోకపోవడం వల్ల ఆ ప్రాంతంలో తుమ్మ చెట్లు మొలిచాయి. అవి చాలా విలువైన భూములు. పది, పదిహేను సంవత్సరాలుగా అవి నిర్లక్ష్యానికి గురైనాయి. బోర్లు చెడిపోయినాయి. మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను ఎత్తుకుపోయారు. దాదాపు 570 హెక్టార్ల విస్తీర్ణంలో ఆ Seed Farms ఉన్నాయి. ఈ సంవత్సరం రూ.935 లక్షలు మంజూరు చేసి, ఆ Seed Farms లో విత్తనాలను ఉత్పత్తి చెయడానికి, మౌలిక సదుపాయాలను కల్పించడానికి మొత్తం రూ. 32 కోట్లను ఇవ్వడం జరిగింది. ఈ డబ్బుతో పది జిల్లాలలో, పద్నాలుగు చోట్ల 4,14,000 క్వింటాళ్ల విత్తనాన్ని నిల్వ చేసే సామర్థ్యం కల్పించడం జరిగింది. 2015-16 మరియు 2016-17 సంవత్సరాలలో అదనంగా 1,85,000 క్వింటాళ్ల విత్తనాన్ని నిలువ చేసే సామర్థ్యాన్ని కల్పించడానికి, రూ. 30 కోట్లతో గోడౌన్స్ నిర్మించబోతున్నాము.

**10.40 ఉ.** ఈ గోడౌన్స్‌తోబాటు ప్రస్తుతం వరకి 24 ప్రాసెసింగ్ యూనిట్లున్నాయి. ఇందులో సోయాబీన్‌కి సంబంధించి ఒకటుంది. ఈ సీడ్ ఛైన్ ప్రోగ్రాము క్రింద వరికి సంబంధించి వివిధ సంస్థల ద్వారా మరోకమూడు ప్రాసెసింగ్ యూనిట్లను వివిధ జిల్లాలలో ఏర్పాటు చేస్తున్నాం. గ్రౌండ్‌నట్‌కి రెండు చోట్ల, సోయాబీన్‌కి మూడు చోట్ల ఏర్పాటు చేస్తున్నాం. రైతులకు ఫౌండేషన్ సీడ్ ఇచ్చి బై బ్యాక్ పద్ధతిలో వాళ్లు తయారుచేసిన సీడ్‌ని ప్రభుత్వమే తీసుకుని, నిల్వ చేసి ప్రాసెస్ చేయడానికి ఈడబ్బుని ఉపయోగించుకుంటున్నాం. సీడ్ కార్పోరేషన్ ద్వారా ప్రోగ్రెస్ ఉంది. 2015–16లో సీడ్ కార్పోరేషన్ ద్వారా 3.55లక్షల క్వింటాళ్లను ప్రొక్యూర్ చేశాం. ఆయిల్‌ఫెడ్ కార్పోరేషన్ ద్వారా 8వేల క్వింటాళ్లు, హాకా ద్వారా 20వేల క్వింటాళ్ల సోయాబీన్, 5500 క్వింటాళ్ల గ్రౌండ్‌నట్ ప్రొక్యూర్ చేశాం. వచ్చే సంవత్సరానికి సీడ్ కార్పోరేషన్ ద్వారా 8లక్షల క్వింటాళ్లను ప్రొక్యూర్ చేయాలనే ప్రోగ్రామ్ పెట్టుకున్నాం. ఆ దిశలోనే ఈ గౌడోన్స్, ప్రాసెసింగ్ యూనిట్లు చేస్తున్నాం. రాష్ట్రంలో రైతాంగానికి అవసరమయ్యే సీడ్ మాత్రమే గాకుండా ఇతర రాష్ట్రాలకు, ఇతర ప్రాంతాలకు కూడా మన రైతుల ద్వారానే సీడ్ సరఫరా జరిగేలా సబ్సిడీ ఇచ్చి, ఎంకరేజ్ చేస్తూ, బై బ్యాక్ పద్ధతిలో కొంటూ ముందుకు వెళుతున్నాం.

మహబూబ్‌నగర్ జిల్లాలో అసలు వేరుశనగ పండించమని రైతులు చెప్పారు. ఈ సీడ్ ప్రొడక్షన్ చేయడం వల్ల మాకు ఎటువంటి లాభం లేదన్నారు. చివరికి బయటినుంచి కొనుగోలు చేయవలసిన

పరిస్థితి వచ్చింది. ఈ విషయంపై మాట్లాడడానికి నల్గొండ మరియు మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఒక నలభై మంది రైతులను, మా అధికారులను పిలిపించాను. అప్పుడు వాళ్లు చెప్పిందేమంటే – బ్రీడర్ సీడ్‌కి, ఫౌండేషన్ సీడ్‌కి సబ్సిడీ లేదని చెప్పారు. బ్రీడర్ సీడ్‌కి 50శాతం, ఫౌండేషన్ సీడ్‌కి 33శాతంసబ్సిడీ ఇస్తే ఆ రైతులు 1.37లక్షల క్వింటాళ్ల వేరుశనగ ఉత్పత్తి చేశారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే అవసరం లేకుండా సెల్ఫ్ ప్రొడక్షన్ చేశాం. సీడ్ విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా రైతులను ప్రోత్సహిస్తూ, సీడ్ విలేజ్ ప్రోగ్రాము క్రింద, సీడ్ చైన్ ప్రోగ్రాము క్రింద ఉత్పత్తి చేస్తూ, హాకా, సీడ్ కార్పోరేషన్ ద్వారా సర్టిఫైడ్ సీడ్ పొందుతూ అది తిరిగి రైతులకు ఇచ్చే విధంగా ఈకార్యక్రమం కొనసాగుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆశించిన విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ స్టేట్‌గా మార్చడం ఖాయం. ఇంతకు ముందు పెద్దలు సుధాకర్ రెడ్డిగారు ప్రస్తావించిన అంశం కేంద్ర చట్టం క్రింద వస్తుంది, మన పరిధిలోకి రాదు. అది పెండింగులో ఉంది, దాన్ని పర్యూ చేద్దాం. రామచంద్రరావు గారు కూడా ఆవిషయంపై మాట్లాడారు. అది సెంట్రల్ యాక్ట్ కాబట్టి మన పరిధిలో లేదనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: మన పరిధిలో లేదు కాబట్టి కంట్రోల్ చేయలేమని చెప్పడం కాదు కదా, రైతులను అలాగే వదలేస్తామా? ఆ కంపెనీ యాజమాన్యాల మీద క్రిమినల్ యాక్షన్ తీసుకోవాలి. రైతుల జీవితాలు పోతున్నాయి.

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి: విషయం నా దృష్టికి వస్తే రైతులను పిలిచి మీటింగు పెట్టాం. దీనిపై ఒక కమిటీ వేస్తే వాళ్లు రిపోర్టు ఇచ్చారు. ఏదైనా కంపెనీకి సంబంధించిన నకిలీ విత్తనాల మూలంగా ఏ రైతైనా నష్టపోయి ప్రభుత్వ సహాయం కోసం హైదరాబాదులో అడుగుపెడితే, ఆ విత్తన కంపెనీ లైసెన్స్ క్యాన్సిల్ చేస్తామని హెచ్చరించాం. నష్టపరిహారం ఇస్తే ఇవ్వండి, ఇవ్వకుండా ఇబ్బంది పెడితే, మళ్లీ ఆ రైతు సహాయం కోసం ఏ మంత్రి దగ్గరకో హైదరాబాదుకి వస్తే, సదరు కంపెనీ లైసెన్స్ క్యాన్సిల్ చేస్తామని విత్తన కంపెనీలను గట్టిగా హెచ్చరించడం జరిగింది.

## మెట్రో రైలు మార్గ విస్తరణ

ప్రశ్న నెం. 985(4)

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ :– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఔటర్ రింగ్ రోడ్డు జనావాసాలన్నింటికీ మెట్రో రైలు మార్గాన్ని విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు మెట్రో రైల్ లిమిటెడ్‌తో ఏదైనా అవగాహన ఒప్పందం కుదుర్చుకుందా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవ ముఖ్యమంత్రిగారి తరఫున పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ పరిపాలనా శాఖా మంత్రి (శ్రీ కె. తారక రామారావు):– అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు: అధ్యక్షా, ఇటీవల మంత్రిగారు మెట్టుగూడ నుంచి నాగోలు వరకు మెట్రో రైలులో ప్రయాణించి పరిస్థితిని పరిశీలించిన సందర్భంలో ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ఈ మెట్రో రైలు మార్గాలను ఎక్స్‌టెండ్ చేయడానికి మాప్రభుత్వం ఆలోచిస్తున్నది, ఇప్పుడున్న జనాభాకి అనుగుణంగా చేయాలనే ఆలోచన ఉన్నది, సెకండ్ ఫేజు టేకప్ చేస్తామని స్టేటుమెంటు ఇచ్చారు. ఆ దిశలో ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? మన జనాభా పెరిగింది కాబట్టి కేవలం 71, 72కిలోమీటర్ల ఈమెట్రో రైలు మార్గం సరిపోదు. జిహెచ్‌యంసి ఏరియా 670 కిలోమీటర్ల పైన ఉంది కాబట్టి మెట్రో రైలు ఎక్స్‌టెన్షన్ ప్రాసెస్ ప్రభుత్వ ఆలోచనలో ఉందా? అని అడుగుతున్నాను.

రెండోది – ప్రస్తుతం జరుగుతున్న మెట్రో రైలు పనులు డిలే అయ్యాయి. ఇంకా ఎన్ని రోజుల్లో ఈ మూడు కారిడార్లలో పనులు పూర్తవుతాయి? ట్రాఫిక్ సమస్యల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మెట్రో రైలు మార్గాల ఎక్స్‌టెన్షన్ గానీ, లేదా కొత్త లైన్లకు సంబంధించి ప్రభుత్వం హైదరాబాదు మెట్రో రైలు లిమిటెడ్ వారితో ఏదైనా అవగాహన ఒప్పందం చేసుకునే ఆలోచన ఉందా?

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, మెట్రో రైలు పనుల్లో జాప్యం జరుగుతోందని గౌరవ సభ్యులు ప్రభాకర్ రావు గారు అన్నారు. అది వాస్తవం కాదు, సత్యదూరం. ఈ ప్రాజెక్టు విషయంలో అనుకున్న ప్రకారంగా ప్రగతి సాధిస్తున్నాం. అనుకున్న షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టు పూర్తవుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

వారు ప్రస్తావించిన రెండో దశ గురించి – గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో జరిగిన మెట్రో రైలు పనుల సమీక్షలో వారు ఒక సూచన చేశారు మాకు. ప్రస్తుతం ఉన్న 72కిలోమీటర్ల మార్గాన్ని సకాలంలో పూర్తి చేయండి. హైదరాబాదుని భవిష్యత్తులో ఒక విశ్వనగరంగా విస్తరించబోతున్నపుడు, హైదరాబాదు భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా ప్రణాళికలు, కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ఐదు మార్గాలను గుర్తించడం జరిగింది. దాన్ని ప్రస్తుతం లీ అసోసియేట్స్ అనే సంస్థ Comprehensive Transportation Study లో భాగంగా

అధ్యయనం చేస్తోంది. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు 13కిలోమీటర్లు, యల్‌బి నగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7కిలోమీటర్లు, నాగోలు నుంచి యల్‌బి నగర్ మీదుగా, ఫలక్‌నూమా మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు 28కిలోమీటర్లు, తార్నాక నుంచి ఇసిఐయల్ క్రాస్‌రోడ్డు వరకు 7కిలోమీటర్లు, రాయదుర్గం నుంచి గచ్చిబౌలి మీదుగా శంశాబాదు విమానాశ్రయం వరకు 28కిలోమీటర్లు – మొత్తం 83 కిలోమీటర్ల మెట్రో రైలు మార్గాన్ని రెండో ఫేజులో విస్తరించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. దీంట్లో భాగంగా లీ అసోసియేట్స్ అనే సంస్థ Comprehensive Transportation Study చేస్తోంది. సకాలంలో మొదటి దశ పూర్తి చేయడంతోబాటు రెండో దశలో ప్రజల అవసరాలకు అనుగుణంగా, ముఖ్యంగా హైదరాబాదు నగరం విశ్వనగరంగా ఏర్పడాలని ఏదైతే ముఖ్యమంత్రి గారికి ఆలోచన ఉందో దానికి అనుగుణంగా రెండో దశను ప్లాన్ చేస్తున్నాం.

ఔటర్ రింగ్ రోడ్డు లోని జనావాసాలన్నింటికీ మెట్రో రైలు మార్గాన్ని విస్తరించే ఆలోచన ఉందా అని సభ్యులు అడిగారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల దాదాపు 180 పైచిలుకు గ్రామాలున్నాయి. వీటన్నింటిలో ప్రతి దానికినేరుగా మెట్రోరైలు అందించలేకపోయినా, హైదరాబాదులో ఏరకంగానైతే షటిల్ సర్వీసెస్, ఫీడర్ సర్వీసులు ఏర్పాటు చేసి సాధ్యమైనంత ఎక్కువ కవరేజీ వచ్చేలా చేస్తున్నామో అదే పద్ధతిలో ఔటర్ రింగ్ రోడ్డుకి లోపల ఉన్న గ్రామాలకు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సాధ్యమైనంత ఎక్కువ మంది ప్రజలను పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా చేరవేయడానికి ఈకార్యక్రమం రూపొందిస్తున్నాం. కాకపోతే ప్రస్తుతం దీనికి సమయం ఇదమిద్ధంగా చెప్పడానికి అవకాశం లేదు. ప్రస్తుతం జరుగుతున్న మెట్రో రైలు మొదటి దశ పనులలో ఎటువంటి జాప్యం లేకుండా సకాలంలో పూర్తి అవుతాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావుః ప్రభుత్వం ద్వారా రైల్వే సేఫ్టీ సర్టిఫికేట్ కోసం అప్లై చేసిన తర్వాత మేము మెట్రో రైలుని ఆపరేట్ చేస్తామని వాళ్లు చెబుతున్నారు. మరి ఈ సర్టిఫికేట్ కోసం అప్లై చేశారా? చేస్తే ఎన్ని రోజుల్లో వస్తుంది? ఎన్ని రోజుల్లో మొత్తం ఆపరేషన్ మొదలవుతుందో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, మంత్రివర్యులు సమాధానం చెబుతూ, రెండో దశలో 83కిలోమీటర్ల వరకు విస్తరిస్తున్నామని చెప్పారు, చాలా సంతోషం, అది అవసరం కూడా మనకి. మొదటి దశకి సంబంధించి ఎలాంటి జాప్యం జరగలేదని మంత్రిగారు చెప్పారు. కోఠి, అసెంబ్లీ దగ్గర దాదాపు ఒకటిన్నర సంవత్సరాల నుంచి ఈ మెట్రోరైలు పనులు ఆగిపోయిన విషయం మనందరికీ తెలుసు, పేపర్లలో చూశాం, రెవ్యూ మీటింగులలో చెప్పారు. ఆ జాప్యానికి గల కారణాలు ఏమిటో యల్ అండ్ టి సంస్థ కూడా స్టేటుమెంటు ఇచ్చింది. ఈ జాప్యం వల్ల కలిగిన అదనపు భారాన్ని రాష్ట్రం ప్రభుత్వం మోస్తుందా, లేక కేంద్ర ప్రభుత్వం మోస్తుందా? ఎవరు మోస్తారు? జాప్యం జరిగినందుకు కలిగిన నష్టాన్ని ఎవరు ఇస్తారు? మొదటి దశలో చేపట్టిన నాగోలు – మెట్టుగూడ మార్గం గత సంవత్సరం ఉగాదికే పూర్తి అయి ట్రాన్స్‌పోర్టేషన్ ప్రారంభం కావాలి, ఎందుకు కాలేదు? ఇప్పటికైనా మీరు ఒక డెడ్‌లైన్ పెట్టుకొని, రోడ్డు మ్యాప్ తయారుచేసి, ఇక్కడి నుంచి ఇక్కడి వరకు ఫలానా తేదీకి పూర్తి చేస్తామని చెప్పండి. ఓల్డ్ సిటీలో వేసే మార్గానికి సంబంధించిన విషయం పేపర్లలో వచ్చింది. అలైన్‌మెంటు మార్చి మూసీ ద్వారా తీసుకుపోతున్నారని చెబుతున్నారు, అదెంతవరకు వాస్తవం?

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (స్థానిక సంస్థలు – నల్గొండ)ః అధ్యక్షా, మొదటిసారిగా ఈసభలో మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించిన మీకు, మంత్రివర్యులకు, సభ్యులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను.

రెండో దశలో విస్తరిస్తున్న ఐదు మెట్రో రైలు మార్గాల గురించి మంత్రిగారు చెప్పారు. హైదరాబాదు నుంచి భువనగిరికి పోయే రోడ్డులో సింగపూర్ సిటీ, ఐటి సెక్టారు ఉంది. హైదరాబాదు నగరం తర్వాత మన తెలంగాణాలో అతి పెద్ద నగరం వరంగల్. వరంగల్ నుంచి వచ్చే వాహనాలు బీబీనగర్ వరకు ఎంత టైములో వస్తాయో, బీబీనగర్ నుంచి ఉప్పల్ చౌరస్తా వరకు రావడానికి అంత టైము పడుతోంది, దాదాపు గంట టైము పడుతోంది. హయత్‌నగర్ వైపు రోడ్డు వెడల్పు చేశారు కాబట్టి ట్రాఫిక్ ఫ్రీగా ఉంది. ఇక్కడ మాత్రం ఐదారు కిలోమీటర్లు రావడానికి గంట పడుతోంది. కాబట్టి టాప్ ప్రయారిటీ బేసిస్‌లో సెకండు ఫేజులో మెట్రో రైలు మార్గాన్ని భువనగిరి వరకైనా చేయండి. తెలంగాణాలో యాదగిరిగుట్టను ప్రముఖ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు సంకల్పించారు కాబట్టి రెండో దశలో విస్తరణ చేపట్టినపుడు భువనగిరి వరకైనా ఎక్స్‌టెండ్ చేస్తే మంచిది. ఇటీవల ఆరోగ్య శాఖామంత్రి గారు బీబీనగర్‌లో ఉన్న ఆసుపత్రిని ప్రారంభించారు. అతి పెద్ద ఆసుపత్రి అది. అక్కడ కూడా ట్రాఫిక్ చాలా ఉంది. వరంగల్ నుంచి వచ్చే ట్రాఫిక్ చాలా ఉంటుంది. అక్కడి నుంచి కార్లలో వచ్చినా సరే కార్లు అక్కడ పెట్టి, మెట్రో రైలులో హైదరాబాదుకివచ్చి తిరిగి వెళ్లిపోయే అవకాశం ఉంటుంది. భువనగిరి ఏరియాని దృష్టిలో పెట్టుకొని, యాదాద్రిని దృష్టిలో పెట్టుకొని, ఉప్పల్ ఏరియాలో ఉండే ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని సెకండ్ ఫేజులో

తప్పకుండా దీన్ని యాడ్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మొదటిసారిగా ఈసభలో మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చిన మీకు, సభ్యులందరికీ, నన్ను గెలిపించి ఈసభలోకి పంపించిన మా స్థానిక ప్రజాప్రతినిధులందరికి మీద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: regarding realignment of the Metro Train in Old City, I would like to bring to the notice of the Government that still the related works have not been commenced. Let us discuss in the All Party meeting. The original plan of the Metro Train very badly affects the heritage and various other 128 religious structures. Over the past few months, there is an acute demand from all of us that the realignment needs to be taken-up first. We definitely require the Metro Train in Old City. There is already bus route and within a span of 500 meters, MMTS is going on. On the one side, the Old City is fully covered and on the other side, it is being totally neglected. Therefore, we propose equal development of all parts of the Old City. Further, the Government is seriously contemplating to take-up MMTS Second Phase which is proposed to be extended up to Shamshabad.

Our demand to the Government is that the work related to the realignment of the Metro Train should be taken-up as immediately as possible. I request the Hon'ble Minister to clarify as to when the realignment process will be taken-up and as to when the works will be completed and by which time the Metro Train will commence its commercial operations.

శ్రీ యం. రంగారెడ్డి: అధ్యక్షా, శామీర్‌పేట-మేడ్చల్ రోడ్డులో గౌరవ ముఖ్యమంత్రిగారు తరుచుగా వెళుతుంటారు. మొదటి నుంచీ కూడా మాకు ఆ ప్రాంతంలో మిలిటరీ సమస్య ఉంది. ఆ ప్రాంతంలో ఓఆర్ఆర్ వచ్చిన తర్వాత విస్తరణకు మిలిటరీ అనుమతులు తేవడానికి చాలా కష్టమవుతోంది. మిగిలిపోయిన పది, పదిహేను కిలోమీటర్లు పూర్తి చేస్తే మొత్తం ఓఆర్ఆర్ పూర్తయినట్లవుతుంది. కరీంనగర్, సిద్దిపేట వెళ్లే వారికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఫాస్ట్ ట్రాక్ క్రింద ఆ పది, పదిహేను కిలోమీటర్లు పూర్తి చేస్తే బాగుంటుంది. కరీంనగర్ జిల్లా నుంచి కెటిఆర్ గారు మున్సిపల్ శాఖా మంత్రి అయినందుకైనా స్పెషల్ కేసు క్రింద దీన్ని చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, చాలా ప్రశ్నలు అడిగారు. అసలు ప్రశ్న - ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న గ్రామాలకు మెట్రో రైలు సౌకర్యం గురించి అడిగారు. అయితే మొత్తం ప్రాజెక్టు గురించి షార్ట్ డిస్కషన్ మాదిరిగా ప్రశ్నలు అడిగారు. అయినా సభ్యుల సంతృప్తి మేరకు సమాధానాలు ఇచ్చే ప్రయత్నం చేస్తాను.

సభ్యులు రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ, మెట్రో రైలును భువనగిరి వరకు ఎక్స్‌టెండ్ చేయాలనే ప్రతిపాదన చేశారు. తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రిని గొప్ప దివ్య పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలనే ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. దాని కోసం యాడా(యాదగిరిగుట్ట డెవలప్‌మెంట్ అథారిటీ)ని కూడా ఏర్పాటు చేశారు. ఇప్పటికే రెండు బడ్జెట్లలో రూ.100కోట్ల చొప్పున దానికి కేటాయించిన విషయం సభ్యులకు తెలుసు. యాదాద్రిలో భక్తుల రద్దీ బాగా పెరిగింది. వారాంతాలలో 50వేల పైచిలుకు భక్తులు శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి వస్తున్న పరిస్థితి ఉంది. యాదాద్రి హైదరాబాదుకి దగ్గర్లో ఉన్న విషయాన్ని గమనించిన గౌరవ ముఖ్యమంత్రిగారు యంయంటియస్‌ని యాదాద్రి వరకు పొడిగించాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. రికార్డు వ్యవధిలో, కేవలం పది రోజుల వ్యవధిలో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించి అనుమతులు సాధించాం. రాజగోపాల్‌రెడ్డిగారు కోరినట్లు భువనగిరి వరకు మాత్రమే కాదు, రెండో దశ యంయంటియస్‌ను యాదాద్రి వరకు పొడిగిస్తున్నాం. తద్వారా ప్రయాణీకులకు, భక్తులకు పెద్ద ఎత్తున వెసులుబాటు కలుగుతుంది. ఆ దిశగా రవాణా సదుపాయం మెరుగవుతుందని రాజగోపాల్‌రెడ్డిగారికి తెలియజేస్తున్నాను.

మెట్రో రైలు పనులలో జాప్యం గురించి పెద్దలు షబ్బీర్ అలి గారు అడిగారు. పత్రికలలో రకరకాలుగా రాస్తారు. కానీ మేము సాధికారికంగా ప్రభుత్వం తరఫున చెప్పేదేమంటే - ఈ ప్రాజెక్టుని నిర్ణీత గడువులో పూర్తి చేసే కమిట్‌మెంటు ఈప్రభుత్వానికి ఉంది. తప్పకుండా పూర్తి చేస్తాం. పత్రికలలో వచ్చేదంతా వాస్తవం కాదు. వాటిని పూర్తిగా విశ్వసించవద్దని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టుని సకాలంలో పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం కమిటెడ్‌గా ఉందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

పాతబస్తీలో అలైన్‌మెంటు గురించి గౌరవ సభ్యులు రిజ్వీగారు అడిగారు. గతంలో ముఖ్యమంత్రిగారి సమక్షంలో అఖిలపక్ష సమావేశం జరిగినపుడు,

All Party Meeting میں یہ طے پایا گیا تھا کہ آپ کے جو recommendations ہیں ان پر غور کرتے ہیں ان کے بارے میں discussion کیا گیا اس میں کل ملا کر 72 kms. کا پورا stretch ہے اس میں سے پرانے شہر میں 5.5 kms. coverage ہے۔

మొత్తం ప్రాజెక్టు చూస్తే 72కిలోమీటర్లలో 5.5కిలోమీటర్లు పెద్ద మొత్తం కాదు. పూర్తి చేయడం పెద్ద సమస్య కాదు.

میں اسی مہینہ میں آپ کے ساتھ بھی اور حیدرآباد کے ایم پی، اگر وقت دیں گے تو ان کے ساتھ بھی، اور باقی ہمارے حیدرآباد کے جتنے بھی public representatives ہیں ان کے ساتھ بھی ایک میٹنگ میں خود بلاؤں گا اور ایل اینڈ ٹی والوں کو بھی بلا کر ان سے بات کریں گے۔ اگر وہ کوئی ترکیب نکالیں جس کے تحت جلدی کام شروع کرنے کی کوئی ترکیب، کوئی opportunity ہو تو فوری کام شروع کروادیں گے۔ ٹھیک ہے آپ نے جو کہا وہاں پر سروے ہو چکا ہے سب کچھ تیار ہے مگر اگر کام شروع کرتا ہو تو وہاں پر مارکنگ کریں گے۔ اب تو آپ کا co-operation ضروری ہے، جیسا کہ میں نے کہا کہ 72 kms میں سے 5.5 kms. کوئی زیادہ بڑی بات نہیں ہے تو ہم کوئی نہ کوئی ترکیب نکال لیں گے۔ اسی مہینہ میں میں ایک بار آپ سب کو میٹنگ کے لئے بلاؤں گا۔ میں یہ وعدہ آپ سے کرتا ہوں۔

పెద్దలు రంగారెడ్డిగారు ఒకమాటన్నారు. శామీర్‌పేట –సిద్ధిపేట రహదారి ముఖ్యమంత్రిగారు తరచుగా ప్రయాణం చేసే రోడ్డని అన్నారు. ఈప్రభుత్వం ఎంత పారదర్శకంగా పని చేస్తోందో దీన్ని బట్టి మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రయాణం చేసే రోడ్డని కాదు. ప్రయాణీకులు, ప్రజల వెసులుబాటు అన్నీ చూసి ఏ మార్గాలైతే కరెక్టో లీ అసోసియేట్స్ అనే సంస్థ comprehensive transportation study చేస్తోంది, మేము చేస్తుంది కాదు. దాంట్లో భాగంగా మెట్రో రైలు రెండో దశలో 83 కిలోమీటర్లను తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నామే తప్ప ఇది ఎవరి వ్యక్తిగత అవసరాల కోసమో, వ్యక్తిగత ప్రాధాన్యాలకు అనుగుణంగా నిర్ణయించింది కాదు. అయితే రంగారెడ్డి గారితో నేను ఒక విషయంలో ఏకీభవిస్తున్నాను. శామీర్‌పేట వైపు కొంత అభివృద్ధి ఆగిపోయింది. మధ్యలో కంటోన్మెంటు ఉండడం వల్ల దాని అభివృద్ధి కుంటుపడిన మాట వాస్తవం. ఈమధ్య కాలంలోబిట్స్ పిలానీ వాళ్లు దాదాపు 58లక్షల స్క్వేర్ ఫీట్ల వరకు క్యాంపస్‌ని విస్తరిస్తున్నారు. అటువైపు కూడా ఇంకా అభివృద్ధి జరగాలనే ఆకాంక్ష ప్రభుత్వానికి ఉంది. భవిష్యత్తులో ఆ మార్గం పెరిగినప్పుడు అక్కడ కూడా వెసులుబాటు వస్తుంది. ప్రస్తుతం మాత్రం ఆ మార్గం మా పరిశీలనలో లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

11.00 ఉ.

## నూతన జౌళి విధానం

ప్రశ్న నెం. 1248(5)

సర్వశ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, డా. మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు, :- గౌరవనీయులైన పరిశ్రమలు, చేనేత, జౌళి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో చేనేత రంగాన్ని పటిష్టపరచడం కోసం నూతన జౌళి విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇ) రాష్ట్రంలో నూతన జౌళి పార్కులను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైన ఉన్నదా?

ఈ) అయితే, ఇందుకు సంబంధించి గుర్తించిన స్థలాలేమిటి?

ఉ) వరంగల్‌లో జౌళి పార్కును ఏర్పాటు చేయడం కోసం చేసిన ప్రతిపాదన ప్రస్తుత స్థితి ఏమిటి?

గౌరవనీయులైన పరిశ్రమలు, చేనేత, జౌళి, చక్కెర శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు) :- అ) అవునండీ.

ఆ) ఈ విధానాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది. త్వరలోనే దీనిని ప్రకటించడమవుతుంది.

ఇ) అవునండీ.

ఈ) ఒక బృహత్తర జౌళి పార్కును ఏర్పాటు చేయడం కోసం వరంగల్ జిల్లాను గుర్తించడమయింది.

ఉ) పార్కుకు అవసరమైన స్థలం సేకరణ/కొనుగోలు/కేటాయింపు ప్రక్రియలో ఉన్నది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు(శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, తెలంగాణాలో ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద టెక్స్‌టైల్‌పార్కును వరంగల్ నగరానికి కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, చేనేత, జౌళి శాఖ మాత్యుల గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా కాటన్ నుండి యార్న్ తీయడమే కాకుండా ప్లాస్టిక్ బాటిల్స్ నుండి కూడా యార్న్ తీయడం జరుగుతోంది. అందుకని టెక్స్‌టైల్ పాలసీలో వీటికి కూడా తగు రీతిగా సబ్సిడీలు వర్తింపచేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి వర్యులను కోరుతున్నాను.

అదేవిధంగా వరంగల్ ప్రాంతం నుండి ఎంతో మంది కార్మికులు సూరత్, బివాండి వలసలు పోయారు. గౌరవ ఉప ముఖ్యమంత్రి గారైన శ్రీ కడియం శ్రీహరి గారు గతంలో వారు పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు వారి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ సూరత్, బివాండి తదితర ప్రాంతాలన్నింటిని కూడా సందర్శించడం జరిగింది. అక్కడున్నటువంటి కార్మికులు వరంగల్‌రావడానికి సిద్ధంగా ఉన్నారు. గౌరవ మంత్రి వర్యులు శ్రీ కె.తారక రామారావు తెచ్చినటువంటి ఇండస్ట్రియల్‌పార్కులో కూడా కొన్ని పరిశ్రమలు వారు పెట్టుకోవడం జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు వరంగల్ పర్యటనలో భాగంగా వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలపారు. కాబట్టి ఈయొక్క టెక్స్‌టైల్ పార్కు పాలసీని తొందరగా తీసుకువచ్చినట్లయితే, ఎంతోమంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది.

అలాగే ఈయొక్క టెక్స్‌టైల్ పార్కును తొందరగా ఏర్పాటు చేసి, అందులో ఉపాధి పొందేందుకు కూడా నైపుణ్యతను పొందే సెంటర్లను ఏర్పాటు చేసినట్లయితే అక్కడ నివశిస్తున్నటువంటి అణగారిన వర్గాలకు చెందిన ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని తమరి ద్వారా మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ పల్లా రాజేశ్వర రెడ్డి(పట్టభద్రుల నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, టెక్స్‌టైల్ పార్కుని వరంగల్ జిల్లా, ధర్మసాగర్ మండలంలో ఏర్పాటు చేయబోతున్నారని తెలిసింది. ప్రస్తుతం అక్కడ ఎంత భూమిని సేకరించడం జరిగింది. భూసేకరణలో భాగంగా అక్కడి రైతులు కొంతమంది ఆందోళనలతో ఉన్నారు. వారిని శాంతపరచే విధంగా ప్రభుత్వం తరపున ఏమైనా చర్యలు తీసుకున్నారా? భారతదేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కును మన రాష్ట్రంలో పెట్టబోతున్నప్పుడు, అలాగే అందులో భాగంగా దానికి సంబంధించిన అనేక ప్రాంతాల్లో ఉన్నటువంటి పరిశ్రమలు ఇక్కడ కేంద్రీకృతం చేయాలని అనుకుంటున్నాము. కాబట్టి, దాని దిశగా భారతదేశం మరియు ఇతర దేశాల్లో కూడా టెక్స్‌టైల్ పార్కుకు సంబంధించిన సమాచారం అంతా కూడా ఇప్పుడే ఇస్తే బాగుంటుంది. ఆ దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? ఒకవేళ పార్కుకి కావాల్సిన భూమిని, మౌలిక వసతులను ఏర్పాటు చేసుకున్నాకా చివరికి పరిశ్రమలు రాకపోతే మనకు ఆ గ్యాప్ పెరుగుతుంది. కాబట్టి, దానికి సంబంధించిన చర్యలు ఏమైనా తీసుకున్నారా? తీసుకుంటే ఆ వివరాలు తెలియజేయాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, దేశం మొత్తం మీద పత్తి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానంలో ఉంది. 63లక్షల క్వింటాళ్లపత్తిని ప్రతి సంవత్సరం మనం ఉత్పత్తి చేస్తున్నాము. కాటన్‌కి ధర లేదనే సమస్య మనం వింటున్నాము, చర్చిస్తున్నాము. ఇంత పెద్ద ఎత్తున మనదగ్గర పత్తి ఉత్పత్తి అవుతుంది. మన భారతదేశం నుండి ఎగుమతి అవుతున్నటువంటి టెక్స్‌టైల్స్ రూ.2,30,000కోట్లు. అందులో కొన్ని ఉదాహరణకు తమిళనాడు నుండి రూ.43,000కోట్లు. మహారాష్ట్ర నుండి రూ.38,000కోట్లు, గుజరాత్ నుండి రూ.29,000కోట్లు, ఢిల్లీ నుండి రూ27,000కోట్లు. చివరిగా చిన్న రాష్ట్రమైనటువంటి కేరళ నుండి రూ.2,688కోట్లు, మన రాష్ట్రం నుండి కేవలం రూ.261కోట్లు మాత్రమే. అంటే మనం ఏ స్థాయిలో ఉన్నామనేది దీనినిబట్టి మనం గమనించవచ్చు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ వాస్తవ పరిస్థితిని గమనించడం జరిగింది.

ముఖ్యంగా రెండు అంశాలుగా తీసుకుంటే, అందులో ఒకటి నిరుద్యోగ సమస్య, రెండవది– పత్తిని పండిస్తే లాభం రావడం కోసం ఈయొక్క టెక్స్‌టైల్ పరిశ్రమ ఇక్కడ స్థాపిస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులైన శ్రీ కడియం శ్రీహరి అధ్యక్షతన శ్రీ ఆరూరి రమేష్, సలహాదారులైన శ్రీ పాపారావు, శ్రీ జయేష్‌రంజన్‌లను స్టడీ చేయడానికై గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌కి పంపించడం జరిగింది. దానికి సంబంధించిన స్టడీ నివేదిక కూడా ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. దాంతో గౌరవ ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రంలో నూతనంగా టెక్స్‌టైల్ పాలసీని తీసుకురావాలని యోచిస్తున్నారు. ఈ నూతన టెక్స్‌టైల్ పాలసీ రావడం మూలాన ఎంతో నైపుణ్యం కలిగి ఉండి కూడా సూరత్, బీవండి వంటి ప్రాంతాలకు వలస వెళ్లినటువంటి వారిని తిరిగి రప్పించడానికి చూస్తున్నాము. ఈ పరిశ్రమలు స్థాపించే వారికి రాయితీలు కల్పించి, సబ్సిడీలు ఇచ్చేటువంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయడం జరుగుతుంది.

సభ్యులు అడిగినట్లుగా టెక్స్‌టైల్ హబ్‌గా వరంగల్‌ని ఎంపిక చేయడం జరిగింది. అక్కడ పెద్దఎత్తున టెక్స్‌టైల్ హబ్‌ను ఏర్పాటు చేయడం కొరకు సుమారుగా 2500 నుండి 3000 ఎకరాల భూమిని ప్రొక్యూర్ చేయడం జరిగింది. ఇందులో Land Acquisition Act ప్రకారం పోతే ఆలస్యం అవుతుందనే ఉద్దేశ్యంతో ఏవిధంగానైతే సాగునీటి ప్రాజెక్టుల కొరకు జీఓ నెం.123 ప్రకారం భూమిని ప్రొక్యూర్ చేయడం జరుగుతుందో అదేవిధంగా జీఓ నెం.123 ప్రకారం భూమిని ప్రొక్యూర్ చేయడానికై ఇప్పటికే రైతాంగం నుండి 800ఎకరాలను గుర్తించడం జరిగింది. అది ప్రాసెస్‌లో ఉన్నది. దాంతోపాటుగా ఇంకొక 2000 ఎకరాలు అటవీ శాఖకు సంబంధించి కూడా ఉన్నది. ఈ రెండింటిని ప్రభుత్వం తీసుకొని ఇందులో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేసేటువంటి కార్యక్రమం ప్రభుత్వం చేస్తుంది. తద్వారా మనం ఇతర రాష్ట్రాలతో పోటీపడే విధంగా చూస్తున్నాము. అదేవిధంగా పాలసీ ఫైనలైజేషన్ ప్రాసెస్‌లో ఉంది. ఇంకా పూర్తి కాలేదు. భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించే కార్యక్రమం చేసి, పెట్టుబడులను పెద్దఎత్తున తీసుకువచ్చే కార్యక్రమం చేసి తద్వారా సుమారుగా రూ.30కోట్ల నుండి రూ.40కోట్ల పెట్టుబడులు ఆకర్షించే విధంగా, అదేవిధంగా సుమారుగా నాలుగు నుండి ఐదు లక్షల మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కార్యక్రమాలు చేస్తున్నాము.

ప్లాస్టిక్ నుండి నూలు తీస్తున్నారు. దానిని కూడా టెక్స్‌టైల్‌లో వాడుతున్నారు. అ ప్లాస్టిక్ నుండి నూలు తీసే పనుల్లో కూడా కొంత రాయితీలు కల్పించాలని గౌరవ సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ప్రస్తావించడం జరిగింది. ఈ పాలసీ ఇంకా ప్రాసెసింగ్‌లోనే ఉంది. కాబట్టి తాను ప్రస్తావించినటువంటి అంశాన్ని కూడా పరిగణలోకి

తీసుకుంటామని తమరిద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. ఈ పాలసీ ద్వారా సుమారుగా 700 పరిశ్రమలు వస్తాయనేది అంచనా వేయడం జరిగింది. అట్లాగే ఈ పాలసీలో skill development centers ద్వారా వారి నైపుణ్యతను అభివృద్ధి చేసే కార్యక్రమం కూడా చేస్తున్నాము. ఖచ్చితంగా వచ్చేటువంటి త్వరిత కాలంలోనే ఈ పాలసీ ద్వారా, ఈ ప్రోత్సాహకాల ద్వారా పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా పెద్ద ఎత్తున రాష్ట్రానికి ఆదాయంతోపాటుగా నిరుద్యోగ సమస్య కూడా తగ్గించేటువంటి అవకాశం వస్తుంది. వరంగల్‌ను సూరత్, బీవండి ప్రాంతాలను మించేవిధంగా ఒకమంచి వాతావరణం కల్పిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

### తెలంగాణ రాష్ట్రంలో నూతన పరిశ్రమలు

ప్రశ్న నెం.1069(6)

సర్వశ్రీ సబావత్ రాములు నాయక్, టి. భానుప్రసాద రావు, వి. భూపాల్ రెడ్డి, డి. రాజేశ్వర రావు. ఎం.ఎల్.సి.లు, :- గౌరవనీయులైన పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో నూతన పరిశ్రమల స్థాపన కోసం మంజూరు చేసిన అనుమతుల సంఖ్య ఎంత?

ఆ) వాటి ద్వారా వచ్చే అవకాశం ఉన్న రెవెన్యూ వివరాలు, స్థానిక, స్థానికేతర ప్రజల కోసం ఏర్పడే ఉపాధి అవకాశాలేమిటి?

గౌరవనీయులైన పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు) :- అ) టిఎస్-ఐపాస్ క్రింద ప్లాంటు, యంత్రాలలో రూ.500 కోట్లకు మించిన పెట్టుబడి కలిగిన పారిశ్రామిక యూనిట్ల ప్రతిపాదనలను రాష్ట్ర స్థాయిలో ప్రాసెస్ చేయడమవుతుంది. రూ.500కోట్ల కంటె తక్కువ పెట్టుబడి కలిగిన పరిశ్రమలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా స్థాయిలో ప్రాసెస్ చేయడమవుతుంది. వాటిని కాల వ్యవధి పద్ధతిన పరిష్కరించడమవుతుంది.

ఆ) 2015, జనవరి 1వ తేదీ నుండి 2016, ఫిబ్రవరి 29వ తేదీ వరకు టిఎస్-ఐపాస్ క్రింద అందుకున్న, మంజూరు చేసిన పరిశ్రమల ప్రతిపాదనల వివరాలు క్రింది విధంగా వున్నాయి.

| | యూనిట్ల సంఖ్య | పెట్టుబడి (రూ.కోట్లలో) | ఉపాధి |
|---|---|---|---|
| రాష్ట్రస్థాయి | 396 | 31631.00 | 98364 |
| జిల్లాస్థాయి | 1623 | 3283.00 | 33225 |
| మొత్తం | 2019 | 34914.00 | 131589 |

ప్రభుత్వ స్థాయిలో 6 రౌండ్లలో ఆమోదించిన దాదాపు 100 ప్రతిపాదనలు ఇందులో చేరి ఉన్నాయి.

శ్రీ సబావత్ రాములు నాయక్(నామినేటెడ్) : అధ్యక్షా, మంత్రివర్యులు 4 నెలల్లో 69 పరిశ్రమలకు తేది 23-11-2015న అనుమతివ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా మరో 14 కంపెనీలకు గ్రీన్ సిగ్నల్ అని చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ.200కోట్లతో 14 కంపెనీల లిస్టు ఇవ్వడం జరిగింది. అనుమతులిచ్చినటువంటి 69 పరిశ్రమలు ఎంతవరకు వచ్చాయి? అందులో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారో తెలియజేయాల్సిందిగా, అలాగే రూ.500కోట్లతో పెట్టుబడి పెట్టినటువంటి కంపెనీలు ఎన్ని? రూ.5కోట్లు పెట్టుబడి పెట్టినటువంటి కంపెనీలు ఎన్నెన్ని ఉన్నాయి? అందులో ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి. ఆ ఉద్యోగ అవకాశాల్లో ఎస్సీ/ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా? తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

టి. భానుప్రసాద రావు(స్థానికసంస్థలు - కరీంనగర్) : టిఎస్-ఐపాస్ అనేటువంటి కొత్త పాలసీని తీసుకువచ్చిన తరువాత ఈదేశంలో ఉన్నటువంటి దాదాపు అన్ని industrial houses కూడా దీనిని స్వాగతించడం, ప్రశంసించడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. దాదాపు 100 పరిశ్రమలకి అనుమతించినట్లుగా గౌరవ మంత్రి వర్యులు తెలియజేస్తున్నారు. దానిద్వారా దాదాపు రూ.32,000కోట్లు రాష్ట్రానికి పెట్టుబడులు రానున్నట్లుగా తెలియజేయడం జరిగింది. ఇది కూడా ఆహ్వానించదగిన పరిణామం. అయితే ఈ రాష్ట్రంలో పరిశ్రమల విషయానికి వస్తే, ప్రముఖంగా చెప్పాలంటే, ఫార్మా రంగంలో అదేవిధంగా ఇతరత్రా కొన్ని రంగాల్లో అభివృద్ధి చెందినటువంటి మాట వాస్తవం. ఆ రంగాల్లో పెట్టుబడులు వస్తున్నటువంటి మాట వాస్తవం. కానీ, కొన్ని రంగాల్లో మాత్రం మనం ఇంతవరకు పూర్తిస్థాయిలోనే ఎంట్రీ కూడా లేనటువంటి పరిస్థితిలో ఉన్నాము. ఉదాహరణగా చెప్పుకోవాలంటే ఆటోమొబైల్ రంగంలో పెద్దగా ఎంట్రీ లేనటువంటి పరిస్థితులున్నాయి. ఆ ఆటోమొబైల్ రంగం రాష్ట్రంలోకి వస్తే పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు కూడా చాలా వచ్చే పరిస్థితులునాయి. అందుకని మొదటగా ancillary units కి పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఆవైపుగా స్కిల్ డెవలప్‌మెంట్ చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక పరిశ్రమలకి భూకేటాయింపులు చేసినప్పటికీ, ప్రారంభించనటువంటి అనేక పరిశ్రమలున్నాయి. అలా

ప్రారంభించనటువంటి పరిశ్రమల భూములను వెనక్కు తీసుకునే చర్యలు ప్రభుత్వం ఏమైనా చేపట్టిందా? చేపడితే, ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాల్సిందిగా మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

డి. రాజేశ్వర రావు(నామినేటెడ్) : అధ్యక్షా, ఈ ప్రభుత్వం టిఎస్-ఐపాస్ ఏర్పాటు చేసిన తరువాత మొత్తం భారతదేశమే కాకుండా ప్రపంచ పారిశ్రామిక వేత్తలంతా కూడా తెలంగాణ వైపు చూసేవిధంగా చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. దేశం మొత్తంమీద తెలంగాణలో మంచి వాతావరణం, పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి, ప్రభుత్వం అనుకూలంగా ఉంది. పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి కొన్ని వందల దరఖాస్తులు వచ్చినప్పటికీ అందులో కొన్నింటిని పరిశీలించి అనుమతిలివ్వడం జరిగిందని మంత్రి వర్యులు తెలియజేయడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రానికి ఏ పరిశ్రమలు వచ్చినా కూడా హైదరాబాద్ చుట్టుప్రక్కలా ఉన్నటువంటి రంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకే పరిమితమవుతున్నాయి. దీనివల్ల హైదరాబాద్‌కి దూరంగా ఉన్నటువంటి జిల్లాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున రావడం వల్ల హైదరాబాద్‌లో త్రాగునీరు, విద్యుత్తు, రోడ్లు, శానిటేషన్ సమస్యలు తలెత్తుతున్నాయి. కాబట్టి, హైదరాబాద్‌కి దూరంగా ఉన్నటువంటి తెలంగాణలోని ఇతర జిల్లాలను కూడా బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలకు అనుమతులిచ్చే ముందే అందులో కొన్ని పరిశ్రమలకు ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం మరియు వరంగల్ లాంటి జిల్లాలలో కూడా ఏర్పాటు చేసే విధంగా చూస్తే తదితర జిల్లాలు కూడా అభివృద్ధి చెందే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ఆ దిశలో ఆలోచించాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడే పరిశ్రమల్లో ఉద్యోగాలకు సంబంధించి ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్లను పాటించాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

11.20 ఉ.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 2019 పరిశ్రమలు ఉన్నాయి. అందులో రూ.34.91కోట్లు పెట్టుబడి వస్తుందని, 1,00,031 మందికి ఉద్యోగాలొచ్చాయని చెబుతున్నారు. అసలు ఇప్పటి వరకు వచ్చిన పరిశ్రమల్లో నడుస్తున్నవెన్ని? ఈ పరిశ్రమలకు ప్రభుత్వం ద్వారా ఇచ్చిన భూములెన్ని? ఇంకా ఆ భూములు కాకుండా ఇంకా ప్రైవేటుగా కొన్నారా? నాకు తెలిసినంత వరకు ప్రభుత్వం ఇచ్చిన భూములు చాలా ఖాళీగా ఉన్నాయి తప్ప, పరిశ్రమలు రాలేదు. నేను పోయినసారి దీని గురించి మాట్లాడటం జరిగింది.

ప్రభుత్వం దగ్గరున్న రికార్డుల ప్రకారం ఏ ఏ పరిశ్రమలు కేటాయించుకొని వందల ఎకరాలను వారి దగ్గర పెట్టుకున్నారో, దానికి సంబంధించిన లిస్ట్ నేను ప్రభుత్వానికి ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మెదక్ జిల్లాలో ఈ సమస్య చాలా ఎక్కువగా ఉంది. ఆనాడు ఎకరం రూ.13,000/- నుండి రూ.14,000/- లకు తీసుకున్న భూములు ఈ రోజు రూ.3కోట్ల నుండి రూ.4కోట్ల వరకు విలువ చేస్తున్నాయి. వాటిని వారి దగ్గర అట్లాగే ఉంచుకున్నారు. ఏమైందని అడిగితే కోర్టులో కేసు నడుస్తుందని గత 4 సంవత్సరాల నుండి ఇదే మాట చెబుతున్నారు. దీని గురించి ఇంతకు ముందున్న ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దయచేసి మీరైనా తగిన చర్యలు తీసుకొని, ఆ భూములన్ని ప్రభుత్వం వెనుకకు తీసుకొని, కొత్త పరిశ్రమలకు కేటాయించాలని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, మనం సాధించుకున్న తెలంగాణ, బంగారు తెలంగాణ కావాలంటే, ఆదాయం, ఉద్యోగ అవకాశాలు పెరగాలి. ఆ రెండు జరగాలంటే, పరిశ్రమలు రావాలి. రాష్ట్రానికి ఆదాయం రావాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో పరిశ్రమలు రావు. నిజంగా పరిశ్రమలు రావాలంటే, మొట్టమొదట అనుకూలమైన వాతావరణం ఉండాలి. అందుకోసం గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా, భారతదేశమే కాదు ప్రపంచమే మెచ్చే విధంగా అత్యుత్తమ పారిశ్రామిక విధానాన్ని తీసుకురావడం జరిగింది. ప్రధానంగా ఏ పెట్టుబడిదారుడికైనా కావాల్సింది భూమి, నీరు, విద్యుత్, నైపుణ్యమున్నటువంటి యువత, దీనికి తోడుగా కావాల్సింది అనుమతులు, క్లియరెన్సెస్ సర్టిఫికేట్స్. గతంలో నేను కూడా 15 సంవత్సరాలు ప్రజా ప్రతినిధిగా ఉన్నాను.

ఎవరైనా పరిశ్రమలు పెట్టాలంటే సంవత్సరాల తరబడి తిరిగే వారు. గత వారం రోజుల క్రితం అనుమతుల కొరకు సర్టిఫికేట్స్ ఇచ్చిన సందర్భంలో పారిశ్రామిక వేత్తలే మైకులో స్పష్టంగా ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. ఇదే పరిశ్రమను పెట్టడానికి భూమిని ఇచ్చే విషయమై అనుమతి రావడానికి నాకు సంవత్సరం నుండిసంవత్సరంన్నరకాలం పట్టింది. ఈ రోజు తీసుకొచ్చినటువంటి టియస్-ఐపాస్ విధానం కారణంగా ఇవ్వన్నీ ప్రధానమైనటువంటి అంశాలు. ఇవాళ వీటన్నింటికి గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క దూరదృష్టి, మన రాష్ట్రాన్ని భారతదేశానికే తలమానికంగా నిలపాలనే ఆలోచనతోటి దీనిని తీసుకురావడం జరిగింది. దీనికి 5-10 రోజులలోనే అనుమతులిస్తున్నాం.

ఆన్‌లైన్‌లో ఒక అప్లికేషన్ సమర్పిస్తే చాలు. ఏ అధికారి దగ్గరికి గానీ, ఏ ప్రజా ప్రతినిధుల చుట్టూ ప్రదర్శనలు చేయాల్సిన అవసరం లేకుండా, ఒక రూపాయి కూడా ఎక్కడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వ అధికారులే ఆ పారిశ్రామిక వేత్తతో "మీరు తొందరగా ఫలాన సర్టిఫికేట్స్ సబ్‌మిట్ చేయండని" వారితో చెప్పి, సర్టిఫికేట్స్ అందజేసిన అనంతరం సుమారు 16-17 శాఖలతో కో-ఆర్డినేట్ చేసి, పదవ రోజునే అనుమతులివ్వడం జరుగుతుంది.

In case by any reason, ఒక్క రోజు ఆలస్యమైన కూడా it is deemed to have been given. మేము ప్రభుత్వం యొక్క నియమ నిబంధనలను ఉల్లంఘించమనే ఒక self-certification తీసుకొని, అనుమతులిస్తున్నాము. అంటే అనుమతి రాకున్నా they can go ahead with their construction. ఈ విధానం వల్ల అన్ని రకాలుగా విద్యుత్ కొరత లేకుండా, మంచి పాలసీ ఉండి, నైపుణ్యమున్న విద్యార్థులు ఉన్న కారణంగా పెద్దఎత్తున పరిశ్రమలు పెట్టడానికి ముందుకొస్తున్నారు. అందులో భాగంగా సుమారు 1,600 యూనిట్లకు గాను రాష్ట్రస్థాయిలోనే వంద వరకు అనుమతులివ్వడం జరిగింది.

జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో మొత్తం కలుపుకుంటే 1600 పైచిలుకు యూనిట్లు ఇవ్వడం జరిగింది. సుమారుగా 1,31,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. ఈ వాతావరణం ఎక్కడా లేదు. ఈ రోజు ఇతర రాష్ట్రాలకు వెళ్లినా కూడా అక్కడ సరైన వాతావరణం లేక తిరిగి వచ్చేటటువంటి పరిస్థితి ఉంది. ఒకటి - పాలసీ, రెండవది - ప్రోత్సాహకాలు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. గౌరవ సభ్యులు డి. రాజేశ్వర్ రావు గారు చెప్పినట్లు, గతంలో కోట్ల రూపాయలు ఉండి పెట్టుబడి పెట్టిన వారే పారిశ్రామికవేత్తలు. అలా కాకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు అట్టడుగున ఉన్న పేద వారు కూడా ఎందుకు గొప్ప వారు కాకూడదనే ఆలోచనతో, మంచి మనసుతో వాళ్లకు పెట్టుబడి లేకున్నా, ప్రభుత్వమే అవసరమైనటువంటి ప్రోత్సాహమిచ్చి పెట్టుబడి పెడుతుంది.

ఉదాహరణకు బ్యాంకుకు వెళ్లినప్పుడు, 20 శాతం మార్జిన్ మనీ కట్టమంటారు. ఒక కోటి రూపాయలు పెట్టుబడి పెట్టాలన్నా, 20లక్షలు మార్జిన్ మనీ కట్టాలి. ఆ మార్జిన్ మనీ కూడా ప్రభుత్వమే ఎస్సీ, ఎస్టీలకు ప్రోత్సాహమిస్తూ, పెట్టుబడి పెట్టే కార్యక్రమం చేస్తున్నాం. గతంలో అట్టడగున ఉన్న వారు పరిశ్రమలు పెట్టాలన్నా, ఆర్థిక స్థోమత లేక నెలలు, సంవత్సరాలు తిరిగేటటు వంటి పరిస్థితి ఉండేది. అందుకనే ఈ పాలసీ వల్ల ఉన్నవారే కాదు లేని అన్ని వర్గాల వారు కూడా పరిశ్రమలు పెట్టడానికి ఒక అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ఇందులో ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తి ప్రకారం ఇండస్ట్రీయల్ పాలసీలో భూమిని కేటాయించడంలో కూడా వాళ్లకు అదే నిష్పత్తిలో భూములివ్వడం జరుగుతుంది. అలాగే దళిత, గిరిజనుల మహిళలకు 40 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఎడ్యుకేటెడ్ దళిత యువకులకు 35 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. Even up to a maximum of Rs. 75 Lakhs. పరిశ్రమలు పెట్టే వాళ్లకు కూడా అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా ప్రయత్నం చేస్తున్నాం. ఒక మంచి వాతావరణం నెలకొన్నది. ఇప్పటికే ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన సంస్థలు, ఈ వాతావరణం కారణంగా, ముఖ్యమంత్రిగారి ఆలోచన విధానం కారణంగా, ఒక ట్రాన్స్‌పరెన్సీ ఉన్న కారణంగా గూగుల్, కాగ్నిజెంట్, టాటా, హిందుస్థాన్ లాంటి పెద్ద పెద్ద సంస్థలు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, ఇప్పటికే ఆకర్షించడం జరిగింది. ఖచ్చితంగా రాబోయే కాలంలో మంచి భవిష్యత్తు ఉంది.

పారిశ్రామిక రంగంలో తెలంగాణ రాష్ట్రం భారతదేశానికే తలమానికంగా ఎదిగే అవకాశముంది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు డి. రాజేశ్వర్ రావుగారు, గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలు రావాలనే దాని గురించి మాట్లాడారు. అందుకనే రాష్ట్రంలో ఉన్నటువంటి మండలాలలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములున్నాయో, వాటిని కూడా గుర్తించి, ఆన్‌లైన్‌లో ఇప్పటికే ప్రదర్శించడం జరిగింది. ఎవ్వరు ముందుకొచ్చినా కూడా వారికి అన్ని వసతులు కల్పించే విధంగా కార్యక్రమం చేస్తున్నాం.

అదేవిధంగా ఎస్సీ, ఎస్టీలకు కూడా అదే నిష్పత్తిలో ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నది. గౌరవ సభ్యులు భాను ప్రసాద్‌రావు గారు మాట్లాడుతూ, ఆటోమొబైల్స్ పరిశ్రమ మన దగ్గర లేదని చెప్పడం జరిగింది. గౌరవ సహచర మంత్రిగారితో కలిసి ఈ మధ్యనే బాంబే వెళ్లి మహీంద్ర లాంటి కంపెనీలతో చర్చించడం జరిగింది. ఆ కంపెనీ వారు వాటిని మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు విస్తరింప చేస్తున్నారు. కొత్త యూనిట్స్ కూడా వస్తున్నాయి. కొన్ని అనుమతులు కూడా ఇప్పటికే ఇవ్వడం జరిగింది. భూములు కూడా కేటాయించడం జరిగింది.

ఇంతకు ముందు భూపాల్‌రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములున్నాయి. అలాగే ప్రైవేటు భూములు కూడా తీసుకోవడం జరిగింది. చాలా చోట్ల ప్రాథమిక సదుపాయాలు అభివృద్ధి దశలో ఉన్నాయి. అయినా ఇప్పటికే వేల ఎకరాలు ఇచ్చిన భూములకు పెట్టుబడి పెట్టకుండా, పరిశ్రమలు రాకుండా వాటి పరిస్థితేంది, గతేందని ప్రశ్నించడం జరిగింది. సుమారు 400 ఎకరాల భూములను ఇప్పటికే వెనక్కి తీసుకోవడం జరిగింది. ఇంకా చాలా మందికి

నోటీసులు ఇవ్వడం జరిగింది. Even legal hassles with certain conditions, ఏవైతే ఉన్నాయో, వాటిని కూడా రెవ్యూ చేసి లోపాలుంటే వాటిని సరిదిద్ది, వీలైనంత తొందరగా ప్రభుత్వం యొక్క ఆలోచన నెరవేరాలనే ఉద్దేశ్యంతో, అవసరానికి మించి భూమిని ఇవ్వడం జరిగింది.

ఇప్పుడు మాత్రం ఎంతైతే అవసరమో, ఆ అవసరం మేరకే భూములు ఇవ్వడం జరుగుతోంది. దానికి కూడా కొన్ని షరతులు విధిస్తున్నాం. ఉదాహరణకు ఒక సంవత్సరం లోపల financial closure చేయాలి లేదా రెండు సంవత్సరాల లోపల ప్రొడక్షన్ రావాలి, otherwise we are taking the land back. ఖచ్చితంగా ప్రభుత్వ భూమి అయినప్పుడు, రాష్ట్రంలో పరిశ్రములు రావాలి, ఉపాధి అవకాశాలు కల్పించాలి, రాష్ట్ర ఆదాయం పెరగాలి. దానికి భిన్నంగా గతంలో కొన్ని జరిగి ఉండొచ్చు. వాటికి అవకాశమివ్వకుండా, ఎక్కడైతే లోపాలు జరిగాయే, వాటన్నింటిని మళ్లీ పునరుద్ధరించే కార్యక్రమం చేస్తున్నాం.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి : అధ్యక్షా, గత 4 సంవత్సరాల నుండి ఫలాన ప్రోత్సాహకాల కోసం కేటాయించిన భూములు ఇంతవరకు, వాటిలో పరిశ్రములు రాలేదు. ఖాళీగా ఉన్నాయి. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నేను ఎన్నో సార్లు చెప్పాను. ఒక్కరు కూడా దానిమీద ఇంతవరకు చర్య తీసుకోలేదు. మీరు మళ్లీ కావాలంటే, నా దగ్గర ఆ భూములకు సంబంధించిన లెటర్స్ ఉన్నాయి. అవి నేషనల్ హైవే మీద ఉన్నాయి. పటాన్‌చెరు, రామచంద్రాపురం ఏరియాలో హౌసింగ్‌కు స్థలాలు లేవు మాకు. బ్రిక్ యూనిట్ అనే ఒక పరిశ్రమకు 100 ఎకరాలు ఇచ్చారు. ఆ స్థలం రోడ్డు మీద ఉన్నది. రెండు మండలాలకు సరిపోయే ఇండ్లు ఆ స్థలంలో వస్తాయి. దయచేసి ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకొని ఈవిధంగా ప్రభుత్వం వాడుకోవాలని నా కోరిక.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి దీనిమీద సప్లిమెంటరీలు లేవు, సభ్యులందరు సహకరించాలి. ప్రశ్నోత్తరాల సమయం పూర్తవుతుందనేది సభ్యులందరూ దృష్టిలో పెట్టుకోవాలి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మంత్రి గారు రాష్ట్ర స్థాయిలో 396, జిల్లా స్థాయిలో 1623 మొత్తం 12090 యూనిట్లు వచ్చాయని అన్నారు. ఈ యూనిట్స్‌లో విదేశీయులు ఎంతమంది ఉన్నారు, ఎన్ని యూనిట్లు ఉన్నాయి, నాన్-తెలంగాణ వాళ్లు ఎంతమంది ఉన్నారు, తెలంగాణ వాళ్లు ఎంతమంది ఉన్నారు. వాటి గురించి వివరాలు తెలియజేయాలని నేను ఛైర్మన్ ద్వారా అడుగుతున్నాను. అలాగే ప్రతి పరిశ్రమకు స్థలాన్ని కేటాయించేటప్పుడు ఇంతమంది స్థానిక అభ్యర్థులను తీసుకోవాలని అగ్రిమెంట్‌లో ఏదైన వర్డ్ మెన్షన్ చేశారా? చేయలేదా?

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, అవి నోట్ చేసుకొని తర్వాత సమాధానం పంపించండి. దీని మీద నో మోర్ క్వశ్చన్స్.

## ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన

ప్రశ్న నెం.**1021 (07)**

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్య) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ప్రభుత్వ విశ్వవిద్యాలయాల కంటే ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు మరింత ప్రాధాన్యతను ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ) ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా విశ్వవిద్యాలయాలు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వివరాలు ఏమిటి?

గౌరవ ఉప ముఖ్యమంత్రి మరియు విద్యా శాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి):- అ) లేదండీ.

ఆ) విశ్వవిద్యాలయాలు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను సభాసమక్షంలో ఉంచడమైంది.

(బి) భాగం. ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా విశ్వవిద్యాలయాలు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వివరాలేమిటి ?

1. ఉన్నత విద్యా శాఖ పరిపాలన నియంత్రణ క్రింద ఉన్న 11 విశ్వ విద్యాలయాలన్నింటికీ రెగ్యులర్ విసిల నియామక ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది.

2. ప్రస్తుతమున్న ఖాళీలలో అన్ని అర్హతలు కలిగిన వారిని సరియైన ఎంపిక విధానం ద్వారా అకాడమిక్ కన్సల్టెంట్లుగా నియమించడం కోసం ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు అనుమతులను ఇస్తున్నది.

3. హాస్టళ్లతో పాటు ప్రస్తుతమున్న మౌలిక సదుపాయాలలో అంతరాలకు సంబంధించిన సమాచారాన్ని విశ్వవిద్యాలయాలన్నింటి నుండి పొందడమయింది. ఈ సదుపాయాల కోసం యుజిసి, ఆర్‌యుఎస్‌ఎ మొదలైన వనరుల నుండి నిధులను పొందవలసిందిగా విశ్వవిద్యాలయాలకు సూచించడంతో పాటు, దశలవారీగా

ప్రాధాన్యతపై ఈ సదుపాయాలను చేపట్టేలా చూడడానికి ప్రభుత్వం చర్యలను తీసుకుంటున్నది.

4. విశ్వవిద్యాలయాలలోని పరిపాలనను క్రమబద్ధం చేయడానికి సర్వీసు నియమావళి, ఆర్థిక విషయాలు, టెండరింగ్ కార్యవిధానాలు, అకౌంటింగ్ మొదలైన వాటిలో విశ్వవిద్యాలయాలన్నింటి భోదనేతర సిబ్బందికి శిక్షణ ఇవ్వడం కోసం హైదరాబాద్‌లోని ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి ఇన్‌స్టిట్యూట్‌తో శిక్షణా ప్రమాణాలకు తుది రూపమివ్వడమయింది. ఈ శిక్షణలు 08-03-2016 తేదీ నుండి ప్రారంభమయ్యాయి.

5. మరింత పారదర్శకత, సామర్థ్యం నిమిత్తం వారి అనేక సర్వీసులను "ఆన్‌లైన్ సర్వీసులు" గా మార్పు చేయాలని "ఇ-గ్రంథాలయాలను" కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు సూచించింది.

6. విద్యాపరంగా క్రమశిక్షణను మరింతగా ప్రోత్సహించడానికి కళాశాలలు అంటే అనుబంధ కళాశాలలు, అంతర్గత కళాశాలలు, క్యాంపస్ కళాశాలలు అన్నింటిలో బయో-మెట్రిక్ విధానాన్ని కలిగి ఉండాలని విశ్వవిద్యాలయాలకు సలహా నివ్వడమయింది.

7. విశ్వవిద్యాలయాలు, జెఎన్‌టియు వంటి వృత్తిపరమైన విశ్వవిద్యాలయాలు పరిశోధన, వినూత్న ప్రాజెక్టులను చేపట్టవలసిందిగాను, వారి నైపుణ్యతల ఆధారంగా మరిన్ని కన్సల్టెన్సీ సర్వీసులకు ప్రోత్సహించవలసిందిగాను, కేరీర్ కౌన్సిలింగ్‌తోపాటు నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను కూడా ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వం ఉద్బాటించింది.

8. నూతన సిలబస్‌తో పాటు 2016-17 విద్యా సంవత్సరం నుండి యుజి కోర్సులన్నింటిలో అభీష్ట ఆధారిత పరపతి విధానాన్ని చేర్చవలసిందిగా విశ్వవిద్యాలయాలకు సూచించడమయింది.

9. జెఎన్‌టియు వంటి వృత్తిపరమైన విశ్వవిద్యాలయాలు విద్యార్థుల కోసం ఆచరణాత్మక ప్రాధాన్యత గల మరిన్ని ప్రాజెక్టు పనులను చేపట్టవలసిందిగా సూచించడమయింది. తద్వారా విదార్థులు ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని పొంది, వారి ఉద్యోగ అవకాశాలను మెరుగు పరుచుకుంటారు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మొదలు ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు అనుమతించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదా? ఆ ప్రశ్నకు జవాబు రాలేదు. రెండవ ప్రశ్నకు జవాబు లేదని చెప్పారు. ఒకవేళ మొదటి ప్రశ్న ఉంటేనే, రెండవ ప్రశ్న ఉత్పన్నమవుతుంది. రెండవ ప్రశ్న ఉత్పన్నమైతేనే మూడవ ప్రశ్న ఉత్పన్నమవుతుంది. నేను అడిగేది ఏమిటంటే, ఆ మొదటి ప్రశ్నలో ఉండేటటువంటి సారాంశాన్ని బట్టి రెండు, మూడు ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. ఒకవేళ ఉన్నది అనుకుందాం. ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపనకు అనుమతించే పరిశీలన ప్రభుత్వంలో ఉంటే......

మిస్టర్ ఛైర్మన్ : ఒక్క నిమిషం, మంత్రిగారు ఉన్నదా? లేదా?

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దేశవ్యాప్తంగా ఇప్పటికే గుజరాత్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, అస్సాం, హిమాచల్‌ప్రదేశ్ రీసెంటుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా ప్రైవేటు విశ్వవిద్యాలయాలు నెలకొల్పడానికి అనుమతులివ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వల్ల, గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవ వల్ల హైదరాబాద్ సిటీ ఒక గ్లోబల్ సిటీగా ఎమర్జ్ అవుతోంది.

ఇటువంటి పరిస్థితులలో ఇక్కడ అనేక ఐటి కంపెనీలు, ఇతర పరిశ్రమలు వస్తున్న క్రమంలో చాలా పారిశ్రామిక సంస్థలు, కంపెనీలు, సొసైటీలు, ఇండివిడ్యువల్స్ కూడా ప్రైవేటు విశ్వవిద్యాలయాలను నెలకొల్పాలనే ఆలోచనతో ముందుకొస్తున్నారు. ఇప్పటికే కొంతమంది మా దగ్గర దరఖాస్తులు చేసుకోవడం కూడా జరిగింది. ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయవల్సిన అవసరం వస్తే, దానిపైన క్షుణ్ణంగా ఆలోచించి ఏ రకంగా ఉండాలనే విషయంపై విద్యా శాఖ కసరత్తు చేస్తున్నది. అంత వరకు మాత్రమే సభద్వారా గౌరవ సభ్యులకు నేను చెప్పగలను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మన హైదరాబాద్‌లో ఉన్నటువంటి ఉస్మానియా విశ్వవిద్యాలయం, గతంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచినది. ఇవాళ ప్రపంచంలో రెండు వందల లోపు ఉన్న విశ్వవిద్యాలయాల యొక్క లిస్ట్ చూస్తే, మన దేశంలో ఒక్క విశ్వవిద్యాలయం కూడా కనబడుట లేదు. అంటే ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నా, ప్రైవేటు యాజమాన్యంలో ఉన్నా, ఎక్కడా కూడా ప్రతిభావంతులుగా తయారు చేసే విశ్వవిద్యాలయాలుగా, రీసెర్చ్ వర్క్‌ను ప్రోత్సహించే విధంగా, నాణ్యమైన విద్య ఉన్నటువంటి విశ్వవిద్యాలయాలు నిర్వీర్యమవుతున్నాయి.

కాబట్టి ఆ రెండువందల విశ్వవిద్యాలయాలలో మన విశ్వవిద్యాలయాలను పటిష్టపరిచే విధంగా, మీరు చూపించిన గైడ్‌లైన్స్ ప్రకారం చూసినట్లయితే, ఇవాళ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థి ప్రతిభ ఉన్నప్పటికి కూడా, సరైన వాతావరణం లేకపోవడం వలన అవకాశాలు నిర్వీర్యమవుతున్నాయి. కాబట్టి దానిమీద ఎలాంటి

చర్యలు తీసుకుంటున్నారు? ప్రైవేటు విశ్వవిద్యాలయాలలో మనం ఇంతవరకు గమనించాం. ఎక్కడా కూడా రీసెర్చ్‌కు అనుకూలమైనటువంటి రీతిగా వసతులు లేవు. గుజరాత్, ఇతర రాష్ట్రాలలో చూసినప్పటికి, కేవలం కమర్షియల్ దోరణిలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయి తప్ప, ఎక్కడ కూడా నాణ్యమైన విద్య కనబడుట లేదు.

ఇవాళ మన రాష్ట్రంలో పది జిల్లాలున్నాయి. ఒక్కొక్క జిల్లాలలో ఒక విశ్వవిద్యాలయం ఉన్నది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు, మంచి ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించిన దాఖలాలే లేవు. కాబట్టి ఈ విషయం మీద మంత్రి గారిని ఒకటే కోరుతున్నాం. ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతించే ముందు సుదీర్ఘంగా ఆలోచన చేసి, రీసెర్చ్‌కు అనుకూలమైన వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఒక్క విషయం సభ్యులు గమనించాలి. మంత్రిగారు చెప్పిన సమాధానం, పరిశీలనలో ఉందనే మాట మాత్రమే చెప్పారు. దానిని దృష్టిలో పెట్టుకొని సభ్యులెవరైనా సూచన చేయదలచుకుంటే వ్రాత పూర్వకంగా మంత్రి వర్యులకు అందజేయండి. దీని మీద ఇక నో మోర్ క్వశ్చన్స్.

11.40 ఉ.

## SANITATION & GARBAGE CLEARANCE IN GHMC LIMITS

LCQ No.1293 (8)

Sri Syed Altaf Hyder Razvi, Sri Syed Aminul Hasan Jafri, MLCs:- Will the Minister for Panchayat Raj & Municipal Administration & Urban Development be pleased to state:

(a) Whether it is a fact that the Government has taken up massive programme of sanitation and garbage clearance in Greater Hyderabad Municipal Corporation limits, if so, details thereof;

(b) The number of vehicles required for the sanitation and garbage clearance in Greater Hyderabad Municipal Corporation Area, funds required, sanctioned, released and utilized so far; and

(c) Whether there are any proposals for Solid Waste Management in Twin Cities, if so, the details thereof?

MINISTER FOR PANCHAYAT RAJ & MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (SRI K.TARAKA RAMA RAO):- (a) Yes Sir,

i) Massive sanitation programme has been taken up in GHMC limits for collection of MSW from household level by supplying 2 Nos. of 12 Ltrs. Garbage plastic bins for strengthening the segregation of dry & wet waste.

ii) Swachh Auto Tippers on Driver-cum-Owner (DCO0 Scheme have been provided for collection of dry & wet garbage from households to Transfer Station

iii) Establishment of 13 Nos. of New Mechanized Transfer Stations have been provided in addition to 12 Nos. of existing Transfer Stations.

(b) For lifting 4000 MT of garbage everyday, (90) Nos. of 25 Ton Tippers, (60) Nos of 10 Ton Tippers are required for lifting garbage from Transfer Station to Dump Yard.

GHMC is having (41) Nos. of 25 Ton Tippers (54) Nos. of 10 Ton Tippers and the balance of the vehicles are being procured on hire basis. The funds required being met from GHMC Budget.

(c) (i) GHMC already ordered for procurement of 18 Nos of Big Sweeping Machines under BOO mechanism for effective cleaning on main

ii) GHMC invited tenders for disposal of Construction & Demolition waste under two categories i.e., claimed (from the generators) & un-claimed (which is lying on roads, lanes and by lanes, open places etc.) and finalized the agency.

iii) Detailed Project Report for Municipal Solid Waste in GHMC area has been prepared to strengthen segregation, door to door collection and transportation of waste by procuring necessary vehicles and infrastructure with an estimate cost of Rs.291.57 Crores and submitted to Government of India for consideration under Swachh Bharat Mission for providing 20% of the project cost.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, like the Hon'ble Minister for Municipal Administration & Urban Development had said, under this new system of lifting of garbage and sanitation in the GHMC limits, lot of Auto Tippers have been procured and the distribution program taken place and I was also the part of it. It's a nice way to get this entire operations done right from the door step to the dumping yard. What is happening now is, it is already said in the answer that the Government has finalized the Agency also to dispose the construction and demolition waste. But, what we

find on ground that still, same old dumper bins, which are already damaged and which are of no use basically and vehicle lifting those dumper bins are even worst. So this practice is still there. Now my question to the Hon'ble Minister is, whether this practice of putting dump bins in various areas and collecting will that go off after implementing this particular system?

Another thing, which we find specially in Goshamahal, where, I invest my budget for development purpose. There, I do not find much of these Auto Tippers which have been procured to execute this job instead. Because, this has been given on ownership basis. This is being misused for some other purpose. They are transporting various materials from one place to another in the markets and all that. This needs to be looked into. Another very important area, the sweeping Units are very insufficient in the GHMC limits. Because, main roads are being cleared with the vehicles which you have that sweeps the main road. But when you enter sub-roads and lanes, there, the sweeping is not being done for days together. So, through you Chairman Sir, I would like to tell the Hon'ble Minister, atleast make some arrangement, where alternate days sweeping can be done where those sub-roads and by-lanes are cleaned.

Another thing I would like to know is about debris. The agency has been finalized. So, this will be done through this private agency to put up the debris or sub-roads or by the Government or the GHMC by itself, will take up this job like they used to do earlier.

Lastly, Sir, de-silting of S.W lines, what happens, even after Monsoon starts, this is not done. So my request to the Hon'ble Minister, this should be done well in time. Now is the time, they should start the tender process as to entire de-silting of these storm waters drains is required to be done. So, on these things, I would like to have clarification from the Hon'ble Minister.

SRI K.TARAKA RAMA RAO: Chairman Sir, with respect to the question from Sri Razvi, I would like to point out that old dumpsters, that have been talked about and mentioned are being replaced in a phased manner and it will be replaced. However, with specific reference to Goshamahal, I do not have an answer readily, but otherwise, we are going to replace the old dumpsters in a phased manner. Sir, my friend has also talked about lot of vehicles which are over 15 years and which really portray our City in poor light and poor images attributed to the city by way of these vehicles. We are gradually phasing out these vehicles. Almost 180 vehicles which are used currently for transporting are over 15 years old. We are phasing them out gradually and we will start them in phases. We have also issued instructions specially with reference to major roads versus by-lanes. Major roads, as the Hon'ble Member said, are kept neat, but the by-lanes are an issue and therefore we have currently 24 Circles of GHMC and we would like to extend them and we want to make it to 30 Circles. We have decided to de-centralize furthers, improve the number of circles, so that more administration can be on ground. In fact, we have issued instructions to ensure that all the Deputy Commissioners are on the ground by 5 'o clock. every morning, which is mandated by the Municipal Act. We are following it up regularly and we are getting their pictures everyday. I get their pictures everyday on WhatsApp, ensuring that these people are on the ground, because, once the Deputy Commissioners are there, rest of the Sanitation, SFAs staff will be definitely working with that much affection.

Next thing I would like to point regarding de-silting of storm water lines and drains that my friend talked about. All the sewerage lines are being taken-up as this is the right time to start. We are starting it off soon and you will see come monsoon, We are hoping for good monsoon this time and all the sewerage lines, nalas and storm water drains would be taken care of.

آپ دیکھیں گے کہ اس بار پوری طرح سے ان کو ٹینڈر بھی بہت جلدی بلائیں گے اور short tender بھی بلائیں گے، اور جلد سے جلد مانسون سے پہلے، جون سے پہلے ہمارے GHMC Commissioner اور سی ایم صاحب بھی، دونوں بھی یہیں پر ہے، آپ کی جو advice ہے، وہ نوٹ کیا گیا ہے جلد سے جلد ٹینڈر بلائیں گے اور مانسون سے پہلے یہ کام بھی ختم کریں گے۔

## వెనుకబడిన తరగతుల అధ్యయన కేంద్రాలకు భవనాల నిర్మాణం

ప్రశ్న నెం. 1305 (9)

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన అటవీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల స్టడీ సెంటర్స్ కోసం భవనాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

బి) అయితే, ఇందుకు గుర్తించిన స్థలాలేమిటి?

సి) ఎప్పటిలోగా నిర్మాణం ప్రారంభించి, పూర్తి చేయడమవుతుంది?

అటవీ, మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):- ఎ) అవునండీ.

బి) నాలుగు స్థలాలను గుర్తించడమయింది.

1. ఆదిలాబాద్ 2. నిజామాబాద్ 3. హైదరాబాద్ 4. మెదక్

సి) మంజూరు ప్రక్రియ కొనసాగుతున్నది.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: అధ్యక్షా, మన ప్రభుత్వం నాలుగు జిల్లాల్లో స్టడీ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడానికి స్థలాలను గుర్తించడం జరిగిందని గౌరవ మంత్రిగారు చెప్పారు. అందుకు నేను ప్రభుత్వానికి మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణానికి జి.ఓ. ఇచ్చారు కాని, నిధులు మాత్రం ఇవ్వలేదు. అందువల్ల భవన నిర్మాణం జరగలేదు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ప్రస్తుతం ఉన్న పది స్టడీ సెంటర్లకు అదనంగా మరో నాలుగు సెంటర్లకు భవనాలను నిర్మించాలని నిర్ణయించడం సంతోషించదగ్గ విషయం.

బి.సి వర్గానికి సంబంధించిన విద్యార్థులు డిగ్రీ వరకు చదివి, వారికి సరైన సదుపాయం లేక చదువును కొనసాగించలేక పోతున్నారు. ఉద్యోగాలకు సంబంధించి ప్రిలిమినరీ మరియు మెయిన్ పరీక్షలకు విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వగలిగినట్లయితే, ఎక్కువ మంది బి.సి. విద్యార్థులు మరింత బాగా తయారుకావడానికి అవకాశముంటుంది. మన రాష్ట్ర ప్రతినిధి బృందం తమిళనాడులో పర్యటించినట్లు మేము పేపర్లలో చూసాము. అక్కడ ప్రతి సంవత్సరం మూడువందల మంది విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తున్నట్లు మన ప్రతినిధి బృందం పేర్కొన్నట్లు పత్రికల్లో వార్త వచ్చింది. అటువంటి విధానాన్ని మన దగ్గర కూడా అవలంబించే ప్రతిపాదన ఉన్నదా తెలుపవలసిందిగా గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా నిర్మాణం చేపట్టబోయే భవనాలలో హాస్టల్స్, ఫాకల్టీ, మంచి బోధనా సిబ్బంది వంటి అన్ని వసతులూ ఉండే విధంగా చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న: అధ్యక్షా, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఇప్పటికే బి.సి. స్టడీ సర్కిల్స్‌కి పక్కా భవనాలు నిర్మించడం జరిగింది. ఇప్పుడు అదనంగా మరో నాలుగు జిల్లాల్లో భవనాలు నిర్మించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. మిగిలిన జిల్లాలనుండి కూడా ప్రతిపాదనలు వచ్చినవెంటనే ఎనిమిది జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఎస్.సి. ఎస్.టి. బి.సి. విద్యార్థులకు ఇప్పటికే అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. కరీంనగర్‌తో పాటు మరో నాలుగు జిల్లాల్లో సివిల్స్‌గాని, గ్రూప్స్‌కి సంబంధించిగాని, వారికి శిక్షణ ఏర్పాటు చేయబడింది. ఇప్పటివరకు రూ. 54.74 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు కోరినట్లు సివిల్స్ విషయంలో మూడువందల మందికి, గ్రూప్-IIలో ఐదువందలమందికి, ఐటిఐ లో రెండువేల ఎనిమిది వందల మంది విద్యార్థులకు రూ.13.92 కోట్లతో శిక్షణ ఇప్పించడానికి ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. తప్పకుండా రాబోయే రోజుల్లో బిసి స్టడీ సర్కిల్స్‌ను బలోపేతం చేస్తూ, విద్యార్థులకు మంచి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## అల్పసంఖ్యాక వర్గాలకు నూతన ఆశ్రమ పాఠశాలలు

ప్రశ్న నెం. 1161(10)

సర్వశ్రీ డి. రాజేశ్వర రావు, డా. మాదిరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఎం.ఎల్.సిలు:- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) రాబోయే విద్యా సంవత్సరం నుండి మైనారిటీ పిల్లలకు క్రొత్త నైవాసిక పాఠశాలలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్న విషయం వాస్తవమేనా?

బి) అయితే ఆ వివరాలేమిటి?

సి) సదరు పాఠశాలలకు ఏవేని ఉపాధ్యాయ పదవులను ప్రభుత్వం మంజూరు చేసిందా?

(ముఖ్యమంత్రి తరఫున శ్రీ కడియం శ్రీహరి, ఉపముఖ్యమంత్రి, ఉన్నత విద్యాశాఖ):- ఎ) అవునండీ.

బి) రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో (70) మైనారిటీ నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేయడం కోసం పరిపాలక మంజూరును ఇస్తూ, 10-02-2016 తేదీగల మైనారిటీల సంక్షేమ (ఎస్టాబ్లిష్‌మెంట్. 1) శాఖ ద్వారా ఉత్తర్వులను జారీ చేయడమైంది.

సి) అవునండీ.

శ్రీ ఎం. శ్రీనివాస రెడ్డి(నామినేటెడ్) : అధ్యక్షా, అల్పసంఖ్యాక వర్గాల వారికి ప్రత్యేకంగా ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం. అయితే ఎన్ని ఉద్యోగాలు రాబోతున్నాయన్నది వివరంగా చెప్పలేదు. మైనారిటీ వారికి విద్యను ప్రోత్సహించడం చాలా మంచి విషయం.

SRI SYED ALTAF HYDER RAZVI: Sir, the Hon'ble Minister has just said, even the G.O. has been issued, establishing 70 Residential Schools. I welcome

this move from the Government from my party side. In this, I would like to tell the Hon'ble Minister through you Sir, is whether, he is planning to have, out of these 70 institutions, where the more minority concentrated area, specially in GHMC limits apart from that, urban District Population where minority population is more, there, the numbers of Institutions and have the places been finalized as to how many residential schools would be given in each District, the amount allocated for each residential school for establishing it, whether the Government is planning to rent these buildings or are they going to construct these residential schools on their own, what would be the total budget for these 70 schools. I once again thank the Telangana Government for coming-up with these residential schools, because it is very necessary. There was no minority residential school till now, which was really functioning up till now. With expect and the teachers required in these residential schools and staff etc, have that also been finalized, I would like to know from the Hon'ble Minister.

శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, అల్పసంఖ్యాక వర్గాల వారి గురించి ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం చాలా సంతోషకరం. ఉపాధ్యాయుల నియామకంలో ఒక ఇబ్బంది ఉంది. ప్రత్యేకంగా ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియామకంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ నియామకం ప్రకారం SC, ST, BCలకు సంబంధించి క్వాలిఫైడ్ టీచర్లు లేకపోవడం వల్ల, పోస్టులన్నీ క్యారీఫార్వర్డ్ అవుతూ వస్తున్నాయి. అందువల్ల విద్యలో నాణ్యత లోపిస్తున్నది. కాబట్టి ఆ పోస్టులను క్యారీఫార్వర్డ్ కాకుండా, ఆ ఖాళీల్లో SC,ST,BCలతో భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నదా తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, దేశవ్యాప్తంగా మైనారిటీల యొక్క literacy levelsగాని, పాఠశాలలు, కాలేజీల్లో వారి enrolment ను పరిశీలించినట్లయితే, ఇతర కమ్యూనిటీలతో పోల్చుకుంటే, వారి యొక్క enrolment తక్కువగానే ఉందని చెప్పవచ్చు. భారతదేశ సగటు అక్షరాస్యత 74%, తెలంగాణలో 66% ఉంది. అంటే this is almost all equal to SC,SC,BCs level. దీనికి ప్రధానమైన కారణం సరైన విద్యావకాశాలు లేక, సరైన ప్రోత్సాహకర వాతావరణం లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. గత ప్రభుత్వాలు కూడా మైనారిటీ పిల్లల విద్య పట్ల సరైన శ్రద్ధ కనబరచ లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు ఎక్కువ సంఖ్యలో మైనారిటీలు ఉండడమే కాదు, వారు విద్యాపరంగా వెనుకబడి ఉన్నారు కాబట్టి, వారిని విద్యాపరంగా అభివృద్ధి చేయవలసిన ఆవసరం ఉందని భావించి, ఒక సత్సంకల్పంతో, దేశంలో ఎక్కడా లేని విధంగా, కేవలం మైనారిటీల కొరకే రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించాలని నిర్ణయించారు. గౌరవ సభ్యులు శ్రీ రజ్వీ గారు చాలా ప్రశ్నలు అడిగారు. ఇప్పటికే 70 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను, ఇంగ్లీష్ మీడియంతో ప్రారంభించడానికి ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం కూడా జరిగింది. These Residential Schools are exclusively meant for Minority students. ఈ డెబ్బై పాఠశాలలో, ముప్పై ఏడు బాలురకు, ముప్పై పాఠశాలలు బాలికలకు నిర్దేశించబడినాయి. ఇప్పటికే అరవై ఏడు ప్రాంతాలను సెలక్ట్ చేయడం కూడా పూర్తయింది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతంలోనే ఈ పాఠశాలలు నెలకొల్పితే బాగుంటుందని చెప్పారు. మేము లొకేషన్స్‌ను ఎంపికచేసేటప్పుడు మైనారిటీ జనాభానే ప్రాతిపదికగా చేసుకుని ఈ పాఠశాలలను ఎంపికచేయడం జరిగిందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

12.00 మ.

ప్రత్యేకంగా ఈ 70 రెసిడెన్షియల్‌స్కూల్స్‌ని స్టార్ట్‌చేయడానికి రూ.2039కోట్ల బడ్జెటు అవసరమవుతుందని అంచనా వేశాం. టెంటేటివ్‌గా చెబుతున్నాను, రేపు బడ్జెట్ ప్రజెంటేషన్ తర్వాత కరెక్టు ఫిగర్ మీరు చూస్తారు, రూ.350కోట్లు ఈ సంవత్సరం బడ్జెటులో ఇంకా పెట్టడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు సూచనప్రాయంగా తెలియజేయడం జరిగింది. Exact figure will be known after the presentation of the Budget to the House by the Finance Minister. రూ.350కోట్లతో ఈసంవత్సరం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్టార్ట్ చేస్తాం. ప్రస్తుతం 70 స్కూల్స్‌ని రెంటల్ బిల్డింగులలో స్టార్ట్ చేస్తాం. ఒక సంవత్సరం లోపల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తి చేయాలనే ప్రయత్నం చేస్తున్నాం. ఈ 70 స్కూల్స్‌కి 2279 పోస్టులు అవసరముందని అంచనా వేశాం. టీచింగ్‌లో 1890, నాన్ టీచింగ్‌లో ........ మొత్తం 2279 మంది ఉద్యోగుల అవసరముందని అంచనా వేశాం. దీనికి కూడా సియం గారు ఆమోదముద్ర వేశారు. Government has issued separate orders. ప్రధానంగా మైనారిటీల లిటరసీ లెవెల్స్ గానీ, హైయర్ ఎడ్యుకేషన్‌లో వాళ్ల ఎన్‌రోల్‌మెంటు పెంచడానికి ఈ ఇనిషియేటివ్ తోడ్పడుతుందనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌ని స్టార్ట్ చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఈ రెసిడెన్షియల్‌స్కూల్స్ సిస్టం బాగుందని తల్లిదండ్రులు తమ పిల్లలను పంపిస్తున్నారు కాబట్టి ఈరాష్ట్రంలో రెసిడెన్షియల్‌స్కూల్స్‌ని బలోపేతం చేయాలని, కెజి నుంచి పిజి వరకు అన్నింటినీ ఒకే గొడుగు క్రిందకు తీసుకురావాలనే ప్రయత్నం రాష్ట్ర

ప్రభుత్వం చేస్తోందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మైనారిటీస్ ఎడ్యుకేషన్‌పై తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక శ్రద్ధని దృష్టిలో పెట్టుకొని ఈనిర్ణయం తీసుకున్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఈరోజు పది ప్రశ్నలూ పూర్తి కావడానికి సహరించిన సభ్యులందరికీ నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్: గౌరవ డెప్యూటీ చీఫ్ మినిష్టర్‌గారు మాట్లాడుతూ –మైనారిటీలకు సంబంధించి 70 రెసిడెన్షియల్ స్కూల్స్‌ని అదనంగా శాంక్షన్ చేశామని చెప్పారు. చాలా సంతోషం, దానికి ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ తెలంగాణాలో మొట్టమొదటిసారిగా మేమే ప్రవేశపెట్టామని వారు చెప్పారు. దాన్ని సవరించుకోండి. 1980లో కూడా ఓల్డ్ సిటీలో ఉర్దూ మీడియం రెసిడెన్షియల్‌స్కూల్స్ పెట్టాం . 2007లోనేను as a Minority Welfare Minister గా ఇంగ్లీష్‌మీడియంలో 11 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాను. వరంగల్ హెడ్‌క్వార్టర్‌లో ఒక బిల్డింగుకి ఐదెకరాల భూమి కూడా ఇచ్చాం, బిల్డింగు దాదాపు పూర్తవుతోంది. కామారెడ్డిలో బిల్డింగు పూర్తి అయింది, విజయవంతంగా స్కూలు నడుస్తోంది. నిజామాబాదు, జహీరాబాదులో కూడా ఇచ్చాం. కాబట్టి ఇదే మొదటిసారి కాదు. అలాంటి ఆరోపణలు విత్‌డ్రా చేసుకోండి. It is a continuous process.

శ్రీ డి. రాజేశ్వర్‌రావు: అధ్యక్షా, రెసిడెన్షియల్‌స్కూల్స్‌లో మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రభుత్వం ఊహించిన దానికంటె మంచి ఫలితాలు వస్తున్నాయి. రెసిడెన్షియల్ సిస్టంలో పదో తరగతి, ఇంటర్మీడియేట్ కోర్సులో మంచి ఫలితాలు వస్తున్నాయి. గవర్నమెంటు మంచి పని చేస్తున్నపుడు ప్రోత్సహించాలి, అభినందించాలి గానీ వేరే రకంగా పోతే బాగుండదని మనవి చేస్తున్నాను. నిజామాబాదు జిల్లా, హజ్గల్ గ్రామంలో ఒక ఉర్దూ మీడియం మైనారిటీ హైస్కూల్ ఉంది. దీంట్లో ఒకే ఒక టీచర్ ఉన్నారు. ఫస్ట్ క్లాస్ నుంచి పదో తరగతి వరకు చెప్పడానికి అక్కడ ఒకే టీచర్ ఉన్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లు మైనారిటీ వర్గాలు ఎక్కడ ఎక్కువ ఉంటే అక్కడ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. జుక్కల్‌నియోజకవర్గంలో హజ్గల్, సుల్తాన్‌పేట, బిచ్‌కుంద వంటి గ్రామాలలో 80శాతం ప్రజలు ముస్లిం మైనారిటీలున్నారు. ఆ ప్రాంతాలకు ప్రాధాన్యతనిచ్చి అక్కడ రెసిడెన్షియల్‌స్కూల్స్ ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి కాబట్టి ఆమేరకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడిప్పుడే ముస్లింలు ఆడా మగా అనే తేడా లేకుండా తమ పిల్లలను చదివించడానికి ముందుకు వస్తున్నారు కాబట్టి ముస్లిం జనాభా అధికంగా ఉండే చోట ఈ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను స్థాపించాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: సార్, ఈ 2016-17 విద్యాసంవత్సరానికి సంబంధించి శాంక్షన్ 70 స్కూల్స్‌కి తీసుకున్నాం. 67 లొకేషన్స్ ఐడెంటిఫై చేశాం. అందులో 37 బాలురకు, 30 బాలికలకు ఇప్పటికే శాంక్షన్ ఇవ్వడం జరిగింది. 2016-17 విద్యాసంవత్సరం నుంచి ఈ 67 స్కూల్ పని చేయడం ప్రారంభిస్తాయి. వాటిని అద్దె భవనాలలో ప్రారంభించబోతున్నామని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇంకా ఎక్కడైనా రిక్వైర్‌మెంటుంటే, మైనారిటీ పాపులేషన్ ఎక్కువగా ఉంటే, గవర్నమెంటుకి మీరు ప్రతిపాదనలు ఇవ్వండి, తప్పకుండా వాటిని కన్సిడర్ చేసే ప్రయత్నం చేస్తాం.

పెద్దలు షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ – ఇది మొట్టమొదటిసారి కాదని అన్నారు. ముఖ్యమంత్రిగారు ఇంత పెద్ద ఎత్తున 70 రెసిడెన్షియల్‌స్కూల్స్‌ను ఒకేసారి ఇవ్వడం భారతదేశంలోనే ప్రప్రథమం అని మళ్లీ నేను రిపీట్ చేస్తున్నాను. కారణం ఏమంటే భారతదేశంలో ఎక్కడా కూడా ఇప్పటి వరకు మైనారిటీల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్‌స్కూల్స్ లేవు. వేరే రాష్ట్రాలలో ఎక్కడా కూడా మైనారిటీల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూల్స్ లేవు. ఇప్పుడు ఉమ్మడి మన తెలంగాణ రాష్ట్రంలో 12 రెసిడెన్షియల్‌స్కూల్స్ మాత్రమే పని చేస్తున్నాయి. వాటిల్లో కూడా ఉపాధ్యాయుల ఖాళీలున్నాయి. ఉర్దూ మీడియం పోస్టుల ఖాళీలున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తప్ప భారతదేశంలో ఏరాష్ట్రంలో కూడా మైనారిటీ రెసిడెన్షియల్‌స్కూల్స్ లేవు. ఈరకమైన విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్న మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. మైనారిటీ విద్యను మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో, వాళ్ల లిటరసీ లెవెల్స్, వాళ్ల ఎన్‌రోల్‌మెంట్, వాళ్ల విద్యా ప్రమాణాలు అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంత బ్రహ్మాండమైన నిర్ణయం తీసుకున్నారు. వారికి ఈసభాముఖంగా మైనారిటీల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: గౌరవ సభ్యులందరూ సహకరించి మొట్టమొదటిసారిగా పది ప్రశ్నల సమయాన్ని సద్వినియోగం చేసుకుని పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకించి గౌరవ డెప్యూటీ చీఫ్ మినిష్టర్ గారికి, మంత్రులందరికీ నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పుడు స్పెషల్ మెన్షన్స్ టేకప్ చేద్దాం. స్పెషల్ మెన్షన్స్‌ని క్లుప్తంగా చదివి వినిపించండి. సంబంధిత మంత్రిగారు నోట్ చేసుకుంటారు.

## II. ప్రత్యేక ప్రస్తావన

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావుః అధ్యక్షా, ఈ నెల మార్చి 8వ తారీఖున మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రక్కన ఉన్న మహారాష్ట్ర ప్రభుత్వంతో గోదావరి జలాలకు సంబంధించి ఒక మంచి ఒప్పందం చేసుకుని వస్తున్న శుభ సందర్భంలో నేను ఎయిర్‌పోర్టుకి వెళ్లడం జరిగింది. అక్కడ ముఖ్యంగా మన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఎగ్జిట్ నెం. 3 నుండి ఎంట్రీ ఇచ్చారు. అక్కడ ఒక పోలీసు ఆఫీసర్ by name Mr. Jagan, Bollaram Police Station Inspector నా కారుని ఆపి ఒక రౌడీతో మాట్లాడినట్లుగా నాతో సంభాషించడం జరిగింది. నేను శాసనమండలి సభ్యుడినని చెప్పినప్పటికీ కూడా – ముందు నువ్వు కారు నుంచి దిగు అని చాలా అవమానకరంగా వారు మాట్లాడడం జరిగింది. This amounts to breach of privilege. ప్రస్తుతం మనకిప్పుడు ప్రివిలేజెస్ కమిటీ లేదు కాబట్టి, మీరు as a Chairman గా ఇలాంటి సంఘటనలు మరోకసారి జరగకుండా మా రెస్క్యూకి రావాలి. ఒకవైపు మనం ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెబుతున్నాం. కానీ కొంత మంది పోలీసు అధికారులు మాత్రం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఒక ప్రజాప్రతినిధితోటే ఆవిధంగా పోలీసులు వ్యవహరించినపుడు ఇక సామాన్యులతో ఏవిధంగా వ్యవహరిస్తారో మనం ఊహించుకోవచ్చు. దయచేసి ఈవిషయాన్ని సీరియస్‌గా తీసుకోండి. మా సభ్యులందరి రెస్క్యూకి మీరు రావాలి. మళ్లీ ఇటువంటి సంఘటనలు జరగకుండా, exemplary గా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను అధ్యక్షుల వారికి అందజేయడం జరిగింది)

మిస్టర్ ఛైర్మన్ః సభ్యుల ప్రొటోకాల్‌కి సంబంధించిన విషయాన్ని గౌరవ డెప్యూటీ చీఫ్ మినిస్టర్ కడియం శ్రీహరి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. సభ్యుల ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగి వారి మనోభావాలు దెబ్బతింటున్నపుడు వెంటనే బాధ్యులపై మీరు సీరియస్‌గా చర్యలు తీసుకోవాలి. మొన్న ఖమ్మంలో కూడా సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి ఒక హోటల్‌లో ఇలాంటి సంఘటనే జరిగింది. వెంటనే ఆవిషయాన్ని సెక్రటరీగారి ద్వారా గవర్నమెంటు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎక్కడ సభ్యుల మనోభావాలు దెబ్బతిన్నా వెంటనే ఆవిషయాన్ని గవర్నమెంటు దృష్టికి తీసుకెళ్లి కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః గౌరవ ఛైర్మన్‌గారి ఆదేశాలను పాటిస్తాం.

## III. ANNOUNCEMENT

**MR. CHAIRMAN: "**I have to acquaint the House that on 10th March, 2016, the Governor was pleased to Address the Members of both the Houses of Legislature and a true copy of the Address has been laid on the Table of the House."

### ఆ. వాయిదా తీర్మాన తిరస్కరణ

మిస్టర్ ఛైర్మన్ః రాష్ట్రంలో నెలకొని ఉన్న కరువు పరిస్థితి మరియు దాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వ వైఫల్యంపై చర్చించాలంటూ సభ్యులు శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైంది.

## IV. PAPERS LAID ON THE TABLE

1. A copy of the Greater Hyderabad Municipal Corporation (Amendment) Ordinance, 2016 (Ordinance N o. 1 of 2016), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

2. A copy of the Telangana Right to Fair Compensation and Transparency in Land Acquisition Rehabilitation & Re-settlement Rules, 2014 issued in G.O.Ms.No. 50, Revenue (JA & LA) Department, Dt. 19-12-2014, as required under Section 111 of the Right to Fair Compensation and Transparency in Land Acquisition Rehabilitation and Re-settlement Act, 2013 (Act No. 30/2013.)

3. A copy in each of the 13th and 14th Annual Reports of Northern Power Distribution Company of Telangana Limited for the years 2012-13 and 2013-14, as required under Section 617, 619-A and 619-B of the Companies Act, 1956 (Section 395 of the Companies Act).

4. A copy in each of the 75th and 76th Annual Reports of Nizam Sugars Limited for the years 2012-13 and 2013-14, as required under Section 619-A of the Companies Act, 1956.

## V.PAPERS PLACED ON THE TABLE

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 11th March, 2016.

టీ విరామం కొరకు సభను పది నిముషాలు వాయిదా వేయడమైంది.

**12.20 మ.** (The House then adjourned at 12.15 p.m.for tea break for ten minutes)

(తేనీటి విరామానంతరం సభ మ.12.30గం.లకు పునః ప్రారంభమయింది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

ఛైర్మన్ : గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించాల్సిందిగా డా.పల్లా రాజేశ్వర రెడ్డి గారిని కోరుతున్నాను.

## VI. 2016 గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

DR. PALLA RAJESHWAR REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That the Members of Telangana Legislative Council, assembled in this Fourth Session, are deeply grateful to the Governor for the Address which he has pleased to deliver to the Members on 10th March, 2016.

అధ్యక్షా, ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మొదటగా మాట్లాడే అవకాశం ఇచ్చిన గౌరవ అధ్యక్షులకు, ప్రభుత్వానికి మరియు మాననీయ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మనందరికీ తెలుసు, తెలంగాణ తెచ్చుకోవడానికి తెలంగాణ ప్రజలు ఎంత కష్టపడ్డారో తెలంగాణ ఉద్యమం సాగిన 14 సంవత్సరాలు కూడా తెలంగాణ ఉద్యమ నినాదం నీళ్లు, నిధులు, నియమాకాలు. ఎంత కష్టపడి ప్రజలు తెలంగాణను తెచ్చుకున్నారో అంతే ఇష్టపడి తెలంగాణ రాష్ట్రసమితిని అధికారంలోకి తెచ్చుకోవడం జరిగింది. అత్యంత ఇష్టంతో ప్రియతమ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని ముఖ్యమంత్రి చేసుకోవడం సభ్యులందరికీ కూడా తెలిసిందే. ఇక్కడ గత 21 మాసాల్లో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేసిన కార్యక్రమాల్ని క్రోడీకరించి, గవర్నర్ గారి ప్రసంగంలో చక్కగా పొందుపరిచి తన ప్రసంగ రూపంలో చెప్పడం జరిగింది. నేను ఇక్కడ ముఖ్యంగా మూడు విషయాల మీద ఏదైతే ఉద్యమ ట్యాగ్‌లైన్లో నీళ్లు, నిధులు, నియవమాకాలున్నాయెూ వాటి గురించి కొద్దిగా ప్రస్తావించదలచుకున్నాను.

మనందరికీ కూడా ఇవాళ్ల వ్యవసాయ రంగం అనేది చాలా ముఖ్యమైనది. ఆ వ్యవసాయ రంగాన్ని ఆరు దశాబ్దాలుగా పాలన చేసిన పాలకులు ఏవిధంగా దానిని కునారిల్లజేశారు. దానికి తెలంగాణ రాష్ట్రసమితి ప్రభుత్వం రాగానే ఈ 21నెలల్లో చేసిన చర్యలన్ని కూడా సభ్యులందరికీ తెలిసిందే. చిన్న, చిన్న కార్యక్రమాలు ఏవైనా ఉన్నట్లయితే తొందరగా చేయవలసిన కార్యక్రమాలు చేస్తూ, దీర్ఘకాలికంగా చేయవలసిన పనులకు కూడా కావలసిన ఎత్తుగడలు, పథకాలు వేసుకోవడం జరిగింది. మీకు తెలుసు, రాష్ట్రవిస్తీర్ణం మొత్తం 2.87కోట్ల ఎకరాల భూమి ఉంటే, సాగుకు అవకాశం ఉన్న భూమి 1.57కోట్లు. అందులో ఈరోజు సాగవుతున్నది 1.24కోట్లు. అందులో సాగునీరు అందుతున్నది మాత్రం 57.23లక్షల ఎకరాలకు మాత్రమే. మిగతాదంతా కూడా బోర్లమీద గానీ, బావుల మీద గానీ ఆధారపడుతున్నది దాదాపుగా 42లక్షల ఎకరాల వరకు ఉన్నది. కాలువలు, ట్యాంకుల ద్వారా ఆధారపడుతున్నది దాదాపుగా 14.42లక్షల ఎకరాలు ఉన్నది.

అంటే, మొత్తం వ్యవసాయానికి యోగ్యమైన భూమి, సాగునీరు అందిస్తున్న భూమి దాదాపు 42లక్షలు ఉంటే ఈరోజు ఎక్కువగా బోర్లు, బావుల క్రిందనే ఉన్నది. దానికి కావాల్సింది ఏమిటనేది మన వ్యవసాయ ఆధారిత కుటుంబాలందరికీ తెలుసు. సమయానికి విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడం. నాణ్యమైన విత్తనాలని, ఎరువులని ఈ 21మాసాల్లో సమయానికి అందించగలిగాము. అయినా రైతులు ఆరు దశాబ్దాలుగా పడుతున్న బాధల్లో ముఖ్యంగా నీరు లేకపోవడం, సరైన సమయానికి విత్తనాలు, ఎరువులు రాకపోవడం అలాగే బోర్లు, బావుల మీద ఆధారపడుతున్న వారికి విద్యుత్తు లేకపోవడమనేది అందరికీ తెలిసిన విషయమే. అయితే విత్తనాలు, ఎరువులని సమయానికి ఇచ్చినా విద్యుత్తు కోసం చేసిన కృషిచాలా అభినందనీయం. ప్రభుత్వం రాకముందు శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు మ్యానిఫెస్టోలో చెప్పినప్పుడు అనేకమంది విమర్శించారు. వచ్చిన మూడు రోజుల్లో కూడా కెసిఆర్ విద్యుత్తును ఎట్లా తెస్తావ్ అని వెక్కిరించిన సందర్భాలున్నాయి. వాటన్నింటికి ఆరు నెలల లోపల్నే తిమ్మిని బమ్మి చేసినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఏ రైతు కూడా విద్యుత్తు లేక మోటర్ ఆగిపోయిందన్న సందర్భం లేదు. మొత్తం కూడా తెలంగాణ రాష్ట్రంలో ఈయొక్క 42లక్షల ఎకరాలు సాగు చేయాల్సిన నీటిని తోడటానికి ఏవైతే బోర్లున్నాయో వాటికి ఆరు గంటల విద్యుత్తును నిరాటంకంగా ఇచ్చిన చరిత్ర ఈరోజు శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి ప్రభుత్వానికే దక్కుతుంది. అంతేగాకుండా విద్యుత్తు గురించి మిగతా సెక్షన్స్ ఎవరైతే ఇబ్బంది పడుతున్నారో, ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలైతే గత ఇరవై సంవత్సరాల్లో ఏనాడు కూడా ఖచ్చితంగా పన్నెండు నెలలు పని చేసింది లేదు.

ప్రతి సంవత్సరం మూడు, నాలుగు నెలల్లోనే బంద్ అయ్యేటివి. అనేకమంది కార్మికులు రోడ్డుమీద పడేవారు. అలాంటి సందర్భాల్లో కేవలం ఆరు నెలల్లోనే సూక్ష్మ పరిశ్రమల్ని అద్భుతంగా నడిపిస్తూ ఏ కార్మికుడు కూడా రోడ్డుమీదకు రాకుండా సంతోషపడుతున్నారు. అదేవిధంగా డొమెస్టిక్ వాటికి కావాల్సిన ఏర్పాట్లను కూడా చాలా అద్భుతంగా చేయడం జరిగింది. అందులో విద్యార్థులు కూడా ఎండాకాలంలో పరీక్షలు వ్రాయడానికి ఇబ్బంది పడేది. ఈరోజు వారికి కూడా చాలా సౌకర్యంగా ఉన్నది. అపార్టుమెంట్లల్లో నివాశిస్తున్న వారు కూడా నెలకు అదనంగా నాలుగైదు వందలు జనరేటర్లు తీసుకొని వచ్చేది. ఇవన్నీ కూడా చాలా సౌకర్యవంతంగా చేయడం జరిగింది.

మొత్తంగా శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు ఒక ఎలక్ట్రికల్ ఇంజనీరుగా మారి, ఎలక్ట్రికల్ వ్యవస్థను మొత్తంగా అవపోసన పట్టి ఈరోజున 24వేల మెగావాట్ల కోసం ఏర్పాట్లు చేసుకొని దానికి కావాల్సిన రూ.91,500కోట్లను Power Finance Corporation, Rural Electrical Corporation ద్వారా సంపాదించి Government to Government (G to G) ద్వారా భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఒక BHELతో గానీ, GENCOతో గానీ, 15నిమిషాల్లోనే ఒక MOU ఇచ్చిన చరిత్ర ఈ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారికే దక్కింది.

ఒకవైపు విద్యుత్తుని ఎక్కడెక్కడ ఉత్పత్తి చేయాలి, దానికి కావాల్సిన భూసేకరణ, నిధుల సేకరణ, అనుమతులు ఇవన్నీ కూడా స్వయంగా తాను మరియు ఇంజనీర్లందరూ కూడా నాయకత్వం వహించి ఈరోజు రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్యుత్తు లేదు అనేది లేకుండా చేయగలిగారు. విద్యుత్తు గురించి ఎంత చెప్పుకున్నా ఒడవని ముచ్చటే అవుతుంది తప్ప, ఖచ్చితంగా అదొక తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వానికి విజయగాథ అని నేను ఖచ్చితంగా చెప్పదలచుకున్నాను.

**12.40 మ.** మాకు తెలుసు ఇవ్వాళ ఎక్కడైతే చెరువులను బాగు చేసుకున్నామో, ఎక్కడైతే వర్షాలు పడ్డాయో, అక్కడరైతులు ఆనందంగా ఉన్నారని మాకు తెలుసు. గత వాస్తవాలను మేము చెప్పదలచుకున్నాం. గత సీమాంధ్ర పాలకులు కావాలని చెరువులన్నీ ధ్వంసం చేసిన మాట వాస్తవం. ధ్వంసం చేసిన చెరువులను పునరుద్ధణకోసం మొదటి ఫేజ్‌లో చేసిన మాట వాస్తవం. ఉదాహరణకు, వరంగల్ జిల్లాలో ఉన్న నర్సంపేట ఏరియాలో రైతుల కళ్లలో కన్నీళ్లను చూడటం జరిగింది. చెరువుల పునరుద్ధరణ మొదలైన తర్వాత, చెరువులు నిండిన తర్వాత అక్కడికి అనేక మంది పెద్దలు వచ్చి దాని మీద చాలా సంతృప్తి చెందారు. కానీ ఇవ్వాళ చెరువులు నిండిన తర్వాత, ఆ కన్నీళ్లే రైతుల కళ్లలో ఆనందబాష్పాలుగా మారడం మేము చూశాం. కాబట్టి కేసిఆర్ గారు మిషన్ కాకతీయ పథకం ద్వారా ప్రతి నీటి బొట్టును ఎలా ఒడిసి పట్టుకోవాలో తెలిసిన వ్యక్తి. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమం భారతదేశంలో ఏ రాష్ట్రప్రభుత్వం కూడా చేయలేదని మాత్రం గర్వంగా చెప్పదలచుకున్నాను.

రెండవ విషయం, ఇవ్వాళ ఇదే కాదు జల చౌర్యాలు చూశాం, మనకు కావాల్సిన ప్రాజెక్టులను మొదలు పెట్టారు, ఒప్పందాలు కూడా చేసుకున్నారు, కానీ ప్రాజెక్టులు కట్టలేదు. అవి మొత్తం స్కా.మ్‌లు, మిగతా వాటిగానే మిగిలి పోయిన సందర్భాలున్నాయి. అందుచేత వాటన్నింటి మీద సవివరంగా, ఇరిగేషన్ పాలసీ మీద కేసిఆర్ గారు గత 21 నెలలుగా చేసిన దాని గురించి ఖచ్చితంగా చెప్పదలచుకున్నాను. ముఖ్యంగా ఇంతకు ముందే మహారాష్ట్రతో జరిగిన అద్భుతమైన ఒప్పందం గురించి మీకు తెలుసు. ఇంత వరకు వివిధ దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయి. అంతర్ రాష్ట్ర వివాదాలు జరుగుతున్నాయి. అలాగే జిల్లాకు, జిల్లాకు మధ్య, ఒక కుటుంబంలోని ఇద్దరు అన్నదమ్ముల మధ్య కూడ నీటికోసం ఇవ్వాళ యుద్ధాలు జరుగుతున్నాయి. ఇటువంటి సందర్భంలో కేసిఆర్ గారు రాజనీతిజ్ఞతతో, తన చాతుర్యంతో, ఇవ్వాళ పక్కనున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రిని ఒప్పించి, 6 ప్రాజెక్టులకు సంబంధించి కొత్త ప్రాజెక్టులు, పాత ప్రాజెక్టులు, రాబోయే ప్రాజెక్టులన్నింటి మీద ఒప్పందం చేసుకోవడం జరిగింది. దాని మీద అనేక మంది అనేక విధాలుగా మాట్లాడటం జరిగింది. అందులో ముందుగా పెన్‌గంగ ప్రాజెక్టు మీద ఇప్పటికే ఒప్పందం జరిగిందని చెబుతున్నారు.

అసలు పెన్‌గంగ బ్యారేజీ కట్టడం మొదలు కాలేదు. 58,000 ఎకరాలకు పెన్‌గంగ బ్యారేజీ పూర్తయితే మనకు నీళ్లొస్తాయి. 5.1 టియంసిలు మనకు రావల్సి ఉంది. ఆ ప్రాజెక్టులో ఆల్‌రెడీ అగ్రిమెంట్ చేసుకున్నామని చెబుతున్నారు. అదేవిధంగా1978లో వాళ్లు మొట్టమెదటి సారిగా అగ్రిమెంటు చేసుకున్నారు. మొన్న 2012లో మళ్లీ చీఫ్ ఇంజనీర్లతో సమావేశమై అగ్రిమెంటు చేసుకోవడం జరిగింది. కానీ, సమావేశాలు, అగ్రిమెంట్లు అవుతున్నాయి తప్ప, వాటియొక్క నిర్మాణం మాత్రం మొదలు కాలేదు. అందుకే ఈ రోజున పెన్‌గంగ ప్రాజెక్టు మీద వస్తున్న రాజుపేట, చనాక, కొరాట, పిన్ పహడ్ ఈ మూడు చిన్న బ్యారేజిలన్నింటి మీద, మనం ఒక ఒప్పందం చేసుకోవడం జరిగింది. అందులో చనాక, కొరాట ప్రాజెక్టుల్లో మనకు 80 శాతం వాటా ఉంది కాబట్టి, దానిని మొదలు పెట్టి, మిగతా రెండు ప్రాజెక్టులను మహారాష్ట్ర మొదలు పెట్టేటట్లు ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఎందుకంటే, ప్రాజెక్టుల గురించి మాట్లాడుకుంటే రైతన్నలకు మిగిలేది కన్నీటి గాధే తప్ప, మరొకటి కాదు. ఏవైతే ప్రాజెక్టులను ఒప్పుకున్నామో, దాని ద్వారా మనకు 58,000 ఎకరాలకు పెన్‌గంగ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా రాబోతుందని చెప్పవచ్చు. అదేవిధంగా ప్రాణహిత-చేవెళ్ల గురించి ఇంతకు ముందున్న పాలకులు గొప్పగా చెబుతున్నారు. 2008వ సంవత్సరంలో దీని కోసం రూ.38,500/-ల కోట్లతో, పదహారున్నర లక్షల ఎకరాలకు నీరందించాలనే లక్ష్యంగా వారు పెట్టుకున్నారు. మరేమైంది?

152 ఫీట్లు కాదు 158 ఫీట్ల వరకు మహారాష్ట్రతో ఒప్పందం చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం, మహారాష్ట్ర ప్రభుత్వం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 2008 నుండి 2014 వరకు ఈ మూడు ఒకటే పార్టీ ప్రభుత్వంగా ఉన్నాయి. అయినా 2008వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు మిమ్ములను బ్యారేజిలు కట్టకుండా ఆపిందెవరు?

మీరెందుకు కట్టలేకపోయారు? 152 ఫీట్ల వరకున్న దానిని 148 ఫీట్లకు తీసుకొస్తామంటే, దానిమీద ఏదో రాద్ధాంతం చేయడానికి సిద్ధపడుతున్నారు. దయచేసి ప్రతిపక్ష సభ్యులందరు ఒకటే అర్థం చేసుకోవాలి. మీరు ఇంతకుముందు చేసిన ప్రాణహిత–చేవెళ్లలో మీరిచ్చే నీళ్లు 54,000 ఎకరాలకు మాత్రమే, ఇవ్వాల మేము చేసింది 54,000 ఎకరాలు తుమ్మిడి హట్టి దగ్గర ఇంతకు ముందు ప్రపోజ్ చేసి, ప్రాజెక్టును కొనసాగిస్తూ, దానిక్రింద ఏదైతే కాలువలు, డిస్ట్రిబ్యూటరీ, రిజర్వాయర్లద్వారా మరొక 1,46,000. మొత్తం ఇవ్వాల ఆదిలాబాద్ సస్యశామలం కావడానికి ఈ ఒప్పందంలో నాల్గవ భాగమైన ప్రాణహిత–చేవెళ్లను, తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు కట్టబోతున్నాం. దాని ద్వారా 2,10,000 ఎకరాలతో ఆదిలాబాద్ రైతాంగానికి ఖచ్చితంగా నీళ్లిస్తామని మేము చెప్పదలచుకున్నాం. అదేవిధంగా మేడిగడ్డ బ్యారేజి గురించి అనేక మంది అనేక విధాలుగా మాట్లాడటం జరుగుతుంది. గోదావరి నది నుండి ఎంత నీళ్లు వస్తున్నాయో, ఆ నీటిని ఏ విధంగా ఒడిసి పట్టుకోవాలో దానికి సంబంధించి నివేదికలు ఇవ్వడమైంది.

సీమాంధ్ర పాలకులు ఆ నివేదికలను తారుమారు చేసి, తమకు కావల్సిన విధంగా జల చౌర్యానికి పాల్పడుతున్నారు. కాబట్టి కేసిఆర్ గారు 21 నెలలు ఇరిగేషన్ ఇంజనీర్‌గా అవతారమెత్తి, అనేక మంది సలహాలు తీసుకొని, విశ్రాంతి ఇంజనీర్లు, ప్రస్తుతం ఉన్న ఇంజనీర్లు, జర్నలిస్టులు, అనేక మంది రాత్రింబవళ్లు కష్టపడి, ఇవ్వాళ గోదావరి, ప్రాణహిత, ఇంద్రావతిలో ఎక్కడైతే నీటి లభ్యత ఉన్నదో, అక్కడ ఖచ్చితంగా బ్యారేజిలు కట్టాలనే ఉద్దేశ్యంతో, మొదటగా తుమ్మిడి హట్టి దగ్గర నుంచి కొనసాగుతోంది. రెండవ ఒప్పందంలో భాగంగా ఇవ్వాళ మేడిగడ్డ బ్యారేజిని కట్టడానికి మేము సిద్ధంగా ఉన్నాం. మేడిగడ్డ బ్యారేజి తర్వాత ఎగువ భాగంలోనే, ఎక్కువ నీటి లభ్యత ఉన్న దగ్గర, భూమి ఎక్కువగా మునగకుండా, మధ్యలో అన్నారం దగ్గర మరియు సింగుర్ దగ్గర రెండు లిఫ్ట్ ఇరిగేషన్ రిజర్వాయర్లు నిర్మించి, పైకి ఎల్లంపల్లికి నీరు ఇవ్వాలని, రివర్స్ ఇంజనీరింగ్‌లో, రివర్స్ వాటర్‌ను తీసుకోవడం జరుగుతుంది. ఈ ఎల్లంపల్లి ద్వారా 124 నుంచి 130 టియంసిల నీటిని ఒడిసి పట్టుకొని నిజామబాద్, కరీంనగర్, వరంగల్, మెదక్, నల్గొండ ఈ ఐదు జిల్లాలలో ఉన్న 10 లక్షల ఎకరాలకు నీటిని ఇవ్వడానికి, కేసిఆర్ గారు మేడిగడ్డ బ్యారేజి మీద అగ్రిమెంట్‌కు ఒప్పుకోవడం జరిగింది.

ప్రాణహిత–చేవెళ్లలో ఎక్కడ కూడా 10 టియంసిల కంటే ఎక్కువ రిజర్వాయర్లు లేవు. పదహారున్నర లక్షల ఎకరాలకు నీరు కావాలనుకున్నప్పుడు, మీ రిజర్వాయర్ల సైజ్ 10 టియంసిలు కూడా లేనప్పుడు నీరెల ఇస్తామనేది ఈనాడు ఉన్నటువంటి ప్రశ్న. కాబట్టి, ఇంతకు ముందు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుల మీద ప్యాకేజస్ ఏవైతే ఉన్నాయో, వాటిని ఉపయోగించుకొని, ఆ ప్యాకేజస్‌లో చిన్నగా ఉన్న కాలువలు త్రవ్వి, డిస్ట్రిబ్యూటరీ, రిజర్వాయర్లు ఎక్కడ పెద్దగా చేసుకోవాలో అక్కడ ప్రస్తుతం ఉన్న కాలువలన్నింటికీ, ఇంతకుముందు పెట్టిన ఖర్చు వృథా కాకుండా చేయడం. అలాగే అనేక ప్యాకేజస్‌ల ద్వారా ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరుకు, దాని నుండి కొమరవెల్లి మల్లన్న సాగర్‌కు, దాని నుండి కొండ పోచమ్మ రిజర్వాయర్‌కు నీళ్లఅందించే కార్యక్రమం కొనసాగుతోంది. కొమరవెల్లి మల్లన్న సాగర్, కొండ పోచమ్మ ద్వారా మెదక్ జిల్లాలోని రైతాంగానికి నీళ్లు అందించడానికి ఇవ్వాల ఏర్పాట్లు చేయడం జరిగింది. అదేవిధంగా నల్గొండ జిల్లాలో ఉన్న గంగుమల్ల దానిక్రింద బసవపురి రిజర్వాయర్‌లో కూడా ఈ రోజు నీటి కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధంగా మొత్తం ఆదిలాబాద్ మొదలుకొని వరంగల్ జిల్లా వరకు ఉన్న 6 జిల్లాలన్నింటికి మహారాష్ట్ర ఒప్పందం ద్వారా ఇక్కడున్న రైతాంగమే కాదు మహారాష్ట్రలోని రైతాంగం కూడా కెసిఆర్ గారికి జేజేలు పలుకుతోంది.

అదేవిధంగా దేవాదుల గురించి చూసినట్లయితే, మేము ఇంతకు ముందే దేవాదుల కట్టాం, దాని గురించి మీరిప్పుడు చేసేదేంటని అనడం జరిగింది. దేవాదుల అసలు ఎప్పుడు మొదలు పెట్టారు? మీరు మొదలు పెట్టిన నాటినుంచి, ఈ రోజు వరకు రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా 25 శాతం కూడా పూర్తి కాలేదు. అందుకే 71 మీటర్లలో నీటి లభ్యత ఉన్నదగ్గర కనీసం ఇంటేక్ వెల్‌ని ఏర్పాటు చేసుకోలేదు, ఇంతవరకు త్రవ్వలేదు. ఇంటేక్ వెల్‌ను ఇవ్వాళ దేవాదుల ద్వారా వరంగల్ జిల్లా రైతాంగానికి ఉపయోగపడే విధంగా దానికి 2 కిలోమీటర్ల దిగువన తుపాకుల గూడెం దగ్గర ఒక బ్యారేజీ కట్టి, దేవాదుల మొత్తం 165 లేదా 365 రోజుల వరకు నీళ్లు ఉండే విధంగా రీ–డిజైన్ చేశారు. మొన్ననే ఖమ్మం జిల్లాలో రెండు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేయడం జరిగింది. అందులో మొదటిది శ్రీ సీతారామ ప్రాజెక్టు, రెండవది భక్తరామదాసు ప్రాజెక్టు. గతంలో ఉన్న ప్రభుత్వాలు ఖమ్మంలో రెండు ప్రాజెక్టులున్నాయన్నారు. వాటిలో మొదటిది దుమ్ముగూడెం ఇందిరా ప్రాజెక్టు, రెండవది ఇందిరా సాగర్ రుద్రమ్మ కోట ప్రాజెక్టు. ఈ రెండు ప్రాజెక్టుల లక్ష్యం ఆరున్నర లక్షలు. ఈ ఆరున్నర లక్షలలో తెలంగాణకు 3.7 లక్షల ఎకరాలు, ఆంధ్రకు 2.8 లక్షల ఎకరాలు.

మన దగ్గర నుండి తీసుకున్న ఇందిరా సాగర్, రుద్రమ్మ కోట ప్రాజెక్టుల హెడ్‌రిజర్వాయర్స్ ఏడు మండలాలలో ఉన్నాయి కాబట్టి, ఈ రోజు మనం అక్కడ ప్రాజెక్టులు కడితే వాళ్ల పర్మిషన్ మనకు అవసరం ఉంటుంది కాబట్టి, దానికి రీ–డిజైనింగ్ చేసి, ఉన్న

నీటిపారుదల ఆయకట్టుతో, ఈ రెండు ప్రాజెక్టుల మధ్యలో ఉన్న గ్యాప్‌తో సహా, శ్రీ సీతారామ ప్రాజెక్టును 5 లక్షల ఎకరాలకు రోళ్లపాడు రిజర్వాయర్ ద్వారా కట్టడానికి ప్రభుత్వం సిద్ధమైంది. అదేవిధంగా పాలేరు నియోజక వర్గం కూడా 60 సంవత్సరాల నుండి నీళ్లు లేక బాధపడుతున్నారు. 6 నెలల్లో....... భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా దానిని కూడా పూర్తి చేయడానికి శంకుస్థాపన చేయడం జరిగింది. వచ్చే ఆగస్టు 15 నాటికి పాలేరు నియోజకవర్గానికి 60 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఇరిగేషన్ ఇంజనీర్‌గా మారిన కె.సి.ఆర్. గారు ఒక అద్భుత ఇంజనీర్ గా మారడం జరిగింది. అందుకే నీళ్ల గురించి ఒక స్పష్టమైన అవగాహన ద్వారా, మిషన్ భగీరథ ద్వారా ఉన్న నీటిని తీసుకోవడం, అదే విధంగా ఇక్కడి ప్రాజెక్టుల ద్వారా, ఇంతకు ముందు ప్రాజెక్టులు నిర్మించాలంటే 10 నుండి 20 సంవత్సరాలు పట్టేది. అదే విధంగా కొందరు మొబిలైజేషన్ అడ్వాన్సులు తీసుకొని, కాలువలు త్రవ్వి వదిలి వేయడం జరిగింది.

కానీ ఈ రోజు కాలువలు, మొబిలైజేషన్, డిస్ట్రిబ్యూటరీస్ మొదలైనవన్నీ కూడా ఒకటే సమయానికి జరగాలని నిర్ణయం తీసుకున్నారు.. ఇది గోదావరి ది అయితే కృష్ణా మీద కూడా రెండు నిర్ణయాలు చెప్పదలుచుకున్నాను. మనకు పెద్ద ప్రాజెక్టులు శ్రీశైలం, నాగార్జున సాగర్ అని చెప్పుకుంటాం. కృష్ణా నది నుండి జూరాలకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. జూరాల క్రింద ఉన్నటువంటి మిగతా ప్రాజెక్టులన్నీ కూడా నీరు లేకుండా ఉన్నాయి. ఈనాడు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఏదైతే చేపట్టామో, వాటి కోసం ప్రణాళికలు వేసుకోవడం, అయిదు రిజర్వాయర్‌ల కోసం టెండర్లు పిలవడం కూడా జరిగింది. దానిద్వారా మహబూబ్ నగర్, దక్షిణ తెలంగాణలో కరవు వాత పడుతున్న మహబూబ్ నగర్‌కి ఏడు లక్షల ఎకరాలకు, అదే విధంగా రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడం జరుగుతుంది. నల్గొండ జిల్లాలోని SLBC సొరంగమార్గం ద్వారా నీటిని అందిస్తామని చెప్పారు. అది 25 సంవత్సరాల నుండి కునారిల్లుతోంది. అక్కడ కనీసం సాగునీరు కాదు, మంచినీరు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంటే గత పాలకులు దానిని వదిలి పెట్టిపోయారు. కృష్ణా మీద నిర్మించే రిజర్వాయర్ ద్వారా పది లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని, వచ్చే మూడు సంవత్సరాలలో తొమ్మిది జిల్లాలలో ఉన్న దరిదాపుగా 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని కె.సి.ఆర్. గారు కంకణం కట్టుకున్నారు. నీళ్ల గురించి చెప్పాము ఇక నియామకాల గురించి చెబుతాం .

నియామకాలు: కొందరు ఇంటికో ఉద్యోగం ఇస్తామని అంటున్నారు, మేము ఎక్కడా కూడా అలా చెప్పలేదు ఇంకొకసారి మా మ్యానిఫెస్టో చూసుకోండి, కమలనాథన్ కమిటి చెప్పకున్నా కూడా ప్రభుత్వ ఉద్యోగాలన్నింటికి మేము జెన్కో, ట్రాన్స్‌కో, జలమండలి, ఇరిగేషన్‌లలో ఉద్యోగాలను ఇచ్చేసాము. పోలీస్ రిక్రూట్‌మెంట్ ద్వారా 9,300 ఉద్యోగాలను కండక్ట్ చేస్తున్నాము. అదే విధంగా గ్రూప్-2 కూడా కండక్ట్ చేస్తున్నాం. మా మ్యానిఫెస్టోలో ఉన్న విధంగా outsourcing వాళ్లకు కూడా జీతాలు పెంచాం. కాంట్రాక్టు ఉద్యోగులందరిని పర్మనెంట్ చెయ్యబోతున్నాం. 392 పరిశ్రమలకు అనుమతులిచ్చాం. రూ.34 కోట్లతో పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చారు. భారతదేశం లోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా టియస్-ఐపాస్ కూడా Single Window Without Grils అని ప్రవేశపెట్టాం. ఇప్పటికే 392 పర్మిషన్స్ ఇవ్వడం జరిగింది. 34 వేల కోట్లకు ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీనిద్వారా 1 లక్ష 30 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా మరికొన్ని ఇన్ డైరెక్ట్‌గా వచ్చే అవకాశాలు ఉన్నాయి. IT కంపెనీలు యాపిల్, గూగుల్, కాగ్నిజెంట్, అమెజాన్ మొదలైన సంస్థలు హైదరాబాద్‌లో పెట్టడం జరిగింది. నిన్ననే కాగ్నిజెంట్, సెజ్ రూ.150 కోట్ల పెట్టుబడితో 8 వేల ఉద్యోగాలు ప్రత్యక్షంగా మరియు 32 వేల ఉద్యోగాలు పరోక్షంగా రావడానికి కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు కూడా వచ్చాయి. అది ప్రభుత్వ ఉద్యోగమైనా, ప్రైవేటు ఉద్యోగమైనా స్థిరనిర్ణయంతో నిర్ణయాలు తీసుకొని అనేకమంది ఉద్యోగాలు పొందారు. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పటి బడ్జెట్ కన్నా ఇప్పటి బడ్జెట్ ఎక్కువగా ఉంది. 2015-16 బడ్జెట్‌లో లక్షా పదిహేను వేలు అయితే, Planned Budget రూ.52 వేల కోట్లతో బడ్జెట్ పెట్టుకున్నాం. పర్ క్యాపిటా ప్లాన్ ఇన్‌కమ్ కూడా 2013-14 కంటే కూడా రెట్టింపు అయింది. నేషనల్ గ్రోత్ రేట్ చూసుకుంటే భారతదేశ వ్యాప్తంగా 8.6శాతం ఉంటే , తెలంగాణ గ్రోత్ రేట్ 2015-16 సంవత్సరంలో 11.7 శాతం ఉన్నది. మన ప్రభుత్వాన్ని మనం ఏలుకుంటున్నాం కాబట్టి, మనం ఎలా అభివృద్ధి చెందాలో తెలుస్తుంది.

వ్యవసాయ రంగంలో కొన్ని కారణాల వల్ల 0.7 శాతం మాత్రమే గ్రోత్ ఉంది. అదే Industries and Manufacturing విభాగంలో గ్రోత్ రేట్ 8.3 శాతం నమోదయింది. సర్వీస్ సెక్టార్‌లో 14.9 శాతంగా నమోదు అయ్యింది. అంటే పర్ క్యాపిటా ఇన్‌కమ్ మనం చూసుకుంటే దేశవ్యాప్తంగా జాతీయ సగటు సంపాదన రూ.93,230/-లు ఉంటే 2013-14లో తెలంగాణ సగటు రూ.1.29 లక్షలు ఉంది. 2015-16లో రూ.1.43 లక్షలకు చేరుకుంది. అంటే మన ప్లాన్ బడ్జెట్ పెరిగింది. మన యొక్క వృద్ధి రేటు పెరిగింది. మన పర్ క్యాపిటా ఇన్‌కమ్ పెరిగింది. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఐటి సెక్టార్‌లో కూడా

రూ.68,250 కోట్లు ఎక్స్‌పోర్ట్ జరిగాయి. వీటి అన్నింటిని బట్టి మనం ఏం రాసుకున్నా మో అదే విధంగా ప్రభుత్వం పని చేస్తున్నది.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నిశితంగా గమనిస్తూ, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దిగ్విజయంగా ముందుకు నడుస్తు న్న తెలంగాణ ప్రభుత్వం ముందుచూపు, దూరదృష్టి, గల మన నాయకుడు కె.సి.ఆర్ ను గుర్తించి, గౌరవించి ముందుకు నడమని ఆశీర్వదిస్తున్న వేళ, తెలంగాణ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, విద్యా, వైద్య రంగాలలో తనదైన ముద్రని వేసింది. దానికి నిదర్శనం ఎన్నికలలో గెలుపు. అందుకే ఆయన ప్రవేశపెట్టిన అన్ని పథకాలు కూడా ఈనాడు ప్రజానికానికి చేరువలో ఉన్నాయి.

1.00 మ. మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ప్రతి పథకం కూడా ప్రజాహితంతో కూడి ఉన్నదే. కాబట్టి రాబర్ట్ ఫ్రాస్ట్ అనే ప్రసిద్ధ కవి చెప్పిన కొన్ని వాక్యాలు చెప్పి నేను ముగించబోతున్నాను.

*"The words are lovely, dark and deep. But, I have prominance to keep and miles to go before I sleep and miles to go before I sleep..."*

గమ్యం చేరేదాకా గమనం ఆగదు. తెలంగాణ పురోగమనం ఆగదు. ఆ దిశగా ఎన్నో అడుగులు, మరెన్నో అడుగులు. ఈ విధంగా ఉద్యమ లక్ష్యాన్ని తు.చ. తప్పకుండా పాటిస్తూ, సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా ఖచ్చితంగా మారుస్తామని, ఆ క్రమంలో అడుగులు వడివడిగా పడుతున్నాయని, ఆ విషయమే ఈ గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపరచబడిందని చెబుతూ, అందుకు వారికి మరొక్కసారి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## ANNOUNCEMENT

MR.CHAIRMAN: I am to announce to the House that Working Lunch has been arranged at 1.30 P.M. today for Hon'ble Members in the dining hall. All the Members are requested to participate in the Working Lunch.

అదే విధంగా ఈ రోజు గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమానికి సమాధానం పూర్తిచేయవలసిన అవసరం ఉంది. సభ్యులందరూ అందులో పాల్గొనాలి. రేపు ఈ అంశం చర్చ ముగియనందున, సభ్యులందరూ చర్చలో పాల్గొనవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. మొన్న వదు తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్‌గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించడానికి నాకు అవకాశం కల్పించినందుకు, తమరికి మరియు మీద్వారా ముఖ్యమంత్రిగారికి ముందుగా నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

రెండు సంవత్సరాల క్రితం ప్రత్యేక రాష్ట్రంగా మన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ఈ విషయంలో మనకు ఎన్నో అడ్డంకులు ఎదురైనాయి. అయినప్పటికీ మన రాష్ట్రం అభివృద్ధి పథంలో అప్రతిహతంగా ముందుకు సాగుతున్నది. వలస పాలకుల వక్రనీతి పుణ్యమా అని ఈ గడ్డ పై పేరుకుపోయిన అరవై ఏళ్ల దారిద్ర్యాన్ని ఒకవైపు కడిగివేస్తూనే, మరొకవైపు అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు మన ముఖ్యమంత్రిగారు చేస్తున్న కృషిని ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ గమనిస్తూ, గర్వపడేలా చెస్తున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది. మనం సాధించుకున్న తెలంగాణ ఆరు దశాబ్దాల పోరాట ఫలితం. వెలకట్టలేని త్యాగాలకు ప్రతీక. ఈ మహత్తరఘట్టానికి సరికొత్త నిర్వచనం చెప్పడానికి కొత్త ఆలోచనలతో, సరికొత్త విధానాలతో ముఖ్యమంత్రిగారు ముందుకు వెళుతున్నారు. బంగారు తెలంగాణను నిర్మించాలనే గట్టి పట్టుదలతో, గత ఇరవై ఒక్క నెలల కాలంలో వారు ఆవిష్కరించిన అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తాయి. గవర్నర్ గారి ప్రసంగం ఆ విషయాన్ని ఎంతో స్పష్టంగా చెప్పింది.

విభజనను అడ్డుకునే కుట్రలో భాగంగా మనకు ఎన్నో ఆటంకాలు కల్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మనకు పరిపాలించుకోవడమే చేతకాదని ప్రచారం చేసారు. అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అసలు కరెంటు లేకుండా, తెలంగాణ మొత్తం చీకట్లు అలుముకుంటాయని దుష్ప్రచారం చేశారు. తీవ్రవాదం ఎక్కువవుతుందని, హింస పెరిగిపోతుందని అప్పటి సమైక్య పాలకులు చెప్పారు. ఇక్కడ కూర్చున్న కొందరు నాయకులు కూడా అందుకు వంతపాడారు. అలాంటి అపవాదులన్నీ పటాపంచలు చేస్తూ, అభివృద్ధి పథంలో తెలంగాణను ముందుకు తీసుకువెళుతూ, అనేక సంక్షేమ పథకాలకు మన ముఖ్యమంత్రిగారు శ్రీకారం చుట్టడం జరిగింది. నిజమైన ప్రజాపాలన అంటే ఏమిటో దేశం నలుమూలలకు చాటి చెప్పారు.

మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఐఎఎస్ అధికారులతో పాటు కష్టించి పనిచేస్తున్నారు. ఏ శాఖలో చూసినా అధికారుల కొరత ఉన్నప్పటికీ, ఒంటి చేత్తో పరిపాలన విజయవంతంగా జరుపుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తూ, బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్నారు. ఇది ఆకర్షణీయమైన నినాదం మాత్రమే కాదు. స్వయం పాలన అనే మహత్తర లక్ష్యాన్ని వారు నిర్ణయించుకుని, పురోగతికి బాటలు వేస్తున్నారు. ప్రజలకు

మేలు జరిగే విధంగా అనేక ఉపయోగ కార్యక్రమాలు, ఉపశమన చర్యలు చేపడుతున్నారు. ప్రజల కష్టాలు శాశ్వతంగా తొలిగించడానికి పక్కా ప్రణాళికలతో ముందుకు పోవాలన్నది వారి ధ్యేయం.

ఆరు దశాబ్దాలు పోరాడి సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి జరగకపోతే ఫలితం ఉండదని భావించి, ముఖ్యమంత్రిగారు అవాంతరాలను అధిగమిస్తూ, ఆదర్శవంతమైన పాలనను మనకు అందిస్తున్నారు. అందుకే వారు జనహృదయ నేతగా నేడు వెలుగొందుతున్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో 85 శాతానికి పైగా ఉన్న బడుగు, బలహీన వర్గాల వారు, మైనారిటీ సోదరులు అభివృద్ధి చెందితేనే నిజమైన బంగారు తెలంగాణ అని గుర్తించి, ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగింది. రాష్ట్ర బడ్జెట్‌లో అత్యధిక భాగం సంక్షేమ రంగానికే కేటాయిస్తూ, తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషిచేస్తున్నారు. గత ప్రభుత్వాలు కేవలం రెండు వందల రూపాయల పింఛను మాత్రమే ఇచ్చేది. అది అవసరాలు తీర్చేది కాదు. ప్రజలు గౌరవంగా బ్రతుకలేకపోయేవారు. పెరిగిన ధరలతో వృద్ధులైన వారు పడే ఇబ్బందులు గుర్తించి, మన గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో ఆ పింఛన్‌ను వెయ్యి రూపాయలకు పెంచడం జరిగింది. అదే విధంగా ఐదు వందల రూపాయలున్న వికలాంగుల పింఛనును పదిహేను వందలకు పెంచారు. ఈ విధంగా పింఛన్ల పెంపుదల వల్ల వృద్ధులకు, వికలాంగులకు వారివారి ఇళ్లలో కుటుంబ సభ్యుల నుండి గౌరవ మర్యాదలు లభిస్తున్నాయి. వారు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఈ పింఛన్ ఎవరిద్వారా వస్తున్నదని మేము అడిగితే, నా పెద్దకొడుకు కెసిఆర్ ద్వారా మాకు వెయ్యి రూపాయలు, పదిహేను వందలు వస్తున్నాయని వారు సంతోషంగా చెప్పారు.

(అంతరాయం)

ఆసరా పింఛన్ల కొరకు గత ప్రభుత్వంలో ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం నలభై ఆరు వేల కోట్ల రూపాయలు పింఛన్ల కొరకు ఖర్చు పెడుతున్నది. సమగ్ర సర్వే జరిపినప్పుడు పింఛన్లు రద్దవుతాయని ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేసాయి. ఏ ఒక్కరి పింఛను కూడా తీసివేయలేదు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పింఛన్ల పంపిణీ జరుగుతున్నది. భారతదేశంలోని ఇరవై తొమ్మిది రాష్ట్రాల్లో తెలంగాణ ఈ విషయంలో అగ్రస్థానంలో ఉందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్: అధ్యక్షా, వారు ఎంత సేపు మాట్లాడినా వినడానికి మేము సిద్ధంగా, ఓపికతో ఉన్నాము. అయితే, ప్లాన్ బడ్జెట్‌లో కేటాయింపు రూ.52,000 కోట్లు. మీరేమో రూ.45,000 కోట్లు అంటున్నారు. దయచేసి రికార్డు సరిచేసుకోండి.

తెలంగాణలో ఇదే మొదటి ప్రభుత్వం. గత ప్రభుత్వం అంటే అది ఉమ్మడి రాష్ట్రం. అది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఇది తెలంగాణ ప్రభుత్వం. ఇది అందరి తెలంగాణ. మా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ వచ్చింది. అది జ్ఞాపకం పెట్టుకోండి.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఈ సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రజల్లోకి వెళ్లాయి. అలాగే ఎవరూ అడగకపోయినా, ముఖ్యమంత్రిగారు ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తున్నారు. గతంలో హాస్టళ్లలో ముతక బియ్యం ఇచ్చేవారు. ఇప్పుడు కోటాను పెంచి, సన్నబియ్యం అందచేస్తున్నారు. ఎంత ఖర్చయినా పరవాలేదు, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలి, వారి భవిష్యత్తు బాగుండాలి అనే సత్సంకల్పంతో ముఖ్యమంత్రిగారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అలాగే అంగన్‌వాడీ వర్కర్స్‌కి జీతాలు పెంచడం జరిగింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పని అనేక పథకాలు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి ప్రవేశపెట్టి, పేదింటి పెళ్లికాని ఆడపిల్లల ముఖాల్లో ఆనందాన్ని నింపారు. ప్రభుత్వం తరపున పెళ్లికి రూ.51,000ఇచ్చి, వారికి చేయూతనందిస్తున్నారు.

అదే కాకుండా ఏ వర్గాన్ని కూడా విస్మరించకుండా ఉద్యోగస్థులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే. అలాగే అధ్యక్షా, మైనారిటీల సంక్షేమానికి ఈరోజు పెద్ద ఎత్తున రూ.2130 కోట్లు కేటాయించడం జరిగింది. వాళ్ల పిల్లలకు రెసిడెన్సియల్ స్కూల్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. రంజాన్ పర్వదినానికి రెండు రోజులు సెలవు ఇవ్వడం జరిగింది. ధావత్, ఇఫ్తార్ విందు కూడా ప్రవేశపెట్టి, ముస్లీం సోదరులను సముచితంగా గౌరవించడం జరిగింది.

(అంతరాయం )

మహిళా, శిశు సంక్షేమానికి, మహిళల భద్రతకు కూడా ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే షీటీమ్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు కళాకారులకు, అర్చకులకు, పాత్రికేయులకు, న్యాయవాదులకు ఇలా అన్ని వర్గాలకు కూడా న్యాయం చేయడం జరిగింది. ఒక ఉద్యమ నేతగా, తెలంగాణ గడ్డ పై అణువణువు తిరిగిన వ్యక్తి కె.సి.ఆర్. గారు. పల్లె, పల్లెలలో తిరిగి ఆవరించిన అరవై ఏళ్ల దారిద్ర్యాన్ని కళ్లారా చూసి చలించిన వ్యక్తికె.సి.ఆర్. గారు. పల్లె, పల్లెలలో తిరిగి ప్రజలతో మమేకమై, వారి హృదయాంతరాలను శోధించి, తరతరాలుగా దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న వారి కష్ట-నష్టాలను తెలుసుకొని వారి కష్టాలను తీర్చిన వ్యక్తి ఆయన.

తెలంగాణ గ్రామాలలో ఆవరించిన దారిద్ర్యాన్ని, ప్రజలను పీడిస్తున్న సమస్యలను తెలుసుకొని తన గుండెల్లో పెట్టుకొని తెలంగాణ

సాధన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి, గమ్యాన్ని ముద్దాడిన ఉద్ధండ నేత మన కె.సి.ఆర్ గారు. చాలా మంది ఇక ఎప్పటికి రాదు అనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తరువాత, హమ్మయ్య ఇక చాలు అని అనుకోకుండా, అసలు పని, కఠినమైన పరీక్ష మనకు ఇప్పుడే మొదలు అయ్యిందని ఆయన భావించారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచి, ప్రజల కష్టాలు తీర్చకపోతే రాష్ట్రం తెచ్చుకొని ఏం లాభం అని భావించారు. అందుకే అధికార పగ్గాలు చేపట్టిన క్షణం నుండి కార్యరంగంలోకి దిగి, ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను అమలు చేస్తూ ఆ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఉద్యమ కాలంలో తన దృష్టికి వచ్చిన సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకొని, మ్యానిఫెస్టోలో పెట్టకపోయినా పలు విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి కె.సి.ఆర్ గారు. నల్గొండ జిల్లాలో పాద యాత్ర సందర్భంగా అక్కడి ఆడబిడ్డలు ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న వారిని తన కళ్లారా చూసారు. యుక్తవయసులోనే వృద్ధాప్యం ఆవరించి, అంగవికులులైవారు అనుభవిస్తున్న బాధ వారికి తెలుసు. తెలంగాణలో ఒక్కొక్క జిల్లాలో, ఒక్కొక్క రకమైన ఇబ్బందులతో ప్రజలు రకరకాల రోగాల బారిన పడటానికి సురక్షితమైన నీరు లేకపోవడమే ప్రధాన కారణమని వారు భావించారు. గతంలో లోయర్ మానేరు డ్యామ్ నుండి సిద్ధిపేటకు నీటిని తరలించారు. ఆ కాలంలో వారు శాసన సభ్యులుగా ఉండి, స్వచ్ఛమైన నీటిని ఇంటింటికి అందించారు. ఆ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ ఇలా అనారోగ్యంపాలు కాకూడదని, ఎన్నికల హామీల్లో చెప్పకపోయినా, ఇంజనీర్లు ఎవరూ ప్రతిపాదించనప్పటికి తెలంగాణలో ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడానికి శ్రీకారం చుట్టారు.

వచ్చే మూడు సంవత్సరాలలో మిషన్ భగీరథ ప్రాజెక్టును పూర్తి చేసి, స్వచ్ఛమైన నీటిని ఇంటింటికి అందించకపోతే ఓట్లు కూడా అడగనని చెప్పిన గొప్ప ధైర్యశాలి మన ముఖ్యమంత్రిగారు.. ఇంతటి గట్స్ ఉన్న ముఖ్యమంత్రిగారు దేశంలో మరొకరు ఉన్నారా అని నేను అడుగుతున్నాను. ఈనాడు మిషన్ భగీరథ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలో ఇంటింటికి స్వచ్ఛమైన నీటిని అందించడానికి ప్రయత్నిస్తున్న ఈ ప్రభుత్వానికి చేతులెత్తి నమస్కరిస్తున్నాను. గత పాలకులు రోడ్లను కూడా పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా పెద్ద ఎత్తున గ్రామాల నుండి మండలాలకు, మండలాల నుండి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు, గతంలో ఎన్నడు కేటాయించని విధంగా నిధులను కేటాయించి, రోడ్లను బాగుచెయ్యడం జరుగుతుంది. అదే విధంగా స్వచ్ఛ హైదరాబాద్‌లో భాగంగా రోడ్లను శుభ్రంగా చేయడం జరిగింది. నగరాన్ని పరిశుభ్రంగా చేశారు. ఈనాడు హైదరాబాద్ విశిష్టమైన నగరంగా గుర్తింపు పొందింది. దీనిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దడం కొరకు 2500 ఆటో ట్రాలీలను, 44 లక్షల చెత్త డబ్బాలను పంపిణీ చేసి, నగరం మొత్తం క్లీన్‌సిటీగా మార్చడం జరిగింది. విశ్వనగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే పెద్ద ఎత్తున ఈ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. మరోపక్కన మెట్రో పనులు కూడా చకచక జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి, ఇక్కడ పరిశ్రమలను నెలకొల్పుతున్నారు. అలాగే మన ఐ.టి. శాఖ మంత్రి శ్రీ తారక రామారావు గారు చేస్తున్న విశేష కృషివలన ఇక్కడ పెద్ద,పెద్ద కంపెనీలను స్థాపించడం జరుగుతున్నది.

మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి పెద్ద, పెద్ద కంపెనీలకు అమెరికాలో ఏ విధంగా హెడ్ క్వార్టర్స్ ఉన్నాయో అదే విధంగా హైదరాబాద్‌లో ఏర్పాటుకు, కావలసిన సదుపాయాలను సమకూర్చుటలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా, 15 రోజులలో అవసరమైన అనుమతులు ఇవ్వడం జరుగుతుంది.

( మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు )

1.20 మ. ఇప్పటికే ఈరాష్ట్రానికి వందకి పైగా పరిశ్రమలు వచ్చాయి. హైదరాబాదులో రియల్ ఎస్టేట్ బాగా పడిపోయింది, ధరలు తగ్గిపోతాయని గతంలో చెప్పారు. కానీ ఈరోజు రియల్ ఎస్టేట్ బూమ్ పుంజుకుంటోంది. ఎంప్లాయిమెంటు పెరుగుతోంది. ఈవిషయం నౌకరీ డాట్ కామ్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. హౌస్‌రెంట్లు కూడా బాగా పెరిగాయి. ఈరోజు హైదరాబాదుని విశ్వ నగరంగా తీర్చిదిద్దడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు, మున్సిపల్ పరిపాలనా శాఖామంత్రి కెటిఆర్ గారు ఎంతో కృషి చేస్తున్నారు. హైదరాబాదులో శాంతిభద్రతలు చక్కగా అమలవుతున్నాయి. గతంలో పోలీసు డిపార్టుమెంటులో తుప్పు పట్టిన వాహనాలు మనకి కనిపించేవి. కానీ నేడు ఏ చౌరస్తాలో చూసినా సరికొత్త ఇన్నోవా వాహనాలు కనబడుతున్నాయి. ఏదైనా సంఘటన జరిగితే తక్షణమే అక్కడికి వెళ్లి చర్యలు తీసుకుంటోంది పోలీసు వ్యవస్థ. పోలీసు కమాండ్ కంట్రోల్‌సిస్టం, షీటీములను ఏర్పాటు చేయడం జరిగింది. ఈప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ శాసన మండలి ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలన్నదే మా ఆకాంక్ష.

ఇంకొక గొప్ప కార్యక్రమం – పేదలకు డబుల్ బెడ్ రూము ఇళ్ల పథకం. గతంలో చూశాం, గుడిసెలు ఉండేవి. సింగిల్ రూముతో నాణ్యత లేని ఇళ్లుండేవి. లబ్ధిదారుని నుంచి కూడా షేర్ ఎమౌంటు కట్టించుకునే వాళ్లు. అలా గాకుండా పెద్దవాళ్లు ఎలాంటి సౌకర్యాలతో నివసిస్తున్నారో అలా పేదవాళ్లు కూడా గౌరవంగా నివసించాలని, ఎవరైనా బంధువు వస్తే పడుకోవడానికి స్థలం ఉండాలని, లెట్రిన్,

బాతురూములతో కూడిన ఈ డబుల్ బెడ్ రూము ఇళ్ల పథకానికి రూపకల్పన చేశారు గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో వీటిని ప్రారంభించాం. ఎర్రవల్లిలో బ్రహ్మాండమైన ఇళ్లను కట్టి పేదలకు అందజేశారు. హైదరాబాదులోని విల్లాస్‌లాగా ఉన్నాయి. మేము వెళ్లి వాటిని సందర్శించాం. మా వరంగల్ జిల్లాలో డబుల్ బెడ్ రూము ఇళ్లపని ఉధృతంగా నడుస్తోంది. పేదల సంక్షేమమే ధ్యేయంగా, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా ఈప్రభుత్వం పని చేస్తోందని చెప్పడానికి నిదర్శనం ఈ డబుల్ బెడ్ రూము ఇళ్ల పథకం. వీటి మీద ఎంతోమంది పేదలు ఆశలు పెట్టుకొని ఉన్నారు. మొన్న జరిగిన జిహెచ్‌యంసి ఎన్నికల సందర్భంగా మేము తిరిగినప్పుడు పేదల్లో ప్రతి ఒక్కరూ మాకు ఈ డబుల్ బెడ్ రూము ఇళ్లు కావాలని అడగడం జరిగింది. పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. ఈ బడ్జెటులో ఒక లక్ష ఇళ్లకు ప్రతిపాదన చేయడం జరిగింది. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఆలోచిస్తోందని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఆరోగ్య లక్ష్మీ పథకం. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, సరిపడ హాస్పిటల్స్ ఉండాలనే పెద్ద తలంపుతో హైదరాబాదు చుట్టుప్రక్కల నూతనంగా నాలుగు ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నారు. గౌరవనీయులు పోచారం శ్రీనివాసరెడ్డిగారు వ్యవసాయ శాఖ చేపట్టిన తర్వాత పెద్ద ఎత్తున గోడౌన్ల నిర్మాణం చేపట్టారు. గత ప్రభుత్వాల కాలంలో ఎన్ని కట్టారో ఈఒక్క సంవత్సరంలోనే అన్ని గోడౌన్లను పెద్ద ఎత్తున కట్టించడం జరిగింది. రైతులకు సంబంధించి రూ.1750కోట్ల వరకు రుణ మాఫీని అమలు చేశారు. ఐటిలో స్టార్టప్ కంపెనీలకు సంబంధించి ఇంక్యుబేటర్, టి.హబ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ జ్యోతి కార్యక్రమం పెట్టి గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేయడం జరుగుతోంది. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు, మరొకవైపు అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు.

సాధించిన తెలంగాణ బంగారు తెలంగాణ కావాలని అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టారు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు రాజేశ్వర్‌రెడ్డిగారు ఇరిగేషన్ గురించి మాట్లాడారు. తెలంగాణని సస్యశ్యామలం చేయాలని, కోటి ఎకరాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో మొన్న ముఖ్యమంత్రిగారు మహారాష్ట్ర ప్రభుత్వంతో చారిత్రాత్మక ఒప్పందం చేసుకొని వచ్చారు. గలగల పారే గోదావరి జలాలతో ప్రతి జిల్లాలో ఒక లక్ష ఎకరాలకు నీరందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోంది. మిషన్ భగీరథ క్రింద టార్గెట్ కంటే ముందుగానే గజ్వేల్‌కు గోదావరి జలాలు వచ్చి చేరాయి. ఈ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను గవర్నర్ ప్రసంగం ద్వారా వినడం జరిగింది. అటువంటి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను, జైహింద్.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: షబ్బీర్ అలీగారు మీరు మాట్లాడండి.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: సార్, నేను మాట్లాడడానికి సిద్ధంగానే ఉన్నాను కానీ ఇప్పటికే మధ్యాహ్నం ఒకటిన్నర అయింది. భోజన విరామం తీసుకుని ఆ తర్వాత కంటిన్యూ చేస్తే బాగుంటుందని మా అభిప్రాయం.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: అవసరమైతే సభ్యులు వెళ్లి తిని వస్తారు. బ్రేక్ లేకుండా మనం ఇలాగే కంటిన్యూ చేద్దాం. మీరొక ఇరవై నిముషాలు మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్: మీ ఇష్టం సార్, మాకెటువంటి అభ్యంతరం లేదు. నేను ఆల్‌రెడీ ఛైర్మన్‌గారితో మాట్లాడాను, నలభై నిముషాల పాటు మాట్లాడుతానని వారికి చెప్పాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, యల్‌ఓపి గారు మాట్లాడుతున్నపుడు సభ్యులు పోవడం, రావడం కాకుండా దయచేసి లంచ్ బ్రేక్ ఇచ్చి, తర్వాత కంటిన్యూ చేస్తే బాగుంటుందని మా ఆలోచన. సభ్యులు వెళ్లడం, రావడమన్నది చూడడానికి కూడా బాగుండదు. అది సభా మర్యాద కూడా కాదు. దయచేసి ఒకసారి ఆలోచించమని మా మనవి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: భోజనాలు ఇంకా సిద్ధం కాలేదు, టైము పడుతుంది. హౌస్‌ని కంటిన్యూ చేద్దాం.

శ్రీ మహ్మద్ అలి షబ్బీర్: ఓ.కె. సార్, అలాగే చేద్దాం. అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసన మండలిలో మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తమకు మేలు జరిగే విధంగా సంక్షేమ, అభివృద్ధి రంగాలలో ఒక దశ, దిశతో కూడిన విధానం ఉంటుందని భావించారు. కానీ నేడు గవర్నర్ ప్రసంగం చూస్తే తెలంగాణ ప్రజలకు తీవ్ర నిరాశ కలిగింది. ఈ ప్రభుత్వం వచ్చి దాదాపు 21నెలలు అయింది. చిన్న పసిపాపలా గాకుండా, నిన్న మొన్న వచ్చాం అన్నది కాకుండా ఈప్రభుత్వం ఏర్పడి 21నెలలు అయిపోయింది. అధ్యక్షా, గవర్నర్ ప్రసంగంలో – పోయిన సంవత్సరం మేము ఏమి చేశాం, రాబోయే సంవత్సరంలో ఏమి చేయబోతున్నామనే దానికి సంబంధించి ఒక విజన్ ఉండాలి. కానీ

ఈ గవర్నర్ ప్రసంగంలో అసలు పసే లేదు. ఏమీ విజన్ లేదు, దశ దిశ లేదు. ఇక పాలన విషయం చెబుతా. తెలంగాణ ప్రజలు బంగారు తెలంగాణ ఆశించారు. కానీ వీళ్లు ఇతర పార్టీల గుర్తులతో గెలిచిన ఎమ్మెల్యేలకు కండువాలు కప్పి టిఆర్‌యస్ పార్టీలో చేర్చుకునే విషయంపై ఎక్కువ దృష్టిసారించారు.

(అంతరాయం)

శ్రీ పి. మహేందర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు షబ్బీర్ ఆలీ గారు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మాట్లాడాల్సింది పోయి రాజకీయంగా మాట్లాడడం మంచిది కాదు. పార్టీల గురించి ఇక్కడ మాట్లాడడం భావ్యం కాదు. ఎంతో అనుభవం ఉన్న సీనియర్ సభ్యులు వారు. ఆలోచించి మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ః గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేటప్పుడు ఏవిషయమైనా చర్చకి తీసుకొచ్చే అవకాశం ఉంది. రూల్స్ బుక్‌లో చూడండి. అయినా నేను గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైనే మాట్లాడుతున్నాను, నేనేమీ విమర్శలు చేయడం లేదు. ఈరోజు పత్రికలలో కూడా వచ్చింది, ముగ్గురు టిడిపి సభ్యులు టిఆర్‌యస్ కండువా కప్పుకుంటున్నారని.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, గవర్నరంటే రాజ్యాంగ ప్రతినిధి. గవర్నర్ వ్యవస్థపై నమ్మకంతో మాట్లాడుతున్నాం. ఆ రాజ్యాంగ ప్రతినిధితో కూడా రాజ్యాంగానికి, వాస్తవానికి విరుద్ధంగా చెప్పించారు. ఈరకంగా చేయడం అనైతికం.

(అంతరాయం)

శ్రీ జి.జగదీష్‌రెడ్డిః అధ్యక్షా, ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఇప్పుడు మనం మాట్లాడుతున్నాం. దానికి పరిమితమై మాట్లాడితే మంచిది. వాళ్లిద్దరూ కూడా సీనియర్ శాసనసభ్యులే. గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ – గవర్నర్ గారితో రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడించారని అన్నారు. ఆ ప్రసంగంలో రాజ్యాంగానికి విరుద్ధంగా ఏ పదం ఉందో చూపించండి, దాని గురించి మాట్లాడుదాం. ఏది పడితే అది మాట్లాడితే ఈసభకే కూడా గౌరవం తగ్గుతుంది. గవర్నర్ గారి ప్రసంగంలో ఏ వాక్యం, ఏ అక్షరం తప్పుందో చూపించండి, దాని గురించి మాట్లాడండి. అనవసరమైన విషయాలు మాట్లాడి కరాబు చేయకండి.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ః అధ్యక్షా, ఏదంటే అది మాట్లాడకూడదని గౌరవ మంత్రివర్యులు నాకు సూచించారు, సంతోషం. నేను 1989లోనే శాసనసభ్యునిగా, మంత్రిగా ఉన్నాను. 27సంవత్సరాలుగా ఆసభలో, ఈసభలో సభ్యునిగా ఉంటున్నాను. కొత్తగా వచ్చిన సభ్యున్ని కాదు. అసభ్యంగా మాట్లాడే వ్యక్తిని కాదు. నేను ఇంతకు ముందు చెప్పిన విషయం ఈరోజు పేపర్లలో హెడ్‌లైన్స్‌లో వచ్చింది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడే సమయంలో ప్రస్తావించకపోతే మరొక ఛాన్స్ మాకు లేదు. ఇతర పార్టీ గుర్తులతో గెలిచిన వాళ్లకి టిఆర్‌యస్ కండువాలు కప్పడానికే ఎక్కువ సమయం వెచ్చించారు గానీ బంగారు తెలంగాణ సాధించడానికి సమయం లేదని చెప్పాను.

(అంతరాయం)

ప్రతిపక్ష నాయకులు ఇదే మాట్లాడాలని వాళ్లు రాసిస్తే అదే మాట్లాడుతాను. పాతూరి సుధాకర్ రెడ్డిగారు టీచర్ కాబట్టి వాళ్లు ఏది రాసిస్తే అదే మాట్లాడుతాం. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ముఖ్యమైన పాత్ర అమరవీరులదే. వాళ్ల విషయంలో ఈ ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం వహిస్తోంది. గతంలో ఇదే హౌస్‌లో ....

(అంతరాయం)

అమరవీరుల గురించి కూడా చెప్పకూడదంటే ఎలా? ఇంకేమి చెప్పాలి? ఇది చాలా అన్యాయం. వాళ్ల శవాల మీద రాజకీయం చేస్తున్నారు మీరు. వాళ్ల పోరాటాలతో, వాళ్ల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. అమరవీరుల సంఖ్య రెండు వేలని మీరు గతంలో ఇదే హౌస్‌లో చెప్పారు. ఆనాడు రెండువేలని చెప్పి మీరు కేవలం 480మందిని మాత్రమే అమరవీరులుగా గుర్తించారు. వాళ్లకు ఎక్స్‌గ్రేషియా కేవలం రూ.10లక్షల చొప్పున మాత్రమే అందింది. మిగతా అమరవీరుల గురించి కలెక్టర్ల నుండి రిపోర్టు వచ్చిన తర్వాత వాళ్ల అడ్రసులు దొరకలేదని చెప్పారు. అమరవీరుల త్యాగాల వల్లే ఈ తెలంగాణ రాష్ట్రం వచ్చింది, వాళ్లు పెద్ద పాత్ర పోషించారు. మాపార్టీకి చెందిన రాజగోపాల్‌రెడ్డిగారు యంపీ గా ఉన్నపుడు, మేము, మాపార్టీ యంపీలమంతా ఢిల్లీకి పోతే ..దయచేసి ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలంగాణ యువకులకు చెప్పండి, consensus రావడానికి టైము పడుతుంది, తెలంగాణ ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నామని మా నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీగారు చెప్పేవారు. తెలంగాణా కోసం రెండు వేల మంది చనిపోతే మీరు 480 మందిని మాత్రమే గుర్తించి వారికి కేవలం ఎక్స్‌గ్రేషియా మాత్రమే ఇచ్చారు. వాళ్ల కుటుంబ సభ్యులకు జాబ్ దొరకలేదు, వ్యవసాయ భూమి ఇవ్వలేదు, హౌస్ రాలేదు. వాస్తవాలను మీదృష్టికి తీసుకొస్తున్నాం, అంతే గానీ మీకు భజన చేయమంటే మాతో కాదు. అమరవీరుల విషయం ఆలోచించండి. ఉద్యమాల స్వామి ట్రెయిన్ క్రింద పడి చనిపోయాడు. అతని అసలు పేరుకన్నా ఉద్యమాల

స్వామిగానే ఎక్కువ పాప్యులర్ అయ్యాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో అతని మీద ఎన్నో కేసులు బుక్ అయ్యాయి. పోలీసు దెబ్బలు తిన్నాడు. నా విషయంలో నిర్లక్ష్యం జరిగింది, తెలంగాణ వస్తే నా బతుకు బాగు పడుతుందని అనుకున్నాడు. కానీ అలా జరగపోయే సరికి ట్రెయిన్ క్రింద పడి చనిపోయాడు. అమరవీరులకు ఇతర బెనిఫిట్స్ రాలేదు, ఆ బెనిఫిట్స్ అన్నీ ఇవ్వాలి. విద్యార్థుల మీద, యువకుల మీద చాలా కేసులు ఉన్నాయి. కొత్తగా జరుగుతున్న పోలీసు నియామకాలకు కానీ, ఇతర నియామకాలకు గానీ – ఎటువంటి ఆరోపణలు, కేసులు లేని పోలీసు డిపార్టుమెంటు నుంచి సర్టిఫికేట్ ఇవ్వకపోతే పరీక్షలు రాయడానికి వాళ్లకి కష్టమవుతుంది. అందుకే వెంటనే వాళ్ల మీద ఉన్న కేసులను డ్రాప్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

ఈ ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం చారిత్రాత్మకమని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. చారిత్రాత్మక ఒప్పందమని వాళ్ల దృష్టిలో ఉండవచ్చు. కానీ గతంలోనే గోదావరి బేసిన్ మీద 1975లో ఒక ఒప్పందం జరిగింది, 1980లో ఒక ఒప్పందం జరిగింది, 2012లో ఒక ఒప్పందం జరిగింది. అలాగే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2016లో కూడా జరిగింది.

1.40 మ. కొత్త రాష్ట్రం కాబట్టి ఒప్పందం చేసుకోవాలి. కాబట్టి ఒప్పందం చేసుకున్నారు. దానికి తప్పేమి లేదు. Pranahita Old Package Cost Rs.38,000Crores and Irrigation 16 lakhs Acres. కానీ, ఇప్పుడు కొత్త ఒప్పందంలో రూ.38వేల కోట్ల నుండి రూ.83వేల కోట్లు కాస్ట్ పెరిగింది. ఇరిగేషన్‌లో మాత్రం అదే 16లక్షలు ఉన్నది. అంటే ఇక్కడ అగ్రికల్చర్ పెరగకుండా, కాస్ట్ పెరిగింది. దానివల్ల ఒక ఎకరానికి ఐదు లక్షల కాస్ట్ పడుతుంది. అలాగే వ్యవసాయం చేసేటప్పుడు పంపింగ్‌కు గానీ, రికరింగ్ చార్జీలు గానీ ఇవన్నీ పరిశీలిస్తే ఒక సంవత్సరానికి 73వేలు అవుతుంది. దానిమీద ఆదాయం చూసుకుంటే రూ.35వేలు వస్తుంది. అంటే, సెంట్రల్ వాటర్ కమీషన్ గైడ్‌లైన్స్ ప్రకారంగా చూస్తే ఖర్చు పెట్టిన దానికంటే 150శాతం ఆదాయం ఎక్కువగా ఉండాలి. ఇక్కడ చూస్తే మనం పెడుతుంది రూ.75వేలు, మనకు వస్తుంది రూ.35వేలు. అందులో ఇంకొక నియమం కూడా ఉంది, ఒకవేళ drought area గానీ, ట్రైబల్ ప్రాంతం గానీ ఉంటే 100శాతం అంటున్నారు. 100శాతం అన్నా కూడా లక్ష రూపాయలు రావాలి. మనం ఇక్కడ సంబరాలు చేసుకుంటున్నాము. గానీ, సెంట్రల్ వాటర్ కమీషన్ నార్మ్స్ ప్రకారం ప్రాణహిత–చేవెళ్ల డిజైన్ లేదు. దానిని కొంచెం స్టడీ చేయండి. ఒకసారి డిబేట్ పెట్టండి.

గతంలో ఇదే ప్రాణహిత–చేవెళ్ల మీద, ఇదే జూబ్లీహాల్‌లో ఇంజనీర్లతో, మేధావులతో, పొలిటికల్ పార్టీ వారితో మేము డిబేట్స్ పెట్టాము. మీరెందుకు బయపడుతున్నారు. ఒక డిబేట్ పెట్టి ఆలోచన చేయండి. అన్ని రాజకీయ పార్టీల నాయకులను పిలవండి. లేదా మీకు తెలిసిన experts తో మాట్లాడి కొద్దిగా సూచనలు తీసుకోండి. కానీ, మేము చెప్పిందే వేదం అని చెప్పడం వల్ల నాకైతే తెలిసి ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకి జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు రాదు. ఎందుకంటే ఉండాల్సిన నార్మ్స్ ప్రకారంగా అది లేదు.

మా ప్రభుత్వ సమయంలో తుమ్మిడి హట్టిమీద 2008లో 152మీటర్లకు foundation చేశాం. మేము దానిని 148మీటర్లకు టెక్నికల్‌గా తగ్గించి మహారాష్ట్ర ప్రభుత్వానికి లాభం చేసేందుకు తుమ్మిడి హట్టిమీద కాకుండా మేడిగడ్డమీద పెడుతామంటున్నారు. అధ్యక్షా, 2012 MOU చూడండి, ఇప్పుడు చేసుకున్న MOU చూడండి. ఇప్పుడు నాలుగు కమిటీలు వేశారు. ఒకటి–సీయం లెవల్‌లో కమిటీ అది కూడా ఒక సంవత్సరం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, మరొక్క సంవత్సరం తెలంగాణ ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉండాలని. రెండవది – సాగునీటి పారుదల మంత్రుల కమిటీ. మూడవది సాగునీటిపారుదల ముఖ్య కార్యదర్శుల కమిటీ. నాలుగవది – ఇంజనీర్ల కమిటీ. ఇప్పుడు మేడిగడ్డ పోవాలి, అక్కడ సర్వే చేయాలి. ఎంత మునుగుతున్నది, సెంట్రల్ వాటర్ కమీషన్ ఎంత వాటర్ అన్నది. వ్యాప్కోస్ వారు ఎంత నీరుందని చెప్పింది. మన ఇంజనీర్లు ఎంత నీరుందని అన్నారు. అది ఏమీ కాలేదు, ఇంక ఏమీ కానే కాలేదు.

شادی ہوئی تو پیٹ میں بچہ ہے یا بچی ہے، کچھ نہیں معلوم ہے، اگر بول رہے ہیں تو خوشی کی بات ہے مگر---

( అంతరాయం )

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు చేసేటువంటి ప్రణాళికన్ని కూడా గతంలో లాగా వృథా కాకుండా చేస్తున్నటువంటి ప్రణాళిక. వారు ఉన్నప్పుడు చేసి ఉండవచ్చు. నేను కాదని అనడం లేదు. వారన్నారు 16లక్షల ఆయకట్టు అని. దానితోపాటు stabilization of old ayacut కూడా ఉంది ఇందులో, not only new ayacut. ఈ రూ.73వేల కోట్లని ఏదైతే ఖర్చు జరుగుతుందని అంటున్నారో, ప్రణాళిక బద్ధంగా చేస్తున్నటువంటి కార్యక్రమాల్లో stabilization of old ayacut, నిజాం సాగర్ క్రింద గానీ, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గానీ ఇతర ప్రాజెక్టుల క్రింద ఏదైతే ఉందో ఆ ప్రాజెక్టుల క్రింద ఉన్నటువంటి పాత ఆయకట్టు కూడా stabilization చేసే కార్యక్రమం ఇందులో వస్తుంది.

నీటి లభ్యత ఎంత ఉండనేది కూడా వారన్నారు. అన్ని విధాలుగా సర్వే చేసి, తమరు కూడా చూడండి. ఈ సంవత్సరం కూడా జూన్ నుండి నవంబరు వరకు కూడా ప్రాణహిత-ఇంద్రావతి కలిసినటువంటి నీళ్లు 1650 టిఎంసీలు సముద్రంలోకి పోయాయి. నీళ్లు ఉన్నాయి. నీరు ఉన్నది కాబట్టే, ఎక్కడైతే నీరుందో ఆ ప్రదేశాలను ఎంపిక చేసుకొని అక్కడే ప్రాజెక్టులు నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. నీరు లేని కాడా ప్రాజెక్టులు నిర్మిస్తే ఏమి లాభం అధ్యక్షా. ప్రాణహిత-చేవెళ్ల క్రింద కాలువలు త్రవ్వి రూ.9వేల కోట్లు ఖర్చు చేశారు. అక్కడ ప్రాజెక్టే లేదు. ప్రాజెక్టు లేకుండా నీరు ఎలా వస్తుంది. ఈ ప్రణాళికలో నీరు ఎక్కడ ఉందో అక్కడ ప్రాజెక్టులు నిర్మించుకొని దాని ద్వారా నీళ్లు తీసుకురావడమే ఈరోజు ఉన్న లక్ష్యం.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : పెద్దలు గౌరవ మంత్రి వర్యులకి వ్యవసాయం మీద ఎక్కువగా అనుభవం ఉంది. దాంట్లో నాకు విభేదం ఏమి లేదు. కానీ, తాను 16లక్షల ఎకరాలే కాకుండా old ayacut కూడా strengthen చేస్తున్నామని అంటున్నారు. చాలా సంతోషం. కానీ, ముఖ్యంగా ఈయొక్క ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ఒప్పందంలో రంగారెడ్డి జిల్లాకు చాలా పెద్ద ఎత్తున అన్యాయం జరుగుతున్నది. ఎందుకంటే, ప్రాణహిత-చేవెళ్ల డిజైన్‌లో అన్ని ప్యాకేజీలు పెట్టి చివరి ప్యాకేజీని తీసి కృష్ణా బేసిన్‌లో కలుపుతున్నారు. ఇప్పటికే కృష్ణా బేసిన్‌లో ఎక్కడా కూడా నీరు లేదు. కాబట్టి, మళ్లీ ఒకసారి ఆలోచన చేయండి. మీరు చెబుతున్న మూడు లక్షలు కట్‌చేస్తే పదహారు లక్షల ఆయకట్టు కాకుండా 13లక్షలే అవుతున్నది. కానీ, మీరు పాత ఆయకట్టు కలిపితేనే 16లక్షల ఆయకట్టు వస్తున్నది. అందుగురించి రంగారెడ్డి జిల్లాకు ఈసారి గోదావరి నుండి నీరు రాకుంటే, కృష్ణా నది నుండీ వచ్చే సమస్యనే లేదు. రాబోయే కాలంలో వారికి చాలా ఇబ్బందులు వచ్చే అవకాశాలున్నాయని మీకు మనవి చేస్తున్నాను.

దయచేసి వినండి. ఐటి ఈ రోజుల్లో చాలా ముఖ్యమైన అంశంగా ఉంది. RTI Act-2005 యూపిఏ-1 ప్రభుత్వం తీసుకువచ్చింది. Right to Information రావడంతో కనీ, వినీ రీతిలో ప్రతి యొక్క వ్యక్తి ఏ సమాచారం తీసుకోవాలన్నా కూడా ఆ యొక్క అవకాశం కల్పించింది. కానీ దురదృష్టం ఏమైందంటే, ban on GOs website. కోర్టులో కేసులు వస్తున్నాయి, ప్రతిపక్షాలకి లీక్ అవుతుందని చెప్పి వెబ్‌సైట్ బ్యాన్ చేయడం జరిగింది. ఆ వెబ్‌సైట్ వల్ల అందరికీ అవకాశం ఉంటుండేది. బడ్జెట్ మీద కూడా మాట్లాడాలనుకుంటే కూడా ఏ, ఏ శాఖలకి ఎంతెంత నిధులు కేటాయించారనేది చూసుకోవడానికి బాగుండేది. కానీ, మామీద కోపంతో, కోర్టులో కేసులు వేస్తున్నారనే కోపంతో వెబ్‌సైట్ బంద్ పెట్టారు. దయచేసి ఈ వెబ్‌సైట్‌ని తిరిగి తెరిపించాలని కోరుతున్నాను.

శ్రీ కె.తారక రామారావు : మీ అనుమతితో గౌరవ ప్రతిపక్ష నాయకులకి ఒక విషయం చెప్పదలచుకున్నాను. వారు అమరవీరుల గురించి మాట్లాడారు. ఉర్దూలో ఒక కహావతు ఉంది అధ్యక్షా. వారికి బాగా అర్థం అవుతుంది.

ایک کہاوت ہے اردو میں: ایک بلی سو چوہے کھا کر حج کو گئی۔

వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు బయలుదేరినట్లు, అమరవీరుల గురించి, ఉద్యమ కారుల కేసుల గురించి, ప్రాజెక్టుల గురించి మాట్లాడే పెద్దలు దయచేసి ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. అమరవీరులు ఎవరి వల్ల అమరవీరులయ్యారు? కేసులు ఎవరు పెట్టించారు? అమరవీరుడైనటువంటి యాదగిరి రెడ్డి గారు ఢిల్లీదాకా పోయి పార్లమెంటు ముందు ఎవరి పేరు పెట్టి చనిపోయారు? వాటి గురించి మాట్లాడాలని అనుకుంటే మీరు ఇంకోరోజు అనుమతివ్వండి. ఈ ప్రభుత్వం తప్పకుండా అన్ని రకాలుగా తెలంగాణ ప్రజలకు అండగా నిలబడుతుంది. ఆ విషయంలో వారికి ఏ రకమైన అనుమానం అవసరం లేదు. తప్పకుండా అందరికీ న్యాయం చేసే సత్తా, సమర్థత మాకుంది. ఇదే సభా వేదికగా ఆ వివరాలు మీముందు పెడుతాము. వారు ఇప్పుడు పారదర్శకతా అని ప్రభుత్వం చెబుతోంది, మా భయం వల్ల, మామీద కోపంతో జీఓల వెబ్‌సైట్ మూసేశారని అన్నారు. Right to Information Act ను వారి ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చారు. ఈరోజుకి కూడా Right to Information Act క్రింద ఏ, ఏ రకమైన జీఓలు విడుదల చేసిందో బ్రహ్మాండంగా తీసుకోవచ్చు. ఏ రకమైన ఇబ్బంది లేదు. రాష్ట్రప్రభుత్వం ఏదైతే జీఓలు విడుదల చేసిందో ఆ జీఓలు వెబ్‌సైట్‌లో పెట్టే సంప్రదాయం ఉండేది. కానీ ఈమధ్యన కొంతమంది Professional Blackmailers తయారయ్యారు. వారు అచ్చంగా రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసుందో ఆ జీఓ తీసుకోవడం, తెల్లవారే కోర్టులో పిల్స్ వేయడం, ఇంకోటి వేయడం. కేవలం కొంతమంది పక్కా black mailing కి పాలుపడుతున్నారు. వారికోసమనే కాదు గానీ, కేవలం రాష్ట్రప్రభుత్వం పని చేసే క్రమంలో ఉదాహరణకు వారు ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. ప్రాజెక్టుల గురించి మాట్లాడాలనుకుంటే చాలా చెప్పాల్సి వస్తుంది. సిబిఐ కేసుల గురించి చెప్పాల్సి వస్తుంది. మొబిలైజేషన్ అడ్వాన్సుల గురించి చెప్పాల్సి వస్తుంది.

కాంట్రాక్టర్లు జల యజ్ఞాన్ని, ధన యజ్ఞాలుగా మారిన తీరులు చెప్పాల్సి వస్తుంది. చాలా చెప్పాల్సి వస్తుంది. కానీ, నేను దానిలోకి పోను. కానీ ఒక్కటి మాత్రం వారికి చెప్పదలచుకున్నాను. పారదర్శకతకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది కాబట్టే, అటు మిషన్

భగీరథలో గానీ, ఇటు ఇరిగేషన్‌లో గానీ ఎక్కడెక్కడైతే వేల కోట్ల రూపాయల టెండర్లు పిలవడం జరిగిందో, ఈపీసి విధానంతో కాంట్రాక్టర్లకు గత ప్రభుత్వాలు ఏ విధానాలైతే అనుసరించినాయో వాటికి తిలోదకాలు ఇచ్చి, వాటిని ప్రక్కనబెట్టి డిపార్టుమెంటు ఇంజనీర్లే ముందుండి ప్రాజెక్టుల డిజైన్ చేసి, వ్యాప్కోస్ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో అధ్యయనం చేయించి third party క్వాలిటీ, మానీటరింగ్ కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థకు అప్పజెప్పి, ఈసారి మొబిలైజేషన్ అడ్వాన్సులకు కూడా మంగళం పాడి. ఏ మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చే పద్ధతికి గత ప్రభుత్వాలు తెర లేపినాయో వాటికి తిలోదకాలు ఇచ్చి, వాటికి చెరమగీతం పాడి ఈ ప్రభుత్వం పారదర్శకంగా ముందుకు పోతున్నది. మేము ఎవ్వరికీ కూడా బయపడం అధ్యక్షా. మేము ప్రజలకు జవాబుదారి. ఖచ్చితంగా ప్రజలకు జవాబిదారిగా ఉంటాము. ప్రజలు Right to Information Act ద్వారా ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందో తెలుసుకునే అవకాశం ఈరోజు కూడా ఈ రాష్ట్రంలో ఉంది. అదేదో పోయినట్టు, రాష్ట్ర ప్రభుత్వం దానిని ఎత్తివేసినట్లు, దానికి అనుగుణంగా పని చేయనట్లు. సభను మిస్‌లీడ్ చేసే విధంగా గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడడం కరెక్ట్ కాదు. మాట్లాడాలని అనుకుంటే ఇంకోరోజు అనుమతివ్వండి. తప్పకుండా వారు ఏ అంశాన్ని లేవనెత్తినా దానికి సమర్థవంతంగా ప్రభుత్వ పక్షానా సమాధానం చెప్పే సత్తా ఇక్కడ అందరికీ ఉంది. దయచేసి వారు విమర్శలు చేయాలని విమర్శలు చేయకుండా, పత్రికల కోసం విమర్శలు కాకుండా ప్రజలకు వాస్తవాలు చెప్పి సత్యదూరమైన మాటలు మాట్లాడవద్దని, మిస్‌లీడ్ చేయవద్దని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మంత్రివర్యులు చాలా క్లారిటీతో జవాబిస్తూ,

میں اردو میں بولو ںے تو بولتا ہوں اگر آپ تلگو میں غلط سمجھ رہے ہیں۔ میں نے کیا کہا صاحب؟ Right to Information Act، ابھی عمل آوری ہے تلنگانہ میں جو آپ سن تو لیجئے صاحب، آپ اتنے بڑے بزرگ آدمی ہیں۔ میں کیا بول رہا ہوں، آپ صبر کیجئے، سن تو لیجئے میں کیا بول رہا ہوں۔ حکومت کی جو G.Os کی website ہے، آپ نے جو کہا وہ صحیح ہے۔ لیکن اس کا Right to Information Act سے کوئی تعلق نہیں ہے۔ Right to Information Act سے ہمارے پاس تلنگانہ میں کوئی بھی آدمی apply کر سکتا۔ اس کے تحت آپ جو بھی information پوچھیں گے وہ آپ کو ملے گا۔ اس کا اور website کا کوئی تعلق نہیں ہے آپ یہ پہلے جان لو۔ Website کی جو بات ہے وہ حکومت کا فیصلہ ہے، اسی لئے میں نے پہلے کہا کہ website پر جی اوز اسی لئے نہیں رکھے جا رہے ہیں۔ وہ جی اوز آپ کو مل جائیں گے۔ ایسی کوئی بات نہیں ہے، آپ کو جی اوز بالکل مل جائیں گے، وہ Government Orders ہیں صاحب۔ چند لوگ بالکل ایسے تیار ہو گئے جیسے حکومت کا آرڈر نکلتے ہی کورٹ کو گئے، کہیں اور گئے، ایسی بہت ساری حرکتیں کر رہے ہیں، آپ کو بھی معلوم ہے، مجھے بھی معلوم ہے۔ Right to Information Act یہاں پر بالکل لاگو ہے۔ اور دوسری بات میں آپ کو یاد دلانا چاہتا ہوں، اگر آپ تلنگانہ احتجاج کے بارے میں confess کرنا چاہتے ہیں تو آپ چیرمین صاحب کا permission لے لو، ایک دن پوری تفصیل کے ساتھ بات کریں گے کہ کس نے کیا کیا، کیا نہیں کیا۔ سب کو معلوم ہے، اس کے لئے تاریخ گواہ ہے۔ ہر چیز کا لوگوں نے جو فیصلہ کیا اور عوام نے جو فیصلہ کیا، وہی فیصلہ کیا، آج پوری دنیا دیکھ رہی ہے۔ آپ ہر وقت یہی کہتے گئے۔ آپ جو بھی لوگوں کے دل میں ہے بتاتے رہے، اگر آپ ایسا ہی رویہ آگے لے کر جاتے رہیں گے تو اور بھی آگے لوگ آپ کو ایسے ہی سبق سکھاتے رہیں گے۔

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, మళ్లీ ఒకసారి తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఉద్యమం మీద చర్చను పెట్టదలచుకుంటే పెట్టండి మాట్లాడుకుందాము. ఉద్యమంలో ఎవరు పాల్గొన్నారు. ఎవరు పారిపోయినారు. ఎవరు ఇండ్లల్లో దాక్కొని సంతకాలు పెట్టారో, అన్ని కూడా ప్రజలకు తెలుసు. పెద్ద, పెద్ద మాటలు, పెద్దగొంతు వేసుకుని అరచిపోతే చరిత్రలో జరిగినవన్నీ అవాస్తవాలు అయిపోవు. ఎవరిమీద ఎన్ని కేసులున్నాయి, ఎవరెవరు డబుల్ యాక్షన్స్ చేశారు, ఎవరెవరు పదవులు పట్టుకొని వ్రేలాడారు, ఎవరెవరు అప్పటి సీమాంధ్ర ముఖ్యమంత్రులకు తొత్తులుగా వ్యవహరించారు, ఇవన్నీ కూడా ప్రజలకు తెలుసు కాబట్టే, ఈరోజు ప్రజలు ఒక తిరుగులేని తీర్పునిచ్చారు. ఒక్కసారి కాదు అధ్యక్షా. 2014 సార్వత్రిక ఎన్నికలతో మొదలుపెడితే ఈరోజు వరకు జరిగిన ప్రతి ఎన్నికల్లో శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారికి, టిఆర్‌ఎస్ పార్టీకి ప్రజలు ఏరకమైన విజయాలు అందిస్తున్నారో దేశంమొత్తం నివ్వెరపోయి చూస్తున్న విషయాలు వారు గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. నిన్న గాక మొన్న జరిగిన ఎన్నికల్లో కూడా వారికి ప్రజలు బుద్ధి చెప్పినా కూడా వారు ఇదే రకంగా మాట్లాడుతూ ఉంటే అది వారి సంస్కారానికి వదిలిపెడుతున్నాను. నేను ఒక్కటే చెబుతున్నాను. మళ్లీ, మళ్లీ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. RTI అనేది ఇంకా అమల్లోనే ఉంది, దానిని ఎవరో ఎత్తివేసినట్లు, RTI Act లేనట్లు వారు మాట్లాతున్నారు.

منسٹر صاحب clarity سے جواب دے رہے ہیں ٹھیک ہے۔ آپ نے اردو میں ایک شعر کہا: سوچ سمجھ کر کہنا کہ کسی کی ...؟ میں آپ کے اس dialogue پر ... کیونکہ آپ تاریخ بھول رہے ہیں! United A.P. میں کانگریس کی حکومت تھی۔ یہ جو ہمارے لوگوں کے کیسس ہیں، ایم آر پی ایس کانگریس میں جو بھی کیس ہوئے، لیکن یہ بھول رہے ہیں، ریل روکو کا پروگرام دئے تھے، ہمارے ایم پیز سب سے پہلے ریل روکنے والوں میں ہمارے لیڈر ... ہمارے دس ایم پیز پر ریلوے کیس ہیں لیکن افسوس آپ جیتا مجلس منتری کے کیس کے پاس سے بھاگ گئے۔ ریلوے نے جو ریلوے ہے، ہم نہیں روکتے بول کر آپ فرار ہو گئے۔ ہم فرار نہیں ہوئے، یہ تاریخ گواہ ہے، اس پر اگر debate کا آپ لگاتے ہیں تو ... آپ بھاگ گئے احتجاج سے، ہمارے کانگریس کے ایم پیز پر تلنگانہ کے نام پر آج ریلوے کے کیس بک ہو گئے۔ آج ہم عدالت کے چکر کاٹ رہے ہیں۔ اور دوسری چیز جو آپ نے کی کہ کچھ لوگوں کے لئے آپ نے website بند کرنے کی بات کر رہے ہیں، کچھ لوگوں کے لئے آپ نے کیوں بند کر دیا؟ آپ لوگ کیوں ڈرتے ہیں، کیا آپ چوری کر رہے ہیں؟ ان کو دیکھنے دیجئے، ان کو عدالتوں کو جانے دیجئے، یہ democratic country ہے۔ اس میں حق ہے، کیا اتنے بڑے Right to Information Act کو چار لوگوں کی وجہ سے آپ ڈر کر website بند کر دیتے؟ بڑے افسوس کی بات ہے!

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉద్యమ పార్టీ నాయకుల మీద కేసులు పెట్టారని అంటున్నారు. గానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రి గారు involve అయ్యారు కాబట్టి, ఆ చర్చ చేయడం లేదు.

( అంతరాయం )

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ః అధ్యక్షా, నేను వెబ్‌సైట్ విషయం మాట్లాడాను. వెబ్‌సైట్ విషయం గురించి మంత్రి గారు కూడా ఒప్పుకున్నారు. కొంతమంది దానిని దురుద్దేశంతో వాడుకుంటున్నారని అన్నారు. కానీ, కొంతమంది గురించి కాదు. మన రాష్ట్రంలో ఏమేమి అభివృద్ధి జరుగుతుందనేది తెలుసుకోవచ్చు. దయచేసి వెబ్‌సైట్ ఆన్ చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. రైల్వే కేసుల మీద మీ అనుమతితో డిబేట్ పెడుతామంటే మేము దానికి కూడా మేము సిద్ధంగా ఉన్నాము. గత సంవత్సరంలో రూ.1.15లక్షల కోట్ల బడ్జెట్ పెట్టారు. కానీ మాకున్న సమాచారం ప్రకారంగా రూ.1.15లక్షల కోట్లలో సంక్షేమానికి 50శాతం కూడా ఖర్చు పెట్టలేదని ఉంది. బహుశా వెబ్‌సైట్ లేనందువల్ల మేము పూర్తిగా laymanగా handicap అయిపోయాము. వెబ్‌సైట్ ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు సమాచారం చూసుకొని సమాచారాన్ని మీడియా ద్వారా, మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే వారిమి. అందుకని దానిమీద మాకు కొద్దిగా ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి, దానిమీద మీరు ఆలోచన చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గవర్నర్ అడ్రస్‌లో Government should explain the basis of the stimulating growth rate of the 11.7% అన్నారు. గతంలో రూ.1,29,182/- per year income ఉండే, అది పెరిగి రూ.1,43,023/- అయిందని అంటున్నారు. నెలకు సరాసరి చూస్తే, కామన్ మ్యాన్‌ది రూ.10,600/- income ఉండేది, ఇప్పుడది రూ.11,999/- అయిందని అన్నారు.

2.00 మ. గవర్నర్ గారి అడ్రస్‌తో డిమాండ్ చేస్తున్నాం. ఈ ఫిగర్ ఏంటీ? ఎక్కడి నుండి వచ్చింది? దీని వలన చాలా పెద్ద ప్రమాదం ఉంది. చాలా మంది దారిద్ర్య రేఖకు దిగువన నుంచి వచ్చి దాంట్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంది. మళ్లీ మనకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి assessment వచ్చే అవకాశం ఉంది. కేంద్రం నుండి వచ్చే డబ్బులన్నీ Planning Commission ద్వారా మనకు రావడం కూడా కష్టమైపోయింది. మళ్లీ ఆదాయం పెరిగిందని చెబితే

خالی پیلی بغلیں بجائے تو آپ کو بھگتنا پڑتا۔

చెబుతూ, ఇకపోతే రైతుల ఆత్మహత్యలు.......

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః- తొందరగా పూర్తి చేయండి. అర్ధగంట దాటిపోయింది.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ ః- నేను మంచి సూచనలిస్తున్న సార్, comment చేయడం లేదు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః- నేను కొనసాగించమని చెప్పాను, మీరే చేయలేదు.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ ః- రైతుల ఆత్మహత్యల విషయంలో మీరు గమనించినట్లైతే, అగ్రికల్చరల్ మినిస్టర్ గారు ఇక్కడే ఉన్నారు. ఒకవైపు ప్రభుత్వం దగ్గర సమాచారం లేదని, హైకోర్టు చీఫ్ జస్టిస్ మరియు ఇంకొక జడ్జీ, ఈ ఇద్దరికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇక్కడ గవర్నర్ అడ్రస్ చేస్తున్న సమయంలోనే, హైకోర్టు నుండి ఆర్డర్ వచ్చింది. మీ దగ్గర నుంచి ఇన్ని రోజుల నుంచి ఎందుకు సమాచారం లేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని సమాచారం ఇవ్వమంటే, అందుకు ప్రభుత్వం ఇంకా 3 వారాలు సమయం కావాలని చెప్పడం జరిగింది. ఇంకా కలెక్టర్ల దగ్గర నుండి సమాచారం తెలుసుకుంటున్నామని అక్కడ చీఫ్ జస్టిస్ భోంస్లే దగ్గర ఎవరో గవర్నమెంట్ రిప్రెజెంటేటివ్ సమాధానం ఇవ్వడం జరిగింది. ఇది చాలా విచిత్రంగా ఉన్నది. మన ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ ఉందని అంటున్నారు. మరి తెలంగాణ రాష్ట్రంలో రైతులు చనిపోయిన లిస్ట్ మన దగ్గర లేదా అధ్యక్షా? రైతులంటే ఇంత చిన్న చూపా? అలాగే వ్యవసాయాభివృద్ధి విషయంలో 0.8 కు తగ్గిపోయిందని చెప్పడం జరిగింది.

మనం అగ్రికల్చర్ విషయంలో వరి పంట గురించి ఒక ఆలోచన చేస్తే, 6 లక్షల హెక్టార్ల పైన మనకు రబీ రావాలి. కానీ ఇవ్వాళ 2లక్షల 49 వేల హెక్టార్లకు పడి పోయామంటే, దాదాపుగా 200 శాతానికి పడిపోయాం. అలాగే మొత్తం పంటలు కలిపి 29 లక్షల హెక్టార్లు రావాలి. కానీ ఇవ్వాళ అదీ కూడా పడిపోయి, కేవలం వ్యవసాయం 11 లక్షలు హెక్టార్లకు పడిపోవడం జరుగుతుంది. వర్షాలు లేనందు వల్ల, సీజనల్ కండీషన్ వల్ల దాదాపు 63 శాతం ఇవ్వాళ తగ్గిపోవడం జరుగుతోంది. ఈ రోజు రైతులు ప్రభుత్వం మమ్మల్ని ఆదుకుంటుందని ఎదురు చూస్తున్నారు. దాంట్లో కరవు మండలాలను కూడా మీరు డిక్లేర్ చేయడం జరిగింది. కానీ ఆ కరవు మండలాలకు ఇంత వరకు సహాయం చేయలేదు. రాష్ట్రప్రభుత్వం నుండి సహాయం ఎంతవరకు వచ్చిందో గానీ, వారికి మాత్రం సహాయం చివరిదాకా చేరలేదు. ఒక లక్ష లోన్ వేవ్‌లో టు ఇన్‌స్టాల్‌మెంట్ అయింది, గవర్నర్ ప్రసంగంలో ఇంకో ఇన్‌స్టాల్ కడతామని చెప్పారు. నా ఉద్దేశ్యమేమంటే, పెద్ద రైతు బాకీ ఉంటే పరవాలేదు, కానీ సన్న కారు రైతుకి మాత్రం ఒకరికీ 50,000 అనుకుంటే ప్రతి సంవత్సరం 12 ½ వేలతో అతనికి 4 ఇన్‌స్టాల్‌మెంట్లతో 4 సంవత్సరాలు బందీగా చేస్తున్నారు.

ان کو ہاتھ میں ہتھکڑی ڈال کر آپ روک کر رکھ دئے۔ آپ چار کرنے کے بجائے جو چھوٹے ہیں پچیس ہزار، چالیس ہزار کے ہیں، اور پچاس ہزار ہیں، ان کو چار سال wait کروانے کے بجائے ایک ہی بار دے دو، اس سے آپ کے اوپر کافی بوجھ کم ہو جائے گا۔ جو بڑے کسان ہے، ان کے لئے instalments ہونے دیجئے لیکن جو چھوٹا کسان ہے، جو پچیس ہزار، پچاس ہزار والے کو بھی چار سال wait کرنا، پانچ لاکھ والے کو بھی پانچ سال wait کرنے، یہ نہیں ہونا تو ہم چاہ رہے ہیں کہ چھوٹے کسان کو راحت ملے گی، اور آپ نے جو چھوٹے کسان کا ذکر کیا تھا، اس کی مشکلیں دور کرنے کا یہ ذریعہ رہتا۔

ఇకపోతే కరువు వలన తెలంగాణ బిడ్డలు ముఖ్యంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సిరిసిల్లా, ప్రాంతాల నుండి అనేకమంది యువకులు ప్రతి రోజు ఇతర దేశాలకు వలస వెళ్లుతున్నారు.

ادھر میں جاب نہیں ہے پورے بچے دبئی بھاگ رہے ہیں۔ کیوں؟ بول رہے ہیں کہ ہمارے ماں باپ پریشان ہیں۔ تین سال سے crop نہیں ہے اور باقی لون ہوگیا، دبئی یا کہیں اور جا کر کما کے لاتے ہیں۔

అయితే గతంలో నేను పర్సనల్‌గా, మా పంచాయతీ మినిష్టర్ గారితో రిక్వెస్ట్ చేయడం జరిగింది. మన దగ్గర ట్రైనింగ్ క్యాంపులకు సంబంధించి జాబ్‌మేళా పెట్టడం జరిగింది. అప్పుడు 2007 సంవత్సరంలో డిక్లేర్ చేస్తే, UPA గవర్నమెంట్, అప్పుడు 35,000 మంది యువకులను వాపసు తీసుకురావడం జరిగింది. అప్పుడు మన ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని యన్‌ఆర్ఐ డిపార్ట్‌మెంట్ పెట్టి, NRI Cell ద్వారా రూ.3కోట్లు దాంట్లో బడ్జెట్ పెట్టి, యువకులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. న్యాక్ సెంటర్ ద్వారా వారికి ట్రైనింగ్ ఇప్పించడం జరిగింది. న్యాక్ సెంటర్ ఇన్‌కమ్ ఏం చేశామంటే, ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో గానీ, ఆర్ & బి ప్రాజెక్ట్‌లో గానీ సగం శాతం అమౌంట్ తో అతన్ని అక్కడి నుంచి తీసుకొచ్చి......

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ :– ఇంకా ఎంత సేపండి.....

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ :– సార్ నేను యువకుల గురించి మాట్లాడుతున్నాను. ఏ ప్రభుత్వాన్ని నేను విమర్శించడం లేదు.

میں کسی کو کچھ نہیں کہہ رہا ہوں، منسٹر صاحب کو اگر میری تجویز اچھی معلوم ہو رہی ہے تو اس کو adopt کرو۔ ان کے اور میرے حلقہ کے سب بچے دبئی، UAE بھاگ رہے ہیں۔ تو میں یہ کہہ رہا ہوں منسٹر صاحب کہ جو آپ کے نیاک سنٹر کے ذریعہ سے آدھا فی صد آ رہا تھا، لیکن کورٹ میں اس کا بھی مسئلہ چل رہا ہے۔ میں یہ نہیں کہہ رہا ہوں کہ حکومت نے دیا، اس کو آپ set کیجئے۔

దాని వలన ఈ న్యాక్ సెంటర్స్ కామారెడ్డి, నిజామాబాద్, సిరిసిల్లా చాలా చోట్ల ఉంది. అందుచేత మన యువకులకు 3 నెలల్లోగా ప్లంబర్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్, ఎ.సి మెకానిక్ లేకుంటే మేస్త్రీలాంటివి ట్రైనింగ్ ఇప్పించి, విదేశాలకు పంపితే, దానివలన అక్కడవాళ్లకు మంచి ఆదాయం వస్తుంది. కానీ ఇప్పుడు ఆ సెంటర్స్ బంద్‌దైపోయాయి. ఎందుకని అడిగితే మా దగ్గర డబ్బులు లేవని అంటున్నారు. రెండవది యన్‌ఆర్ఐ డిపార్ట్‌మెంట్ ఇక్కడ పనిచేయడం లేదు. పోయిన సంవత్సరం బడ్జెట్‌లో పెట్టలేదు. ఈ సంవత్సరమైనా కనీసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా ఫండ్స్ కేటాయించి, యన్‌ఆర్ఐ సెల్‌లో ఉన్న విద్యార్థులను కాపాడాలని కూడా మీకు మనవి చేస్తున్నాను. ఇకపోతే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఎనర్జీ విషయంలో చాలా విషయాలు చెప్పడం జరిగింది. అలాగే నేను పవర్ మినిష్టర్‌గా కూడా పని చేసింది తమకు తెలిసిన విషయమే. అప్పుడు TDP హయంలో 3 యూనిట్లు భూపాల్‌పల్లిలో లేదని చెప్పడం జరిగింది. కానీ ఇవ్వాళ భూపాలపల్లిలో మేము 3 యూనిట్లు పెట్టి, లాస్ట్ యూనిట్ మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారితో నేను కూడా ఫౌండేషన్‌లో ఉండి దానిని కమీషన్‌కు తీసుకు రావడం జరిగింది. అదేవిధంగా సింగరేణితో అగ్రిమెంట్ చేసుకున్నప్పుడు మా హయంలో 1200 మెగావాట్లు ఉన్నది. కాబట్టి ఇవ్వాళ బైఫరికేషన్ యాక్ట్‌లో 4000 మెగావాట్ల ఎనర్జీ ఉన్నది, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నుండి బైఫరికేషన్ ప్రకారం మాకు ఉచితంగా, ఎలాంటి అప్పు, ఎలాంటి లోన్ లేకుండా రామగుండంలో 4000 మెగావాట్ల ఎనర్జీ వాటా రావాలి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ :– చాలా మంది ఉన్నారు, తొందరగా పూర్తి చేయండి.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ :– దాని గురించి దృష్టి పెట్టండి. ఈ 11 శాతం,12 శాతంతో, మాకు APERC తో గానీ, ERC తో గానీ పవర్ కార్పొరేషన్‌తో లోన్ తీసుకొచ్చి చేయడం గొప్ప విషయం కాదు. తర్వాత ఇది మీకు చాలా భారం కాబోతుంది. కాబట్టి, మాకు 4000 మెగావాట్లు వాటా రావాలి. ఇది మా తెలంగాణ ప్రజల హక్కు. రాష్ట్రప్రభుత్వం మీద ఒత్తిడి చేసి మా రామగుండంలో పైలెట్ ప్రాజెక్టుగా చేసుకుంటే బాగుండేది. ఇవ్వాళ మీరు power tariff పెంచమని అన్నారు. కానీ power tariff ను నిన్ననే మీరు పెంచడం జరిగింది. 100 యూనిట్ల వరకు లేకుండా, 101 యూనిట్ల నుండి మొదలు పెట్టుకొని చివరి వరకు రూ.2వేల కోట్లు చేశారు. ఫ్యూయల్ కాస్ట్ పెరిగింది కాబట్టి, దీని అడ్జెస్ట్‌మెంట్ కోసం 3 వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఆ బిల్స్‌లో ఫ్యూయల్ కాస్ట్ అనే ఒక అడిషనల్ పెట్టి, రూ.3వేల కోట్ల రూపాయలు ప్రజల నుంచి వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇంకా డబుల్ బెడ్రూమ్స్ విషయంలో పోయిన సంవత్సరం రూ.1,030కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. కానీ మీరు 60,000 ఇళ్ల టార్గెట్ పెట్టారు. కానీ ఎంతవరకు పూర్తి చేశారు? కేవలం హైదరాబాద్‌లో ఒక 300 ఇళ్లు, యర్రవల్లిలో కొన్ని ఇళ్ల నిర్మాణం పూర్తయింది తప్ప, ఏ జిల్లాలో మీరు ఎన్ని వేల ఇళ్లు కట్టారో చెప్పండి?

మాకున్న సమాచారం ప్రకారం యర్రవల్లి, హైదరాబాద్‌లో తప్ప ఎక్కడ డబుల్ బెడ్రూమ్స్ హౌసెస్ నిర్మాణం మొదలు కాలేదు. మీ 60,000 టార్గెట్‌లో ఒక 1000 ఇళ్లు కూడా పూర్తి కాలేదు. ఈ సంవత్సరం మళ్లీ అర్బన్‌లో ఒక లక్ష, రూరల్‌లో ఒక లక్ష ఇళ్లు. పట్టణాలలో ఇంటికి రూ.7,50,000, గ్రామీణ ప్రాంతాలలో రూ.5,50,000. మొత్తం రెండు లక్షల ఇళ్లను నిర్మించాలంటే రూ.12 వేల కోట్లు కావాలి. మీరు చెప్పిన వాగ్దానం ప్రకారం రూ.15 వేల కోట్ల రూపాయలు ఈ డబుల్ బెడ్రూమ్స్ హౌసెస్‌కు కావాలి. కానీ ఈ రెండు సంవత్సరాల్లో మీరు కేవలం 300 నుండి 400 ఇళ్లకే బడ్జెట్ కేటాయించడం జరిగింది. ఇకపోతే ఇదే ఎలక్షన్ మ్యానిఫెస్టోలో హెల్త్

గురించి మీరు ఏం చెప్పారు? జిల్లాకొక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్నారు. నేను అడుగుతున్నాను, తెలంగాణ రాష్ట్రంలో ఏ హాస్పిటల్ కొత్తగా వచ్చింది? ఏ హాస్పిటల్‌లో పడకల సంఖ్యను పెంచారు? ఎక్కడ డాక్టర్లను అపాయింట్‌మెంట్ చేశారు? ఇప్పుడు నాతో గాంధీ హాస్పిటల్‌కు రండి, ఉస్మానియాకు రండి అక్కడ ఏ మిషన్‌లు పని చేయడం లేదు. డాక్టర్ల సంఖ్య చాలా తక్కువగా ఉంది. అక్కడ శానిటేషన్ సరిగా జరగడం లేదు.

(అంతరాయం)

15 రోజులకు ముందు గవర్నర్ నరసింహన్ గారే గాంధీ హాస్పిటల్‌కెళ్లి ఇక్కడ ఏర్పాట్లు సరిగా లేవని నిరసన తెలిపిన విషయం పేపర్లో చదివాం, టీ.వీలో కూడా చెప్పడం జరిగింది. అలాగే కరీంనగర్‌లో ఒక మహిళ కానిస్టేబుల్ పరీక్షకు హాజరైనప్పుడు, ఆ మహిళ మీద అత్యాచారం జరిగితే, ఆ విషయంలో ఎవరూ యాక్షన్ తీసుకోలేదు. ఇంకో విషయం ఏమిటంటే – హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఇక్కడి నుండి 15 కిలోమీటర్లు ఉంటుంది. అక్కడ ఒక యువకుడు వేముల రోహిత్........

(అంతరాయం)

వేముల రోహిత్ విషయంలో అక్కడికి రాహుల్‌గాంధీ రావడం జరిగింది. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చారు. కానీ, మనకేమైంది సార్, మనం పక్కనే ఎనిమిది, పది కిలోమీటర్ల దూరంలో ఉన్నాము. ఆ దళిత యువకుడిపై జరిగిన సంఘటన గురించి విచారణ జరిపి అక్కడ సిచ్యువేషన్‌ని కంట్రోల్ చేయలేకపోయాము. ఎందుకు దళితులంటే చిన్న చూపు చూస్తుంది ఈ ప్రభుత్వం? వరంగల్‌లో దళిత మహిళ మీద జరిగిన సంఘటన గురించి ప్రభుత్వం స్పందించదు. ఇక్కడా స్పందించదు.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి : అధ్యక్షా, ఎల్ఓపి గారు ఎక్కడ ఏమీ లేదు కాబట్టి, మాట్లాడుతున్నారు. మీరేమి పట్టించుకోవడం లేదు OK., వారు చెప్పే అబద్దాలకు హద్దు ఉండాలి. సుధాకర్ రెడ్డి గారు మాట్లాడినప్పుడు మీరు కూడా ఉన్నారు. దళితుల గురించి, విద్యార్థుల గురించి, విద్యార్థుల ఆత్మహత్యల గురించి మాట్లాడే హక్కు, వారికి ఉందో, లేదో ఒకసారి ఆలోచించుకోవాలి. ఇవ్వాళ రాహుల్‌గాంధీ గారు కష్టపడి అక్కడి నుండి ఇక్కడికి వచ్చారని చెప్పారు. మీ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు మీ ఢిల్లీలోనే నార్త్ ఈస్ట్‌కి సంబంధించిన విద్యార్థులను వర్ణ వివక్షతతో నిర్లక్ష్యంగా చంపినప్పుడు మీ రాహుల్‌గాంధీ అక్కడికి ఎందుకు వెళ్లలేక పోయాడు? ఇప్పుడు దళితుల గురించి పట్టించుకోవడం లేదని మాట్లాడుతున్నారు. మాట్లాడితే ఒక అర్థం ఉండాలి. స్పష్టంగా ఆ విషయంలో కేసు పెట్టి, సంబంధికులందరి మీద చర్యలు తీసుకోవడమైనది. అక్కడ ఏమి చేయాలో రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా చేయడం జరిగింది. రోహిత్ హత్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సినవన్నీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధంలేని విషయాలను అంటకట్టవద్దని ఎల్ఓపి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :– కేంద్ర మంత్రి వర్యులు స్మృతి ఇరాని గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడుదామని అంటే ముఖ్యమంత్రి గారు మాట్లాడలేక పోయారని చెప్పుకుంటున్నారు. అది కూడా మా తప్పేనా?

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :– అధ్యక్షా, ఇంకా రెండు సబ్జెక్టులున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ :– రెండు సబ్జెక్టులు కాదు, మీరు గంటసేపు మాట్లాడారు. మైక్ కట్ చేయకముందే మీరు పూర్తి చేయండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : – అధ్యక్షా, గవర్నర్ గారి అడ్రస్‌లో ముస్లిం రిజర్వేషన్ గురించి పెట్టలేదు. ట్రైబల్‌కి 12శాతం రిజర్వేషన్ అని అన్నారు. అది కూడా గవర్నర్ గారి అడ్రస్‌లో దాని ప్రస్తావన లేదు. గతనెలలో 29వ తేదీన సుప్రీం కోర్టులో 4 percent socially, educationally backward ముస్లింల మీద సుప్రీంకోర్టు Constitutional Bench 5 Judgesతో కూర్చున్నది. దాంట్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పి.పి. రావు అని ఒక పెద్ద లాయర్‌ను ఎంగేజ్ చేశారు. అక్కడ చూస్తే ఎవరు లేకుంటే, కాంగ్రెస్ పార్టీ తరపున నుంచి Former Union Minister Salman Kurshid గారి సర్వీసులు మేమువు కూడా ఉపయోగించుకున్నాము. అక్కడ జడ్జిగారు చర్చను మొదలు పెట్టమని అన్నప్పుడు, పి.పి. రావు గారు సమయం అడిగితే ఐదు రోజులు ఇస్తామని అన్నారు.

2.20 మ. అధ్యక్షా, ఛీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా మీరు డిస్కషన్ మొదలు పెట్టండి అంటే, పి.పి. రావుగారు కొంత సమయం కావాలని కోరారు. వారు ఐదు రోజులు ఇస్తామని చెప్పారు. అప్పుడు మా అడ్వకేట్ కూడా కొంత సమయం కావాలన్నారు. అప్పుడు సి.జె.గారు అడిగారు తెలంగాణ రాష్ట్రం నుండి ఎవరు వచ్చారని? కాని ఎవరూ లేరు. ఆ విషయంలో నేను ముఖ్యమంత్రిగారికి లేఖ రాసాను, మీడియా ముందు కూడా చెప్పాను. నిన్న కూడా లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారికి బ్రీఫ్ చేసాను. ఈ విషయంలో నెగ్లిజెన్స్ జరుగుతున్నది. Constitution Bench దగ్గర చర్చ జరుగుతున్నప్పుడు, తెలంగాణ ప్రతినిధి ఎందుకు రాలేదు? Advocate General ఏమయినాడు? రిజర్వేషన్‌కి ఆయన వ్యతిరేకమా? అన్ని కేసుల్లో ఆయన పేరే ముందు ఉన్నది.

صاحب! سرچ نہیں ہے تو ہم لوگ کیا کریں گے؟ وی سی رہا تو development جلد ہوگا search سے
committee کا اور کوئی رول نہیں ہے کیونکہ ابھی آپ کورٹ سے direction بھی آیا کہ جو مرکزی حکومت کے UGC کے رولس ہیں ان
کو بھی بدل دے رہے ہیں تو اس طریقے سے اس پر ہائی کورٹ بھی serious ہے، بچے بہت پریشان ہیں، fees
reimbursement نہیں ہے، کوئی چیز نہیں ہے پورے طریقے سے بچوں کا education ختم ہو رہا ہے، اسٹاف نہیں ہے، اس
لیے میں اور زیادہ صبر نہیں کرسکتا اور مجھے اور زیادہ وقت نہیں دیا گیا ہے اس کے لئے میں چیرمین کا شکریہ ادا کرتا ہوں۔

అధ్యక్షా, మన తెలంగాణలో పదకొండు యూనివర్శిటీలు ఉన్నాయి. కాని, వాటిలో ఒక్క దానికీ వైస్ ఛాన్స్‌లర్స్ లేరు.

ఈ గవర్నర్ అడ్రస్ upto mark లేదు. ఇందులో ఎలాంటి కొత్తదనం లేదు. రోజూ మన గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడే విషయాలే గవర్నర్‌గారి అడ్రస్‌లో చెప్పడం జరిగింది. గవర్నర్‌గారి హోదాను తగ్గించారు. ఇందులో దశ, దిశ లేదు కాబట్టి నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రరావు : అధ్యక్షా, ముందుగా గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో పాల్గొనేందుకు నాకు అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

గవర్నర్‌గారి ప్రసంగంలో అనేక ప్రభుత్వ కార్యక్రమాల గురించి చెప్పడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఇరవై ఒక్క నెలలు గడిచాయి. ఈ రోజు తెలంగాణలో జరిగిన అభివృద్ధిగాని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాల పైన ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఒక్కసారి ఆలోచిస్తే, ఇంతకుముందు ఎల్.ఓ.పి.గారు చెప్పారు ఇందులో దశ, దిశ లేదు అని. కాని నేను చెప్పేది ఏమిటంటే దశ, దిశ మాత్రమే కాదు, ఇందులో పస కూడా లేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అనేక సార్లు రెండు అంశాల గురించి మాట్లాడ్డం జరిగింది. అందులో ఒకటి శిక్షణ, మరొకటి ఉద్యోగాల గురించి. లక్షలాది మంది నిరుద్యోగులు తమకు ఉద్యోగాలు దొరుకుతాయని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. లక్ష ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని, భర్తీ అవుతాయని వారిలో ఆశలు రేపారు. ఉద్యమంలో అనేకమంది యువకులు పాల్గొన్నారు. వారి భవిష్యత్తును కూడా పణంగా పెట్టారు. ఈ రోజు ఉద్యోగాల ప్రకటన చూస్తుంటే ఒక్కో శాఖలో 500, 600, పోలీసు శాఖలో 9,000 ఉద్యోగాలు ప్రకటించారు. లక్ష ఉద్యోగాల టార్గెట్‌కి దరిదాపుల్లో లేరని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఇక రెండవ అంశం విద్యాపరంగా చూస్తే, తెలంగాణ ఎంతో వెనుకబడి ఉంది. ఇరవై ఒక్క నెలలు గడిచాయి. పదకొండు విశ్వవిద్యాలయాలల్లో వైస్ ఛాన్స్‌లర్స్‌ను నియమించలేదు. GO Nos. 28, 29 తీసుకువచ్చి, విద్యారంగాన్ని అయోమయంలో పడవేసారు. మేధావులందరూ ఆ జి.ఓ.లను వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంలో విద్య ఏ రకంగా ముందుకు పోతుందో మనందరం ఆలోచించవలసి ఉంది. గవర్నర్‌గారి ప్రసంగంలో యూనివర్శిటీ చదువుగురించిగాని, యూనివర్శిటి వ్యవస్థ గురించి గాని లేదా ఆ రంగంలో చేయవలసిన మార్పులు, చేర్పుల గురించి పేర్కొనలేదు.

ఇరిగేషన్ గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలో సాగునీటి యొక్క అవసరం చాలా ఉంది. భౌగోళిక పరిస్థితులలో ఉన్న తేడాల వల్ల రైతులంతా బోర్ల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఇరిగేషన్ రంగంలో ఎన్ని మెగా ప్రాజెక్టులు చేసినప్పటికి కూడా, పెండింగ్ ప్రాజెక్టుల గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావన రాలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలోనే అనేక పెండింగ్ ప్రాజెక్టులున్నాయి. కేవలం ఒక వంద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లయితే అవి పూర్తవుతాయి. తద్వారా ఆ జిల్లావాసులకు తాగునీరు, పొలాలకు సేద్యానికి నీరు అందే అవకాశం ఉంటుంది. అలాగే ఇతర జిల్లాల్లో కూడా పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. కొద్దిపాటి మొత్తాలను ఖర్చు చేసినట్లయితే అవి ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయి. వీటి గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావన రాలేదు.

ఇక ఆరోగ్య రంగం గురించి చెప్పాలంటే ప్రైమరీ హెల్త్ సెంటర్స్ వ్యవస్థ ఏ మాత్రం బాగోలేదు. ఇటీవల స్వైన్ ఫ్లూ వ్యాపించినప్పుడు, సమయానికి మందులు, రక్తం అందుబాటులో లేని పరిస్థితి ఉంది. డెంగ్యూ జ్వరాలు వ్యాపించినప్పుడు కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఈ విషయమై మీడియాల్లో అనేక కథనాలు కూడా వెలువడ్డాయి. ఆదిలాబాద్‌కి హెల్త్ మినిస్టర్‌గారు వెంటనే వెళ్లడం జరిగింది. అక్కడి పరిస్థితి చూసి వారే చలించిపోయారు. డాక్టర్లు లేక, నర్సులు లేక, పారా మెడికల్ స్టాఫ్ లేక, గ్రామాలలో గాని, గిరిజన ప్రాంతాలలో గాని ప్రజానీకం అనేక బాధలు పడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన ఏమిటో కూడా తెలుపలేదు.

స్వచ్ఛ భారత్ గురించి చెప్పారు. స్వచ్ఛ భారత్ ఉంటేనే స్వస్థ భారత్ ఏర్పడడానికి అవకాశం ఉంది. అలాగే స్వచ్ఛ హైదరాబాద్ గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో పేర్కొన్నారు. దానికి కేంద్ర ప్రభుత్వం నుండి కూడా ఆర్థిక సహాయం అందింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత డబ్బు ఖర్చు చేసింది. కాని మెయిన్ రోడ్లలో కాకుండా, చిన్నచిన్న గల్లీల్లో నిర్వహణ బాగోలేదు. చెత్త పేరుకుపోతుంది. మున్సిపల్ వర్కర్స్ ఇటీవల కొన్ని రోజులపాటు సమ్మె చేయడం కూడా జరిగింది. ఆ సమయంలో హైదరాబాద్ స్వచ్ఛ హైదరాబాద్ నుండి చెత్త హైదరాబాద్‌గా మారిపోయింది. చెత్తను నగరంలో మూడు, నాలుగు రోజులకు ఒక మారు క్లీన్ చేయడం జరుగుతున్నది. తరలించిన చెత్తను జవహర్ నగర్‌లో డంప్ చేయాలని నిర్ణయించారు.

ఆ చుట్టుపక్కల ప్రాంతాలన్నీ దుర్వాసన కొడుతూ, ఆ పరిసర ప్రాంతాల ప్రజలు బాధలు పడుతున్నారు. Waste Management, Garbage treatment విషయంలో అధ్యయనం చేయడానికి మేము ఢిల్లీ వెళ్లడం జరిగింది. అక్కడ చెత్త తొలగింపు ఏ విధంగా నిర్వహిస్తున్నారో మేము చూసి వచ్చాము. జవహర్ నగర్‌లో ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను రాంకీ అనే సంస్థకు అప్పగించినప్పటికీ, అక్కడ ఎటువంటి మార్పు కూడా కనిపించడం లేదు. పని జరగడం లేదు. మనం హైదరాబాద్‌ని World-class City అని గొప్పగా చెప్పుకుంటున్నాము. అయినప్పటికీ గవర్నర్ గారి ప్రసంగంలో ఈ సమస్యల గురించి ఎక్కడా చెప్పలేదు.

ఇక గృహనిర్మాణం గురించి చెప్పుకుంటే ప్రతి వ్యక్తికీ సొంత ఇల్లు అనేది ఒక కల. Everyone will have a dream for the house. ప్రభుత్వం తలపెట్టిన double bed-room houses అనేది ఎవరూ వ్యతిరేకించరు. అయితే కేవలం ఎర్రవల్లి అనే గ్రామాన్ని షోకేసులో చూపించి, మొత్తం తెలంగాణలో అమలు చేస్తున్నటువంటి ప్రచారం వరకే పరిమితం కాకూడదు. నేను ఒకటే అడగదలచుకున్నాను. మొత్తం ఎన్ని ఇళ్లు నిర్మించ తలపెట్టారు, ఇప్పటికి ఎన్ని ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టారు, లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారు అనే సమాచారం ఎక్కడా కూడా లేదు. గవర్నర్‌గారి ప్రసంగంలో కేవలం అలంకార ప్రాయంగా పొందుపరచారే తప్ప, వాస్తవానికి దూరంగా ఉందనే విషయాన్ని తెలియచేస్తున్నాను.

మొన్న ముఖ్యమంత్రిగారు మహారాష్ట్ర ప్రభుత్వంతో ప్రాజెక్టుల విషయమై అగ్రిమెంట్లు చేసుకుని వచ్చారు. ఎత్తు తగ్గించే విషయంలో కొంత వివాదం ఉన్నప్పటికీ మేము స్వాగతిస్తున్నాము. Re-designing విషయంలో All-Party Meeting పెట్టి, అందరి అభిప్రాయం తీసుకుని ప్రభుత్వం ముందుకు పోయి ఉంటే, చాలా బాగుండేది. ఇప్పటికీ సమయం ఉంది. All-Party Meeting పెట్టి, అభిప్రాయాలు తీసుకుంటే తెలంగాణ ప్రాంతానికి చాలా మేలు జరుగుతుంది.

శాంతి భద్రతల విషయంలో SHE-TEAMS గురించి చెప్పారు. మహిళల భద్రతకు చాలా ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరం. కేవలం మహిళలే కాదు, ప్రజలందరికీ భద్రత ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది. పెట్టుబడులు వస్తాయి. రాష్ట్ర అభివృద్ధికి Law & Order ఒక పారామీటర్‌గా పరిగణిస్తారు. అదొక yardstick. SHE-TEAMS ఉన్నప్పటికీ నగరంలో చైన్ స్నాచింగ్స్ తరచు జరుగుతున్నాయి. ప్రతిచోటా cctvలు ఏర్పాటు చేసినప్పటికీ ఈ నేరాలు ఆగడం లేదు. మహిళలకు వర్క్‌ప్లేసుల్లో భద్రత కల్పించాలి. విశాఖ అనే అమ్మాయి కేసులో సుప్రీం కోర్టు మహిళలకు work places లో sexual harassment లేకుండా చూడాలని చెప్పింది. ఈ విషయంలో ఒక కమిటీని ఏర్పాటుచేసి, Women employeesలో confidentiality కల్పించవలసిన అవసరం ఉంది. మహిళల పట్ల నేరాలు చేసేవారికి శిక్షలు విధించే విషయంలో సుప్రీం కోర్టు కొన్ని గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. వాటిని మనం ఎంతవరకు అమలు చేస్తున్నాం?

అలాగే శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు సంక్షేమ పథకాల గురించి చెప్పారు. సన్న బియ్యం విషయంలో, మనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాటా కూడా ఉంది. అనేక పథకాల్లో కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయం మనకు అందుతున్నది. అందుకని గవర్నర్‌గారి ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పి ఉంటే బాగుండేది.

న్యాయవాదుల సంక్షేమం కొరకు రూ.100 కోట్లు కేటాయించారు. ఆ డబ్బు ఈ రోజు ఎక్కడ ఉన్నది? ఏ ట్రస్ట్‌లో పెట్టారు? ఎంతమంది న్యాయవాదులు ఆ ఫండ్ ద్వారా లబ్ధిపొందారు? న్యాయవాదులకు గృహ నిర్మాణం గురించి ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేస్తున్నది? ముఖ్యమంత్రిగారు పాలమూరు ప్రాజెక్టు ఇనాగ్యురేషన్‌కి వచ్చినప్పుడు, మహబూబ్‌నగర్ Bar Association వారు ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. లాయర్స్ అంటే అందరూ హైక్లాస్ వాళ్లు కాదు. అందులో కూడా మిడిల్ క్లాసు, బిలో పావర్టీ లైన్ వారు కూడా ఉన్నారు. కాబట్టి వారి గురించి కూడా ఈ గవర్నర్ గారి ప్రసంగంలో చేర్చి ఉంటే బాగుండేది. కాబట్టి ఈ ప్రసంగం కేవలం రంగులతో ఆకర్షణీయంగా ఉందే తప్ప, వాస్తవాలు లేవు కాబట్టి, మా యొక్క అసంతృప్తిని తెలియచేస్తూ, నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను.

2.40 మ. | శ్రీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం-మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్): అధ్యక్షా, కానీ దానికి విరుద్ధంగా రెప్పపాటు కూడా కరెంటు పోకుండా చర్యలు తీసుకున్నారు. రాష్ట్రం విడిపోతే తెలంగాణాలో విద్యుత్ ఉండదని ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో నాయకులు అన్నారు కానీ ఈనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు, విద్యుత్‌శాఖ మంత్రిగారు చర్యలు తీసుకొని తెలంగాణా రాష్ట్రంలో రెప్పపాటు కరెంటు పోకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి గారికే దక్కుతుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని చెప్పడానికి ఇదే తార్కాణం. సంక్షేమ కార్యక్రమాలతోబాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా సమపాళ్లలో చేస్తూ గత బడ్జెటు రూ.1.15లక్షల కోట్లలో ప్రణాళికా వ్యయం రూ.52వేల కోట్లు అంటే దాదాపు 50శాతం కేటాయించిన ఘనత ఈ ప్రభుత్వానిదనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

సంక్షేమ కార్యక్రమాలతోబాటు తాగునీరు, సాగునీరు – ఈరెండూ ప్రజలకు ముఖ్యమైన అంశాలు. మిషన్ కాకతీయ క్రింద ప్రతి చెరువును అభివృద్ధి చేసే విధంగా మూడు దశలలో 45వేల నీటి వనరులను పునరుద్ధరించాలనే సంకల్పంతో మొదటి దశలో 8200 చెరువులను పునరుద్ధరించాలని చేపట్టి అందులో 6000 చెరువుల పని పూర్తి చేయడం నిజంగా హర్షించదగ్గ విషయం. ఇప్పటికే రెండో దశ క్రింద 9వేల చెరువులను టేకప్ చేసిన విషయాన్ని ఒకసారి గమనించాలి. మనది వ్యవసాయాధారిత రాష్ట్రం కనుక రైతాంగ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని వారికి సాగునీరు అందించాలనే ఒక మంచి సంకల్పంతో, ఇన్ని సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన చెరువులను పునరుద్ధరించాలనే సదుద్దేశ్యంతో మిషన్ కాకతీయ ద్వారా ఈ కార్యక్రమాలను చేపట్టినందుకు నిజంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

మిషన్ భగీరథ ద్వారా వచ్చే మూడు సంవత్సరాలలో ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అది చేయకపోతే వచ్చే ఎన్నికలలో ఓట్లు అడగమని ఒక దృఢ సంకల్పం తెలియజేసిన ప్రభుత్వం ఇది. బాలింతలకు గానీ, గర్భిణీ స్త్రీలకు గానీ కోడిగుడ్లు, ఉచిత మెడిసిన్ ను ఆరోగ్య లక్ష్మీ ద్వారా అందించి, పుట్టబోయే ప్రతి తెలంగాణ బిడ్డ ఆరోగ్యంగా ఉండే విధంగా ఈ కార్యక్రమం చేపట్టినందుకు నిజంగా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

గోదావరి జలాలకి సంబంధించి మొన్ననే మహారాష్ట్ర ప్రభుత్వంతో మనం చేసుకున్న ఒప్పందం చారిత్రాత్మకమైన ఒప్పందం. ఇన్ని సంవత్సరాల నుంచీ ఎన్నో విషయాలపై గొడవలు పడుతున్న సందర్భాలున్నాయి. కానీ మన గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా మహారాష్ట్ర ప్రభుత్వం వద్దకి వెళ్లి గోదావరి జలాలకు సంబంధించి ఒక ఒప్పందం కుదుర్చుకోవడం చారిత్రాత్మకం. సాగునీటితోబాటు హైదరాబాదు నగరానికి 24గంటలూ రక్షిత మంచినీటిని అందించే కార్యక్రమం రూపొందించడం నిజంగా అభినందనీయం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు కానీ, హాస్టల్స్‌లో ఉండే వాళ్లు గానీ, అయ్యా నేను బీదవాణ్ణి, తినలేని బియ్యాన్ని తింటున్నాను అనే భావన వారికి గతంలో ఉండేది. కానీ నేడు ప్రతి హాస్టల్‌లో ఉండే విద్యార్థి సమాజంలో గర్వంగా తలెత్తుకుని తిరిగే విధంగా, హాస్టల్స్‌లో సన్నబియ్యాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి విద్యార్థులకు మనోస్థైర్యం కల్పించే కార్యక్రమం చేపట్టినందుకు ఒక ఉపాధ్యాయ ప్రతినిధిగా ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. గతంలో ఉండే ఇరుకు ఇరుకు ఇళ్లలా కాదు. దశల వారీగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హత గల ప్రతి కుటుంబానికి అందించే కార్యక్రమాన్ని రూపొందించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ఇక ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల విషయానికి వస్తే – 43శాతం ఫిట్‌మెంటుతో మంచి పిఆర్‌సి ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈసందర్భంగా ఒక సూచన చేస్తున్నాను. మంచి పిఆర్‌సి ఇచ్చారు, చాలా సంతోషం. అయితే ఉద్యోగులకు రావలసిన తొమ్మిది నెలల పిఆర్‌సి అరియర్స్ వారి వారి జిపియఫ్ ఖాతాలలో జమ చేస్తే బాగుంటుంది. ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారు, వారికి రావలసిన తొమ్మిది నెలల పిఆర్‌సి బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో ఉదారత్వంతో ఉద్యోగులకు క్యాష్‌లెస్ హెల్త్‌కార్డులు ఇచ్చారు. కాని అవి పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంతో ఉద్యోగుల్లో కొంత అసంతృప్తి ఉన్న మాట వాస్తవం. గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను, క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు అవసరం లేదని ఉద్యోగులు అంటున్నారు, తమ కంట్రిబ్యూషన్ అందించడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారు కాబట్టి ఆ కంట్రిబ్యూషన్ తీసుకొని వాళ్లు కోరినట్లుగా పూర్తి స్థాయిలో ట్రీట్‌మెంటు అందేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

విద్యాశాఖలో ఉమ్మడి సర్వీసు రూల్స్ లేకపోవడం వల్ల కొంత ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. ఇన్‌ఛార్జ్ వ్యవస్థ కొనసాగుతోంది. ప్రభుత్వం చొరవ తీసుకొని, కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, ఉమ్మడి సర్వీసు రూల్స్ తీసుకొచ్చి స్తబ్ధత తొలగించాలని కోరుతున్నాను. యస్సీ యస్టీలతోబాటు మైనారిటీలకు కూడా ఇంగ్లీష్ మీడియంలో 70 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తూ విద్యనభ్యసించడానికి అవకాశం కల్పించారు. నెలకు రూ.398 ల వేతనం మీద గతంలో ఉపాధ్యాయుల శ్రమను దోపిడీ చేసిన సందర్భాలున్నాయి. ఆ వేతనం మీద పని చేసిన కాలానికి ఒక నోషనల్ ఇంక్రిమెంటు ఇస్తే వాళ్లు కూడా సంతృప్తి పడే అవకాశం ఉంది, ఆమేరకు చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అవుట్‌సోర్సింగ్‌లో పనిచేసే ఉద్యోగులకు ఈరోజు వేతనాలు పెంచారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విధంగా కార్యక్రమం చేపట్టినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

విద్యావరంగా ఇంకా బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టపరిచే విధంగా ,

ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకం కలిగేలా విధానాలుండాలి. పేరెంట్స్ మనోభావాలకు అనుగుణంగా చర్యలు చేపడితే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. యూనివర్సిటీలలో ప్రొఫెసర్స్, వి.సి.ల నియామకం లేకపోవడం వల్ల నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నాం. దాని మీద కూడా దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

ఏ ప్రాంతమైనా సరే విద్యాపరంగా అభివృద్ధి చెందితేనే ఆప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది. విద్యపై చేసే ఖర్చును ఖర్చుగా గాకుండా పెట్టుబడిగా భావించి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, కెజి టు పిజి విషయంలో దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే విధంగా మన రాష్ట్రంలో పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జోడెద్దులుగా, బండికి రెండు చక్రాలుగా తీసుకెళుతున్నందుకుగాను పూర్తిగా ఈ గవర్నర్ ప్రసంగాన్ని సమర్థిస్తూ, ఈఅవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పురాణం సతీష్‌కుమార్(స్థానిక సంస్థలు-ఆదిలాబాద్): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి శాసన మండలిలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు గౌరవనీయులు, తెలంగాణ రాష్ట్రసమితి అధ్యక్షులు, మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి, అదే విధంగా మండలి ఛైర్మన్ అయిన తమరికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యంగా మా గెలుపుకి దోహదపడిన నా జడ్‌పిటిసి సభ్యులకు, నా యంపీటిసి సభ్యులకు, కౌన్సిలర్స్ అందరికీ ఈసందర్భంగా పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, చట్టసభలలో పెద్దలు, సీనియర్ సభ్యులుంటారు, చాలా గొప్పగా మాట్లాడుతారు, వారి నుంచి మనం చాలా నేర్చుకోవాలనే కోటి ఆశలతో నాలాంటి కొత్త సభ్యులు నేడు చట్టసభలకు రావడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఖర్చు, అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో జరగబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను కళ్లకు కట్టినట్లు డాక్యుమెంటు రూపంలో ఈనాడు గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచినా - గతంలో ఏమి జరిగిందో, రాబోయే కాలంలో ప్రభుత్వం ఏవిధంగా నడుచుకుంటుందో ఈడాక్యుమెంటులో లేదని యల్‌ఓపి గారు ఇంతకు ముందు మాట్లాడుతూ వ్యాఖ్యానించడం శోచనీయమైన విషయం.

యల్‌ఓపి గారు దశ, దిశ లేదని అంటే, మరొక విపక్ష సభ్యుడు, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన సభ్యుడు, ప్రక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి అన్ని విధాల సహకరిస్తూ, ఆ రాష్ట్ర అభివృద్ధి కోసం దోహదపడుతున్న ప్రభుత్వాన్ని నిలదీయలేక - ఈరోజు ప్రజా అవసరాల కోసం, ప్రజలకు ఆమోదయోగ్యమైన పథకాలను తీసుకొచ్చి, ప్రజా సంక్షేమ ఒకవైపు, అదేవిధంగా అభివృద్ధిని మరొకవైపు తీసుకెళుతూ, యావత్ తెలంగాణ ప్రజల మన్ననలను పొందుతున్న టిఆర్‌యస్ పార్టీ ప్రభుత్వాన్ని, కెసిఆర్ గారిని విమర్శిస్తున్నారంటే నమ్మడానికి తెలంగాణ ప్రజలు పిచ్చివాళ్లు కాదు.

అధ్యక్షా, 2014 సార్వత్రిక ఎన్నికలలో అన్ని పార్టీలు తెలంగాణా ప్రాంతానికి వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది మేమే అని ఒక పార్టీ చెప్పింది. మేము ఉత్తరం ఇస్తేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మరొక పార్టీవాళ్లు చెప్పారు. రాజ్యసభలో మేము మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఇంకొక పార్టీ చెప్పినా కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలు చాలా వివేకం, విజ్ఞతతో వ్యవహరించారు. ఏపార్టీ అయితే, ఏ నాయకత్వమైతే తెలంగాణ కోసం ఉద్యమించిందో, ఉద్యమించిన పార్టీకి, ఉద్యమించిన నాయకత్వానికి తెలంగాణ ప్రాంత సమస్యలు, తెలంగాణ ప్రాంత విద్యార్థుల సమస్యలు, తెలంగాణ రైతుల సమస్యలు, తెలంగాణ ప్రాంత గెజిటెడ్, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉంటుందనే ఏకైక లక్ష్యంతో తెలంగాణ ప్రజలు టిఆర్‌యస్ పార్టీ పట్టం కట్టడం జరిగింది.

ఆరోజు తెలంగాణ ప్రజలను మమేకం చేయడానికి, అందరినీ ఏకతాటిపై తీసుకరావడానికి, ఉద్యమంలో వారిని భాగస్వాములను చేసిన సందర్భంలో కెసిఆర్ గారు తెలంగాణ ప్రజలకు ఎన్నో పథకాలు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే మన కరెంటు మనం వాడుకోవచ్చు, మన నిధులను మనం వాడుకోవచ్చని చెప్పారు. రాష్ట్ర ఖజానాలో తెలంగాణ ప్రజలు వాటాదారులైనప్పటికీ కూడా ఆరోజు సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వం మన డబ్బులను మనకి ఖర్చుపెట్టకుండా ఆ డబ్బులను సీమాంధ్రకి తీసుకపోతున్న దోపిడీదారులను కెసిఆర్ గారు ఉద్యమ ప్రస్థానంలో ఉన్న సందర్భంలో తప్పుపడితే - ఒక పార్టీ అధ్యక్షునిగా, ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న మీరు ఇతర పార్టీల నాయకులను తప్పుపడతారా అని ఆపార్టీలకు చెందిన ఈప్రాంత నాయకులు కెసిఆర్‌గారిని విమర్శించడం జరిగింది. మన రాష్ట్రం ఏర్పడిన తర్వాత, తెలంగాణ ప్రజలు మనకి అధికారం కట్టబెట్టిన తర్వాత పార్టీలకు అతీతంగా ప్రతి నియోజకవర్గంలో రూ.200కోట్ల నిధులకు పైగా వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. టిఆర్‌యస్ పార్టీ అభ్యర్థులు గెలిచిన నియోజకవర్గాలలో ఏవిధంగానైతే నిధులు ఇచ్చారో అదేవిధంగా ప్రతిపక్షాలైన కాంగ్రెస్‌పార్టీ, బిజెపి,టిడిపి అభ్యర్థులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో కూడా ప్రతి దానికీ రూ.200కోట్లకు

పైగా నిధులు వెచ్చించడం జరుగుతోంది. అరవైసంవత్సరాల కాలంలో మా ఆదిలాబాదు జిల్లాలో ఆయా కార్యక్రమాలకు సంబంధించి రూ.2వేల కోట్లు ఏనాడూ చూడలేదు. కానీ ఈ 21 మాసాలలో జిల్లాలోని పది నియోజకవర్గాలు కలిపి రూ.2వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం టిఆర్‌యస్ ప్రభుత్వం, కెసిఆర్ గారి నాయకత్వమని మనవి చేస్తున్నాను.

ఇక సంక్షేమానికి వస్తే – ఈ 21మాసాలలో ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ఈప్రభుత్వం చేపట్టడం జరిగింది. కరెంటు విషయంలో – ఆనాడున్న ముఖ్యమంత్రి, సీమాంధ్ర ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా, తెలంగాణ ప్రజలు ఉద్యమంలోకి రాకుండా భయపెట్టే విధంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే యావత్‌తెలంగాణ, తెలంగాణ ప్రజానీకం అంధకారంలో ఉండిపోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆనాడు ఆయన భయపెట్టారు. కానీ మన రాష్ట్రం మనకిసిద్ధించిన తర్వాత, కెసిఆర్ గారి నాయకత్వంలో ఈ తెలంగాణ రాష్ట్రం వెలుగులతో విరాజిల్లుతుంటే, ఆనాడు అంధకారంలోకి పోతుందని చెప్పిన ఆనాయకుడి రాజకీయ జీవితం నేడు అంధకారమయం అయిందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పార్టీల నాయకులు మనల్ని విమర్శించడం జరిగింది. ఉద్యమాన్ని విమర్శించడం జరిగింది. ఆరోజు ఎవరైతే ఉద్యమాన్ని నీరుకార్చడానికి కారకులో, జరిగిన బలిదానాలకు కారకులో, వాళ్లే నేడు అమరవీరుల గురించి ప్రస్తావించడం శోచనీయం. తాము యంపీలుగా ఉన్నపుడు అందరమూ కలిసి ధర్నా చేస్తేనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఒక సభ్యుడు చెప్పడం జరిగింది. ఆ ధర్నాని తెలంగాణ ప్రజలు చూశారు. ఒక మహోన్నతమైన ఉద్యమాన్ని నీరుగార్చే విధంగా రికార్డింగ్ డ్యాన్సులు చేసి ఉద్యమాన్ని చిన్నబుచ్చారు. తెలంగాణ ప్రజలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, తెలంగాణ యావత్ శక్తిని ఏకీకృతం చేసి, యావత్ తెలంగాణ శక్తిని ఒక ముద్దగా తయారుచేసి – సీమాంధ్ర పార్టీలకు, ఆరోజున్న కేంద్ర ప్రభుత్వానికి గీత గీసి, మా తెలంగాణ మాకు కావాలని ఉద్యమం తీసుకొచ్చిన పార్టీ టిఆర్‌యస్ పార్టీ, కెసిఆర్ నాయకత్వమని మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈరాష్ట్రంలో జరుగుతున్న వాస్తవాలు కళ్లకు కట్టినట్లు గవర్నర్‌గారి ప్రసంగంలో పొందుపరచడం జరిగింది. రాబోయే రోజుల్లో ఏమి చేయబోతున్నామో గవర్నర్‌గారి ప్రసంగంలో ఉంది. గతంలో ఏమి చేశామో లెక్కలతో సహా గవర్నర్ ప్రసంగంలో ఉన్నా వాళ్లు చూడలేకపోతున్నారంటే, మంచిని కూడా ఓర్వలేక, మంచిలో కూడా చెడును శోధించే మనస్తత్వం ఉన్న వ్యక్తులను తెలంగాణ ప్రజలు క్షమించరు. యావత్ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఎనిమిది కోట్ల కళ్లతో ఈరోజు ప్రతిపక్షాలను, అదే విధంగా అధికార పక్షాన్ని నిశితంగా చూస్తున్నారనే విషయాన్ని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా సరే సహేతుకమైన విమర్శలు చేస్తే తెలంగాణ ప్రజలు హర్షిస్తారు కానీ ఏదో ప్రతిపక్షాలం కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే మాత్రం ఈప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. తెలంగాణ ప్రజలు ఏవిధంగా టిఆర్‌యస్ పార్టీకి, కెసిఆర్ గారి నాయకత్వానికి తీర్పునిస్తున్నారో అందరూ గమనిస్తున్నారు. తెలంగాణ ప్రజలు ఈ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పట్ల సంతృప్తిగా ఉన్నారు కాబట్టే ఏఎన్నిక జరిగినా బొటాబొటిగా గాకుండా, ప్రతిపక్షాలకి దిమ్మతిరిగే విధంగా అరవై వేలు, లక్ష మెజారిటీ ఇచ్చి, తెలంగాణ రాష్ట్ర సమితి ప్రతినిధులను ఏకపక్షంగా గెలిపించి తెలంగాణ ప్రజలందరూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తెలంగాణ ప్రజలు వినుక్కుంటున్నారని యల్‌ఓపి గారు చెప్పారు.

**3.00 ము.** వినుక్కుంటున్నది ఈ తెలంగాణ ప్రజలు కాదు. మీ మనస్తత్వం దీనిని వినుక్కుంటుంది గానీ, తెలంగాణ ప్రజలు ఈ ప్రభుత్వాన్ని, ఈ నాయకత్వాన్ని హర్షిస్తున్నారని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. నాకు ఈ అవకాశం కల్పించిన మీకు, సహకరించిన సహచర సభ్యులందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

శ్రీ ఆర్. భూపతి రెడ్డి (స్థానికసంస్థలు – నిజామాబాద్): అధ్యక్షా, తెలంగాణ ఉద్యమకారుడిగా టిఆర్ఎస్ పార్టీలో పని చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత శాసన పరిషత్తు సభ్యునిగా నాకు అవకాశం ఇచ్చినటువంటి గౌరవనీయులైన శ్రీ కె.చంద్రశేఖర రావు గారికి అలాగే ఇక్కడ మాట్లాడే అవకాశం కల్పించినటువంటి మీకు మరియు ఇక్కడ ఉన్నటువంటి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నాను.

తెలంగాణ రాష్ట్రం రాకముందు, పెద్దలు శ్రీ కెసిఆర్ గారు ఉద్యమ నాయకుడిగా తెలంగాణ రాష్ట్రం వస్తే తెలంగాణ ప్రజలుగా మన నీరు, మన నిధులు, మన నియమాకాలు మనమే చేసుకోవచ్చు, నీటిని, నిధులను ఉపయోగించుకోవచ్చనే విషయాల్ని సారు చెప్పేవారు. దానిలో భాగంగానే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పుడు గవర్నరు గారు ఇచ్చినటువంటి ప్రసంగాన్ని పరిశీలించినట్లయితే, ప్రభుత్వం మూడు ముఖ్యాంశాలుగా చేసుకొని ముందుకు పోతున్నట్లు కనిపిస్తుంది. అందులో ఒకటి సంక్షేమాన్ని తీసుకుంటే, తెలంగాణలో ప్రతి ఒక్కరు కూడా మూడు పూటలు కడుపునిండ అన్నం తిని చిరునవ్వుతో ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం

సంక్షేమ పథకాలకు పెద్దపీట వేయడం జరిగింది. అందులో భాగంగానే మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 35వేల మందికి పింఛనులు అందజేయడం జరుగుతోంది.

అంతేకాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి కుటుంబ సభ్యులు ఏదైతే సన్న బియ్యంతో అన్నం తింటున్నారో, అదే సన్న బియ్యం అన్నం ప్రతియొక్క పేద విద్యార్థి తినాలనే కోరికతో మిడ్‌డే మీల్స్‌లో గానీ, అంగన్‌వాడీల్లో గానీ సన్న బియ్యం అందించాలనే కార్యక్రమం తీసుకోవడం చాలా సంతోషకరం. అదేవిధంగా ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం ఇవ్వడం, కళ్యాణ లక్ష్మీ పథకం. అలాగే ఈ 20 మాసాల్లో 75వేల మంది పేద మహిళలకు కళ్యాణ లక్ష్మీ పథకం క్రింద ఒక్కొక్కరికి రూ.51,000 ఇవ్వడం. అలాగే రెండు పడకల గదుల నిర్మాణం కూడా నిజంగా చాలా హర్షనీయం.

గతంలో సమైక్యాంధ్ర పాలనలో 60 సంవత్సరాలుగా చెరువుల విచ్ఛిన్నం జరిగి వ్యవసాయం మొత్తం విచ్ఛిన్నమైన పరిస్థితుల్లో కాకతీయ రాజుల నుండి నిజాం ప్రభుత్వం వరకు నిర్మించినటువంటి ఈ చెరువులను మిషన్ కాకతీయ ద్వారా గత రెండు సంవత్సరాలుగా మొదటి విడతగా ఆరువేల చెరువులను ఈ ప్రభుత్వం పునరుద్ధరించడం జరిగింది. అలాగే ఫేస్-2లో ఎనిమిది వేల చెరువులను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.

అదేవిధంగా రైతులకు పగటి పూటనే 9గంటల విద్యుత్తును అందజేస్తామని చెప్పడం చాలా సంతోషకరం. కూరగాయలు మరియు ఇతర పండ్లు, పూలు 80శాతం ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నామనే ఆలోచనతో, మన పంటలు మన దగ్గరనే పండించుకోవాలనే ఉద్దేశ్యంతోని తెలంగాణలో హార్టీకల్చర్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి ఒక క్లస్టర్ వ్యవసాయం క్రింద తీసుకొని Seed Bowl of India గా తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ముందుకు పోవడం చాలా సంతోషకరం

గత ప్రభుత్వాల హయాంలో పాలకులు ఏదో ఒక ప్రాజెక్టు నిర్మించాలని తలపెట్టి దానిని ఏదో రకంగా కాంట్రవర్సీ చేసి ఇతర రాష్ట్రాలు ఒప్పుకోకుండా చేసి వాటిని పేపర్లకే పరిమితం చేశారు. కానీ, ఏ ప్రాజెక్టు క్రింద కూడా నీరు రాలేదు. కానీ ఈరోజు ముఖ్యమంత్రి గారు చొరవ చూపి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, అది కూడా ఏ కోర్టు involve కాకుండా, కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా ఈరోజు మహారాష్ట్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి గారు చేసుకున్న ఒప్పందం దానిద్వారా గోదావరి జలాలు 900టిఎంసీలు నార్త్ తెలంగాణ ప్రాంతమైన ఐదు జిల్లాలకి తరలించడం అనేది నిజంగా కూడా చాలా గొప్ప విషయమని తెలియజేస్తున్నాను.

గత మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో సుభాష్‌నగర్ డివిజన్‌కి నేను ఇంఛార్జిగా ఉన్నాను. ఆ ప్రాంతంలో దాదాపుగా 1200 పరిశ్రమలున్నాయి. నాకు తెలిసి అది ఏషియాలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రాంతం అనుకుంటాను. గత ప్రభుత్వాల హయాంలో విద్యుత్తు కొరత వల్ల అక్కడ చాలా పరిశ్రమలు మూతపడడం వల్ల అక్కడి ఉద్యోగస్తులు వలసలు వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో వారితో నేను మాట్లాడినప్పుడు వారు నాతో ఈరోజు పరిశ్రమలు మూడు షిప్టులుగా నడుస్తున్నాయని చెప్పారు. అలాగే ఇతర రాష్ట్రాలనుండి అక్కడికి ఉద్యోగాల కొరకు రావడం కూడా జరుగుతుందన్నారు.

అధ్యక్షా, ప్రతి తండాకు ఒక బి.టి. రోడ్డు, ప్రతి మండలానికి ఒక డబుల్ రోడ్డు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ఈరోజు టిఎస్ ఐపాస్ అని తెచ్చి పరిశ్రమలు మన రాష్ట్రానికి వచ్చేవిధంగా చేయడం చాలా సంతోషకరమైన విషయం. Multi National Companyలైన గూగుల్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి కంపెనీలు ఈరోజు రెండవ ఆప్షన్‌గా హైదరాబాద్‌ని ఎంచుకోవడం జరుగుతుంది. ఐటి పరిశ్రమలు కూడా చాలా వస్తున్నాయి. 2016వ సంవత్సరాన్ని New Born Yearగా డిక్లేర్ చేయడం చాలా సంతోషకరం. మొత్తం భారతదేశంలో 100 live birthకి, 40 మందికి infant mortality తగులుతుంది. ఇది గత సంవత్సరంలో 39కి ఉండింది. ఇది ఈ సంవత్సరానికి 28 వరకు తగ్గిందంటే ఈ ప్రభుత్వం ప్రజారోగ్య విషయంలో ఎంత పట్టించుకుంటుందనేది స్పష్టంగా అర్థం అవుతుంది.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : అధ్యక్షా, ఈరోజు గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, అందులోని కొన్ని అంశాల మీద మాత్రమే మాట్లాడుతాను. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పింఛనుల విషయంలో రూ.75/- చొప్పున ఆరు మాసాలకు ఒకసారి ఇచ్చేవారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి మాసంలో ఫలానా తేదీ రోజు ఇస్తామని చెప్పి మరీ రూ.200/-లు గ్రామాల్లోని పేద వారందరికీ ఇచ్చేవారిమి. దరఖాస్తు చేసుకున్న ప్రతి వ్యక్తికి కడుపునిండ అన్నం పెట్టాలని ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి చేసిన పని అది. ఈరోజు తెలంగాణలోని ఎంతోమంది తెలంగాణ వస్తే మా జీవితంలో మార్పు వస్తుందని, మా నిధులు మేము వాడుకోవచ్చు, మాకు ఇంతకంటే మెరుగైన జీవితం ఉంటుందని భావించారు. వారు అనుకున్నట్లుగానే మన ముఖ్యమంత్రి గారు రూ.1,000/- చేయడమనేది చాలా అభినందనీయం. వేయి రూపాయలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో రేట్లన్నీ పెరిగాయి కాబట్టి చాలా సబబే.

కానీ, పింఛను ఇవ్వడానికి ఏవైతే నిబంధనలు పెట్టారో, కొడుక్కి ఉద్యోగం ఉంటేనో, ట్రాక్టర్ ఉంటేనో, ఇంకొక కారణంతోనో, కరవు పరిస్థితుల్లో ఐదెకరాల భూమి ఉంటేనో, కొన్ని ప్రాంతాల్లో పేరుకు భూమి ఉంటుంది. కానీ, బోర్లు వేస్తే నీళ్లు పడవు, ఆ భూమి అన్నం పెట్టదు. అటువంటి పేద రైతులు గానీ, సన్నకారు రైతులు గానీ, చిన్న, చిన్న రైతులను కూడా అనర్హులుగా ప్రకటించారు. చిన్న, చిన్న బస్ కండక్టర్ లాంటి ఉద్యోగం చేసుకునే కొడుకు బ్రతికేందుకు భార్యా, పిల్లలను తీసుకొని ఎక్కడికో పోతారు. అతనికి ఉద్యోగం ఉంటే తల్లిదండ్రులకు అన్నం ఎక్కడినుండి వస్తుంది? ఆ పెద్ద మనుషులు పింఛనుకు అనర్హులు అంటే ఇది కరెక్టా అధ్యక్షా.

గ్రామాల్లో నేను తిరుగుతూ గమనిస్తున్నాను. అంతకుముందు రూ.200/- వచ్చినా సరే అడిగిన ప్రతి వారికి ఇచ్చారని చెప్పి, ఇప్పుడు అనవసరమైన నిబంధనలు పెట్టి ఎంతోమంది పేదలకు రావడం లేదని అంటున్నారు. ఏదైతే రూ.1000/-లు పింఛను తీసుకుంటున్నారో అందులో నాలుగు వందల మందికి ఒక గ్రామంలో వచ్చి, యాభై మందికి రాకపోయేసరికి వారు సంతృప్తికరంగా లేరు. మాకు రూ.1,000/- ఇవ్వకున్నా పరవాలేదు, మాకిచ్చే దాంట్లో కొద్దిగా తగ్గించి మిగతా వారందరికి ఇవ్వమని చెప్పి ప్రతి గ్రామంలో అడుగుతున్నారు. గతంలో ఉన్నటువంటి మునుగోడు నియోజకవర్గానికి నేను నిన్న గాక మొన్న పోతే చిన్న కారణంతో పింఛను రాలేదని చెబుతున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి రెండు సంవత్సరాలు అయింది. ఈ ఏరివేతతో పింఛనుదారులు తగ్గుతున్నారు గానీ పెరగడం లేదు. బడ్జెట్ ఇంతా అని పెట్టుకొని అంతలోనే సరిపెడుతున్నారా? లేకపోతే మానవతా దృక్పథంతోటి తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు నిజంగా సహాయం చేయాలని అనుకుంటోందా అనేది తెలియడం లేదు. సహచర పేదవాడికి అన్నం దొరకడం లేదంటే వాళ్లూ బాధపడుతున్నారు. కాబట్టి, నాలుగువందల మందికి అన్నం పెట్టి యాభై మందికి అన్నం పెట్టకపోతే మనకు పాపమే తగులుతుంది. ఆ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉంది. అర్హులైన ప్రతి పేదవాడికి పింఛను ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం అనవసరమైన నిబంధనలు పెట్టి పింఛనులు కట్ చేయడం కరెక్ట్ కాదు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కె.రాజగోపాల్‌రెడ్డి ఒక ప్రక్క అభినందిస్తూనే పింఛనుల విషయంలో అర్హులు, అనర్హులు విషయంలో మాట్లాడుతున్నారు. వారు ఒకసారి లెక్కలు తీసుకుంటే, నా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 20 ఏండ్లు, 30 ఏండ్లు, నలభై ఏండ్లు వయస్సున్న వారు పింఛనులు తీసుకున్నారు. అదే 65 ఏండ్లు దాటిన వారికి చాలా మందికి పింఛనులు రాలేదు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొత్తం పింఛనుల సంఖ్య 28లక్షలుంటే, ఈరోజు 35లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాము. ఇంకా గౌరవ ముఖ్యమంత్రి గారు ఏమంటున్నారంటే, ఎక్కడైనా అనర్హులున్నా తీసివేయండి. అర్హులకు మాత్రం అన్యాయం జరగవద్దని అంటున్నారు. అర్హులైన వ్యక్తులు ఎంతమంది వచ్చినా, ఒక లక్ష ఇస్తము, రెండు లక్షలు ఇస్తాము, మూడు లక్షలు ఇస్తామని కోటా పెట్టేవారు. ఇది నిరంతర ప్రక్రియ. దానికి సంవత్సరానికి ఇంతని ఎన్నికల ముందు ప్రకటించడమో అట్లు కాకుండా అర్హులైన వ్యక్తులు ఎవరు దరఖాస్తు పెట్టుకున్న వారందరికీ పింఛను అందుతుంది. పింఛన్ల రూపంలో నెలకు రూ.400కోట్ల చొప్పున సంవత్సరానికి రూ.4,800కోట్లు ఖర్చు పెడుతున్నాము. అర్హులైనటువంటి వ్యక్తులు ఎవరైనా మిగిలినా సరే వారికి ఎప్పటికీ ఆపేది లేదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛనులు ఇస్తాము.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, ఇది ఎవరినో ఉద్దేశించి ప్రభుత్వాన్ని బద్నాము చేయాలనే ఉద్దేశం కాదు. ఒక పేద కుటుంబంలో కొడుకుకి ఉద్యోగం ఉంటే వారు పింఛనుకు అనర్హులు అనే నిబంధన ఉన్న విషయాన్ని గౌరవ మంత్రి గారు తెలుసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇది చాలా దారుణం అధ్యక్షా. ఒక కుటుంబంలో నలుగురు నాలుగు పదవులు తీసుకొని ఊరేగుతుంటారు. మరి నా కుటుంబంలో నా కొడుకుకి చిన్న ఉద్యోగం ఉంటే నేనేమి తప్పు చేశానని నాకు పింఛను ఇవ్వడం లేదని అడుగుతున్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు మనం ఏమీ తెలియదని అనుకున్నా, ఏమి జరుగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనిస్తున్నారు. కొడుక్కి ఉద్యోగం ఉంటే, తల్లితండ్రులు ఏమి పాపం చేశారు. కాబట్టి ఇప్పుడున్న నిబంధనల్ని కొద్దిగా సడలించి నిజమైన పేద వారిని కాపాడవలసిన అవసరం ఈ ప్రభుత్వంపై ఉంది. అటువంటి వ్యక్తులు మన తెలంగాణాలో పదివేల గ్రామాలుంటే గ్రామానికి యాభైమంది వస్తారు. కాబట్టి, ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి కొన్ని నియమ-నిబంధనల్ని సడలించి అర్హులైన పేదవారి పేరును పింఛను జాబితాలో పొందుపరచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

హైదరాబాద్ నగరంలో చుట్టు ప్రక్కల ప్రాంతంలో నాలుగు పెద్ద ఆసుపత్రులు నిర్మించాలని ప్రభుత్వం ప్రణాళిక వేస్తున్నట్లుగా తెలిసింది. కానీ, బీబీ నగర్‌లో ఉన్నటువంటి నిమ్స్ ఆసుపత్రి దాదాపు 160ఎకరాల్లో నిర్మించబడి ఉంది. అది చాలా బ్రహ్మాండమైన భవనం. పది లక్షల చదరపు అడుగులతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించింది. ఉద్యమ కారణంగా పాలకుల అశ్రద్ధవల్ల నిజంగా అది

పని చేయలేకపోయింది. ఈమధ్య కాలంలో ప్రభుత్వం మళ్లీ దానిని మొదలు పెట్టాలని సంకల్పించింది. ప్రభుత్వం ఆలోచిస్తున్న ఆ నాలుగు ఆసుపత్రుల్లో బీబీ నగర్ ఆసుపత్రిని ఒకటిగా భావించి వెయ్యి పడకల ఆసుపత్రి చేస్తే బాగుంటుంది. అది పట్టణానికి కూడా ప్రక్కనే ఉంది. ఇటు మెదక్ జిల్లా ప్రజలు గానీ, నల్గొండ జిల్లా ప్రజలు గానీ, వరంగల్ జిల్లా ప్రజలు గానీ అందరూ వాడుకోవచ్చు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయింది. రెండు బడ్జెట్లల్లో దాదాపు రెండు వందల కోట్లు పెట్టవచ్చు అధ్యక్షా. లక్షకోట్ల బడ్జెట్‌లో బీబీ నగర్, నిమ్స్ ఆసుపత్రికి రెండు వందల కోట్లు కేటాయిస్తే వేల, లక్షల మంది పేదలు దానిని ఉపయోగించుకుంటారు.

హైదరాబాదు శివారు ప్రాంత ప్రజలు, రోగులు లోనికి రాలేకపోతున్నారు. అటువంటి ఆసుపత్రిని తెలంగాణ ప్రజలు మొత్తం వాడుకుంటారు. ఈబడ్జెట్‌లో ఎంత పెడతారు అధ్యక్షా. ఒక్క రూపాయి కూడా ఉండదు. పేరుకు మాత్రమే ఏదో అక్కడ ఒక హంగామా సృష్టిస్తున్నారు. కొత్తగా నిర్మించేది ఏమి లేదు. ఉన్న భవనాన్ని వాడుకోమంటున్నాము. దానికి ఎలాగూ కేంద్ర ప్రభుత్వం ఎయిమ్స్ స్థాయి అనుమతి ఇచ్చేటట్లు లేదు. అంత లోపల ఉన్న భవనాన్ని వాడుకొని ప్రభుత్వం నిధులు కేటాయిస్తే, వేయి పడకల ఆసుపత్రిగా మన ప్రాంత ప్రజలకు పనికి వస్తుంది.

3.20 మ. అదేవిధంగా, ఈ రోజు మనం ఇంత బడ్జెట్‌లో ఇన్ని వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు రుణ మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. కానీ, విడుతల వారీగా ఎప్పుడు చెప్పలేదు. ఈ రోజు వర్షాలు లేకపోవడం వలన కరవు ఏర్పడి, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 3వ ఇన్‌స్టాల్‌మెంట్ విడుదల చేసే బదులు, మిగతా రెండు ఇన్‌స్టాల్‌మెంట్లు రిలీజ్ చేయండి. రైతులు రుణ విముక్తులవుతారు. మీరు ప్రాజెక్టులు లక్ష కోట్లతో కట్టండి. భావి తరాలకు కోటి ఎకరాలు తీసుకురండి. కానీ, ఈ రోజు ఆకలితో అలమటిస్తున్న రైతులకు, రుణమాఫీ చేస్తే ఎంతో మేలు చేసిన వారవుతారు.

ఆకలి మీద ఉన్నప్పుడు బిర్యానీ అవసరం లేదు. కొంచెం పచ్చడితోటి అన్నం పెట్టినా చాలు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకొని, మీరు 3rd year, 4th yearకి సంబంధించి ఈ రోజు బడ్జెట్‌లో రిలీజ్ చేయండి. ఎంతో మంది రైతులు టిఆర్ఎస్ యొక్క ముఖ్యమంత్రి గారిని ఎప్పుడు కూడా మరిచిపోరు. ఈ విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తుందేందంటే, ఊళ్లకు పోయి, చూసినప్పుడు రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఎన్ని ఫీట్ల బోర్లు వేసినా నీళ్లు పడడం లేదు. పశువులకు గడ్డి లేదు. ఇటువంటి పరిస్థితుల్లో వారికి కొంచెం సహాయం చేసినా, పెద్ద ఎత్తున వాళ్ల మనస్సుల్లో ఉండిపోతాం. అదేవిధంగా గవర్నర్ గారి ప్రసంగంలో లా అండ్ ఆర్డర్ గురించి చెప్పడం జరిగింది. మరి తెలంగాణ అంటే ఒక్క హైదరాబాదేనా అధ్యక్షా. లక్ష సిసి కెమెరాలు హైదరాబాద్‌లో పెడుతున్నామని చెప్పారు. మహిళల కోసం ఎన్నో రకాలుగా కృషి చేస్తామని చెబుతున్నారు. మరి జిల్లాల పరిస్థితేంది? తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పరిస్థితి లా అండ్ ఆర్డర్‌లో ఏ విధంగా ఉంది? గత ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రజాప్రతినిధులందరూ ఓటేసుకొని, గెలిపించాల్సిన ఎంఎల్‌సి ఎన్నికల్లో, టిఆర్ఎస్ ప్రభుత్వం వాళ్లకు మెజారిటి ఉన్న దగ్గర వాళ్లే గెలవాలి. ఇతర పార్టీలకు మెజారిటి ఉన్న దగ్గర వాళ్లే గెలవాలి. "ఏదీ ఏమైనా చేయండి, మన పార్టే గెలవాలి, మీరు భయ భ్రాంతులను చేయండి, మీ అధికారాన్ని వాడుకోండి, డబ్బులిచ్చైనా వాడుకోండి, మీకు గెలుపు ఒకటే లక్ష్యం, మీరు గెలిచి రావాల్సిందని చెప్పి," ఈ ప్రజాస్వామ్యంలోని ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమకారుడు, ఈ విధంగా వారికి సూచనలిచ్చి, రౌడీయిజం పెట్టుకొని........

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గౌరవ సభ్యులు గవర్నర్ ప్రసంగంపైన మాట్లాడితే, వారి సూచనలు, సలహాలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కానీ, లా అండ్ ఆర్డర్ విషయం గురించి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతి ఎన్నికలో కూడా దౌర్జన్యం చేస్తున్నది, ప్రతిపక్షాలను ఇబ్బంది పెడుతున్నది, లేకుంటే బెదిరిస్తున్నది, డబ్బులు పెట్టి కొనుగోలు చేస్తుందని మాట్లాడడం, ప్రజాస్వామ్యాన్ని కించపరిచేలా ఉందని నా అభిప్రాయం. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక ఉప ఎన్నికలు జరిగాయి. పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలు జరిగాయి. లోకల్ బాడీస్ ఎన్నికలు జరిగాయి. వరంగల్, నారాయణఖేడ్‌లో పార్లమెంట్ ఉప ఎన్నికలు జరిగాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు జరిగాయి. వరంగల్, ఖమ్మం కార్పోరేషన్ ఎన్నికలు జరిగాయి. అచ్చంపేట మున్సిపాలిటీకి కూడా ఎన్నికలు జరిగాయి. అన్ని ఎన్నికలలో కూడా ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్‌లో పాల్గొని, తీర్పు ఇస్తున్నారు. ఆ తీర్పు తెలంగాణ ప్రభుత్వం కెసిఆర్ గారి నాయకత్వంలో, ఈ రాష్ట్ర అభివృద్ధి కొరకు, పేద ప్రజల సంక్షేమం కొరకు పాటుపడుతున్నది. ప్రతిపక్షాలు చేసే విమర్శలు సహేతుకంగా, అర్థవంతగా లేవు. వాళ్ల విధానాన్ని మార్చుకోవడం లేదని చెప్పి, డిపాజిట్లు రాకపోయినప్పటికీ బుద్ధి చెబుతూ ఉంటే, ఇంకా ఆలోచన విధానాన్ని మార్చుకోక పోతే ఎట్లా అధ్యక్షా. ప్రజల తీర్పు బ్రహ్మాండంగా, టిఆర్ఎస్‌కు అనుకూలంగా వస్తుంటే, జీర్ణించుకోలేక ఆరోపణలు చేయడం సబబు

కాదు. దయచేసి అలాంటి మాటలు మాట్లాడి, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల తీర్పును కించపరచ వద్దు. మీ మాటలు విత్‌డ్రా చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : అధ్యక్షా, డిప్యూటి చీఫ్ మినిస్టర్‌గారికి కొత్తేమి కాదు. తెలుగుదేశంలో కూడా మంత్రిగా చేశారు. ఇప్పుడు కూడా పదవిలో ఉన్నారు. ఆయన మాటల్లో ఓటమి, గెలుపు అంటే, "మీరు ఓడిపోయారు. మేము ఓడిపోయాము. మీరు గెలిచారు. మేము గెలిచాము." టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నప్పుడు 54 సీట్లు పోటీ చేస్తే, 26 సీట్లే రావడం జరిగింది. మీరిప్పుడు టిడిపిలో ఉన్నప్పుడు, 50 సీట్లకు పోటీ చేస్తే, 10 సీట్లే వచ్చాయి. అది మరువకండి. ఇందాక మీరన్నారు, డిపాజిట్లు పోయిన మీకింక బుద్ధి రాలేదా, అని అన్నారు. ఆ పదం బాగోలేదు. మీరు ప్రజాస్వామ్యంలో ఉన్నారు. మోనార్కిజం నడువదు.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నేను బుద్ధి లేదు అనే మాట వాడలేదు. మీరు బుద్ధి మార్చుకోలేదు అనే మాట మాట్లాడాను. మీరు దయచేసి తెలుగును అర్థం చేసుకునే ప్రయత్నం చేయండి. కావాలంటే మీరు రికార్డు తీసుకోండి. గౌరవ సభ్యులు ముఖ్యమంత్రి గారి రెఫరెన్స్ తీసుకున్నారు. ఇన్ని ఎన్నికలు జరిగినప్పుడు నిజంగా ప్రభుత్వం తప్పు చేసి ఉంటే, అప్రజాస్వామికంగా వ్యవహరించి ఉంటే, ఈ రకమైన తీర్పు ఎలా వస్తుంది. ప్రజల తీర్పు ఇంత బ్రహ్మాండంగా ప్రభుత్వానికి, పార్టీకి, టిఆర్ఎస్ నాయకత్వానికి అనుకూలంగా ఉంటే, మీరు మాట్లాడుతున్న తీరు ఎలా ఉంది. ప్రజల తీర్పును బట్టి, ఫలితాలను బట్టి మీ బుద్ధిని మార్చుకోవాలని చెబుతున్నాను.

(అంతరాయం)

దేశంలో ఈ రోజున్న రాజకీయ వ్యవస్థ ఈ విధంగా ఉండటానికి, కారకులెవరో వారి గురించి మాట్లాడుకుందాం. పెంచి పోషించింది మీరు. అవినీతి, అక్రమాలు అన్ని రకాలుగా ఈ దేశాన్ని, ఈ రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించింది మీరు. ఇంకొకరి గురించి మాట్లాడే అధికారం మీకెక్కడిది.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : అధ్యక్షా, నేను అనేది ఏమిటంటే, మీరు చాలా సీనియర్లు, ఆ నాడు ఈ రాష్ట్రం ఉమ్మడిగా ఉన్నప్పుడు, మీ నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, జేజేలు కొట్టారు. ఈ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది, మీ చంద్రబాబు నాయుడు గారు కాదా....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ : రాజగోపాల్ రెడ్డి గారు మీరు మాట్లాడండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు మన ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి గారు మాట్లాడారు. చాలా సీనియర్ నాయకులు. నేను ఆయన దగ్గర నేర్చుకోవాల్సిన మనిషినే. తనకు నేను నేర్పేంత అనుభవం నాకు లేదు. వారంటే గౌరవముంది. మీరు చెప్పినట్లు, తెలంగాణలోని అన్ని జిల్లాలలో, ఎలక్షన్స్‌లో వర్తిస్తుంది. కానీ, నల్గొండ జిల్లాలో మాత్రం ప్రత్యేకమైన పరిస్థితి ఉంది. నల్గొండ జిల్లాలోని రాజకీయాలు, రౌడీల చేతుల్లోకి వెళ్లిపోయాయి. రాజకీయ నాయకులు ముసుగులో ఉన్న రౌడీలు నల్గొండ జిల్లాను నడిపిస్తున్నారు......

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ : ఒక్క నిమిషం మంత్రిగారు మాట్లాడుతారు. మీరు కూర్చోండి. మంత్రి గారు మాట్లాడినంకా మీరు మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా భారత రాజ్యాంగం అమలవుతోంది. దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్‌ను ఎందుకు తీశామంటే, ఆంధ్రప్రదేశ్ నుండి మనకు జాడ్యం వచ్చింది. ప్రజా సేవ చేసే వాళ్లు, కేవలం ప్రజల కొరకే జీవితాల్ని అంకితం చేసి, పనిచేసే వాళ్లు ఉండవల్సిన ప్రదేశంలో, కొంత మంది దళారులు, వ్యాపారులు దురదృష్టవశాత్తు రాజకీయాల్లోకి రావడం జరిగింది. అప్పుడున్న పరిస్థితుల్లో, టిక్కెట్లు అమ్మే పార్టీలలో, పైసలు పెట్టి టిక్కెట్లు కొనుక్కొని దళారీ వ్యాపారం చేసే వాళ్లు దురదృష్టవశాత్తు, కొంత మంది ప్రజాప్రతినిధుల రూపంలో రావడం జరిగింది. అయితే, ప్రజాస్వామ్యంలో ఉన్న గొప్పతనమో, లోపమో లేక అది ప్రజల దురదృష్టమో. కొంతమంది పైసలతో ఏమైనా చేయగలమన్న అహంకారులు దురదృష్టవశాత్తు నల్గొండ జిల్లాలో ఎక్కువగా ఉన్నారు.

అదే సమయంలో అక్కడ ప్రజల కొరకు పోరాటం చేసి, ప్రాణాలను సైతం పణంగా పెట్టిన వాళ్లు చాలామంది ఉన్నారు. మనం తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాల్సి వస్తే, విసునూరు రామచంద్రారెడ్డి గురించి కూడా చెప్పుకోవాల్సి వస్తుంది. అలాగే అత్యంత ప్రజా కంటకుడు, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడినవాడు, మహిళలను అతి దుర్మార్గంగా అవమానించినవాడు ఎవరైతే ఉన్నారో, ఆయనకు వారసులు కొంతమంది అదే నల్గొండ జిల్లాలో ఉన్నారు. ఎందుకు చెబుతున్నానంటే, విసునూరు రామచంద్రారెడ్డి ప్రాంతం

ఒకప్పుడు నల్గొండ జిల్లాలో భాగమే. అదే సమయంలో అటువంటి దొంగలకు, దుర్మార్గులకు వ్యతిరేకంగా ప్రాణాలను అడ్డుపెట్టి ప్రజల కొరకు పనిచేసిన బి.ఎన్.రెడ్డి, రావి నారాయణ రెడ్డి, బండి యాదగిరి, సుద్దాల హనుమంతుల వంటి వారు కూడా ఉన్నారు. అదేవిధంగా వారి వారసులుగా చాలామంది టిఆర్ఎస్ రూపంలో నల్గొండ జిల్లాలో కొనసాగుతున్నారు. అదే విసునూరు రామచంద్రారెడ్డి వారసులు కూడా టిక్కెట్లు కొని, పార్టీలలో కొనసాగుతున్నారు.

విసునూరు రామచంద్రారెడ్డి గారి వారసులు కూడా టిక్కెట్లు కొని, పార్టీలలో ఉండి, రౌడీయిజాన్ని కొనసాగిస్తున్నారు. ఇంతకాలం రౌడీలుగా చలామణై, సొంత పార్టీ వాళ్లను కొట్టి, వారి చేత కేసులు పెట్టించుకొని, దెబ్బలు తిని ఆ పార్టీని నాశనం చేసినవాళ్లు. ఆ మాటకు వస్తే రాజకీయ వ్యభిచారం చేస్తున్న వాళ్లు కూడా ఆ జిల్లాలో ఉన్నారు. ఒక పార్టీలో ఉండి, ఇంకో పార్టీకి సహాయ పడే వాళ్లు. ఒక పార్టీలో ఉండి, ఇంకో పార్టీ పేరు చెప్పుకునే ద్రోహులు ఇంకా ఆ పార్టీలో కొనసాగుతున్నారు. కానీ మా టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, నల్గొండ జిల్లాలో ఏ ఒక్క పొలిటికల్ కేసు, ఇప్పటి వరకు నమోదు కాలేదని నేను గర్వంగా చెబుతున్నాను. అదృష్టవశాత్తు డిప్యూటి ఛైర్మన్‌గారు, మీరు కూడా నల్గొండ జిల్లాకే చెందినవారు. ఆ జిల్లాలో ఏం జరుగుతుందో వ్యక్తిగతంగా తమకు కూడా తెలుసు. ఆ జిల్లాలో ఇప్పటివరకు ప్రశాంతంగా ఉంది. కానీ కొద్దిమంది, వాళ్లకు వాళ్లే ఎక్కువగా ఊహించుకొని, నేను ముఖ్యమంత్రినని ప్రచారం చేసుకున్న వాళ్లున్నారు. వారి వల్లనే న్యూసెన్స్ అవుతది. అటువంటి వారిని కూడా మా ప్రభుత్వం సమర్ధవంతంగా ఎదుర్కొంటది. ఎవరిని కూడా దౌర్జన్యానికి అనుమతించదు. ఎట్టి పరిస్థితుల్లో కూడా పాత రాజకీయాలు నడుస్తాయనుకుంటే, అంతకు మించిన అపోహ ఇంకొకటి లేదు. అక్కడ ప్రభుత్వ యంత్రాంగం తప్పకుండా నిష్పక్షపాతంగా పని చేస్తుంది. ఎక్కడ తప్పులు జరిగిన తగిన చర్యలు తీసుకుంటుందని నేను ఈ సందర్భంగా తమకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్ : రాజ గోపాల్‌రెడ్డి గారు తొందరగా పూర్తి చేయండి. సబ్జెక్ట్ విషయానికి రండీ, ఇదంతా ఎందుకు?

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి :– అధ్యక్షా, నేను ఒక నిమిషం మాట్లాడితే, మిగతా వారికి పది నిమిషాలు టైం ఇస్తున్నారు. ప్రసంగం నాదా, నాకు అవకాశం ఇచ్చినట్లా, వారికి అవకాశం ఇచ్చినట్లా. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. గతంలో పార్లమెంట్ సభ్యునిగా తెలంగాణ కోసం, ఏ విధంగా పోరాటం చేశాను, సోదరుడు తెలంగాణ మంత్రి పదవికోసం ఏ విధంగా త్యాగం చేసిండు, తెలంగాణకు ఎవరు కట్టుబడి ఉన్నారు, మేము వ్యాపారం చేసుకున్నాం కానీ, రౌడియిజం చేయలేదు. వ్యాపారం చేసుకొని, అందులో రూ.10 వస్తే, ప్రజల కోసం ఖర్చు పెట్టాం కానీ, దందాలు, భూ దందాలు, దొంగనోట్లు, ఇసుక దందాలు మా కుటుంబంలో లేవు. మీరు ఆలోచించాల్సింది ఒక్కటే, గత ఎన్నికల్లో తెలంగాణ కోసం పోరాటం చేసిన వ్యక్తి ఎవరు, ఎటుపక్క నిలబడ్డాడు. తెలుగుదేశం పార్టీ నుండి వచ్చి, తెలంగాణకోసం త్యాగం చేసిన కుటుంబానికి వ్యతిరేకంగా, తెలంగాణ కోసం ఏ నాడు మాట్లాడని వ్యక్తిని పోటీగా పెట్టి, డబ్బుతోటి, అధికారంతోటి ప్రలోభ పెట్టి, గెలవాలని చూడటం ఈ ప్రభుత్వం యొక్క మూర్ఖత్వం కాదా అధ్యక్షా. మీరు ఆలోచించండి. పిల్లి కళ్లు మూసుకొని పాలు త్రాగుతూ, నన్ను ఎవరు చూడటం లేదనే విధంగా ఈ ప్రభుత్వం ఉంది. రాబోయే రోజుల్లో, సమయం

( మిస్టర్ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు )

వచ్చినప్పుడు ప్రజలే తీర్పు ఇస్తారు. తెలంగాణ కోసం కేవలం మేమే పోరాటం చేశాం, మా వల్లనే తెలంగాణ వచ్చిందని చెప్పి, మాట్లాడుతున్నారు.

ఎవరు ఎన్ని ఉద్యమాలు చేసినా కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ తెలంగాణ ఎంపిలు పార్లమెంట్‌లో ఆ రోజు పోరాటం చేయకపోతే, ఆ రోజు పార్లమెంట్‌లో బిల్లు పాస్ కాకపోతే, ఆ రోజు 12 మంది పార్లమెంట్ సభ్యులు లేకపోతే, పోడియం చుట్టూ లేకపోతే ఈ తెలంగాణ బిల్లు పాసయ్యేదా? ఈ ముఖ్యమంత్రి గారు, ఈ టిఆర్ఎస్ పార్టీ ఈ రోజు అధికారంలోకి వచ్చేదా అని అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అంటే, ఆనాడు సీమాంధ్రా పాలకులు ముఖ్యమంత్రిగా ఉండొచ్చు. కానీ, కాంగ్రెస్ పార్టీలో ఉన్న తెలంగాణ నాయకులు, తెలంగాణ ఎంపిలు ఏ విధంగా తెలంగాణ కోసం కష్టపడ్డారు. పార్లమెంట్ చరిత్రలో ఎప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ, రూలింగ్ పార్టీకి సంబంధించిన ఏ ఎంపిలను సస్పెండ్ చేయలేదు. కానీ, మేము సస్పెండ్ కావడం జరిగింది. ఎందుకంటే ఇంతకు ముందు మంత్రులు కెటిఆర్ గారు కూడా అన్నారు. మీరు ఏ ఉద్యమం చేయలేదు. కేసులు పెట్టలేదు అంటున్నారు......

(అంతరాయం)

అధ్యక్షా, ఒక్కటే ఒక మాట చెబుతాను. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీ నాయకుల మీద బెదిరించి, "కండువా కప్పుకుంటావా, లేకపోతే కేసు పెట్టాలా" అని చెప్పి బెదిరిస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి సబ్జెక్టుకు పరిమితంకండి. మీరు ఎక్కడి నుంచి ఎక్కడికో పోతున్నారు.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంలోని లా అండ్ ఆర్డర్‌కి సంబంధించిన వాదాంశం మీద

హైదరాబాద్‌ను డెవలప్ చేస్తున్నామంటే, తెలంగాణ అంటే, ఒక హైదరాబాదే కాదు. జిల్లాలలో ప్రజలు కూడా ఉన్నారు. వారిని కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది. జిల్లాలలో పరిస్థితి బాగోలేదు. ఈ విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. అక్కడ గవర్నర్ గారి ప్రసంగం చాలా బాగుంది. కానీ, ఇక్కడ జిల్లాలలో కూడా పరిస్థితి బాగుండాలని కోరుకుంటున్నాం. అధ్యక్షా, అక్కడ జిల్లాలను వేరే వారికి అప్పజెప్పి, రౌడీలు రాజ్యమేలుతుంటే మాలాంటి యువకులు ఎక్కడికెళ్లాలి?

మిస్టర్ ఛైర్మన్ : మళ్లీ మొదటికొచ్చారు.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి : అధక్షా, దయచేసి ఇంతకు ముందు కూడా రాజ్‌గోపాల్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేసాను. మనందరం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాం. ప్రజల తీర్పు వలన ఒక పార్టీ అధికారంలోకి వస్తుంది, ఒక పార్టీ ప్రతిపక్షంలో ఉంటుంది. అధికారంలోకి వచ్చిన పార్టీని పట్టుకొని, రౌడీలు రాజ్యమేలుతున్నారని మాట్లాడటం, మన గౌరవానికి మంచిది కాదు. రాజకీయ వ్యవస్థ భ్రష్టు పట్టింది, కారణాలు ఏంటి, కారకులు ఎవరనే దానిమీద మాట్లాడుకున్నాం. కానీ ప్రజల తీర్పు ద్వారా ఒక పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, రౌడీలు రాజ్యమేలుతున్నారంటే, మళ్లీ అదే రకమైన సమాధానం మీకు లభిస్తది. అది మంచిది కాదు. రాజకీయ నాయకులం, మనకు మనమే అగౌరవ పరచుకుంటున్నాం. దయచేసి ఆ రకమైన పదజాలాన్ని ఉపయోగించవద్దని, అది విత్ డ్రా చేయించమని, గౌరవ ఛైర్మన్ గారిని కోరుతున్నాను. Before going to further discussions, ask him (addressing Sri Komatireddy Rajagopal Reddy) to withdraw those words. అది అందరికి అప్లై అవుతది. నాకు అప్లై అవుతది. ఆయనకు అప్లై అవుతది. ప్రతి వారికి అప్లై అవుతది. It is not correct Sir.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి అలాంటి పదాలు సభలో వాడొద్దు. ఎవరు రాజ్యమేలినా, రేపు మీరుండొచ్చు, ఇంకొకరుండొచ్చు. రౌడీలు అనే పదాన్ని మీరు విత్ డ్రా చేసుకుంటే మంచిది, తొందరగా చేసుకోండి.

శ్రీ కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి : ఆ పదాలు ఎవరినో ఉద్దేశించి, కించపరచడానికి కాదు అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : ఎవరినైనా అటువంటి పదాలు అని ఉంటే విత్ డ్రా చేసుకోండి.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, అటువంటివి ఏమైనా మాట్లాడుంటే, విత్ డ్రా చేసుకుంటున్నాను కానీ, తెలంగాణ మొత్తంలో ఎలాంటి పరిస్థితి ఉంది? అలా అని మన ప్రభుత్వం విఫలమైందని అనడం లేదు.

3.40 మ. మా జిల్లాలో ప్రత్యేక పరిస్థితి ఉంది. లా అండ్ ఆర్డర్ అవుటాఫ్ కంట్రోల్ ఉంది. నేను లోకల్ బాడీ ఎన్నికల్లో గెలిచి వచ్చాను. జిల్లా మొత్తం నాకు బాగా తెలుసు.

మిస్టర్ ఛైర్మన్: రాజగోపాల్ రెడ్డిగారు మీరు పార్లమెంటు సభ్యునిగా వ్యవహరించి వచ్చారు. ఒక జిల్లా అనేది ప్రత్యేకంగా లేదు. దానిని ఆంగ్లేయులు పాలించడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వమే పరిపాలిస్తున్నది. ఆ జిల్లాను ప్రత్యేకించి కామెంట్ చేయవద్దు. పరిపాలన అనేది అంతా ఒకటే. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. నేను నిస్సందేహంగా ఆ మాట ఉపసంహరించుకుంటున్నాను. ఇంతటితో నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి (స్థానికసంస్థలు – మహబూబ్‌నగర్): అధ్యక్షా, మొట్టమొదటిసారి ఎం.ఎల్.సి.గా ఎన్నికైన తరువాత ఈ అవకాశం ఇచ్చిన మీకు, తోటి సభ్యులకు, మంత్రులకు నమస్కారాలు తెలియచేసుకుంటున్నాను. ఈ రోజు నేను ఈ సభలో కూర్చునే అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లినప్పుడు వారు ఆదరాభిమానాలు చూపడం జరుగుతున్నది. గవర్నర్‌గారి ప్రసంగం తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా ముందుకు వెళుతున్నదో చెప్పడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రాబోయే కాలంలో మరింత ఎక్కువ స్థాయిలో అమలవుతాయని ఆశిస్తున్నాను. ఈ మధ్య అచ్చంపేట మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పుడు జిల్లా మంత్రులు అక్కడికి రావడం జరిగింది. ఆ సందర్భంలో వారు చెప్పారు ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే ఒక్క కెసిఆర్ గారి ద్వారానే సాధ్యమవుతుంది. అరవై సంవత్సరాలనుండి ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల, అస్తవ్యస్తంగా మారిపోయింది. బంగారు తెలంగాణ కొరకు బాటలు వేయడం గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచనలు చేస్తున్నారు.

ఈ రోజు మిషన్ భగీరథ పథకం మొదలు కాబోతున్నది. అందుకు అవసరమైన పైపులు కూడా వచ్చేసాయి. అతి త్వరలో ఇంటింటికి నీళ్లు అందించే కార్యక్రమం అమలు కాబోతున్నది. మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కడ చూసినా కూడా నీటి ఎద్దడే. ఆ పరిస్థితిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇప్పటికే కొంతమేరకు నిధులు

విడుదల చేయడం జరిగింది. ప్రజాస్వామ్యంలో బీదవాళ్లు కూడా గౌరవంగా బ్రతికే అవకాశం ఈ ప్రభుత్వం కల్పిస్తున్నదని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు అనేక మంచి పనులు చేస్తూ, ప్రజాభిమానం చూరగొన్నారు. మేము కూడా వారి అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజా సంక్షేమం కొరకు పాటుపడతామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. నేను మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఎన్నుకోబడ్డాను కాబట్టి చెబుతున్నాను. ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నారు. మా ప్రాంతం నీటి వసతికి నోచుకోలేదు. ప్రతి ఇంచు భూమి తడిగా ఉండాలని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గాని, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వంటివి ఈ రోజు వరకు అమలుకాలేదు. మాకు నీళ్లు రావలసిన అవసరం ఉంది. మన ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలు ఎక్కువగా ఉండి, వలసలు వెళుతున్నటువంటి మా జిల్లా పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి, సాగునీరు, తాగునీరు అందించే ప్రణాళికలు రూపొందించడం వల్ల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా నేను ఈ సభకు తెలియచేస్తున్నాను. మా జిల్లా ప్రజలు ఒక ఆశతో బ్రతుకుతున్నారు. మా మంత్రిగారు శ్రీ జూపల్లి కృష్ణారావుగారు ఇక్కడే ఉన్నారు. మా జిల్లాలో దప్పిక తీరడం కోసం, బిందెలతో కొట్లాడుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ రోజు అటువంటి పరిస్థితిలో మార్పు తీసుకురావడం కోసం ఈ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది.

ఈ సభలో కొందరు అమరుల గురించి మాట్లాడ్డం జరిగింది. గత ప్రభుత్వం వారు అమరులు కావడానికి ఎందుకు అవకాశం ఇచ్చిందని మీ ద్వారా నేను వారిని అడుగుతున్నాను. ఎంతో మంది విద్యార్థులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఎందుకు అలాంటి పరిస్థితి ఏర్పడింది?

ఒకటి, రెండు బలిదానాలు జరిగినప్పుడే ఎందుకు తెలంగాణ ఇవ్వలేదు? వేలాది మంది పిల్లలు ప్రాణాలు పోగొట్టుకునేదాకా ఆలోచిస్తున్నారు. ఈ రోజు మటుకు మేమే తెలంగాణ ఇచ్చామని గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇక్కడ కూర్చున్న నాయకులంతా గొప్ప అనుభవజ్ఞులు. వారికి నేను సలహాలు ఇచ్చేంతవాడిని కాదు. కనీసం ఇకనుండైనా భావితరాల వారికి బంగారు భవిష్యత్తు కల్పించడానికి కృషిచేసినట్లయితే చాలా బాగుంటుంది. గవర్నర్‌గారి ప్రసంగంలో చాలా మంచి అంశాలను వారు ప్రస్తావించడం జరిగింది. ప్రజలంతా బంగారు తెలంగాణ ఖచ్చితంగా ఏర్పడుతుందనే విశ్వాసంతో ఉన్నారు.

ప్రజలకు నీరు, తిండి చాలా ముఖ్యమైన అవసరాలు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఈ రెండు అవసరాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా సమకూరుస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. మిషన్ భగీరథ అనే ఒక గొప్ప కార్యక్రమం ద్వారా ఇంటింటికి నీళ్లందించే మహత్తర కార్యక్రమం చేపట్టినందుకు ముఖ్యమంత్రిగారికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అలాగే గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన చెరువులను మిషన్ కాకతీయ పథకం ద్వారా వాటిని పునరుద్ధరించే కార్యక్రమం చేపట్టినందుకు ఈ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. ఒక ఏడాది మంచి వర్షాలు కురిసినట్లైతే, తరువాత ఒకటి, రెండు సంవత్సరాలు పడకపోయినా ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమం ప్రజోపయోగకరంగా ఉంటుంది. తాగునీరు, సాగునీరు అవసరాలు తీరితే, ప్రజలకు అంతకంటే మరేం కోరుకోరు. అదే విధంగా విద్యారంగాన్ని పటిష్టపరచడం కోసం ఈ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నది. కేజి టు పిజి వరకు నాణ్యమైన ఉచిత విద్యను అందించడం కొరకు ముఖ్యమంత్రిగారు కట్టుబడి ఉన్నారు. అది ఈ సంవత్సరం నుండి మొదలుపెడితే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. చదువుకునే స్థోమతలేని అతి బీద పిల్లలు, మారు మూల గ్రామాల నుండి, బస్సు చార్జీలు పెట్టుకుని దూరప్రాంతాలకు వెళ్లి, చదువుకునే స్థితిలో లేరు. ఇప్పటికే వారి కొరకు ఎన్నో రెసిడెన్షియల్ పాఠశాలలు వచ్చాయి. ప్రతి మండలంలో అలాంటి విద్యాసంస్థలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది.

నాకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలు, గౌరవ ఛైర్మన్‌గారికి, మంత్రివర్యులకు నా నమస్కారములు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సంకూరి రాజు(స్థానికసంస్థలు-రంగారెడ్డి): అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించడానికి నాకు అవకాశమిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. అలాగే ముప్పై ఐదు సంవత్సరాల చిన్న వయసుకే నాకు ఎం.ఎల్.సి.గా ఈ సభలో కూర్చోవడానికి అవకాశమిచ్చిన గౌరవ ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మొదటిసారి ఈ సభలోకి వచ్చినందుకు సంతోషంగా ఉన్నప్పటికీ, ఇక్కడ ఉన్న పరిస్థితులను చూస్తుంటే కొంత ఇబ్బందిగా కూడా ఉంది. పదునాలుగు సంవత్సరాల పాటు కెసిఆర్ గారితో ఉంటూ, వారితో కలిసి ఉద్యమంలో పాలుపంచుకునే అదృష్టం నాకు కలిగింది. ఒకటి, రెండు సంఘటనలు మాత్రం ఈ సందర్భంగా చెప్పవలసి ఉంది. ఆ నాడు నా వయసు ఇరవై సంవత్సరాలు. ఎంతో మంది ఆత్మబలిదానాలు చేసుకున్న సందర్భంలో ఇందాక షబ్బీర్ ఆలి అన్నగారు ఒక మాట చెప్పారు. ఉద్యమకారులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని. ఆ నాడు హెడ్ కానిస్టేబుల్‌గా ఉన్నటువంటి కిష్టయ్య గారు తుపాకితో కాల్చుకుని చనిపోయారు. కెటిఆర్ అన్నగారి గురించి ఒక మాట

అన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి పారిపోయారని చెప్పి. నేను ఆ రోజు కెటిఆర్‌గారితోనే ఉన్నాను. పోలీసులు కెటిఆర్‌గారిని తీసుకువెళ్ళి, గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో రాత్రి పన్నెండు గంటలవరకు ఉంచారు. ఎవరు పారిపోయారు, ఎవరు ఉద్యమంలో నిలబడ్డారో అందరికీ తెలిసిన చరిత్ర అధ్యక్షా.

అలాగే తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన జగదీష్‌రెడ్డిగారిని ఈ రోజు రౌడీ అని సంబోధిస్తున్నారు. అది నాకు చాలా బాధగా ఉందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, మొదటిసారి నేను మాట్లాడుతున్నాను. ఆ నాడు ఉద్యమంలో ఉన్నవాడిని కాబట్టి నా బాధను వ్యక్తం చేస్తున్నాను. ఎవరినీ ఉద్దేశించి కాదని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఎల్‌ఓపి గారూ, ఆ పిల్లగాని వయసు ముప్పై సంవత్సరాలు, మీ పొలిటికల్ ఏజ్ యాభై సంవత్సరాలు. ఆయన మాట్లాడుతుంటే, మధ్యలో మీరు లేచి మాట్లాడ్డం దేనికి?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, రాజుగారు ఆ నాటి ఉద్యమం గురించి చెప్పినారు. ఆయన చెప్పినట్లు ఈరోజు తెలంగాణ రావడానికి కిష్టయ్య అనే వ్యక్తి చేసిన త్యాగం చాలా ముఖ్యమైనది. ఆయన ప్రస్తావన తెచ్చినందుకు అభినందిస్తున్నాను. ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎందుకంటే అతను నా నియోజక వర్గం మనిషి, ఆ నాడు కామారెడ్డిలో సెల్‌టవర్ పై కెక్కి, తెలంగాణ కావాలని కోరుతూ, తుపాకీతో కాల్చుకుని, చనిపోయాడు. కాని తమ్ముడికి ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. అతను చనిపోయిన తరువాత ఎవరూ పట్టించుకోలేదు. నేను అప్పటికప్పుడు ముప్పైవేల రూపాయలు అతని కుటుంబానికి ఇచ్చి, తరువాత అతని భార్యకు సన్మానం చేయించి, లక్షరూపాయల నగదు అందరి ముందర ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: మీరందరూ కలిసి మొట్టమొదటిసారి మాట్లాడేందుకు లేచిన సంకూరి రాజుగారి టైంను కిల్ చేస్తున్నారు. ఆయన చెప్పింది వాస్తవం. మీరు కూర్చోండి.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్: కిష్టయ్య పేరు వచ్చినందుకు నేను మాట్లాడుతున్నాను. దాని తరువాత జరిగిన పరిణామాల గురించి ఇక్కడ చెప్పవలసి ఉంది. ఆయన చనిపోయిన తరువాత పిల్లల చదువు గురించి కాని, ఆయన భార్యకు టెంపరరీ ఉద్యోగం కెసిఆర్‌గారు చెబితే ఇచ్చినారు గాని, నేను ఆ అమ్మాయికి వ్యక్తిగతంగా లక్ష రూపాయలు ఇచ్చిన విషయం చెబుతున్నా.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, ప్రాణానికి ఎవరూ విలువ కట్టలేరు. ఎంత డబ్బు ఇచ్చినా పోయిన ప్రాణాన్ని ఎవరూ తీసుకురాలేరు. విషయం ఏమిటంటే సోనియా గాంధీగారు తెలంగాణ ఇవ్వలేదని ఎవరూ అనలేదు. అంటే కూడా అది మూర్ఖత్వమే అవుతుంది. At the same time మన రాజుగారి ఆవేదన అర్థం చేసుకుంటే ఇంతమంది ప్రాణత్యాగాలు జరగకుండా ఆపేటటువంటి శక్తి అదే సోనియా గాంధీగారికి ఉంది. లేక కాదు. తెలంగాణ ఇచ్చినారు. definiteగా ఇచ్చారు. but ఏ సందర్భంలో ఇచ్చారు? అదే 2004లో పొత్తు పెట్టుకున్న సందర్భంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చినా, పోనీ రెండవసారి 2009లో అధికారంలోకి వచ్చినప్పుడు ఇచ్చినా ఈ పరిస్థితి వచ్చేదే కాదు. అంటే గత్యంతరం లేక, తప్పనిసరి పరిస్థితులలో, ఇక తమకు ఓట్లు రావని తెలిసి, 2014లో ఇవ్వడం జరిగిందే తప్ప,

(అంతరాయం)

మీరు కిష్టయ్య కుటుంబానికి డబ్బులు ఇచ్చారు. కాని డబ్బులతో ప్రాణాలు కొనలేరు. కిష్టయ్యగారు చనిపోయిన రోజునే మీరంతా రాజీనామాలు చేసి ఉంటే కనీసం మరొక వంద మంది బలిదానాలు ఆగిపోయేవి. మీరు ఆ పని చెయ్యలేదు. అందుకే మా బాధ.

శ్రీ సంకూరి రాజు: అధ్యక్షా, నేను ఈ సభకు ఒక రాజకీయ నాయకుడిగా రాలేదు. ఉద్యమకారుడిగా నేను ఇక్కడికి రావడం జరిగింది. రాజకీయాలు నాకు తెలియవు. ఇరవై ఐదు సంవత్సరాల వయసు నుండి కెసిఆర్ గారితో కలిసి పనిచేసిన బిడ్డగా సార్ నాకు ఆ అవకాశం కల్పించారనుకుంటున్నాను. ఆ నాటి ఉద్యమ పరిస్థితులు గుర్తుకొచ్చి, ఆవేదనతో మాట్లాడాను. పెద్దలు రాజగోపాల్‌రెడ్డిగారు నల్గొండ జిల్లాలో లా అండ్ ఆర్డర్ బాగోలేదన్నారు. ఆ జిల్లాలో ఉన్నటువంటి వారంతా టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులే అధ్యక్షా. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారంతా మీకు రౌడీల్లా కనిపించారా అని అడుగుతున్నా.

మిస్టర్ ఛైర్మన్: ఆ పదం వాడొద్దు అని చెప్పా.

శ్రీ సంకూరి రాజు: సారీ అధ్యక్షా. అది నేను ఉపసంహరించుకుంటున్నాను. సభకి మొదటిసారి వచ్చిన నాలాంటి వాళ్లు సభ ఎలా జరుగుతుందో తెలుసుకుంటూ, కొన్ని విషయాలు నేర్చుకుంటారు. రంగారెడ్డి జిల్లాలో మొయినాబాద్ మండల్, పెద మంగళారం గ్రామంలో మా యాదిరెడ్డి ఇక్కడ ఆత్మహత్యలు జరుగుతుంటే సోనియా గాంధీకి కనబడడం లేదు, వినబడడం లేదు అని చెప్పి, ఢిల్లీకి పోయి ఆత్మహత్య చేసుకున్నాడు.

4.00 మ. యాదయ్య ఒక దళిత బిడ్డ. అసెంబ్లీని ముట్టడి చేసే కార్యక్రమం చేపట్టినపుడు, పోలీసులు అడ్డుకుంటారేమో, నేను అసెంబ్లీని ముట్టడించకపోతే నాప్రయత్నంలో విఫలమైతానేమోనని భావించి అతను పెట్రోలు పోసుకొని కాల్చుకొని చనిపోయిన చరిత్ర ఉంది. అలాంటి వాటి గురించి అవమానకరంగా మాట్లాడవద్దని మనవి చేస్తున్నాను. నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముగ్గురు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాళ్ల కుటుంబాలను ఎలా ఆదుకున్నామో మాకు తెలుసు. సభలో చెప్పవలసిన విషయాలు కావు అవి. బంగారు తెలంగాణాని నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఏదైతే కృషిచేస్తున్నారో దాన్ని అభినందిస్తూ, మిగతా మిత్రులందరూ ప్రతిష్ఠాత్మకమైన సూచనలు చేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. ఆడబిడ్డలు బిందెలు పట్టుకొని మంచినీళ్ల కోసం రోడ్ల మీదకి రాకుండా వాళ్ల ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చి నీళ్లు ఇస్తామని చెప్పారు. ఆ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రూ.220కోట్లతో ఆరు రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతోంది, రంగారెడ్డి జిల్లా అంతా జరుగుతున్నాయి. ఇప్పటికే అక్కడ గోదావరి జలాలు వచ్చాయి. గ్రేటర్ హైదరాబాదులో ఉన్న మహిళలు ఎవ్వరూ కూడా నీళ్ల కోసం రోడ్లమీదకు రాకూడదని, గోదావరి నీళ్లు తీసుకొచ్చి వాళ్లకాళ్లు కడుగుతానని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇప్పటికే గ్రేటర్ హైదరాబాదులోకి గోదావరి నీళ్లు తీసుకొచ్చారు. మేడ్చల్ ప్రక్కన ఉన్న గజ్వేల్‌కు వెళితే తెలుస్తుంది ఆ నీళ్లు ఎంతవరకు వచ్చాయో.

ఎలక్షన్‌మేనిఫెస్టోలో చెప్పిన అంశాలను చాలా వరకు చేస్తున్నారు. కళ్యాణ లక్ష్మీ కావచ్చు, షాదీ ముబారక్ కావచ్చు, దళితులకు మూడెకరాల భూమి కావచ్చు, మిషన్ భగీరథ కావచ్చు, మిషన్ కాకతీయ కావచ్చు, ఇలా ఎన్నో జరుగుతున్నాయి. గతంలో చెరువులను ధ్వంసం చేశారని మేమంటే చేయలేదని కొంత మంది సభ్యులు చెప్పారు. పాత రెవెన్యూ రికార్డులను చూస్తే, హైదరాబాదు మహానగరంలో గతంలో ఎక్కడెక్కడ ఎన్ని చెరువులున్నాయో తెలుస్తుంది, ఆ చెరువులన్నీ ధ్వంసం చేసి వాటి స్థానంలో ఎన్ని కాంక్రీటు భవనాలు కట్టారో చూడండి. ఎవరి హయాంలో జరిగాయి ఇవన్నీ? ఇవన్నీ ఎవరు చేశారు? అయినా ఇప్పుడు ఆవిషయాల జోలికి పోవడం లేదు. కాబట్టి దయచేసి విమర్శలు చేయకుండా రాష్ట్రాభివృద్ధికి మంచి సూచనలు చేయవలసిందిగా మిత్రులందరినీ కోరుకుంటూ, నాకు ఈసభలో మాట్లాడడానికి మొదటిసారి అవకాశం ఇచ్చిన మీకు, ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన మా ముఖ్యమంత్రి గారికి, మాజిల్లా మంత్రి గారికి, మంత్రివర్యులు కెటిఆర్ గారికి, స్థానిక ప్రజాప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. జై కెసిఆర్, జై తెలంగాణ.

శ్రీమతి ఆకుల లలిత(శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు, మంత్రివర్యులకు, నా సహచర సభ్యులకు, అధికారులకు నమస్కారాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా గవర్నర్ గారి మీద గౌరవం ఉన్నా గవర్నర్ గారి స్పీచ్ ఆమోదయోగ్యం కాదని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ బిసీల సబ్‌ప్లాన్ ఊసే లేదు. మైనారిటీలకు సంబంధించిన 12శాతం రిజర్వేషన్ విషయం చెప్పడం లేదు. ట్రైబల్స్‌కి 12శాతం రిజర్వేషన్, దళితులకు మూడెకరాల భూమి గురించి చెప్పలేదు. తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామన్నారు, అదీ కూడా చేయలేదు. మహిళలకు పెద్ద పీట వేస్తామన్నారు కానీ ఆ మహిళల ఊసే లేదు. మహిళలు ఎన్నో అరాచకాలకు గురవుతున్నారు. ముఖ్యంగా 2012 నుంచి 2015-16 వరకు 12వేల ఆత్మహత్యలు జరిగాయి. ఇటీవల వీణవంకలో చాలా ఘోరం జరిగింది. దానికి కూడా స్పందన లేదు. ఆ అమ్మాయి పోలీసు స్టేషన్‌కు వెళ్లింది, యస్సీ కమిషన్‌కు వెళ్లింది, మానవ హక్కుల సంఘం దగ్గరికి వెళ్లింది, అయినా న్యాయం జరగలేదు. బాధ్యులను సస్పెండ్ చేస్తామన్నారు, చేయలేదు.

ఒక ఊరి నుంచి మరొక ఊరికి ప్రజలు వలసలు పోకుండా 2006లో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పుడు సెంట్రల్ గవర్నమెంటు రూ.1800కోట్లు దానికి రిలీజ్ చేసింది. కానీ స్టేట్ గవర్నమెంటు రూ.200కోట్లు కూడా రిలీజ్ చేయలేదు. మరెందుకు రిలీజ్ చేయలేదో చెప్పాలని మీద్వారా అడుగుతున్నాను. లేబర్‌కి సంబంధించి 2012, ఫిబ్రవరి నుంచి క్లియర్ కాలేదు, మెటీరియల్‌కి జనవరి నుంచి క్లియర్ అయిందని తెలియజేస్తున్నాను.

సభ్యులు ఉద్యమాల గురించి మాట్లాడారు. మేమందరమూ కూడా ఉద్యమాలు చేశాం. రోడ్ల మీదకు వచ్చాం. కమ్యూనిటీ పరంగా వచ్చాం, పార్టీ పరంగా వచ్చాం. తెలంగాణ బిడ్డలు అమరులయ్యారని మా అధినేత్రి సోనియాగాంధీ గారు మనసు చలించి తెలంగాణ ఇవ్వడం జరిగింది. మా సోనియాగాంధీ గారి వల్లే ఈ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందనే విషయాన్ని ఈ సభలో తెలియజేస్తున్నాను. మేము గతంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. ప్రజలందరికీ తెలుసు ఏప్రభుత్వంలో ఏమి జరిగిందో.

పెన్షన్ల గురించి గౌరవ సభ్యులు మాట్లాడారు. మేము అధికారంలో ఉన్నపుడు పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరినీ

గుర్తించి నెలకి రూ.200లు పెన్షన్‌గా ఇచ్చాం. నిజామాబాదు, కరీంనగర్ జిల్లాలలో బీడీ కార్మికులు అధికంగా ఉన్నారు. ఒక ఇంట్లో అత్త, కోడలుంటే ఒకరికి భృతి కట్ అవుతోందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఆసరా పెన్షన్లు రెండు, మూడు నెలలకు ఒకసారి వస్తున్నాయి. అది కూడా మీరు గుర్తించాలి. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు ఇందిరా క్రాంతి పథకం కింద పది లక్షల రూపాయల వరకు మహిళలకు రుణాలు ఇచ్చాం. ఇప్పుడేమిస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను. మహిళలకు పావలా వడ్డీ క్రింద రుణాలు ఇచ్చాం. ఈరోజు వర్షాలు లేక కరువు పరిస్థితి ఏర్పడింది. రైతులకు ఈ కరువులో భృతి ఏదైనా ఇచ్చారా, స్పెషల్ ప్యాకేజీ ఏమైనా ఇచ్చారా? చెప్పాలని కోరుతున్నాను.

డబుల్ బెడ్ రూము ఇళ్లకు సంబంధించి ఎమ్మెల్యేలకు కోటా ఇచ్చారు కానీ ఎమ్మెల్సీలకు కోటా ఇవ్వలేదు. ఏ ఏ జిల్లాలకు ఎన్నెన్ని ఇచ్చారు, ఎన్ని పూర్తి అయ్యాయో వివరాలు ఇవ్వాలని కోరుతున్నాను. 104, 108 సర్వీసులను మేమే ప్రవేశపెట్టాం, ఇప్పుడు మీరు వాటి పేర్లను మార్చారు. రాజీవ్ యువశక్తి పథకం ద్వారా భయంకరమైన వ్యాధులకు ఆపరేషన్ ఖర్చు అంతా మేమే భరించాం. రైతులకు ఏకకాలంలో రుణ మాఫీ చేయమంటే చేయలేదు. 50శాతం మాత్రమే చేశారు, రైతాంగానికి చాలా కష్టంగా ఉంది. రుణ మాఫీలో రైతులకు ఇప్పటి వరకు ఇంట్రెస్ట్ కూడా ఇవ్వలేదు. వాళ్లు తాకట్టు పెట్టిన పేపర్లు, వస్తువులు బ్యాంకుల్లోనే ఉండిపోయాయి. యస్సీ, యస్టీ, బిసి, మైనారిటీలకు లోన్లు ఇచ్చారు. మండలంలో యండిఓ లిస్టు పంపిస్తే, బ్యాంకు కాన్‌సెంట్ ఇస్తే, అప్పుడు ఎమ్మెల్యే చెప్పిన వ్యక్తికే లోను ఇస్తున్నారు. అది ఎంత వరకు సమంజసం? గతంలో మాప్రభుత్వం ఉన్నప్పుడు అలా చేయలేదు. భయభ్రాంతులకు గురి చేస్తే మీకు కూడా అదే గతి పడుతుందని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.

యంత్రలక్ష్మి క్రింద ట్రాక్టర్లు ఇస్తున్నారు. ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన వారికి మాత్రమే ఇస్తున్నారు. అదెంత వరకు సమంజసం? మేము ప్రజాప్రతినిధులం కాదా? భయభ్రాంతులకు గురి చేయకండి. మేము కూడా గతంలో అధికారంలో ఉన్న వాళ్లమే. తెలంగాణ వచ్చిన తర్వాత చాలా చక్కటి కార్యక్రమాలు ముఖ్యమంత్రిగారు పెట్టారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అది చాలా హర్షించదగ్గ విషయం. దాన్ని మేమంతా హర్షిస్తున్నాం, గర్విస్తున్నాం. మహిళలకు సంబంధించి షీ టీములను ఏర్పాటు చేశారు. స్పాట్‌లో ఏదైనా జరిగినప్పుడు ఫోన్ చేసినప్పుడు మాత్రమే స్పందిస్తున్నారు. ముందుగా కూడా చర్యలు తీసుకోవాలి. మహిళలపై చాలా అరాచకాలు జరుగుతున్నాయి. చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇలాంటివి చాలా సమస్యలున్నాయి, మీరు కూడా స్పందించి ముఖ్యమంత్రిగారికి తెలియజేయాలని కోరుతున్నాను.

సాగునీటి ప్రాజెక్టుల డిజైన్లు మారిస్తే మళ్లీ ప్రజల మీదే భారం పడుతుంది. శంషాబాదు ఎయిర్‌పోర్టు, మెట్రోరైలు, కృష్ణా జలాలు, అవుటర్ రింగు రోడ్డు... ఇవన్నీ మేమే తెచ్చాం. కాంగ్రెస్ గవర్నమెంటులో ఏమి జరిగిందో చెబుతున్నాను. అరవై సంవత్సరాలుగా నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ వస్తే మనం బాగుపడతాం, మన పిల్లలకి ఉద్యోగాలు వస్తాయని అనుకున్నాం. ముఖ్యమంత్రిగారు పథకాలు ప్రకటిస్తున్నారు గానీ వాటన్నింటినీ అమలు చేస్తే మేము కూడా మెచ్చుకుంటాం. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు అమలు చేసిన పథకాలను మహిళలు మెచ్చుకుంటున్నారు. ఇప్పటికీ గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం బాగా చేసిందని చెప్పుకుంటున్నారు. కెసిఆర్ ప్రభుత్వం బాగా చేస్తే మేము కూడా పొగుడుతాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక సంస్థలలో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్ ఇచ్చారు. ఆవిధంగా ఇవ్వడం వల్ల మొన్న జరిగిన జిహెచ్‌యంసి ఎన్నికలలో యాభై శాతం రిజర్వేషన్ క్రింద 75మంది మహిళా కార్పోరేటర్లు ఎన్నికయ్యారు. మహిళా బిల్లు ఆమోదిస్తే చట్టసభలలో కూడా యాభై శాతం మహిళలు కనిపిస్తారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పార్టీలకు అతీతంగా పథకాలు అమలు చేయమని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్: అధ్యక్షా, ఈరోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు ఎవరెన్ని మాట్లాడినా, తెలంగాణ తొలి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత 60సంవత్సరాలలో చేయనటువంటి కార్యక్రమాలను చేపడుతూ, మన తెలంగాణ ప్రజలకు ఒక భరోసా కల్పించిన వ్యక్తి మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారని, ఈ టిఆర్‌యస్ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఈరోజు బడుగు బలహీన వర్గాలతోబాటు అందరికీ సమన్యాయం జరగాలని, బంగారు తెలంగాణ సాధించాలంటే అన్ని వర్గాలు బాగుపడాలనే సదుద్దేశ్యంతో ఎన్నో కార్యక్రమాలను నూతనంగా గుర్తించి, ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వం సాధించిన మొట్టమొదటి ఘన విజయం ఏమంటే గోదావరి జలాలకు సంబంధించి పొరుగున ఉన్న మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం. నదీ జలాల విషయంలో గత

ప్రభుత్వాలు ఏమి చేశాయో మనం చూశాం. ఈరోజు గోదావరి నదిలో ఒక నీటి బొట్టు కూడా లేదు. నాసిక్ నుంచి బయలుదేరి నిజామాబాదు మీదుగా భద్రాచలం వరకు గోదావరి పోతుంది. ఈనాడు శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ఒక నీటి బొట్టు కూడా లేదు. జీవనదులైన ప్రాణహిత, ఇంద్రావతి నదులున్నాయి కాబట్టి వాటిపై ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి తెలంగాణ ప్రాంత ప్రజలకు, రైతులకు సాగునీరు, మంచినీరు అందించాలనే సదుద్దేశ్యంతో, అపరభగీరథుడిలా ప్రయత్నం చేసి మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చారిత్రాత్మకం కాదా? అని అడుగుతున్నాను. తెలంగాణాని సస్యశ్యామలం చేయడానికి, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లడానికి, రాజకీయ అవినీతి లేకుండా తొలి తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోంది. ఇది ఎంతైనా ప్రశంశనీయం. ఈసందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని అభినందించాలని కోరుతున్నాను.

మనం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నాం. జాతీయ ప్రతిపాదిత అభివృద్ధి రేటు 8.6శాతం ఉంటే, 2015-16లో మన రాష్ట్ర అభివృద్ధి రేటు 11.7శాతానికి పెరుగుతుందని అంచనా ఇచ్చారంటే అర్థమవుతోంది మన రాష్ట్రం ఏవిధంగా ప్రగతి పథంలో ముందుకు పోతోందనే విషయం. తెలంగాణాలో తలసరి ఆదాయం చూస్తే - ముందస్తు అంచనాల ప్రకారం జాతీయ సగటు ఆదాయం రూ.93231లుంటే, మన రాష్ట్ర తలసరి ఆదాయం 2014-15లో రూ.129182లుంటే, 2015-16కి రూ.143023లకి పెరిగే అవకాశం ఉందని సూచికలు చెబుతున్నాయంటే, అది అభివృద్ధి కాదా ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను.

సంక్షేమ రంగానికి సంబంధించి గతంలో ఒకరు చనిపోయిన తర్వాతే ఆ స్థానంలో మరొకరికి పింఛను వచ్చేది. ఒకప్పుడు నెలకి రూ.70లుంటే , దాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.200లు చేసింది. ఆ డబ్బులు బస్సు ఛార్జీలకు కూడా సరిపోయేవి కాదు. మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత, తెలంగాణ పేద ప్రజలకు తగినంత పెన్షన్ ఇస్తే బాగుంటుందనే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి ఆలోచన చేసి దాన్ని రూ.1000లకు పెంచి వృద్ధులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు , ఎయిడ్స్ రోగులకు నెలనెలా క్రమం తప్పకుండా ఇవ్వడం జరుగుతోంది. ఇంతకు ముందు గౌరవ సభ్యురాలు ఆకుల లలిత గారు బీడీ కార్మికుల గురించి మాట్లాడారు. తెలంగాణాలో నాలుగైదు జిల్లాలలో ఏడెనిమిది లక్షల మంది ఈ వృత్తిని కొనసాగిస్తున్నారు. గతంలో పుర్రె గుర్తు తీసుకురావడంతో వాళ్లకి వృత్తిపరంగా ఇబ్బందులు వచ్చాయి. వాళ్ల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, మన ముఖ్యమంత్రి గారు ఎంతో దయార్ద్ర హృదయంతో నెలకు వెయ్యి రూపాయల చొప్పున భృతిని కల్పిస్తున్న విషయం వాస్తవం కాదా? అని అడుగుతున్నాను. వికలాంగులకు ఇచ్చే రూ.500లను పెంచి ఇప్పుడు రూ.1500లు ఇస్తోంది ఈ తెలంగాణ ప్రభుత్వం. గతంలో 28లక్షల పింఛన్లుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వాటిని 35లక్షలకు పెంచిన ఘనత టిఆర్‌యస్ ప్రభుత్వానికి దక్కుతుంది. దుర్భర పరిస్థితుల్లో ఉన్న పేదవర్గాలకు చెందిన 18ఏళ్లు పూర్తయిన ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడానికి ప్రతి ఒక్కరికీ రూ.51వేలు ఇచ్చే విధంగా కళ్యాణ లక్ష్మీ పథకాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు సంక్షేమ రంగంలో తీసుకొచ్చారు. ముస్లిం మైనారిటీలకు షాదీ ముబారక్ క్రింద ప్రతి ఒక్కరికీ రూ.51వేలు ఇవ్వడం జరుగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో 75వేల మందికి ఈవిధంగా రూ.51వేల చొప్పున ఇవ్వడం జరిగిందని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. బిసి వర్గాలకు, అదేవిధంగా ఓ.సి. లలో పేదవాళ్లుంటే వారికి కూడా తమ ఆడపిల్లలకి పెళ్లిళ్లు జరిపించడానికి వచ్చే ఏప్రిల్ నుంచి రూ.51వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు, అటువంటి నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామం కాదా? దయచేసి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ప్రపంచంలో గానీ, దేశంలో గానీ ఎక్కడా లేని విధంగా రూ.5లక్షలు, రూ.7లక్షలతో పేదవాళ్లకి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం ఈ తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. అసలు ఎక్కడైనా దేశంలో ఈవిధంగా ఉందా?

**4.20 మ.** తెలంగాణ ప్రజలందరూ మనవాళ్లే కాబట్టి, ఫలాలు మనవాళ్లందరికీ అందాలని ప్రభుత్వం భావిస్తుంది. అధ్యక్షా, నేను 1984లో అమెరికాకు వెళ్లాను. అక్కడున్నటువంటి నీగ్రోస్‌కి అమెరికా ప్రభుత్వం ఐదు నక్షత్ర హోటళ్లో వసతి కల్పించడం నేను స్వయంగా చూడడం జరిగింది. ఈరోజు పేదవారికి కూడా అటువంటి సదుపాయం కల్పించాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి నిర్ణయం తీసుకొని రెండు పడకల గదుల నిర్మాణ పథకాన్ని తీసుకురావడం జరిగింది. అందులో కొన్ని టెండర్ ప్రక్రియలో ఉన్నాయి. అన్ని ఒకేసారి టెండర్ పద్ధతి లేకుండా నామినేషన్ పద్ధతితో ఇస్తే మళ్లీ మనమే నామినేషన్‌లో ఇచ్చారని విమర్శలు చేస్తాము. టెండర్ ప్రక్రియ కొనసాగుతుంది. వచ్చే సంవత్సరానికి మనం అనుకున్న లక్ష్యం తొమ్మిది జిల్లాల్లో 60వేల ఇండ్లు ఏదైతే నిర్మించాలని నిర్ణయించుకున్నామో, అదేవిధంగా జిహెచ్‌ఎంసి పరిధిలో లక్ష ఇండ్లు కట్టాలని ఏదైతే లక్ష్యంగా పెట్టుకున్నామో వచ్చే సంవత్సరం లోపల తప్పకుండా నిర్మాణం చేసే దిశలో గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పినట్లుగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందనే విషయాన్ని తెలియజేసుకుంటున్నాను.

సన్న బియ్యం :

గతంలో చూసుకుంటే రూ.1/–కి కిలో చొప్పున ఒక్కొక్కరికి నాలుగు కిలోల చొప్పున ఇచ్చేవారు. ఈరోజు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఒక ఇంట్లో 20మంది ఉంటే 120కిలోలు ప్రభుత్వం ఇస్తుందని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా అధ్యక్షా, మనం ఏవైతే సన్న బియ్యం తింటున్నామో, అటువంటి బియ్యాన్నే ఇప్పటికే గురుకుల పాఠశాలల్లో ఇస్తున్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి ఇప్పటికే పాఠశాలల్లో సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చారు. రాబోయే రోజులలో కళాశాల పిల్లలకు కూడా సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన గవర్నరుగారి ప్రసంగంలో ఉన్నదన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దాదాపు 40 సంవత్సరముల నుంచి రాజకీయాలలో ఉంటున్నాను. ఎస్సీలు అయితే కనీసం ఒక కుంట భూమిలేని వారు, ఎంతో పేదరికంలో ఉన్నవారు కూడా ఉన్నారు. ఈ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు కనీసం 3 ఎకరాల భూమి అయినా ఇవ్వాలనే కార్యక్రమాన్ని ఎప్పుడైనా, ఏ ప్రభుత్వమైనా ఆలోచనలు చేశాయా? ఈరోజున తెలంగాణ ప్రభుత్వం ఒక ఆలోచన చేసి, ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు అయినా నిరుపేదలకు మూడు ఎకరాల భూమిని ఇవ్వాలనే ఒక లక్ష్యంతో ముందుకు వెడుతున్న విషయం ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఎస్సీ/ఎస్టీలు పాలీ హౌస్‌లను నిర్మించి, కూరగాయలు, ఇతర ఆహార పంటలను పండించుకుంటే, 95 శాతం సబ్సిడీ ఇవ్వాలనే నిర్ణయం తీసుకుని, దానిని అమలుచేసిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిదే. అదేవిధంగా మిగిలినటువంటి 5 శాతం కూడా ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ నుంచి మార్జిన్ మనీ ఇచ్చి వారు వ్యవసాయం చేసుకోవడానికి తోడ్పాటును అందించేందుకు ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఇవన్నీ సంక్షేమ కార్యక్రమాలు కావా అని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గతంలో కేవలం 30 శాతం మాత్రమే కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ ఇచ్చేవారు, కానీ ఈరోజున అదేకార్పొరేషన్లద్వారా దాదాపు 80 శాతం చొప్పున సబ్సిడీ ఇస్తున్నారు. అంతేగాకుండా, పేదవారికి దాదాపు లక్షరూపాయల వరకు బ్యాంకు లోను ఉంటే, 20 శాతం మాత్రమే బ్యాంకు లోను, 80 శాతం వరకు ప్రభుత్వమే సబ్సిడీ ఇచ్చి వారిని ఆదుకుంటున్న విషయాన్ని గమనించడం లేదా అధ్యక్షా? ఈరోజున ఈ ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలను చేపడుతోంది. అదేవిధంగా, రైతులకు సుమారు రూ.17,500కోట్లు మాఫీ చేశారు. అలాగే, గవర్నరుగారి ప్రసంగంలో దాదాపు 70 శాతం వరకు నిధులు ఇచ్చే కార్యక్రమాన్ని తీసుకున్న సందర్భమని ఈ సందర్భంగా తమ ద్వారా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, నేను గత 65 సంవత్సరాల నుంచి చూస్తున్నాను, ప్రతి సంవత్సరం విద్యుత్ కోతలు ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోతలు లేకుండా విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వంగా కెసిఆర్ గారి ప్రభుత్వాన్నే చూస్తున్నాను. ఇందులో ఎటువంటి అతిశయోక్తి లేదు. గతంలో రాత్రిపూట మాత్రమే వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా చేసేవారు. కానీ, అప్పుడు వ్యవసాయదారులు రాత్రిపూట పంట పొలాలకు వెళ్లి పాము కాటు వలన ఎన్నో వందలమంది చనిపోయేవారు. అవి చూసిన ముఖ్యమంత్రిగారు రాత్రి పూట కాకుండా పగటి పూటనే విద్యుత్తును సరఫరా చేయాలనే ఒక మంచి నిర్ణయాన్ని తీసుకోవడమే కాకుండా, రైతాంగానికి భరోసా ఇచ్చే కార్యక్రమం ద్వారా ఈ ప్రభుత్వం మరింత ముందుకు వెళుతోందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

వచ్చే మూడు సంవత్సరాల కాలంలో దాదాపు 24,000 మె.వా. విద్యుదుత్పత్తి చేయాలనే దృక్పథంతో ముందుకు వెడుతున్నారు. సమైక్యాంధ్రలో విద్యుదుత్పత్తి చూశాము. మన తెలంగాణలో కేవలం 4000 మె.వా. విద్యుదుత్పత్తి మాత్రమే తయారవుతుంది. రాబోయే రోజుల్లో 24,000మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచి ఒక్క కంటిరెప్పపాటు కరంటు పోకుండా 24 గంటలు విద్యుత్తును ఇవ్వాలనే లక్ష్యాన్ని ఈ ప్రభుత్వం నిర్ణయించుకుంది.

మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా ఇచ్చే కార్యక్రమం గానీ మరియు పరిశ్రమల విషయంలో ఒక పారిశ్రామిక విధానాన్ని తీసుకువచ్చారు. ఇప్పటికే వందలమంది పారిశ్రామికవేత్తలు ఇతర రాష్ట్రాల నుండి, దేశాల నుంచి వచ్చి మన రాష్ట్రంలో వేలాది కోట్ల రూపాయలను పెట్టుబడులుగా పెట్టడం వలన, మన ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు వీలుగా ఈ ప్రభుత్వం పరిశ్రమలను తీసుకువస్తోంది. ఏ నియోజక వర్గంలో చూసినా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్‌కు సంబంధించిన రహదారులు గతంలో 4, 5 కి.మీలు మాత్రమే ఇచ్చేవారు. కానీ, ఈ రోజున ఒక్కొక్క నియోజక వర్గానికి రూ.200కోట్ల పైన నిధులు పిఆర్ రోడ్లకు గానీ, ఆర్ అండ్ బి రోడ్లకు ఇచ్చిన ఘనత కేవలం టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

ఈరోజున బంగారు తెలంగాణ సాధించడానికి శాంతిభద్రతలు అత్యంత ముఖ్యం. అసలు ఈ ప్రభుత్వం శాంతిభద్రతలను పట్టించుకోవడం లేదని చాలామంది సభ్యులు మాట్లాడారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు రూ.400కోట్లు

ఖర్చు పెట్టి, పోలీసు అధికారులకు బూజుపట్టిన వాహనాలను తీసేసి క్రొత్త వాహనాలను కొనిచ్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. ఈ రాష్ట్రంలో నేరాలు తగ్గాయంటే, అందుకు ఈ ప్రభుత్వం షీటీమ్స్ పేరుతో చేపట్టిన కార్యక్రమాల వలనే నేరాలు తగ్గడం మొదలైంది. అందుకే హైదరాబాదులో ప్రారంభించిన షీ టీమ్స్, ఇతర శాంతి భద్రతల కార్యక్రమాలు కానీ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజులలో ప్రవేశపెట్టబోయే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోబోతున్నది. ఈరోజున బంగారు తెలంగాణ సాధించడానికి మన ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ఏర్పాటైన తొలి ప్రభుత్వం 21 నెలల్లోనే దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగనంత సంక్షేమం, అభివృద్ధి మన రాష్ట్రంలో జరిగిందని తెలియజేసుకుంటున్నాను. ఇంతకు ముందు గౌరవ సభ్యులు శ్రీ బి.వెంకటేశ్వర్లు గారు ఒకమాట చెప్పారు. దాదాపు రూ.40,000 కోట్లు సంక్షేమ రంగానికి సంబంధించి బడ్జెట్‌లో దేశంలో ఎక్కడా, ఎవరు ఖర్చు పెట్టనివిధంగా మన కెసిఆర్‌గారు బడ్జెట్‌లో నిధులుపెట్టి, ఖర్చు పెడుతున్నారు. కేసిఆర్ గారి పరిపాలన జనరంజకంగా ఉంది కాబట్టే, మొన్న జరిగిన అన్ని ఎన్నికల్లో కేసిఆర్‌గారికి బ్రహ్మరథం పట్టడమే కాకుండా, ఆయనకు అండదండలుగా ఉంటామని వారందరూ తెలియజేశారు. ఆ మాటలను ఒకసారి గుర్తు చేసుకుంటూ, గవర్నరుగారి ప్రసంగ తీర్మానం పైన మాట్లాడే అవకాశం ఇచ్చినటువంటి ఛైర్మన్‌గారికి, ప్రభుత్వానికి, కేసిఆర్‌గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర రావు : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నూతన రాష్ట్రం నూతన విధానం, ఒకమంచి పరిపాలన, ఒకమంచి ముఖ్యమంత్రి, Sir, If you look at the performance of the TRS Government for the last 21 months, it is a journey of success. It is a journey of historic agreements and it is also a journey of commendable progress. ఎవరూ ఊహించని విధంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, ఇంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఎవరూ ఊహించలేదు. మనం వాస్తవంగా అన్ని రంగాలను పరిశీలించినట్లయితే, Whether it is education, health, irrigation, welfare you name it anything ప్రతి రంగంలో, ప్రతి శాఖలో కూడా అభివృద్ధి కనిపిస్తోంది. But, it is unfortunate that our Hon'ble Leaders from the Opposition Party is criticising this Government. I request them to kindly open their eyes and kindly look at the commendable progress and development and the achievements of the TRS Government and try to be part of "Bangaru Telangana" and I request them to please cooperate with the Government which will be welcomed by us. If you want to criticise the Government, you criticise it because you are in Opposition, but that criticism must be healthy one and constructive one. Criticism should not be for the sake of just criticism. If you look at the series of schemes that are being implemented by the TRS Government such as Mission Kakatiya, Mission Bageeratha, Aasara Pensions, Kalyana Lakshmi, Shadi Mubarak, Double Bed Room Houses, sanction of 70 new Residential Schools to the minority students with attached staff and faculty, health scheme, enhancement of wages to the out-sourcing staff, supply of 6 kg rice to the unlimited number in every family under food security scheme. ఇన్ని కార్యక్రమాలు చేస్తుంటే, మరి మన మిత్రులకు ఇవి ఏవీ కనపడడం లేదా అని తమ ద్వారా సభ్యులను అడుగుతున్నాను.

మిషన్ కాకతీయ చూసినట్లయితే, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 45,000 చెరువులను గుర్తించారు. చిన్న చిన్న చెరువులు కబ్జా కాకుండా, అన్యాక్రాంతం కాకుండా, మొదటి సంవత్సరం సుమారుగా 7,200 చెరువులను గుర్తించి, అందులో దాదాపు 6000 చెరువులను పునరుద్ధరించడం జరిగింది. ఇది చాలా పెద్ద విషయం. చెరువులను పునరుద్ధరించడం వలన గ్రామాలలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ, వారికి ప్రకృతి సహకరించలేదు. ఎందుకంటే, ఈ సంవత్సరం ఎక్కువగా వర్షాలు పడలేదు కావున ఆ చెరువులు నిండలేదు. వర్షాలు విస్తారంగా పడినట్లయితే, చెరువులు నిండి, పుష్కలంగా జల కళ ఉట్టిపడి, ఆ ప్రాంత ప్రజలకు నీరు అందేది. తద్వారా పంటలు పండేవి.

మిషన్ భగీరథ మొదలైన పథకాలను గమనించినట్లయితే, దేశంలో ఎక్కడాలేని మంచి పథకాలు మన రాష్ట్రంలో కనిపిస్తున్నాయి. త్రాగునీటికి సంబంధించి మిషన్ భగీరథలో భాగంగా, దాదాపు 6,100 గ్రామాలను గుర్తించి, ఈ పథకం ద్వారా ఆయా ప్రాంతాలకు నీరు అందించడానికి ఈ ప్రభుత్వం ముందుకు వచ్చింది. అందులో 10 శాతం నీటిని పరిశ్రమలకు కూడా ఇవ్వాలని ఈ ప్రభుత్వం నిర్ణయించింది. కాబట్టి, ఇవన్నీ మన రాష్ట్ర ప్రజలకు లాభాలు చేకూరుస్తాయా, లేదా అనే విషయాన్ని ప్రతిపక్ష నాయకులు ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఈరోజున పేద కుటుంబంలో ఆడపిల్లకు పెళ్ళి చేయాలంటే, వారికి ఎంతో బాధ ఉండేది. ఒక ఆడపిల్ల పెళ్ళి చేయాలంటే, అప్పు చేసి, వడ్డీలు వడ్డీలపైన చక్రవడ్డీలు కట్టి, నానా ఇబ్బందులు పడుతుంటే, వారి బాధలు చూడలేక ఆ ఆడపిల్లలు ఆత్మహత్యలు

చేసుకునే పరిస్థితి ఉండేది. ఒక కుటుంబంలో చెల్లికో, అక్కకో పెళ్లి చేయాలంటే ఆ ఇంట్లోని పిల్లవాడు తన కిడ్నీ అమ్ముకోడానికి కూడా వెనుకాడేవారు కాదు. ఇటువంటి సంఘటనలను కూడా చూశాము. వీటన్నింటిని పరిశీలించి ముఖ్యమంత్రిగారు ఒక మంచి ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ చనిపోవడానికి, బాధపడడానికి వీలు లేదని, అందరూ సంతోషంగా, సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశ్యంతో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి రూ.51వేలు ఇచ్చి ఒక మంచి పథకం పెట్టారు. ఈ పథకం వల్ల దాదాపుగా 75వేల కుటుంబాలు లాభం పొందాయి. మొన్న జరిగినటువంటి ఎన్నికల్లో ఎవరికి ఓటు వేస్తారని ప్రశ్నించగా, ఖచ్చితంగా టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తామని చెప్పడం జరిగింది. ఎందుకని అడిగితే మా కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా చాలా లాభం పొందామని తెలియజేయడం జరిగింది.

రెండు పడక గదుల పథకం కూడా ఒక రికార్డు స్థాయిలో ముందుకు పోతుంది. మంచి ఫ్లాట్‌లాగా, మోడల్‌కాలనీ లాగా రెండు పడక గదులను చూస్తున్నాము. ఎవరైనా అతిథులు వచ్చినా కూడా ఒక రెస్పెక్ట్‌గా ఉండేవిధంగా ఈ ప్రభుత్వం రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. గతంలో కూడా పేద వారికి ఇండ్లు నిర్మించేవారు. కానీ అక్కడ పేదవారు కొంత డబ్బులు చెల్లించేవారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వంలో రెండు పడక గదుల నిర్మాణానికి ఒక్క పైసా కూడా ఎవరు చెల్లించకుండా సహకరించే ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. ఈరోజు పేదవారు ఎంతో సంతోషంగా ఉన్నారు. అదేవిధంగా జిహెచ్ఎంసీ పరిధిలో లక్ష ఇండ్ల నిర్మాణం చేపడతామని చెప్పడం జరిగింది. అందులో భాగంగానే నాంపల్లిలో గానీ, గోషామహల్‌లో గానీ రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరిగింది.

గతంలో పౌర సరఫరాల శాఖ ద్వారా పేద కుటుంబాలకు బియ్యం ఇచ్చేవారు. కానీ అవి ఆ కుటుంబాలకి లిమిటెడ్‌గా ఇచ్చేవారు. కానీ, ఇక్కడ మాత్రం ఒక్కొక్క వ్యక్తికి ఆరు కిలోల చొప్పున ఒక్కొక్క కుటుంబంలో పది మంది ఉంటే పది మందికి ఒక్కొక్కరికీ ఆరు కిలోల చొప్పున 60కిలోల బియ్యం ఇచ్చి అందరికీ సంపూర్ణంగా భోజనం పెట్టడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. తెలంగాణలో పుట్టిన ప్రతి వ్యక్తి చాలా అదృష్టంగా భావించాల్సి వస్తుంది. ఎందుకంటే వారు ప్రభుత్వం ద్వారా ఏదో, ఒక స్టేజీలో ఏదో ఒక లాభం పొందుతున్నారు.

అధ్యక్షా, సన్న బియ్యం విషయం తీసుకుంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు ఏ బియ్యంతో వండిన అన్నమైతే తింటున్నారో, అదే బియ్యంతో వండిన అన్నం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న ప్రతి పేద విద్యార్థి తింటున్నాడు. చాలా గర్వంగా చెబుతున్నాను. I am proud that we have a very good and visioned Chief Minister.

Law and Order గురించి మిత్రులు చాలామంది మాట్లాడినారు. ప్రస్తుతం క్రైంరేటు చూసుకుంటే 14శాతానికి తగ్గిపోయింది. ఎలా అంటే, లక్ష సి.సి. కెమెరాలు వివిధ కూడళ్లల్లో ఏర్పాటు చేయడం వల్ల ఒక్క సంవత్సరంలోనే చాలా క్రైంరేటు తగ్గిపోయింది. ఏదో పేరుకు పెట్టడం కాకుండా ఈరోజు దాని ఫలితాలు కూడా కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో కూడా క్రైంరేటు ఇంకా తగ్గుతుందని గట్టిగా ఆశిస్తున్నాను.

అదేవిధంగా This Government is contemplating to construct a seventeen storied twin-tower world class building for Police Command Control building at Road No. 12, Banjara Hills, Hyderabad. అది One of the World class best building కాబోతుంది. సాధారణంగా ఏ పథకాలు తీసుకురావడానికైనా మొదలు అధికారులు ప్రపోజల్ పెడుతుంటారు. కానీ, ఈ ఆలోచన మాత్రం గౌరవ ముఖ్యమంత్రి గారు స్వయంగా ఈ ఆలోచన తీసుకురావడం జరిగింది. ఆ భవనంలో రోడ్లు, భవనాల శాఖా వారు గానీ, మున్సిపల్ అధికారులు గానీ, విపత్తు నిర్వహణ శాఖా అధికారులు గానీ, ఇలా అన్ని శాఖలు ఇంటిగ్రేటెడ్‌గా ఒకేచోట ఉండాలని ఆలోచించడం జరిగింది.

షీ టీమ్స్ వచ్చాక కూడా చాలావరకు క్రైంరేటు తగ్గింది. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీలకు మాత్రం పెద్దపీట వేయడం జరిగింది. దానిలో ఎలాంటి సందేహం లేదు. పేదవారికి ఎవరికైతే వ్యవసాయ భూమి లేదో, వారికి మూడెకరాల వ్యవసాయ భూమి ఇస్తుంది ప్రభుత్వం. ఆ పేదవాడు మూడెకరాల్లో వ్యవసాయం చేసేందుకు అయ్యే ఖర్చంతా కూడా ఒకటి, రెండు సంవత్సరాల వరకు ప్రభుత్వమే భరిస్తుంది. అంతకంటే గొప్పతనం ఏమి కావాలి అధ్యక్షా. స్కాలర్‌షిప్స్‌లో గానీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్‌లో గానీ, ఎస్సీ/ఎస్టీ సబ్‌ప్లాన్‌లో గానీ. ఎస్సీ/ఎస్టీ సబ్‌ప్లాన్ గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావించలేదు. ప్రస్తావించనంత మాత్రాన అది అమలు కాదని కాదు. ఇప్పటికే దానికి ఒక చట్టం ఉంది. కాబట్టి ఇవన్నీ చూస్తూ ఉంటే, రాబోయే రోజుల్లో ఖచ్చితంగా World Class City హైదరాబాద్ అవుతుంది. అందరు కూడా ఈ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నారు. ఒకప్పుడు గుజరాత్ రాష్ట్రాన్ని తీసుకునేవారు. కానీ, ఈరోజు ఎక్కడా చూసినా కూడా అందరు కూడా తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నారు. మొన్ననే మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య జరిగిన సాగునీటి ఒప్పందం చూశాం. మహారాష్ట్రకు, తెలంగాణ

రాష్ట్రానికి ఎవ్వరికీ కూడా అన్యాయం జరగకుండా ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా మన రాష్ట్రం నుండి మన దేశానికే ఒక మంచి సిగ్నల్ పంపించాము.

4.40 ప.ఈ విషయాన్ని ఢిల్లీలో ఉన్న పెద్ద పెద్దనాయకులు చెప్పడం జరిగింది. This is an eye-opener to all the States. చిన్న చిన్న వివాదాలు ఏమైనా ఉంటే, అవి పక్కన పెట్టేసి, ఒక మంచి అగ్రిమెంట్ తయారు చేసి, ఈ దేశం, రాష్ట్రం కూడా బాగుండాలనే ఉద్దేశ్యంతో, ఢిల్లీలోని ఒక నాయకుడు చెప్పడం జరిగింది. So, we have become an example for other States. I am proud that I am in the State of Telangana. Certainly, Telangana State will become Bangaru Telangana వచ్చే రోజుల్లో ఈ రాష్ట్రంలోని ప్రజలందరూ సంతోషంగా, సుభిక్షంగా ఉంటారనే గట్టి నమ్మకంతో, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్ : అధ్యక్షా, ఇక్కడ ఉన్నతాధికారులు సభ్యుల సలహాలు నోట్ చేసుకోవడానికి ఎవరూ లేరు. దానికి ఎవరు బాధ్యులు?

మిస్టర్ ఛైర్మన్ :- తప్పకుండా అన్నీ నోట్ చేసుకోవడానికి అధికారులు ఉండేటట్లు చర్యలు తీసుకుంటాం.

శ్రీ యం. శ్రీనివాస్ రెడ్డి : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ప్రసంగానికి, ధన్యవాదాలు తెలిపే అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి నమస్కారములు. తెలంగాణ 6 దశాబ్దాలు కష్టపడి తెచ్చుకున్న రాష్ట్రం. మన తెలంగాణ రాష్ట్రం వచ్చినందుకు ఉద్యోగాలు వస్తాయని, చెరువులు బాగుపడతాయని, జీవితాలు బాగుపడతాయనే ఉద్దేశ్యంతో, ప్రజలు చాలా ఆశలు పెట్టుకున్నారు. దానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 2014వ సంవత్సరంలో ఎన్నికల ముందు, కేసిఆర్ గారు ఒక మ్యానిఫెస్టో చేయడం జరిగింది. దాంట్లో ఆ మ్యానిఫెస్టోలో ప్రత్యేకమైన అంశం మీద ఏమేం చేయాలో, ఒక ప్రణాళిక చేసి, 2014వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఆ మ్యానిఫెస్టోను పూర్తిగా అమలు చేసే ప్రయత్నం జరుగుతుంది. అందులో ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు పథకాలు జోడెడ్ల బండి తీరుగా, సమాంతరంగా తీసుకుపోతున్నందుకు చాలా సంతోషం. ఇంతకు ముందన్నట్లు తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కాదు, దోచుకొని వెనుకబడేసిన ప్రాంతం. మన దగ్గర నుండి నీళ్లు, నిధులు దోచుకున్నందువల్ల వెనుకబడి పోయాము.

తెలంగాణ రాష్ట్రం రాకముందు కూడా 8 జిల్లాలు వెనుకబడ్డ ప్రాంతాలుగా ఉన్నాయి. వాటిని declare చేసి, Planning Commission funds ఇవ్వడం జరుగుతుంది. ఏదేమైనా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆఖరి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి ఏమన్నారంటే, "తెలంగాణ బాగుపడాలంటే, ఆంధ్రప్రదేశ్‌తో కలిసి ఉండాలి, ఒకవేళ ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం విడిపోతే కరెంటు, నీళ్లు వచ్చే అవకాశం ఉండదు ఎట్టిపరిస్థితులో అభివృద్ధి చెందదని" చెప్పడం జరిగింది. ఏదేమైనా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కరెంటు కోతలంటే ఏమిటో తెలువకుండా పోయింది. ఇది starting point అని చెప్పొచ్చు. దానివలన తెలంగాణ ప్రజలకు మంచి నమ్మకం కుదిరింది. ముఖ్యమంత్రి కేసిఆర్ గారు ఏ మాట చెప్పిన తు.చ తప్పకుండా చేస్తారు. ఈ సందర్భంలో నేను చెప్పేదేమిటంటే, ఇంతకు ముందు మన బిజెపి మిత్రులు డబుల్ బెడ్‌రూం పథకంలో కేంద్ర రాష్ట్ర వాటా ఎంత వరకున్నది అడగడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కరెంటు కోత వచ్చేటట్లున్నది, అప్పుడు కృష్ణపట్నం నుంచి వచ్చే వాటా మనకు ఇవ్వాలనీ, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు చెప్పి మన వాటా మనకిస్తే, మనం వాళ్లను ప్రశంసించే అవకాశం ఉండేది. ఏదేమైనా, తెలంగాణ ప్రభుత్వం తీసుకునే రెండు కార్యక్రమాలలో తక్షణ ప్రయోజనాలు, దీర్ఘకాల ప్రయోజనాలు. ప్రధానంగా దీర్ఘకాల ప్రయోజనాలను గుర్తిస్తే, మిషన్ కాకతీయ పథకం, మిషన్ భగీరథ పథకం, హరితహారం పథకం. వీటిని మనం కూలంకుషంగా పరిశీలిస్తే మిషన్ కాకతీయ పథకం క్రింద 40 వేల చెరువులున్నాయి. దానిని ప్రతి సంవత్సరం 9 వేలకు చొప్పున, 5 సంవత్సరాలకు పూర్తి చేయాలనీ, దానికి చెరువు మట్టి తీయడం, కట్టలు ఎత్తు పెంచడం, తూములు, మత్తలు బాగుచేయడం జరుగుతోంది. ఇప్పుడు సాసర్లలో ఉండే చెరువులను కప్పుగా మార్చడం వలన నీటిని నిలువ చేసే అవకాశం ఉంటుంది.

5 సంవత్సరాల తర్వాత మనకు మిషన్ కాకతీయ పథకం వల్ల వచ్చే లాభాలు చాలా బాగుంటాయని ప్రపంచంలో advanced Countries అయినా అమెరికా వంటి దేశాల నుండి మనకు కితాబివ్వడం జరిగింది. అదేవిధంగా మన దేశంలో ఇంత వరకు ఏ మంత్రి గానీ, ముఖ్యమంత్రి గానీ మనింటి ఆడ బిడ్డలు, మన అమ్మలక్కలు ఏ విధంగా కష్టపడుతున్నారనేది వాళ్లు గుర్తించ లేక పోయారు. అదృష్టవశాత్తు మిషన్ భగీరథ పథకాన్ని మొదటి సంవత్సరంలోనే తీసుకొని, 2019వ సంవత్సరానికి గాను పూర్తి చేయకుంటే, ఓటే అడగనని చెప్పి, 2018వ సంవత్సరం లోపు పూర్తి చేయాలని, మన తోబుట్టువులకు కష్టాలు ఉండొద్దనే ఉద్దేశ్యంతో, రాత్రింబవళ్లు కష్టపడటం జరుగుతోంది. హరితహారం పథకం చిన్నదైన

పెట్టిన ప్రతి చెట్టును మనం కాపాడితే, మూడు, నాలుగు సంవత్సరాలలో వాతావరణం పూర్తిగా మారిపోవడమే గాక, గ్లోబర్ వార్మింగ్ కూడా తగ్గే అవకాశమున్నది. ఈ మూడు పథకాల నుంచి పూర్తి వివరాలు రావాలంటే మూడు, నాలుగు సంవత్సరాలు ఆగాల్సి ఉంటుంది.

అలాగే ఇంతకు ముందు చాలా మంది వక్తలు చెప్పినట్లు, ముఖ్యంగా సంక్షేమ కార్యక్రమాలు, ఆసరా పెన్షన్లు, బీడి కార్మికులు, వితంతువులు, గీత కార్మికులు, వృద్ధులు, వికలాంగులందరికి ఏ విధంగా పింఛన్లు ఇస్తున్నామో, ఇంతకు ముందు మన కాంగ్రెస్ మిత్రులు చెప్పినట్లు 28 లక్షల పింఛన్లు వాళ్లు ఇస్తుంటే, మనం 35 లక్షలు పింఛన్లు ఇస్తున్నాం. కాబట్టి మన కెసిఆర్ గారు చెప్పినట్లు అర్హులైన వారు ఇవ్వలేకపోతే, ఇప్పటికైన దరఖాస్తు చేసుకోవచ్చు. ఖచ్చితంగా మేము ఇప్పించే ప్రయత్నం చేస్తాం. అలాగే ఆరోగ్య లక్ష్మి కళ్యాణ లక్ష్మి ఆహార భద్రత పథకాల వలన బీద కుబుంబాలకు, బడుగు బలహీన వర్గాల వారికి చాలా మేలు కలుగుతుంది. ఇంతకుముందు బీద కుటుంబంలో ఒక ఆడబిడ్డ పుట్టిన దగ్గర నుంచి పెళ్లి చేసే వరకు చాలా భారంగా భావించేవారు. అదృష్టవశాత్తు ఈ కళ్యాణ లక్ష్మి పథకం వలన వారికి ఎలాంటి ఖర్చు లేకుండా పెళ్లి చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా చెప్పాలంటే, పుట్టిన పిల్లలు ఆరోగ్యంగా ఉండకపోవడానికి కారణం, గర్భవతిగా ఉన్నప్పుడు తల్లులు సరియైన ఆహారం లేకపోవడం వలన వారు పిల్లలకు సరిగ్గా పాలు ఇవ్వలేరు.

కాబట్టి ఆరోగ్య లక్ష్మి పథకం వల్ల ఒక గుడ్డు, 200ml పాలు ఇవ్వడం జరుగుతుంది. ఏదేమైనా డబుల్ బెడ్ రూములు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పించన్లు ఇవన్నీ మంచి పథకాలు. చాలా విధాలుగా బడుగు బలహీన వర్గాలకు చాలా మేలు చేస్తుందని చెప్పవచ్చు. మూడవది హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసే ప్రయత్నంలో ఉన్నారు. ఈ మధ్యనే ఒకసారి మొత్తం ప్రపంచంలోనే ఉన్న పట్టణాలలో వాళ్లు statistics ఇస్తే ఇండియాలోనే మన హైదరాబాద్ నెం.1 గా రావడం చాలా సంతోషం. అలాగే మనం ఇంకా కొంచెం ముందుకెళ్లి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేయాలని ఆశిస్తున్నాను. బహుశా నేను ఇప్పుడు మాట్లాడాలో, లేదో తెలువదు. ఇంతకు ముందు చాలా మంది వక్తలు చెప్పడం జరిగింది. నాకు 30 సంవత్సరాల సర్వీసుంది. నేను ప్రజాప్రతినిధిని అని చెప్పుకుంటూ, ఈ గవర్నర్ ప్రసంగం దశ, దిశ లేదనడం, పార్టీ మార్పులు ఆయన చెప్పలేదనడం, ముఖ్యమంత్రిగారు ముగ్గురికి కండువాలు కప్పే విషయం చెప్పలేదనడం, వీటి గురించి, నాకు తెలిసి ఇవ్వన్ని గవర్నర్ ప్రసంగంలో ఉండవు. దీనిని బట్టి చూస్తే, ఏదో మాట్లాడాలని, ఏదో criticize చేయాలనే ఉద్దేశ్యం మానుకోండి. ఏదైనా real complaints or suggestions ఉంటే ప్రభుత్వానికి చెప్పండి. ప్రభుత్వం open mind తో ఉంది. ఎటువంటి సలహాలైన ప్రభుత్వం స్వీకరించి, దానిని అమలుపరిచే ప్రయత్నం చేస్తుంది కాబట్టి, నేను ఇక్కడ మీకు చెప్పేదేందంటే, your experience, your service has to be counted as 'not service, but it will be counted as 'experience'. ఇది సర్వీస్‌గా మీరు చూడకండి, మీకు అనుభవం ఎంతొచ్చింది, ఈ కాలంలోనే చూసి, మీరు ప్రభుత్వానికి సలహాలివ్వాలని కోరుతూ, నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. జై తెలంగాణ.

## ANNOUNCEMENT

MR. CHAIRAMAN: I am to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature today, the 12th March, 2016.

శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు(స్థానికసంస్థలు-కరీంనగర్) : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడానికి నాకు అవకాశం ఇచ్చినటువంటి మీకు నా ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా శాసన మండలిలో, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేటటువంటి అవకాశం రావడం నా యొక్క అదృష్టంగా భావిస్తున్నాను. నన్ను రెండవసారి ఆశీర్వదించి, ఈ యొక్క శాసనమండలిలో మాట్లాడడానికి ఈ యొక్క అవకాశం ఇచ్చినటువంటి తెలంగాణ మహానేత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారికి, నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో దశ లేదు, దిశ లేదు, ఏ రకమైనటువంటి కొత్తదనం లేదనే, విమర్శలు రావడం జరిగింది. కానీ, నాకు తెలిసి ఒకసారి గవర్నర్ గారి యొక్క ప్రసంగంలో, లోతుగా అధ్యయనం చేసి, నిశితంగా పరిశీలిస్తే, అందులో ఉన్నటువంటి భావమేంది, జరుగుతున్న అభివృద్ధి అనేది తెలుస్తుంది. " బహుజన హితాయ! బహుజన సుఖాయ! " అనేటువంటి బుద్ధుని బోధన ఏదైతే ఉందో, అది ఈ యొక్క ప్రభుత్వానికి, పూర్తిగా సరిపోయే విధంగా, గవర్నర్ గారి ప్రసంగంలో, ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు పొందుపరచి ఉన్నాయి.

ఒకసారి తెలంగాణ చరిత్రలో జరిగినటువంటి వాటిని మళ్లీ మనం జ్ఞాపకం చేసుకోవల్సిన అవసరం లేదు. మానవ జాతి చరిత్రలో విముక్తి కోసం జరిగిన, పోరాటాలన్నింటికి కారణాలు రెండు. ఒకటి అస్తిత్వ ఆకాంక్ష రెండవది ఆత్మగౌరవ ఆకాంక్ష. అస్తిత్వ ఆకాంక్ష అనేది

మన భారత స్వాతంత్రోద్యమానికి దారితీస్తే, ఆత్మగౌరవ ఆకాంక్ష అనేది తెలంగాణ ఉద్యమానికి నాంది అయింది. తెలంగాణోద్యమం కెసిఆర్‌గారి ఆమరణ నిరాహార దీక్ష, సుధీర్ఘ పోరాటాలు, అనేకమంది ప్రాణ త్యాగాల తర్వాత మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాజకీయంగా, భౌగోళికంగా తెలంగాణ ప్రజలు విముక్తి పొందారు కానీ, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, మన కెసిఆర్‌గారు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ఈ యొక్క తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చడానికి కృషి చేయడం జరుగుతుంది.

ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో ప్రభుత్వం సమగ్రమైన ఆలోచన చేస్తోంది. అందులో వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, సంక్షేమ రంగం. ఈ సంక్షేమ రంగానికొస్తే మొట్టమొదట ప్రజలు స్వయంసమృద్ధిని సాధించుకునేంత వరకు ప్రభుత్వం వారికి పెన్షన్స్ ఇవ్వడం, తాత్కాలిక సహాయాన్ని అందజేయాలనే ఉద్దేశ్యంతో, సంవత్సరానికి రూ.35,000/– కోట్ల పెన్షన్స్‌ను, ఈ ప్రభుత్వం అందజేయడం జరుగుతుంది. అదేవిధంగా వ్యవసాయ రంగంలో కోటి ఎకరాలకు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో, అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తోంది. బంగారు తెలంగాణ లక్ష్యంగా, నవ తెలంగాణ నిర్మాణానికి నాందిగా ఈ ప్రభుత్వం ఒకవైపు కృషిచేస్తుంటే, దానిని సరిగా అర్థం చేసుకోకుండా, మాట్లాడటం కొంత విచారాన్ని కలిగిస్తుంది.

**5.00 సా.** అధ్యక్షా, అసలు తెలంగాణ ఉద్యమానికి ప్రధాన కారణం నీటి సమస్య. ప్రాజెక్టులే ప్రధాన అజెండాగా తెలంగాణ ఉద్యమం ప్రారంభమయింది. 1969లో మొదలైన ఉద్యమం ఉద్యోగాలు, రిజర్వేషన్లు అనే అంశాలు అజెండాగా ప్రారంభమైతే, ఈ సారి నీళ్లు, నిధులు, నియామకాలు అనే మూడు అవసరాలతో ప్రారంభమైనది. గోదావరి, కృష్ణా వంటి మహానదులు మన నేల నుండి పారుతున్నా, మన తెలంగాణలో ఉన్న పొలాలకు నీరు అందని పరిస్థితి చూసాము. గోదావరి నదిపై ఐదు ప్రాజెక్టుల నిర్మాణానికి మన ప్రభుత్వం మొన్ననే మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది అంటే మన ముఖ్యమంత్రిగారి దార్శనికతకు, రాజనీతిజ్ఞతకు, సంయమనానికి, సమయస్ఫూర్తికి నిదర్శనంఅని చెప్పాలి. ఆ రాష్ట్రంతో ఒప్పందం చేసుకోవడం అంటే సామాన్యమైన విషయం కాదు. ఇచ్చిపుచ్చుకునే ధోరణితో వ్యవహరించి, లక్షలాది ఎకరాలకు నీటి సౌకర్యం అందించాలనే సంకల్పంతో ఈ ప్రభుత్వం ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది. పొరుగురాష్ట్రాలతో సత్సంబంధాలను ఏర్పరచుకోవడాన్ని కొందరు విమర్శించడం చాలా విడ్డూరంగా ఉంది. తెలంగాణ సమస్యల గురించి క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తి మన ముఖ్యమంత్రిగారు. ఆ ప్రకారంగా వారు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతున్నది.

మన ముఖ్యమంత్రిగారికి మహిళల పట్ల ఒక ప్రత్యేకమైన అభిమానము, గౌరవము ఉంది. వారి సమస్యల పట్ల ముఖ్యమంత్రిగారికి అవగాహన ఉంది. మహిళలు తెలంగాణ సమాజంలో సగ భాగం. వారు అభివృద్ది చెందకుండా, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పూర్తి కాదని వారి అభిప్రాయం. పాలకులకు ప్రజలకు మేలు చేయాలనే విశాల దృక్పథం ఉన్నప్పుడే వారు అభివృద్ధి మీద దృష్టి పెట్టగలుగుతారు. మహిళల అభివృద్ది కొరకు ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఒక మంచి నిర్ణయం స్థానికసంస్థలలో వారికి 50% రిజర్వేషన్లు కల్పించడం, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించడం, డబుల్ బెడ్ రూం ఇళ్లపట్టాలను మహిళల పేరు మీదనే రిజిస్టర్ చేయించడం, అలాగే ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే భూముల పట్టాలను కూడా మహిళల పేరు మీదనే రిజిస్టర్ చేయడం, ఆసరా పథకం క్రింద వితంతువులకు, బీడీ కార్మికులకు, వృద్ధులకు పింఛన్లు అందచేయడం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి మంచి పథకాలు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఆరోగ్య లక్ష్మి ద్వారా పౌష్టిక ఆహారం, షీ టీమ్స్‌ను ఏర్పాటు చేసి వారికి భద్రత కల్పించడం, ప్రత్యేకంగా మహిళల కొరకు నడిపేటటువంటి షీక్యాబ్స్, మిషన్ భగీరథ ద్వారా వారు బిందెలతో మంచినీళ్ల కొరకు బయటకు వెళ్లే కష్టాన్ని తొలగించడం, చట్ట సభలలో వారికి 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని శాసన మండలిలో తీర్మానం చేసి, కేంద్రానికి నివేదించడం ఇవన్నీ చూస్తుంటే మహిళల అభివృద్ది పట్ల వారికున్న చిత్త శుద్ధి మనకు అర్థమవుతుంది.

తెలంగాణ సాధించడం పది శాతం అయితే, దానిని అభివృద్ధి పరచడం తొంభై శాతంగా భావించి, కెసిఆర్‌గారు ఈ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు అనేక పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. అందులో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, హరిత హారం, గ్రామ జ్యోతి, 24,000 MW విద్యుత్ ఉత్పాదన, సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లు, డబుల్ బెడ్ రూం ఇళ్లనిర్మాణం ఇవన్నీ కూడా ఈ రాష్ట్రాన్ని సమగ్రమైన రీతిలో అభివృద్ది పథంలో నడిపించే పథకాలే. ప్రజలపట్ల కెసిఆర్‌గారికున్న conceptకు, concernకు, courtesyకి, convictionకి ఈ పథకాలన్నీ నిదర్శనాలే.

చివరగా ఒక్క విషయం చెప్పి ముగిస్తాను అధ్యక్షా. తన కాలానికి తగిన పనిని ఎవరు చేస్తారో వారే ఆ కాలపు దార్శనికులుగా మిగిలిపోతారు. వారి ఆ దార్శనికతే మిగిలిన వారికి మార్గదర్శకంగా మారుతుంది. మన రాష్ట్రానికి అటువంటి దార్శనికుడు, ఆధునిక వైతాళికుడు కెసిఆర్‌గారు. నిన్నటి స్వప్నం తెలంగాణ రాష్ట్రసాధన. రేపటి లక్ష్యం బంగారు తెలంగాణ ఆవిష్కరణ. నిన్నటి స్వప్నం

సాకారమయింది. రేపటి లక్ష్యం కావలసి ఉంది. ఈ రెండిటిలోను ముఖ్యభూమిక మన కెసిఆర్ గారిదే. అందుకొరకే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కలాలు, గళాలు, సకల జనులు ఏకమై ఈ రాష్ట్రాన్ని సాధించుకున్నట్లుగానే, మరి బంగారు తెలంగాణ ఆవిష్కరణలో కూడా అందరూ కలిసి రావాలని, ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా ఈ రాష్ట్రాన్ని సమగ్రంగా అమలుపరచడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ, గవర్నర్‌గారి ప్రసంగం ఒక దిక్సూచిలాగా ఉందని చెబుతూ, వారి ప్రసంగాన్ని బలపరుస్తూ, ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మీ ఆదేశాల ప్రకారం ఎక్కువ సమయం తీసుకోకుండా, రెండు అంశాలను మాత్రం ప్రస్తావించి, ముగిస్తాను. సభ్యులందరూ ఇళ్లకు వెళ్లే మూడ్‌లో ఉన్నారు కాబట్టి నేను పరిమితంగా మాట్లాడాలనుకుంటున్నాను. గవర్నర్‌గారి ప్రసంగం ప్రభుత్వం చేపట్టే flagship programmesని ప్రతిబింబించే విధంగా ఉంటుంది. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం చేపట్టే పథకాలు మన రాష్ట్ర ప్రజలే కాకుండా, యావత్ భారతదేశమే ఆసక్తి చూపుతూ, మన దగ్గరకు అధ్యయనం చేయడానికి వస్తున్నారు కాబట్టి, ఈ కార్యక్రమాలన్నీ ఎంత గొప్పగా ఉన్నాయో మనకు అర్థం అవుతుంది. మన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఏది ముఖ్యంగా అవసరమో వాటి గురించి పూర్తిగా అధ్యయనం చేసి, ప్రతి సమస్యకు ఒక పరిష్కారం కనుగొని, దానిని కార్యరూపంలో పెట్టారు. అటువంటి సందర్భంలో రాష్ట్ర ప్రజలందరూ వారికి అండగా నిలిచి, తమ మద్దతును తెలుపుతున్న నిదర్శనం కూడా మనం చూస్తున్నాము. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో ఫలానాది బాగాలేదని ఎవరూ చెప్పలేదు. ఈ సంక్షేమ కార్యక్రమాలను, గవర్నరు గారి ప్రసంగాన్ని నేను పూర్తిగా సమర్థిస్తూ, ఎల్‌ఓపిగారికి ఒక చిన్న మనవి చేస్తాను.

ఈ వృద్ధి రేటు అనేది ముందస్తు అంచనాల ఆధారంగా చెబుతాము. అది బడ్జెట్ కావచ్చు, ఎకనామిక్ సర్వే కావచ్చు, ముందుగా కొన్ని అంచనాలు రూపొందించుకుని, దాన్ని బడ్జెట్‌గా చెబుతాము. మనది surplus State కావడం వల్లనే మనకు నిధులు రావడం లేదని ఒక అపోహ ఉంది. అందులో నిజం లేదు. మనకు రావలసిన నిధులను కొట్లాడి, తీసుకునే హక్కు మనకు ఉన్నది. ఆ హక్కుని మనం పూర్తిగా ఉపయోగించుకుంటున్నాము. రాష్ట్ర విభజన తరువాత రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఏర్పడిన కొన్ని వివాదాల వల్ల ఇటువంటి పరిణామానికి దారి తీసిందని నేను అనుకుంటున్నాను. దేశంలో వృద్ధి రేటు రూ. 93,000 పై చిలుకైతే, మన రాష్ట్రానిది దాదాపు రూ.1,43,000 కావడం గమనార్హం. దీన్ని బట్టి భవిష్యత్తులో మన రాష్ట్రం అభివృద్ధి మరింత బాగుంటుదని తెలుపుతూ, ఇంతటితో నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను. గవర్నర్‌గారి ప్రసంగాన్ని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ టి. భానుప్రసాదరావు: అధ్యక్షా, ముందుగా గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు నా కృతజ్ఞతలు. గత ఆరు సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రంలో శాసన మండలి సభ్యుడిగా ఉన్నాను. రెండవసారి తెలంగాణ శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైనటువంటి సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ చంద్రశేఖర రావుగారికి మరియు పార్టీ నాయకత్వానికి, ప్రభుత్వానికి, అదే విధంగా నన్ను ఎన్నుకున్నటువంటి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నా సహచర సభ్యులకు గతంలో ఏ విధంగా సహకరించానో అదే విధంగా ఈ ఆరు సంవత్సరాలు సహకరిస్తానని మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో గౌరవ సభ్యులు కొందరు మాట్లాడుతూ మేము ప్రాణహిత–చేవెళ్ల ఎప్పుడో మొదలుపెట్టాము, అది సకాలంలో పూర్తి చేసినట్లయితే రూ.32,000 కోట్లతో పూర్తయి ఉండేది, ఈ రోజు దాని వ్యయం పెరిగిపోయింది అనే రకంగా మాట్లాడుతున్నారు. ఒక సామెత ఉంది అధ్యక్షా. అరచేతిలో బెల్లం పెట్టి, మోచేతిని నాకమన్నట్లుగా.. ప్రాణహిత–చేవెళ్ల ఉన్నదేమో ఆదిలాబాద్ జిల్లాలో, ఇక్కడ చేవెళ్లలో టన్నల్స్ తవ్వితే, అరచేతినుండి మోచేతికి బెల్లం ఎప్పుడు జారుతుందో తెలియని పరిస్థితి. ఇక్కడ బెల్లమూ లేదు, కాని మోచేతిని నాకమన్న పరిస్థితిని కల్పించినటువంటి ఆనాటి ప్రభుత్వం. అయితే ఆ నాడు ఉన్నటువంటి పరిస్థితుల్లో, ఇదే సభలో నేను చెప్పాను ప్రాణహిత ప్రాజెక్టు ఏ విధంగానూ viable కాదు అని చాలా గట్టిగా చెప్పాను. కావాలంటే రికార్డులు పరిశీలించుకోవచ్చు. ఇది కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఉద్దేశించబడింది, నిర్మాణంలో సాధ్యం కాదని ఆ రోజే చెప్పాను. ఆ నాటి ముఖ్యమంత్రి గౌరవ రాజశేఖర రెడ్డిగారు కూర్చుని ఉండగా, సభ్యుడిగా నేను ఆ నాడు చాలా స్పష్టంగా ఈ విషయం చెప్పాను. ఆ రోజు మీరు కూడా సభ్యుడిగా ఉన్నారు కదా అని కొంతమంది మిత్రులు మాట్లాడొచ్చు. మీరు రికార్డు చూడండి. ఇది తప్పుడు ప్రాజెక్టు, ప్రజలకు ఉపయోగపడేది కాదు అని చెప్పాను.

నేను ఈ రోజు చెప్పదలచుకున్నది ఏమిటంటే ప్రాజెక్టు ఎత్తును 152 అడుగుల నుంచి 148 అడుగులకు తగ్గించడం గురించి చాలామంది మాట్లాడుతున్నారు. ఆ రోజు తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు మనం ఏం మాట్లాడాం? పోలవరం ప్రాజెక్టును మీరు ఎత్తు తగ్గించుకోండి, దాని వల్ల మా తెలంగాణ ప్రాంతానికి

ముంపు తగ్గుతుంది. ఆ విధంగా ముంపు తగ్గించే విషయం గురించి మనం గట్టిగా వాదన వినిపించాం. ఏం మనం చెప్పిన నీతులు మనకే వర్తించవా? మన పక్కన ఉన్న మహారాష్ట్రకు అది వర్తించదా అని అడుగుతున్నాను అధ్యక్షా. వారు ముంపుకి గురవుతున్న సందర్భంలో ఈ రోజు వారు మనని అడుగుతుంటే అది తప్పా? మీరు మా ప్రాంతపు ముంపుని తగ్గించి, బ్యారేజిని కట్టుకోండి అన్నటువంటి సందర్భంలో, ఆ నాడు పక్కనున్నటువంటి రాష్ట్రానికి సుద్దులు, నీతులు చెప్పినటువంటి మనం, ఆ సూక్తులను పాటించమా అని అడుగుతున్నాను.

ఈ రోజు గౌరవ ప్రతిపక్ష సభ్యులు కొంతమంది పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇస్తూ, ప్రెస్ మీట్లలో మాట్లాడుతున్న వాళ్లు, ఆ రోజు కూడా పోలవరం ప్రాజెక్టుని ఎత్తు తగ్గించి కట్టుకోమని చెప్పిన వాళ్లే అని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. బ్యారేజీలను విభజించి కట్టుకోవడం ద్వారా మనకు ఎక్కువ స్థాయిలో నీరు రావడానికి అవకాశముంటుంది. రంగారెడ్డి జిల్లాకు నీళ్లు రావని కొందరు మాట్లాడుతున్నారు. ఆ రోజు కట్టినటువంటి ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు నుండి నీళ్లొచ్చే అవకాశం లేదు కాబట్టే మనందరం టెక్నికల్‌గా ఇది సాధ్యంకాదు, మనకు అన్యాయం జరుగుతుందని మాట్లాడాము. కనుక ఈ రోజైనా వాస్తవాలు తెలుసుకుని, అవసరమైతే నిపుణులతో మాట్లాడి, డిజైన్‌లో ఏవైనా లోపాలున్నట్లైతే చెప్పండి. అంతేకాని, దయచేసి ప్రతి విషయంపై ఏదో ఒక విధంగా బురద చల్లే ప్రయత్నం మటుకు చేయకండి. తెలంగాణ ప్రయోజనాల కొరకు అహర్నిశలు కృషి, చేస్తున్నటువంటి కెసిఆర్‌గారి యజ్ఞాన్ని మీరందరూ సమర్థించండి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మేము నీతులు చెప్పడం లేదు. డిస్ప్యూట్ ఉంటే మహారాష్ట్రగాని, మరే రాష్ట్రంతోగాని సెటిల్ చేసుకోవలసిందే. పోలవరం రీ డిజైన్ చెయ్యాలని రెండు తీర్మానాలు చేసాము. ఏదైనా ప్రాజెక్టు కట్టేటప్పుడు హెడ్ తరువాత, కెనాల్స్ కడతారు. పోలవరం విషయంలో కూడా అదే జరిగింది. ఏదో తప్పు జరిగిపోయినట్లు మాట్లాడ్డం కరెక్టు కాదు. మాట్లాడేటప్పుడు వివరాలు చెప్పండి. సమస్య పరిష్కారం కొరకు రెండు సభల నుండి అఖిల పక్షం పిలవండి. మాకున్న అనుమానాలు నివృత్తి చెయ్యండి. మా ఖమ్మం జిల్లాను ముంచివేసిన ప్రాజెక్టు గురించి మాట్లాడండి. అక్కడ తుమ్మల నాగేశ్వర రావుగారు కూడా కూర్చుని ఉన్నారు. ఆ డిజైన్‌తో కడితే మాకు ముంపు ఉంది, ఆ విషయం ఎవరు కాదంటారో చెప్పమనండి. ఈ హౌజ్‌లో, ఆ హౌజ్‌లో తీర్మానం కూడా చేసాము. ఆ తీర్మానాలను గాలికి ఎందుకు వదిలేసారు? ఒడిసిపోయిన సబ్జెక్టు అని ఎందుకు చెప్పారు? మీరు చెబుతున్న రీ–డిజైన్ పోలవరానికి ఎందుకు వర్తించదు? hidden agenda ఎందుకు? మన పక్క రాష్ట్రంతో ఎందుకు మాట్లాడటం లేదు. దీని మీద చెప్పండి మీ సమాధానం.

శ్రీ టి. భానుప్రసాద రావు: మీకు సమాధానం చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఆ రోజు సుధాకర్ రెడ్డిగారితో పాటు నేనూ పోరాటం చేసాను. ఇక్కడ ఉన్నటువంటి ఇతర పార్టీలవాళ్లు కూడా పోరాటం చేసారు. కాని కేంద్రంలో ఆ రోజు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్టు కట్టవలసిందే, దానిని మేము జాతీయ ప్రాజెక్టుగా గుర్తిస్తున్నాము అని డిసైడ్ చేసింది మీరు కాదా అని అడుగుతున్నాను. ఆ పని చేసింది ఇక్కడ కూర్చున్నటువంటి టిఆర్ఎస్ పార్టీ కాదు అధ్యక్షా. దాన్ని వారు గుర్తించాలి. వారు జాతీయ నాయకులు. వారి జాతీయ పార్టీయే పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించింది. కాబట్టి దయచేసి మీరు ఆ విషయం గ్రహించాలని కోరుతున్నాను. అమ్మ పుట్టిల్లు మేనమామకు తెలియకుండా ఉంటుందా అధ్యక్షా? ఆ పార్టీ చేసిన నిర్ణయాలే కాదు, ఆ పార్టీ మన రాష్ట్రానికి చేసిన ద్రోహం సంగతి కూడా నాకు తెలుసు. నేనూ అక్కడనుంచి వచ్చాను కాబట్టి ఆ విషయాలన్నీ నాకు తెలుసు. అవసరమైతే ఆ రోజు ఏం జరిగిందో అదంతా బయటపెట్టడానికి సిద్ధంగా ఉన్నాను అధ్యక్షా.

5.20 సా. కానీ అటువంటి విషయాల జోలికి పోకుండా ఈరోజు జరుగుతున్న అభివృద్ధిలో మీరు కూడా భాగస్వాములు కండి. ప్రజలు ఇస్తున్న తీర్పుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, అభివృద్ధి నిరోధకులుగా మారే ప్రయత్నం చేయకండి. ప్రజా నిర్ణయం మేరకు నడుచుకుందామని ప్రతిపక్షనాయకులను కోరుతూ, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్: సార్, సభ్యులు మాట్లాడుతూ సూచనలు చేశారు. పార్టీలు మార్చే వ్యక్తులు సలహాలిస్తే ప్రజలు నవ్వుతారు. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీలో ఉన్న వ్యక్తి ఈరోజు టిఆర్‌యస్‌లో ఉన్నారు. వ్యక్తిగతంగా పోవచ్చు, ఎలెక్ట్ అయి వచ్చారు. చరిత్రలో రాసుకోండి, మేముంటాం, పోతాం. కానీ హిస్టరీలో ఉంటుంది. రంగారెడ్డి జిల్లాను గోదావరి బేసిన్ నుంచి తప్పించి కృష్ణా నది నుంచి నీళ్లు ఇస్తామని చెప్పడం అన్యాయం. వ్యాప్కోస్ అనే కేంద్ర ప్రభుత్వ ఏజన్సీ ఇచ్చిన నివేదికను నమ్మి కోట్ల రూపాయలు వృథాగా ఖర్చు చేశారు. రంగారెడ్డి జిల్లా మీద. మేము ఇంజనీర్లం కాదు, మంత్రివర్గంలో ఉన్న వాళ్లు కూడా ఇంజనీర్లు కాదు. మీరొక పని చేయండి, ఒక తీర్మానం చేయండి. వ్యాప్కోస్ మీద క్రిమినల్

కేసు పెట్టి ఈడబ్బు ఎక్కడెక్కడ ఖర్చు చేశారో ఆడబ్బంతా వాళ్ల నుంచి రికవరీ చేయండి. వాళ్ల మీద క్రిమినల్ కేసు పెట్టి జైలులో పెట్టండి. కేంద్ర ప్రభుత్వ ఏజన్సీ కాబట్టి వాళ్ల నుండి డబ్బులు రికవరీ చేయండి. ఎవరైనా గవర్నమెంటులో ఉన్నప్పుడు ఆఫీసర్స్ ఇచ్చిన నివేదికలనే అమలు చేస్తారు. నేను ఛాలెంజ్ చేస్తున్నా, మీ పద్ధతులు మార్చుకోండని అంటున్నారు. మాకు అవసరం లేదు, మాది 132 ఏళ్ల పార్టీ, మహాత్మాగాంధీ పద్ధతిలో నడుచుకునే పార్టీ మాది. మీలాగా పార్టీలు మార్చే వాళ్లం కాదు. దయచేసి అది గుర్తించాలని కోరుతున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి: సార్, యల్ఓపి గారు చెప్పినట్లుగా వ్యాప్కోస్ రెండు రకాల ప్లాన్స్ ఇచ్చింది. వాళ్లు సర్వే చేసిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు, తుమ్మిడిహట్టి ప్రాజెక్టులకు సంబంధించి ప్లాన్-ఎ, ప్లాన్-బి అని ఇచ్చారు. తెలంగాణా ప్రాంతానికి ఉపయోగపడేది కాకుండా, తెలంగాణ ప్రాంతానికి నష్టం చేసే దాన్ని ఆనాటి ముఖ్యమంత్రులు ఆమోదించారు. వ్యాప్కోస్ అన్నది ఆనాడు, ఈనాడు కేంద్ర ప్రభుత్వ సంస్థే. ఆరోజు నివేదిక ఇచ్చినపుడు కూడా వాళ్లకి క్లారిటీ ఉంది. అవసరం ఉన్న దాన్ని పెట్టుకొని ఇది కూడా వ్యాప్కోస్ ఇచ్చిందేనని వాళ్లు చెప్పారు. ఆ తర్వాత చాలాసార్లు ప్రభుత్వం వ్యాప్కోస్ సంస్థతో మాట్లాడినపుడు చక్కగా క్లారిటీ ఇచ్చారు. కావాలనే జల చౌర్యానికి పాల్పడడానికి, ఇక్కడ ఇబ్బందులు క్రియేట్ చేయడానికి వ్యాప్కోస్ ఇచ్చిన రెండో నివేదికను మాత్రమే ఉపయోగించుకున్నది ఆనాటి ప్రభుత్వం.

మిస్టర్ ఛైర్మన్: ఆదివారం, 13వ తేదీ, తిరిగి పది గంటలకు సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(The House then adjourned at 5.25p.m. to meet again at 10.00 a.m. on Sunday, 13th March, 2016).

☺☺☺

**"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."**